# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారము , సెప్టెంబర్ 25, 2003

11వ శా. స. XI స. వాల్యూం -- I నంబరు -- 4

శక సంవత్సరము - 1925, ఆశ్వీజము - 3

**THURSDAY, THE 25th SEPTEMBER , 2003**
**11 L.A. XI S. VOL-- I No. - 4**
**3 - Asvin , 1925 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పదకొండవ సమావేశము : నాల్గవరోజు )**
**గురువారము, సెప్టెంబరు 25, 2003**
**సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు )**

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 1)
4. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

5. సభా సమక్షములో ఉంచిన పత్రములు

6. ప్రభుత్వ బిల్లు

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ ) బిల్లు – 2003

7. సభా కార్యక్రమము

8. నేరమయ రాజకీయాలు, వివిధ కుంభకోణాలపై చర్చ (కొనసాగింపు)

9. సభా కార్యక్రమము

10. నేరమయ రాజకీయాలు, వివిధ కుంభకోణాలపై చర్చ (కొనసాగింపు)

11. సభా కార్యక్రమము

12. నేరమయ రాజకీయాలు, వివిధ కుంభకోణాలపై చర్చ (కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

శ్రీ జె.సి. దివాకరరెడ్డి(తాడిపత్రి): అనంతపురంలో పంటలు ఎండిపోతున్నాయి. నీరు లేవు. కనీసం త్రాగటానికి కూడా మంచినీరు లేవు.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి(ప్రొద్దుటూరు): రాయలసీమ ప్రయోజనాలు కాపాడాలా, వద్దా అనేది డిసైడ్ చేయమనండి. రోజుల తరబడి ఒకే విషయంపై చర్చ జరుగుతోన్నది, కె.సి. కెనాల్‌పైన కూడా చర్చ జరగాలి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: మేడమ్, ప్రభుత్వం స్పందించటంలేదు. ఈ ప్రభుత్వం గుడ్డి, చెవిటి ప్రభుత్వం. త్రాగటానికి మంచినీరు లేకపోయినా శ్రీహరిగారు స్పందించటంలేదు. ఆర్టిఫిషియల్ రెయిన్స్ ఏమయ్యాయి? Whereas in Karnataka

they had come across successfully. Your govenment is concentrating only on publicity. Governement is running on publicity.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి: అసలు అక్కడ పశువులు త్రాగటానికి కూడా నీరు లేవు. పశువులు కళేబరాలకు పోతున్నాయి. నీరులేక చాకలివారు బట్టలు ఉతకటంలేదు.

ADJOURNMENT READ AND DISALLOWED

శ్రీ నోముల నరసింహయ్య(నక్రెకల్): డిజ్ఎలౌ చేసేముందు వారికి ఒక్క అవకాశం ఇవ్వండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకురావటానికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: ఈరోజు క్వశ్చన్ అవర్ 9.30 నిమిషములకు ముగిద్దాము. 9.30 వరకు ఇట్లాగే చేస్తే క్వశ్చన్ అవరే 11.00 గంటల వరకు నడుస్తుంది. మరల నిన్నటి డిస్కషన్ ఎప్పటివరకు నడిపించాలి? It is not correct. నిన్నటి డిస్కషన్ ఈ రోజుతో ముగించాలి. అప్పుడే కృష్ణావాటర్పైన డిస్కస్చేయటానికి అవకాశం ఉంటుంది.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: స్కామ్గురించి మాట్లాడిన తరువాత ఈ వాటర్ ఇస్యూ టేకప్ చేయండి. ఇది ఎంతో ప్రాముఖ్యం గల విషయం. సభద్వారా ప్రజల దృష్టికి తీసుకురావటానికి ఒక్క అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: 9.30 అయ్యే లోపే క్వశ్చన్ అవర్ ముగిస్తాను. No single supplementaries.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: మూడు నెలలుగా చెబుతున్నారు. ఇప్పటివరకు ఆర్టిఫిషియల్ రెయిన్స్ కురిపించలేదు. ప్రక్కన ఉన్న కర్ణాటకలో ఈ ప్రయోగం సత్ఫలితాలను ఇచ్చింది.

(అధికారపక్ష సభ్యులైన శ్రీ కె. జయరాం, శ్రీ ఆర్. సాయినాథ్గౌడ్, శ్రీ పి. రఘునాధరెడ్డిలనుండి అంతరాయం)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: కృత్రిమ వర్షాలు వద్దా? మేడమ్, దయచేసి వారికి మైక్ ఇవ్వండి. మాకు మైక్ ఇవ్వవద్దు, దయచేసి వారికి మైక్ ఇవ్వండి, నీరు వద్దని చెబుతారు.

శ్రీ నోముల నరసింహయ్య: వారు ఏమి చెబుతారో వినండి. రికార్డ్సలలోకి వెళితే జనం అయినా వింటారు. వారికి మైక్ ఇచ్చి ఏమి చెబుతారో వినండి.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి(రాయదుర్గ్): మేడమ్, వారు చాలా ఆవేశంగా ఉన్నారు. వారికి మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ త్వరగా ముగించాలి, కూర్చోండి.

శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి: ప్రజలు నిరాహారదీక్షలు, బంద్లు చేస్తున్నారు. ఈరోజు వారు కడప కలెక్టరేట్ను ముట్టడించబోతున్నారు. ప్రభుత్వానికి ప్రజల సమస్యలపై స్పందించమని చెప్పండి. అక్కడ గవర్నమెంట్ లేదు. ప్రభుత్వం స్తంభించిపోయింది. ప్రభుత్వాన్ని మాట్లాడమనండి. తమరు అట్లా ఉంటే ఎట్లా? మాపై దయచూపండి?

మేడమ్ స్పీకర్: దయచేసి సహకరించండి. Please cooperate with the Chair. 9.30 లోపే క్వశ్చన్ అవర్ ముగించుదాము. ఎట్టి పరిస్థితుల్లో 9.30 తరువాత క్వశ్చన్ అవర్ టేకప్ చేయను. No single supplementaries.

(ఈ సందర్భంగా గౌరవ ప్రతిపక్ష నాయకులు డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి మాట్లాడటానికి ఉద్యుక్తులవ్వగా కాంగ్రెస్ సభ్యులు తమతమ సీట్లలో ఆశీనులయ్యారు)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల): అధ్యక్షా, స్కామ్‌లకు సంబంధించిన డిస్కషన్ నిన్న కూడా కంటిన్యూ అయినది. నిన్న అయినా అది పూర్తవుతుందని అనుకున్నాము. చాలా ఎబ్రప్ట్‌గా డెప్యూటి స్పీకర్‌గారు నిన్న హౌస్‌ను ఎడ్‌జర్న్ చేసి వెళ్లారు. కనీసం ఈ రోజైనా 1.30 లోపు ఇది అయిపోతుందనే నమ్మకం నాకు లేదు. వర్కింగ్ లంచ్ అయినా పెట్టుకుని ఈ స్కామ్‌లపై చర్చ ఈరోజు పూర్తిచేద్దాము. వర్కింగ్ లంచ్ లేకపోయినా ఫర్వాలేదు, స్కామ్‌లపై చర్చ ఈరోజు పూర్తిచేద్దాము. ఈనాడు ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌లో వచ్చిన కె.సి. కెనాల్ వాటర్ సమస్య, తుంగభద్ర వాటర్ సమస్యలన్నీ కృష్ణావాటర్‌లో భాగాలే. రేపు కృష్ణావాటర్‌పైన చర్చ తీసుకుంటే ఇవన్నీ చర్చించవచ్చు. కృష్ణావాటర్ తరువాత డ్రౌట్‌పైన చర్చ తీసుకుంటే ఆర్టిఫిషియల్ రెయిన్స్‌గురించి అందులో చర్చించవచ్చు. బి.ఎ.సి.లో అనుకున్న మేరకు చాలా అర్జంట్‌గా కృష్ణావాటర్ డిస్ట్రిబ్యూషన్ అంశమును చర్చకు తీసుకోవాలి. ఈరోజు ఎంత లేట్ అయినా, అర్ధరాత్రి అయినా స్కామ్‌లపై డిస్కషన్ పూర్తిచేసుకుని రేపు తప్పనిసరిగా కృష్ణావాటర్ అంశమును చర్చించి తరువాత డ్రౌట్‌పై చర్చిద్దాము. ఈ మూడు విషయాలు చాలా ప్రధానమైనవి. ఈ రోజు ఎంతసేపైనా డిస్కస్‌చేసి స్కామ్‌లకు సంబంధించిన అంశము పూర్తిచేసే కార్యక్రమం చేద్దాము.

శ్రీ వై. రామకృష్ణుడు: మా పార్టీ తరపున మిమ్మల్ని (గౌరవ సభాధ్యక్షురాలు) కలిసినప్పుడే చెప్పాము. 9.30కు క్వశ్చన్ అవర్ పూర్తిచేసుకున్నట్లయితే 11.30కు government is ready to reply. 1.30 లేక 2.00 లోపల ఈ ఇష్యూ క్లోజ్ చేయటానికి అవకాశం ఉంటుంది. ఆవిధంగా గౌరవసభ్యులు అందరూ సహకరించినట్లయితే మీకు పెద్దగా ఇబ్బంది ఉండదు. ప్రతిఒక్కరు కూడా నాకు మాట్లాడటానికి అవకాశం కావాలంటే కుదరదు. రూల్స్ ప్రకారం పార్టీకి ఒకరు మాట్లాడితే బాగుంటుంది. మా పార్టీ తరపున ఇద్దరు మాత్రమే మాట్లాడతారు. హోంమంత్రిగారు రిప్లై చెప్పిన తరువాత రెవెన్యూ మంత్రిగారు, తరువాత సి.ఎమ్.గారు మాట్లాడతారు. ఈరోజు ఇది క్లోజ్ చేసి రేపు తప్పకుండా కృష్ణావాటర్ ఇష్యూ తప్పకుండా తీసుకోవటానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. సెన్సిబుల్ అపోజిషన్ అయితే రైతాంగానికి సంబంధించి సమస్యలు ముందు చర్చకు తీసుకోవాలి. కాని అది జరగలేదు. దీనిని ప్రొలాంగ్ చేయటం మంచిది కాదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మేము సెన్సిబుల్ అపోజిషన్ అవునా, కాదా అనే విషయంలో ఈయన వద్దనుండి మాకు సర్టిఫికెట్ అవసరం లేదు. స్కామ్‌లు ఏ మాత్రం ఇంపార్టెంట్ కాదని అంటున్నారు. ఏవిధంగా అవినీతికి పాల్పడుతున్నారో , ఎంత భోంచేస్తున్నారో, వారెంత ఇన్‌సెన్సిటివ్‌గా ఉన్నారో ఆంధ్రరాష్ట్ర ప్రజలు చూస్తూనే ఉన్నారు. వారి సర్టిఫికెట్ మాకు అవసరం లేదు. 11.30 గంటలలోపు డిస్కషన్ పూర్తిచేస్తే రిప్లై ఇచ్చి 1.30 లేక 2.00 లోపు క్లోజ్ చేద్దామని అంటున్నారు. 11.30 లోపు డిస్కషన్ పూర్తయితే నాకు అభ్యంతరం లేదు. ఆవిధంగా పూర్తికాకపోతే రెండు గంటలకో, మూడు గంటలకో, నాలుగు గంటలకో పూర్తికానీయండి. నాలుగు గంటల తరువాత మీరు రిప్లై ఇవ్వండి. నాకు ఏవిధమైన అభ్యంతరం లేదు.

ఈనాడు ఈ స్కామ్‌లకు, క్రిమినలైజేషన్‌కు సంబంధించిన అంశమును పూర్తిచేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎంత లేటైనా ఈరోజు ఇది పూర్తిచేద్దాము. మీరు 1.30 తరువాత అయినా కూర్చోమంటే ప్రతిరోజూ చాలా

ఇబ్బందులుపడుతున్నారు. ఎందుకో అది నాకు అర్థంకావటంలేదు. వర్కింగ్ లంచ్ ఉన్నా, లేకపోయినా ఫర్వాలేదు. ఈరోజు తప్పనిసరిగా ఇది పూర్తికావాలి.

శ్రీ వై. రామకృష్ణుడు: రాజశేఖరరెడ్డిగారు ఒక వైపు ఈ ఇస్యూని తొందరగా ముగిద్దామని అంటారు, మరొకవైపు సాయంత్రంవైపు పొడిగిద్దామని అంటారు. నాలుగు రోజుల్లో నాలుగు ఇస్యూస్ మాట్లాడవలసి ఉండగా ఒకే ఇస్యూపై ఇప్పటివరకు మాట్లాడుతూ ఉండటం మంచిది కాదు. 9.30కు క్వశ్చన్ అవర్ పూర్తిచేయండి. 11.30కు government is ready to reply. హోంమినిష్టర్‌గారు, రెవెన్యూ మినిష్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు. ముఖ్యమంత్రిగారికి రెండు గంటలకు నేషనల్ లెవెల్లో డ్రిప్ ఇరిగేషన్‌పై ఒక కాన్ఫరెన్స్ ఉన్నది. ఈ లోపల కంప్లీట్ చేసుకుంటే మంచిది.

శ్రీ నోముల నరసింహయ్య: మేడమ్, వాస్తవంగా ఈ ఇస్యూ రెండు, మూడు రోజులు పడుతుందని అనుకోలేదు. ఈ చర్చ పూర్తికాకుండా లాస్ట్ మినిట్‌లో పంపించేస్తున్నారు. అనవసరమైన ఇంటరప్షన్స్ ఎక్కడనుండి వస్తున్నాయో గమనించండి. వర్కింగ్ లంచ్ అవసరం లేదు. మూడు గంటల వరకైనా, నాలుగు గంటలవరకైనా చర్చ కొనసాగించండి. మా లంచ్‌కు సంబంధించిన ఏర్పాట్లు మేమే చేసుకుంటాము. 1.30 అని గీటు పెట్టుకుంటే కుదరదు. దయచేసి చర్చ కొనసాగించండి. ప్రభుత్వం కావాలనే ఇదంతా చేస్తోంది.

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం): ఫైనాన్స్ మినిష్టర్‌గారు అంతా చెప్పారు. ముఖ్యమంత్రిగారికి నేషనల్ లెవెల్లో డ్రిప్ ఇరిగేషన్‌పైన ఒక కాన్ఫరెన్స్ ఉన్నదని చెప్పారు. దానికి ప్రభుత్వం తప్పుకోవాలని చూస్తున్నదనే ఆరోపణలు చేస్తే ఎట్లా? అసందర్భమైన మాటలు మాట్లాడుతున్నారు. 1.30 నుండి 2.00 గంటలలోపు ముగించాలని చెప్పినందుకు మా మీద ఆరోపణలు చేస్తే ఎట్లా?

ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పంచాయితీరాజ్‌శాఖ, త్రాగునీటి విభాగంవారిచే ఇనుపగొట్టాల వాడకం

ప్రశ్న సంఖ్య.21 (7629)

సర్వశ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట), జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం), కాగిత వెంకట్రావు, ఆర్.ఎస్.డి.పి. అప్పల నర సింహరాజు(భీమునిపట్నం) – గౌరవనీయులైన పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) పంచాయితీరాజ్‌శాఖ త్రాగునీటి డివిజన్ తక్కువ ఖర్చుతో త్రాగునీటి పథకాలను పూర్తిచేయడంలో ఉపయోగకరంగా ఉండే ఎ.సి. ప్రెజర్ పైపుల వాడకాన్ని తగ్గించిన మాట నిజమేనా?

ఆ) ఎ.సి. ప్రెజర్ పైపులకు బదులుగా ఇనుప పైపుల వాడకానికి ప్రభుత్వం ఖర్చుచేస్తున్న అదనపు మొత్తం ఎంత? ఇనుప పైపులు వాడుతున్నందువల్ల కలిగే ప్రయోజనాలేమిటి?

**పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖామంత్రి (శ్రీ ఎస్. జనార్దనరెడ్డి):**

అ) గతంలో ఎ.సి. పైపుల వాడకంలో అనేక వైఫల్యాలు ఎదురైనట్లు తెలియవచ్చింది. అందుచేత ఈ పైపుల వాడకాన్ని తగ్గించడమైనది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు. సాంకేతిక, ఆర్థిక స్వయంభరణశక్తి ఆధారంగా పి.వి.సి., హెచ్.డి.పి.ఇ., జి.ఆర్.పి., పి.ఎస్.సి., బి.డబ్ల్యు.ఎస్.సి.లతోపాటు కాస్ట్ ఐరన్, డక్టయిల్ ఐరన్ పైపులను ఉపయోగించటం జరుగుతోన్నది.

శ్రీ పి. బ్రహ్మయ్య: మేడమ్, గౌరవ మంత్రిగారు చెప్పినట్లు ఈ ఎ.సి. పైపుల వాడకాన్ని 1919లోనే భారతదేశంలో ఇంట్రడ్యూస్ చేశారు. ఎ.సి. పైప్స్ వాడకం తగ్గించి ప్రస్తుతం ఉపయోగిస్తున్న డక్టయిల్ ఐరన్ పైపులు, మిగిలిన ఐరన్ పైపులవల్ల ప్రభుత్వానికి సాలీనా రూ.70 కోట్లనుండి రూ.80 కోట్లు ఆదా అవుతుందనే ఉద్దేశ్యంతో, ..... ఉదాహరణకు చూస్తే గౌరవ మంత్రిగారు కొన్ని సాంకేతిక లోపాలు ఉన్నాయని చెప్పారు. సత్యసాయిబాబాగారి జిల్లాలో రూ.300 కోట్లతో మక్తల్, నందిగామలలో 70, 80 సంవత్సరాల క్రితమే వీటితో పైప్‌లైన్ వేశారు.

మంత్రిగారు కూడా డాక్టర్. ఆయనకు జాగ్రఫికల్ హిస్టరీ కూడా తెలుసు. పైప్స్ డ్యూరబులిటిగురించి మాట్లాడితే ఐరన్ పైప్స్‌వల్ల డ్యూరబులిటి పెరుగుతుందా అనేది ఆలోచించాలి. ఇంటర్‌కనెక్టివిటివల్ల రాయలసీమలో మైనింగ్ కూడా మూతపడిపోయే పరిస్థితి వచ్చింది. అందుకే గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాము. ఎంత డోస్ అవసరమైన చోట అంత డోసేజ్ ఇస్తేనే మంచిది. సాంకేతిక సిస్టమ్‌లోగాని, ఇంజనీరింగ్ సిస్టమ్‌లోగాని, వైద్యంలోగాని అంతే ఉండాలి. అవసరం లేనిచోట్ల కూడా ఐరన్ పైప్స్ వేస్తే ఎంత ఖర్చవుతుందో ఆలోచించాలి. ఒక కిలోమీటర్‌కు సుమారు రూ.3.84 లక్షలు ఎ.సి. పైప్స్‌కు ఖర్చు అయితే డక్టయిల్ ఐరన్ పైపులు వాడటంవల్ల కిలోమీటర్‌కు రూ.10.84 లక్షలు ఖర్చవుతుంది. అంటే సుమారు 150% ఆర్థికభారం తగ్గుతుందన్న మాట. 50 గ్రామాలకు మంచినీరు ఇచ్చేచోట సుమారు 300 గ్రామాలకు కూడా మంచినీరు ఇవ్వవచ్చు.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: అధ్యక్షా, కాస్ట్ ఐరన్ పైప్స్ కాని, డక్టయిల్ ఐరన్ పైప్స్ కాని పంపింగ్ మీన్స్ కోసం ఎక్కువగా వాడడం జరుగుతోంది. గతంలో మనం కొన్ని సబ్–మిషన్ ప్రాజక్ట్స్ చేపట్టడం జరిగింది. అందులో కడప జిల్లాలోని ఒంటిమిట్ట స్కీమ్, కరీంనగర్‌లోని మల్యాల స్కీమ్, ఒంగోలులోని వైపాలెం, నిజామాబాద్‌లో యాంచ, మహబూబ్‌నగర్‌లో కొల్లాపూర్, కాగ్న, కొడంగల్, మెదక్‌లో నారాయణఖేడ్ లాంటి అన్ని స్కీమ్స్‌లో ఈ ఏ.సి. పైపులు వాడడం వల్ల చాలాచోట్ల లీకేజీలు లాంటి ఎన్నో డిఫెక్ట్స్ నోటీసుకు వచ్చాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని 1998లో అందరు RWS చీఫ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ ఇన్ ఛీఫ్‌లతో ఒక కమిటీని ఫార్మ్ చేయడం జరిగింది. ఆ కమిటీ రికమండేషన్స్ ప్రకారం ఎ.సి. పైపుల వాడకాన్ని తగ్గించడం జరిగింది. ఎ.సి.కంటే తక్కువ ధరకు వచ్చే పి.వి.సి. పైప్‌లను కూడా ఎక్కువగా వాడుతున్నారు. టర్న్‌కీ బేసిస్ మీద చేస్తున్నాము. ఐ.ఎస్.ఐ. స్టాండర్డ్స్ ఉన్నవాటిని వాడుతున్నాము.

ఉ. 8.50

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ: హైడ్రాలిక్ ప్రెషర్‌కు ఏ పైప్స్ నిలబడతాయో డిసైడ్ చేయవలసింది టెక్నికాలిటీస్ బట్టి డిపార్ట్‌మెంటే. ఏ పైప్స్ వాడినా మాకు అభ్యంతరం లేదు. మినీ వాటర్ సప్లై స్కీమ్స్ అదే విధంగా ఈనాడు సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తున్న ఆర్.డబ్ల్యు.ఎస్ మనం కలసి తయారు చేస్తున్న అనేక ప్రాజెక్టులు దాని యొక్క నాణ్యత పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో ఉద్దానం, మద్రాసులో పెట్టారు దానికి ఒకరకమైన పైప్ వేశారు, వంశాధారకు ఒక రకమైన పైప్ వేశారు. పైప్స్ డిపెండింగ్ ఆన్ ది టెక్నికల్ అండ్ ఫైనాన్షియల్ వయబిలిటీస్. టెక్నికల్ వయబిలిటీకి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారా, ఫైనాన్షియల్

వయబిలిటీకి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారా అని మినిస్టర్ గారిని అడుగుతున్నాను which is the competent authority to finalise the design of the project అని చెప్పి మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, టెక్నికల్‌గా ఏదైతే సమంజసంగా ఉంటుందో, ఫైనాన్షియల్‌ని కూడా దృష్టిలో పెట్టుకొని ఆ యొక్క ఎస్టిమేట్స్ తయారు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నాణ్యత విషయం చెప్పారు, గతంలో ఈ పైప్స్ కొనుక్కోవడానికి కేంద్రీకృతం అవడం వల్ల ఎన్నో ఆరోపణలు రావడం వల్ల దీనిని టర్న్‌కీ బేసిస్‌లో కొని జిల్లాలో కాంట్రాక్టరు వాళ్లు ఫిక్స్ చేసినటువంటి విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. అక్కడక్కడా కొన్ని నాసిరకమైనటువంటి పి.సి.సి పైపులు కాని వేరే పైపులు కాని వాడడం ప్రభుత్వ దృష్టికి వచ్చింది, దానిని ఆలోచిస్తున్నాము. అలాగే ఈ మోటార్స్ ఏవైతే వాడుతున్నారో కొన్ని అసెంబుల్డ్ మోటార్స్ వాడడం వల్ల ఎలక్ట్రిసిటీకి ఎక్కువ కన్జంప్షన్ వస్తుందని కొన్ని ఫిర్యాదులు అందుతున్నాయి, వీటిని పరిశీలిస్తాము. అదే విధంగా నాణ్యతమైన పైప్స్ గాని మోటార్స్ కాని వాడేందుకు కృషి చేస్తాము.

## బాటసింగారం వద్దగల సంరక్షణ భూమిని అనాథలకు కేటాయించుట

ప్రశ్న నెం.22(7625-ఒ)

Sarvasri N. Indrasena Reddy(Malakpet), K. Satyanarayana(Sangareddy), M.A. Vema(Nagaram), M. Dharma Rao(Hanamkonda), Kota Srinivasa Rao(Vijayawada-East), K. Laxman(Musheerabad), M.S. Parthasarathi(Kadiri) and Dr.K. Haribabu(Visakahapatnam) - Will the Hon'ble Minister for Revenue be pleased to state:

a) Whether it is a fact that 1.19 acres of land under Sy.No. 375, Batasingaram (V), Hayathnagar (M) is a custtodian land; and
b) If so, whether there is any proposal with Government to allot this land for the purpose of Orphan and poor students belonging to local area?

**MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):**

a) Yes Madam
b) Yes Madam

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల ఉన్నటువంటి మండంలో ఒక వైపు మనం చెరువులను కాపాడాలని చెప్పి, కొత్తగా దాని కొరకు నీరు మీరు కొరకు డబ్బులు ఖర్చుపెడుతూనే, ఉన్నటువంటి చెరువులను కబ్జా చేస్తున్నటువంటి వాళ్లు కొందరు ఇతరత్రా కార్యక్రమాలకు యూజ్ చేస్తున్నటువంటి వాళ్లు, ప్లాట్స్ చేస్తున్నటువంటి వాళ్లు చాలా మంది ఉన్నారు. ఈ విషయమై అనేక సందర్భాలలో కంప్లయింట్ చేయడం జరిగింది. ప్రత్యేకంగా ఈ హయత్‌నగర్‌లో బాటసింగారం గ్రామంలో ఇక్కడ నుండి పార్టిషన్ టైమ్‌లో పాకిస్తాన్ వెళ్లినటువంటి వాళ్ల భూములు ఉన్నాయి, చెరువులు ఉన్నాయి. వాటి విషయంలో ఈ మధ్యన ఆక్షన్ వేశామని అన్నారు, చెరువు కబ్జా చేశారు, రోడ్లు వేశారంటే దాని కొరకు అక్ట్ చేస్తామని చెప్పారు, వాటిని కాపాడడానికి ప్రయత్నం చేస్తారా? అదే విధంగా ఈ ల్యాండ్‌ని పేదల కొరకు లేదా స్కూల్ బిల్డింగ్స్ కొరకు ఇస్తారా అంటే లేదని చెప్పారు. కనీసం ఆర్ఫన్ పూర్ స్టూడెంట్స్‌కి ఇవ్వడానికి ఎందుకు ఇబ్బంది వస్తుందని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతి రాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు రెండు అంశాలు చెప్పారు. వాటర్ బాడీస్ గురించి చెప్పారు. వాటిని ప్రొటెక్ట్ చేసే బాధ్యత మనందరి పైనా ఉంది. ఇప్పుడు క్వశ్చన్ అవర్ స్టార్ట్ చేసే ముందు మనకు గొడవ వాటర్ పైనే వచ్చింది.

అంత ప్రాముఖ్యత కలిగిన నీటిని మనందరం కలసి కాపాడవలసిన అవసరం ఉంది. దాంట్లో రెండవ అభిప్రాయం లేదని పెద్దలకు నేను మనవి చేస్తున్నాను. అయితే, రెండవ భాగానికి వచ్చేసరికి ప్రశ్నలో ఆయన ఏమన్నారంటే to allot this land for the purpose of orphan and poor students belonging to the local area అంటే ఏదైనా అలాంటి ప్రపోజల్ ప్రభుత్వం దగ్గరా ఉందా! లేదని నేను చెబుతున్నాను. ఎవాక్యుయేటెడ్ ప్రాపర్టీ ల్యాండ్స్ ఏవైతే ఉన్నాయో, అవన్నీ ఆ చట్టం ప్రకారంగానే చట్టంలో రూపొందించిన రూల్స్ ప్రకారంగా మనం చేసుకోవలసి ఉంటుంది. రూల్స్‌కి ఏదైనా ప్రతిపాదన పెట్టేది ఉంటే దానిని కన్సిడర్ చేసే అవకాశం ఉంటుంది. ఆ రూల్స్‌కి వ్యతిరేకంగా ఏదైనా ప్రతిపాదన ఉంటే అది మనం పరిష్కారం చేయడం చట్ట రీత్యా సాధ్యం కాదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, ఒక సర్వే నెంబరే ఇచ్చారు. కాని రెండు సర్వే నెంబర్లు ఉన్నాయి. రెండు సర్వే నెంబర్స్‌లో 13 ఎకరాల ల్యాండ్ ఉంది ఆ పదమూడు ఎకరాలలో మొన్న ఆక్షన్ చేస్తామని చెప్పారు. మేము ఆల్‌రడీ ఇది వీకర్ సెక్షన్స్‌కి కాని సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌కి కాని ఇవ్వమని చెప్పి రెకమండ్ చేయడం జరిగింది. కాని ఆ విధంగా చేయకుండా ఆక్షన్ పెట్టారు. ఆక్షన్‌లో ఎవరైతే ఆక్యుపెంట్స్ ఉన్నారో, ఇల్లీగల్‌గా ఎవరైతే రాయించుకున్నారో వాళ్లు కోర్టుకు వెళ్లారు. కాబట్టి, దానిని క్యాన్సిల్ చేస్తూ, దీనిని కాపాడడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? దాని మీద రోడ్లు వేశారు, ప్రయివేట్ ప్లాట్లు వేశారు. కలెక్టర్ గారు వచ్చి ఇన్స్‌పెక్ట్ చేసి రాళ్లు తీయించారు కాని రోడ్లు మాత్రం ఇప్పటికీ తీసి వేయలేదు. రోడ్లు అదే రకంగా ఉన్నాయి. రోడ్లు వేస్తున్నారు కాబట్టి రెండు విషయాలు: ఈ యొక్క ఎవాక్యుయేటెడ్ ప్రాపర్టీ ఏదైతే ఉందో, దానిని ప్రొటెక్ట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఇంతకు ముందు ప్రయివేట్ వ్యక్తుల పేర్లతో రాయించుకున్నటువంటి వారి పైన ఏ చర్య తీసుకున్నారు. ఈ రకమైన చెరువులను ఆక్యుపై కాకుండా చూడడానికి ప్రత్యేకంగా ఏ శ్రద్ధ తీసుకున్నారు.

శ్రీ పి. అశోక గజపతి రాజు : అధ్యక్షా, ఇక్కడ పెద్దలు సర్వే నెంబర్ ఒకటి వేశారు. అది ఎవాక్యుయేటెడ్ ప్రాపర్టీ అక్కడ నా ఇన్‌ఫర్మేషన్ ప్రకారం ఏమి లేదు. మిగతాది జనరల్ ఇష్యూస్ చెబుతున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, 316 పక్కనే ఉంది, అది కూడా చెప్పాము, లెటర్స్ ఇచ్చాము, రిప్రజెంటేషన్స్ ఇచ్చాము. దీని పైన .............

శ్రీ పి. అశోక గజపతి రాజు: అధ్యక్షా, ఈ ప్రశ్న వర్డింగ్స్ ఎలా ఉన్నాయంటే Whether it is a fact that 1.19 Acres of land under survey no. 375, Batasingaram (V), Hayathnagar (M) is a custodian land; and if so, whether there is any proposal with Government to allot this land for the purpose of Orphan and poor students belonging to local area? ఇది ప్రశ్న. జనరల్ ఇష్యూస్ అనేది we are here to help the poor people. It is our responsibility to the Government to do that. We are here to promote institutions for the welfare of our people. These are all general issues. So, neighbouring survey number if Hon'ble Member passed on his information. We will act as per law .

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి: అధ్యక్షా, నేను ...........

మేడమ్ స్పీకర్ : మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంటే పంపించండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఇన్‌ఫర్మేషన్ ఉంటే ఆ ప్రశ్నే అవసరం లేదు. Whether it is a fact that Ammakunta Tank in survey no. 361 Batasingaram (V) is a custodian land consist of 10.13 and survey no. 375 consist of 1.19 అనేటువంటిది ప్రశ్న. దానికి సంబంధించి, విలేజ్ ఒక్కటే, పక్కపక్కనే ఉంది, ఓనర్ ఒక్కడే. ల్యాండ్

విషయం తెలియదంటే నేనేమి చెబుతాను. కలెక్టర్ ఇన్స్పెక్ట్ చేశారు, దాని మీద యాక్షన్ ఇనీషియేట్ చేయించారు, మళ్లీ వారు కోర్టుకి వెళ్లారు, వెళ్లి స్టే తెచ్చుకున్నారు. మీరు మధ్యలో ఆక్షన్ పెడతామన్నారు. ఇవన్నీ విషయాలు మధ్యలో జరిగాయి.

శ్రీ పి. అశోక గజపతి రాజు: అధ్యక్షా, ఈ సర్వే నెంబర్‌లో జరిగింది నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంది. పక్కన సర్వే నెంబర్స్‌లో ఏమేమి జరుగుతున్నాయో నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ లేదు. అది జనరల్ పాలసీ ప్రకారంగా చట్ట రీత్యా, చట్టంలో ఏ అవకాశాలు ఇస్తారో, దానిని బట్టి గౌరవసభ్యులు చెప్పింది మేము చేయడానికి ప్రయత్నం చేస్తాము అంతకంటే ఏమి లేదు. నేనైతే అది రాయలేదు, ఎవరు రాసారో అన్నది ప్రశ్న. The Question that I am answering is LAQ No. 7625(O).
ఉ.9.00

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి: ఆ ప్రక్కనే ఉన్న ల్యాండ్‌ను ప్రయివేటు వ్యక్తులు , వారి పేర్ల మీద వ్రాసుకున్నారు. అక్కడ రోడ్డు వేస్తున్నారు. తాటి చెట్లు కొట్టి వేశారు. ఆ ల్యాండ్‌ను ప్రొటెక్ట్ చేస్తామని, ఇల్లీగల్‌గా ఆక్యుపై చేసుకున్న వారి మీద చర్య తీసుకుంటామని, దానికి సంబంధించిన ఆఫీసర్ల మీద చర్య తీసుకుంటామని, కోర్టులో ఉన్న కేసు మీద గట్టిగా కొట్లాడతామని హామీ ఇవ్వమని చెప్పండి.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: మాకు యాక్ట్ ఉంది. రూల్సున్నాయి. దాని ప్రకారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎవాక్యుయేటెడ్ ప్రాపర్టీపై రాష్ట్ర ప్రభుత్వానికి పేమెంట్సు ఇవ్వమన్నారు. అది చేశాము. Public interests are never going to be neglected by this Government.

## నల్లమడ నియోజకవర్గంలోని కొండకనాయనిపల్లి నుండి కమ్మవారిపల్లికి తారు రోడ్డు వేయుట

ప్రశ్న నెం . 23(7721)

సర్వశ్రీ పల్లె రఘునాధ రెడ్డి(నల్లమడ), కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం), పి.పుల్లారావు(చిలకలూరిపేట), ఆర్.సాయినాథ్‌గౌడ్(గూటి), శ్రీమతి ఎ.శారదాంబ (కల్యాణ్‌దుర్గ్)- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా:

అ) నల్లమడ నియోజకవర్గంలో కొండక నాయని పల్లి నుండి కమ్మవారి పల్లి వరకు తారు రోడ్డు వేయడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా?
ఆ) సదరు రోడ్డును వేసినట్లయితే రెండు మండలాల ప్రజలకు దాదాపు రోడ్డు సదుపాయం ఏర్పడుతుందనే విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, ఆ ప్రతిపాదనను ఎప్పటికి మంజూరు చేస్తారు?

**పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి ( శ్రీ ఎన్.జనార్థన్ రెడ్డి ):**

అ) అవునండీ
ఆ) అవునండీ.
ఇ) మంజూరు కోసం ఆ ప్రతిపాదనను పిఎమ్‌జిఎస్‌వై మూడవ దశ క్రింద నాబార్డు సమక్షంలో ఉంచడమైంది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః నా నియోజక వర్గంలో కొండకనాయని పల్లి నుండి కమ్మవారిపల్లి వరకు ఉన్న రోడ్డు అతి ప్రధానమైనది. కదిరి రూరల్, నల్లమడ మండలాలలోని నలభై హాబిటేషన్సులోని ప్రజలు సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. పిఎమ్‌జిఎస్‌పై క్రింద కాని నాబార్డ్ క్రింద కాని పెడతామని చెప్పారు. లేదా ఆర్ఐడిఎఫ్‌లో పెట్టి సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎ.శారదాంబః అధ్యక్షా, నా కల్యాణదుర్గ్ నియోజకవర్గంలో కలంపూర్ నుండి ములకనూరు వరకు ఉన్న రోడ్డు చాలా అస్తవ్యస్తంగా ఉంది. ఆ రోడ్డు గురించి సంవత్సరాలుగా ఏ మాత్రం చర్య తీసుకోలేదు. ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా ఉంది.దానికి సంబందించిన ప్రతిపాదన పంపించాము. అది ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

డా. ఎన్.జనార్ధన్ రెడ్డిః శారదాంబగారు చెప్పింది పరిశీలించి నాబార్డ్‌లో కాని ఇతరత్రా చేయడానికి ప్రయత్నం చేస్తాము. పల్లెరఘునాథరెడ్డిగారు చెప్పిన రోడ్డును పిఎమ్‌జిఎస్‌పై క్రింద కాని నాబార్డ్‌లోకాని తీసుకోవడం జరుగుతుంది.

## శ్రీశైలం, ఐ.టి.డి .ఎ.లో దినవేతన పనివారల సర్వీసుల క్రమబద్ధీకరణ

ప్రశ్న నెం .24( 7622 – హెచ్)

సర్వశ్రీ డి.ఎస్.రెడ్యానాయక్(డోర్నకల్), గుమ్మడి నర్సయ్య(ఎల్లందు), ఎం .శిఖామణి(కోడుమూరు), ఎన్.రాజలింగం(చేర్యాల), బి.సారయ్య(వరంగల్) – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ) శ్రీశైలం ఐటిడిఎ మాజీ ప్రాజెక్టు అధికారి, ఆయన అక్కడ పనిచేసినప్పుడు ఎం .ఎస్. నం .212, జి.ఓ.ను 1994లో 2వ చట్టాన్ని ఉల్లంఘించి 40 మంది దినసరి వేతన కార్మికుల సర్వీసులను క్రమబద్ధం చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖా మంత్రి (శ్రీమతి ఎమ్.మణికుమారి) ః**

అ) లేదండీ శ్రీశైలం మాజీ ప్రాజెక్టు అధికారి 22-4-94 తేది గల ఆర్థిక ప్రణాళిక /ఎఫ్.డబ్ల్యు.పిసి-3/శాఖ ఎంఎస్.నెం.212 జి.ఓ..ను ఉల్లంఘించి 19 మంది దినసరి కార్మికు సర్వీసులను మాత్రమే క్రమబద్దీకరించారు.
ఆ) 19 మంది దినసరి వేతన కార్మికుల క్రమబద్దీకరణను రద్దు చేయవలసిందిగా శ్రీశైలం ప్రాజెక్టు అధికారికి ఆదేశాలు ఇవ్వడమయింది. శ్రీశైలం ప్రాజెక్టు అధికారి 19 మంది దినసరి వేతన కార్మికుల క్రమబద్దీకరణను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. క్రమబద్దీకరణ ఉత్తరువుల రద్దు అయిన 19 మంది దినసరి వేతన కార్మికులు గౌరవ హైకోర్టును ఆశ్రయించారు. గౌరవ హైకోర్టు రిట్ పిటిషన్ నెం . 6451/2003లో డబ్లు.పి.ఎం .పి. నెం . 8426/2003 ద్వారా ఉత్తరువులను సస్పెండ్ చేసింది.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మేము అడిగిన ప్రశ్నకు లేదండీ అని సమాధానం చెబుతూనే పంతొమ్మిది మందిని దినసరి వేతన కార్మికుల క్రమబద్దీకరణ క్రింద తీసుకోవడం జరిగిందని చెబుతున్నారు. 1994లో డెయిలీ వేజెస్‌కాని, ఎన్.ఎమ్.ఆర్.లు కాని ఎటువంటి ఉద్యోగాలు నియమించవద్దని ఇదే అసెంబ్లీలో చట్టం చేశారు. ఆ చట్టానికి

విరుద్ధంగా ఆ అధికారి వారి వద్ద నుండి లక్షలాది రూపాయలు తీసుకొని పంతొమ్మిది మందిని ఉద్యోగంలోకి తీసుకోవడం జరిగింది. ఆ అధికారి మీద తీసుకున్న చర్య ఏమిటి? చట్టంలో అటువంటి కార్యక్రమాలు చేస్తే క్రిమినల్ కేసు పెట్టాలని, సస్పెండ్ చేయాలని ఉంది. అతని మీద చర్య తీసుకోలేదు. అనంతపురం జిల్లాలో ఈ చట్టం రాకముందు 1992లో ఒక గిరిజన అధికారి, ఎస్‌టి కులానికి చెందిన వ్యక్తిని దినసంరి వేతనం మీద రెగ్యులరైజ్ చేస్తే అతని పెన్షన్ ఆపారు. శ్రీమతి నాగమణి అనే ఐటిడిఎలో పనిచేసే ఆమె మీద వ్యతిరేకంగా ఆరోపణలు వస్తే ఆమెను సస్పెండ్ చేస్తారు. 1997 నుండి 2000 సంవత్సరం వరకు 1994 చట్టానికి విరుద్ధంగా చేసిన చిన్న వీరభద్రుడు అనే అతని మీద మాత్రం చర్య తీసుకోలేదు. అతని మీద అవినీతి ఆరోపణలు వస్తే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు ఎంక్వైరీ చేసి 8 ఛార్జెస్ ఫ్రేమ్ చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దాని మీద మీరు తీసుకున్న చర్య ఏమిటి? ఏ చర్య తీసుకోకపోగా పి.ఒ. ఐటిడిఎలో జాయింట్ డైరెక్టర్‌గా, అడిషనల్ డైరెక్టర్‌గా ప్రమోషన్స్ ఇచ్చారు. జిఎడి వారు కూడా ఈ అధికారి మీద చర్య తీసుకోమని డి.ఒ. ఎల్ఆర్. నం .4946/జిఎడి/24 ఫిబ్రవరి, 2001న గిరిజన శాఖకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. చార్జ్‌షీట్ ఫైల్ చేయమని చెప్పినా అతనికి రెండు రకాల ప్రమోషన్స్ ఇచ్చారు. దానిలో ఉన్న రహస్యమేమిటి? అతనికి ప్రమోషన్ ఇచ్చేటప్పుడు డిపిసి కండక్ట్ చేస్తారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు ఇచ్చిన దానిని డిపిసిలో పరిశీలించలేదా? దీనికి గల కారణమేమిటి? అతని మీద ఏమి చర్య తీసుకుంటారు. అతను అగ్రకులానికి చెందిన వ్యక్తి.

శ్రీమతి ఎమ్.మణికుమారిః గౌరవ సభ్యులు నలభై మందిని రెగ్యులరైజ్ చేయడం జరిగిందని చెప్పారు. కాని పంతొమ్మిది మందినని సమాధానం చెప్పడం జరిగింది. ఆ విధంగా చేయడానికి పిఒకి అధికారం లేదు. కాబట్టి రెగ్యులరైజ్ చేసిన వారిని మరల క్యాన్సిల్ చేయడం జరిగింది. డిపిసిలో అతని మీద ఎటువంటి ఎలిగేషన్స్ లేవని క్లియర్‌గా ఉండడం వల్ల ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః పంతొమ్మిది మందిని డెయిలీ వేజెస్ మీద పని చేసిన వారికి శాలరీస్ పేమెంట్ చేశారని పిఒ వారిని సస్పెండ్ చేశారు. కాని అపాయింట్‌మెంట్ చేసిన వారి మీద ఎందుకు చర్య తీసుకోరు? విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వారు ఛార్జెస్ ఫ్రేమ్ చేసి రిపోర్టు ఇచ్చారు. దాని మీద ఎందుకు చర్య తీసుకోరు.

శ్రీమతి ఎమ్.మణికుమారిః పంతొమ్మిది మందిని క్యాన్సిల్ చేయడం జరిగింది. డిపిసిలో ఎలిగేషన్స్ లేవని ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. డిపిసి పిలిచేటప్పుడు ఎటువంటి చర్య మా దృష్టికి రాలేదు. వేరే విషయాలు గౌరవసభ్యులు చెప్పారు. క్వశ్చన్ వేస్తే సరైన సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

మేడమ్ స్పీకర్ః ప్రశ్న నెం. 25(7624 – జె) పోస్ట్‌పోన్డ్ అట్ ది రిక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్.

## జూనియర్ లెక్చరర్లకు కెరీర్ ఎడ్వాన్స్‌మెంట్ స్కీం

ప్రశ్న నెం . 26(7625–డి)

సర్వశ్రీ నోముల నరసింహయ్య, సున్నం రాజయ్య – గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ) జూనియర్ లెక్చరర్లు, లెక్చరర్లుగా పదోన్నతి పొందేటప్పుడు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ వర్తింప చేయడం కోసం జూనియర్ లెక్చరరుగా వెచ్చించిన సేవలను పరిగణించే విషయమై సమాఖ్య ప్రతినిధులు ప్రభుత్వంతో ఒక ఒప్పందం కుదుర్చుకున్న మాట వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ ఒప్పందాన్ని ప్రభుత్వం అమలుపరిచిందా?
ఇ) కళాశాల అధ్యాపకుల బదిలీలను కౌన్సిలింగ్ సిస్టమ్ ద్వారా మాత్రమే జరుపుతామని ప్రభుత్వం వాగ్దానం చేసిన మాట వాస్తవమేనా?
ఈ) అయితే, ఆ విషయమై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందా?

**ఉన్నత విద్యా శాఖా మంత్రి (శ్రీ ఎస్.ఎమ్.డి.ఫరూఖ్):**

అ) అవునండీ.
ఆ) ఈ విషయాంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.
ఇ) అవునండీ.
ఈ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఉ.9.10

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు కొన్ని వాస్తవాలను ఒప్పుకున్నందుకు వారిని అభినందించాలి. వాస్తవ విషయాల విషయంలో రెండవ ప్రశ్నకు సంబంధించి ప్రభుత్వ పరిశీలనలో వున్నదని చెప్పారు. ఇది ఎంతకాలం పరిశీలనలో వుంటుంది అని నేను అడుగుతున్నాను. దీనికి ఏమైనా లిమిటేషన్ వుందా? దయచేసి లిమిటేషన్‌కు సంబంధించి వివరాలు చెప్పకుండా 6.3.2003 నాడు ఎవరినీ పిలవకుండా తమరినే పిలిచినారు. తమరి వర్గాన్నే పిలిచినారు. జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ వారు పెద్ద సభ పెట్టి 50 శాతం జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్‌ను డిగ్రీ కాలేజి లెక్చరర్లకు క్యారీఆన్ చేస్తామని చెబితే ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారని మీరు చెప్పారు. దీనిని మీరు ఎప్పటిలోగా చేస్తారు, తరువాత దీనికి సంబంధించినంతవరకు మీరు, ఆర్థికశాఖా మంత్రిగారు క్లియర్ చేసిన దానిలో ఆర్థిక పరంగా ఒక్క పైసాకూడా ప్రభుత్వం మీద భారం పడడంలేదా? దీనిని ఫైనాన్స్ మినిష్టరు గారు కూడా క్లియర్ చేసారని తెలిసింది. ఎందుకని అధికారులు దీనిని నాన్చుతున్నారు. వేలు వంకరబెడితే వెన్న వెళుతుందని వున్నదా? రెండవ విషయానికి సంబంధించి నేను అడిగేది ఏమిటంటే కౌన్సిలింగ్ విషయానికి వచ్చినప్పుడు చివరగా ఇది చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో వుంది. కౌన్సిలింగ్‌కి సంబంధించి ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని అంటున్నారు. ప్రభుత్వ పరిశీలనలో లేదని నేను అనడం లేదు. విద్యాబోధకులకు సంబంధించి ఒకచోట కౌన్సిలింగ్ వుంటే, మరొక చోట కౌన్సిలింగ్ లేదు. ఈ జూనియర్ లెక్చరర్లకు సంబంధించి వేలాది రూపాయలు మారుతున్నాయని నేను గతంలోనే చెప్పాను. దీనికి ఎవరిని తప్పు పట్టినా చేసేది ఏమీ లేదు గాని కౌన్సిలింగ్ పెట్టడానికి మీకు వచ్చినటువంటి హర్డిల్స్ ఏమిటి, ఎప్పటివరకు పెడతారని అడుగుతున్నాను.

శ్రీ ఎస్.ఎం.డి. ఫరూక్ : మేడం స్పీకర్ గౌరవసభ్యులు 'బి' ప్రశ్నకు సంబంధించి ప్రభుత్వానికి ఎలాంటి ఖర్చు జరగలేదని చెప్పడం జరిగింది. దాని కోసం నేను గాని, ఫైనాన్స్ మినిష్టరు గాని క్లియర్ చేసిన తరువాత ఫైనాన్స్ సెక్రటరీ గారు దానిని మరలా ఒకసారి పరిశీలన చేసిన తరువాత క్లియర్ చేయడం జరుగుతుంది. వారు అడిగినటువంటి కౌన్సిలింగ్ విషయమును కూడా యాక్టివ్‌గా పరిశీలన చేస్తున్నాము. డిపార్ట్‌మెంటల్‌గా ఇండికేటర్స్ పెట్టడం జరిగింది. ఇవన్నీ చేసిన తరువాత దానిని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని చెప్పి గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రిగారు చెప్పినట్లు ఎప్పటిలోగా ఫైనాన్స్ డిపార్టుమెంటులో క్లియర్ చేసి తెప్పిస్తారో మాకు స్పెసిఫిక్‌గా చెప్పండి. 2004వ సంవత్సరంలో చేస్తారా, లేక 2006వ సంవత్సరంలో చేస్తారా, ఎప్పటిలోగా చేస్తారో చెప్పండి. మీరు అనుకున్న తరువాత ఇప్పటికే 6 నెలలు దాటింది. ఏ టైంలో, ఏ మాసంలో చేస్తారో చెప్పండి.

శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ : ఇన్ని రోజులని ఈ రోజుకీరోజు చెప్పలేము. దానిని ఫైనాన్స్ డిపార్టుమెంట్‌లో ఎగ్జామిన్ చేస్తున్నారు. ఫైనాన్స్ మినిష్టరు గారు కూడా అదే చెప్పడం జరిగింది. త్వరలో క్లియర్ చేస్తామని చెప్పి గౌరవసభ్యులకు తెలియజేస్తున్నా ను.

శ్రీ వై. రామకృష్ణుడు : ఈ కెరియర్ అడ్వాన్స్ దానిమీద ఇంకా కొన్ని పర్టిక్యులర్స్ రావలసి వున్నందున పెండింగ్‌గా వుంది. ఆ పర్టిక్యులర్స్ వచ్చిన వెంటనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. దీనిలో ఎంత ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ వుంది, ఎంత లేదు అనే దానిమీద కొంత సమాచారం సేకరిస్తున్నాము.

## చెక్‌పోస్టుల వద్ద బహుళ ప్రయోజన ఆధునిక యంత్రాలను నెలకొల్పుట

ప్రశ్న నెం. 27 (8220)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రవాణా శాఖలో ఏకీకృత చెక్‌పోస్టులు, సరిహద్దు చెక్‌పోస్టులు, ఇంటర్మీడియెట్ చెక్‌పోస్టులు ఎన్ని ఉన్నాయి?
ఆ) అవినీతిని అరికట్టడం కోసం ఈ చెక్‌పోస్టులలో బహు ప్రయోజక ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేసే ప్రతిపాతన ఏదైనా ఉందా?
ఇ) అయితే, ఈ చెక్‌పోస్టులలో అట్టి యంత్రాలను ఎపుడు ఏర్పాటు చేస్తారు? అందుకు అయ్యే అంచనా వ్యయం ఎంత?

**రవాణా శాఖా మంత్రి ( శ్రీ యం. దామోదర్ రెడ్డి):**

అ) 5 ఏకీకృత చెక్‌పోస్టులు, ఏకీకృత చెక్‌పోస్టులతో పాటు 13 సరిహద్దు చెక్‌పోస్టులు, 4 అంతర్గత చెక్‌పోస్టులు ఉన్నాయి.
ఆ) లేదండి.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : స్పీకర్ మేడం, చెక్ పోస్టులలో ముఖ్యంగా మిషన్స్ నెలకొల్పడం లేదు అన్నారు. ఒక సిస్టం గురించి నేను స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ముఖ్యంగా ఈ ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టుల వద్ద వెహికల్స్ వేయింగ్ సిస్టం, వెహికల్స్ కౌంటింగ్ నెలకొల్పాలని అనుకుంటున్నారు. ఈ పద్ధతిని నెలకొల్పడం వలన చెక్‌పోస్టుల వద్ద ఎంత శాతం మేరకు అవినీతిని అరికట్టగలుగుతారు అని భావిస్తున్నారు. అదే విధంగా ఒరిస్సా, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో వాహనాలకు అమలుచేస్తున్న గ్రీన్ కార్డ్ సిస్టంను మన రాష్ట్రంలో కూడా అమలుచేయాలనుకుంటున్నారా? మన రాష్ట్రంలో గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్ రమారమి ఇన్నని మీరు అంచనా వేశారా? ఏ బరువైన వాహనం, ఎంత బరువుతో వెళ్లాలనేది రూపొందించారా? ఇటీవలి కాలంలో ఓల్వాస్ వాహనాలు ప్రధాన రోడ్లపైన తిరుగుతున్నాయి. వాటికి మీరు ఎలా చేస్తున్న లోడ్ కెపాసిటీ ఎంత? ఏ వాహనమైనా అదనంగా ఒక టన్ను బరువు

ఎక్కువ వేసుకుంటే ఎంత అపరాధరుసుం వసూలు చేస్తున్నారు? సంవత్సరానికి ఎంత అపరాధరుసుంను ప్రభుత్వం వసూలు చేస్తున్నది. అదే విధంగా ఓవర్ లోడింగ్, ఆరిజినేటింగ్ ప్లేసెస్ ఏవైనా మీరు గుర్తించారా? వాటి వివరములను మాకు తెలియజేస్తారా. అధ్యక్షా, మీరు అనుమతిస్తే ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తాను.

MADAM SPEKER : I am not giving permission. క్వొశ్చన్స్ మాత్రమే అడగండి.

శ్రీ చల్లా రామక్రిష్ణా రెడ్డి : ఒకే ఒక్క విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తాను. ఒక లారీ ఇచ్చాపురం నుండి తడ వరకు వెళ్లాలంటే అన్నీ సక్రమంగా వున్నప్పటికీ రెండు వేల రూపాయలు మాములు ఇవ్వవలసిన అవసరం వచ్చింది. అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ మొదలుకొని ఆర్.టి.ఓ., వరకు వారిని ఎన్నో రకాలుగా వేధిస్తున్నారు. ప్రభుత్వం వీటిని అరికట్టడానికి చర్యలు తీసుకోకపోతే, ఇకనుండి అయినా మీరు మీనమేషాలు లెక్కించకుండా ఏమైనా చర్యలు తీసుకుంటారా? అని నేను అడుగుతున్నాను. ఇదంతా అందరికీ తెలిసినటువంటి నగ్నసత్యం అయినప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం దృష్టికి ఎందుకు రాలేదని అడుగుతున్నాను.

శ్రీ యం. దామోదర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చాలా పెద్ద ప్రశ్న వేశారు. ఆ డిటెయిల్స్ అన్నీ డిఫరెంట్ డిపార్టుమెంట్స్, డిఫరెంట్ క్వొశ్చన్స్, ఇర్రెలెవెంట్ క్వొశ్చన్స్ కూడా వున్నాయి. వాటికి సంబంధించి సపరేట్ క్వొశ్చన్స్‌తో వస్తే మిగతా సమాధానాలు చెబుతాను. సభ్యులు ప్రధానంగా గూడ్స్ వెహికల్స్ గురించి అడుగుతున్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు మన రాష్ట్రంలో 5 వున్నాయి. వీటిని కమర్షియల్ టాక్సెస్ వాళ్లు సూపర్‌వైజ్ చేస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులలో లోమార్కెటింగ్, ఎక్సైజ్ ఇవన్నీ కూడా వుంటాయి. ఆ ప్రశ్నలు నాకు పోస్టయినవి. కమర్షియల్ టాక్సెస్ వారిని అడగాలంటే వారు సపరేట్‌గా క్వొశ్చన్స్ యిస్తే వారు సమాధానమిస్తారు. నాకు సంబంధించినంత వరకు గూడ్స్ వెహికల్స్ ఎన్ని వున్నాయి అన్నారు. ఇవి దాదాపు మన రాష్ట్రంలో 2,32,000 వున్నాయి. దానికి సంబంధించి గూడ్స్ వెహికల్స్‌కి మాక్జిమమ్ లోడ్ కెపాసిటీ ఎంత అని గౌరవసభ్యులు అడిగారు. 44 టన్నుల తూకం వున్నంతవరకు తీసుకొనివెళ్లవచ్చు. అదే విధంగా మిగతా 70 చెక్‌పోస్టులలోని 35 చెక్‌పోస్టులలో 5 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు, 8 బోర్డర్ చెక్‌పోస్టులు, 4 ఇంటర్వెల్ చెక్‌పోస్టులుగా వున్నాయి. గతంలో మాదిరి కాకుండా ఈ చెక్‌పోస్టులలో తరచుగా రెగ్యులర్ ఇన్‌స్పెక్షన్స్ అవుతున్నాయి. ఏ.సి.బి., రెయిడ్స్ కూడా అవుతున్నాయి. ఈ మధ్య కాలంలో చెక్‌పోస్టులకు వెళ్లడానికి ఏ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కూడా సిద్ధముగా లేడు. అంతేగాకుండా ఒక వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టింగ్ అయిన తరువాత 2 సంవత్సరములుగాని, 3 సంవత్సరములుగాని చెక్‌పోస్టులో వుండడానికి మేము అనుమతించడం లేదు. తరచుగా అక్కడి నుండి వారిని షిఫ్ట్ చేయడం కూడా జరుగుతుంది. గతంలో మాదిరి కాకుండా చెక్‌పోస్టులలో గత రెండు సంవత్సరముల నుండి దాదాపు 1,18,000 కేసులను రిజిస్టర్ చేయడం జరిగింది. మునుపటి పద్ధతిలో కాకుండా వీలైనంతవరకు కరప్షన్‌ను కంట్రోలు చేయాలనే ఉద్దేశ్యముతో చెక్‌పోస్టులలో పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER : Q.No.27(8220) is postponed at the request of the Member.

## పశ్చిమగోదావరి జిల్లాలో వ్యవసాయానికి నీరు విడుదల

ప్రశ్న నెం .28 (7615-సి)

సర్వశ్రీ వై.టి. రాజా(తణుకు), కె. రామచంద్రరాజు(ఉండి), జె. బాబాజిరావు(గోపాలపురం), బి. సత్యానందరావు (కొత్తపేట)– గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) వంతులవారీ విధానం క్రింద పశ్చిమ గోదావరి జిల్లాలో సాగునీటి నిమిత్తం నీటిని విడుదల చేయవలసిందిగా స్వాతంత్ర్యం రాకముందు రోజులలో ఒక జి.ఓ.ను జారీ చేసిన మాట నిజమేనా?

ఆ) గత 30 సంవత్సరాలుగా అమలుచేయని జి.ఓ.ను ప్రస్తుత రబీ సీజనులో మరల అమలులోకి తెచ్చిన మాట కూడా నిజమేనా?

ఇ) అయితే, ప్రభుత్వం జి.ఓ.ను మార్చడం గాని, రద్దు చేయడం గాని చేస్తుందా?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి ):**

అ) అవునండి. గోదావరి డెల్టాలో భూముల సాగునీటికి సంబంధించిన నియమాలకు వర్తించే జి.ఓ.లు ఉన్నాయి.

ఆ) అవునండి. రబీ ఎఫ్ 1412 నిమిత్తం ఆయకట్టును 19.1.1962 తేదీగల ప్రజా పనుల శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం.140లో పొందుపరచిన సూత్రాలపై ఖరారు చేయడమయింది.

ఇ) లేదండి.

ఉ.9.20

శ్రీ వై.టి. రాజాః అధ్యక్షా, దాదాపు 20, 30 సంవత్సరాల నుంచి ఈ టర్న్ సిస్టం అమలులో లేదు. మొన్న వచ్చినటు వంటి నీటి కొరత వల్ల మళ్లీ దాన్ని అమలులోకి తెచ్చారు. ఎప్పుడో బ్రిటిష్ కాలం నాడు చేసిన రూల్స్ ఇవి. అప్పటికీ ఇప్పటికీ భూముల్లో, కాంటూర్లలో తేడాలు వచ్చి పర్మిషన్ ఉన్న ప్రాంతాలలో కూడా నీరు అందని పరిస్థితులు ఏర్పడి ఒక గ్రామం రైతులు మరొక గ్రామం రైతులతో కొట్లాడే పరిస్థితి వచ్చింది. కాబట్టి లోకలైజేషన్‌కు సంబంధించిన జీఓ. ను మార్చి ఒక కాలువ క్రింద ఉన్నటువంటి ఆయకట్టంతటికీ నీరిచ్చే పరిస్థితులు తీసుకరావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిశీలన చేసి జీ.ఓ. ను మారిస్తే ఇబ్బందేమీ ఉండదు. బ్రిటిష్ కాలం నాటి జీ.ఓ. ను అమలుచేయడం వల్ల ఎగువ ప్రాంతాలకు నీరందని పరిస్థితి ఉంది కాబట్టి ఈ జీ.ఓ.ను మార్చడానికి మంత్రిగారు కృషి చేయాలని ఈసందర్భంగా కోరుతున్నాను.

శ్రీ కె. శ్రీహరిః అధ్యక్షా, గోదావరి డెల్టాలో ఈస్టర్న్, సెంట్రల్, వెస్టర్న్ డెల్టాలకు సంబంధించి సెకండ్ క్రాపులో ఆయకట్టుకు నీరు ఇచ్చే విషయంలో లోకలైజేషన్ ఆఫ్ రూల్స్ ఫర్ ఇరిగేషన్ కు సంబంధించి స్వాతంత్ర్యానికి ముందే 1934లోనే ఒక జీ.ఓ. జారీ చేశారు. అయితే సబ్‌సీక్వెంట్‌గా ఆ జీ.ఓ. ను మారుస్తూ వచ్చారు. 1961లో కాంప్రహెన్సివ్ రూల్స్ చేసి లోకలైజేషన్ ఆఫ్ సెకండ్ క్రాప్ ఆయకట్ ను దృష్టిలో పెట్టుకుని డీటెయిల్డ్ సర్వే చేసి 1962లో జీ.ఓ. నెం . 140 ను జారీ చేశారు. గోదావరిలో తక్కువ ఇన్‌ఫ్లోస్ ఉన్నపుడు ఈస్టర్న్, సెంట్రల్, వెస్టర్న్ డెల్టాస్‌లో లోకలైజేషన్ ఏవిధంగా చేయాలి, నోటిఫికేషన్ ఏవిధంగా చేయాలి, ఏఏ ఏరియాస్‌కు నీరివ్వాలన్నది ఈ జీ.ఓ. లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇన్‌ఫ్లోస్‌ను బేస్ చేసుకుని కలెక్టర్లు ఏవిధంగా చేయాలో చాలా స్పష్టంగా అందులో పొందుపరచడం జరిగింది. 2002 లో రబీకి సంబంధించినంత వరకు గోదావరిలో ఇన్‌ఫ్లోస్ తక్కువగా ఉండడం వల్ల ఈ జీ.ఓ. ను అమలు చేస్తూ నోటిఫికేషన్ చేశాం . దీనిపై గౌరవ సభ్యులు మాట్లాడుతూ, 1962లో జారీ చేసిన జీ.ఓ. రెలెవెంట్‌గా లేదు, ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దాన్ని మోడిఫై చేయాలని చెప్పారు. వారు చెప్పిన ట్లుగా దీన్ని ఎగ్జామిన్ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె. విశ్వనాథం(ఉంగుటూరు) : అధ్యక్షా, ఈ ఎల్‌జీఓ ను మొదలు అమలు చేయడం జరిగిందని చెప్పారు. సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు నిర్మించిన ఆనకట్ట ఉండడం వల్ల, ఆనాడున్న పరిస్థితులను బట్టి జీ.ఓ. ను అమలు చేయడం సమంజసమే. కాని తర్వాత మనం నూతనంగా నిర్మించిన బ్యారేజీ లో నీటి నిల్వ సామర్థ్యం పెంచుకోలేదు. పరిస్థితులను బట్టి, సామాజిక మార్పుల వల్ల వెస్టన్ కెనాల్ క్రింద అరభైవేల ఎకరాలకు సంబంధించి చెరువులకు నీరివ్వడానికి పర్మిషన్ ఇచ్చారు. అయితే నేడున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆనాడు జారీ చేయబడిన జీ.ఓ. ను మార్చడం లేదా రద్దు చేయవలసిన ఆవశ్యకత వుంది. లేకపోతే రైతులు ఆందోళన చెందే పరిస్థితి ఉంటుంది, ఎంతో ఇబ్బంది పడే పరిస్థితులున్నాయి. కాబట్టి మంత్రి గారు ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గోదావరి డెల్టా సిస్టం క్రింద 10,13,161 ఎకరాలను లోకలైజ్ చేశారు. ఇందులో 5,29,962 ఎకరాలు వెస్టన్ డెల్టా క్రింద, 4.83 లక్షల ఎకరాలు ఈ స్టన్, సెంట్రల్ డెల్టాల క్రింద ఉంది. మనం బ్యారేజీ నిర్మాణం చేసిన మాట వాస్తవమే అయినా స్టోరేజీ కెపాసిటీని మనం పెంచుకోలేకపోయాం . గోదావరి ఇన్‌ఫ్లోస్ బట్టి డెల్టాలో లోకలైజేషన్ చేయవలసిన అవసరం ఉంటుంది. ఇన్‌ఫ్లోస్ బాగా ఉన్నపుడు ఈ పరిస్థితి ఎప్పుడూ ఉత్పన్నం కాలేదు. రబీలో ఈ ఇన్‌ఫ్లోస్ తగ్గాయి కాబట్టి ఈ పరిస్థితి ఉత్పన్నమై ఈ జీ.ఓ. ను మార్పు చేయవలసిన అవసరం కనబడుతోంది. ఏదేమైనా గౌరవ సభ్యులు సూచించిన విధంగా 1962 నుంచి 2003 వరకు కొన్ని మార్పులు, చేర్పులు వచ్చాయి కాబట్టి దాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ జీ.ఓ .ను ఎగ్జామిన్ చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## రాజమండ్రి సమీపానగల పిచ్చుకలంక అభివృద్ధి

ప్రశ్న నెం .29(7627-వి)

సర్వశ్రీ బండారు సత్యానందరావు, శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం) – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగు నీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాజమండ్రి దగ్గర ఉన్న పిచ్చుకలంక వద్ద గోదావరి నదిలో జాతీయ జల మార్గాన్ని అభివృద్ధి పరచేందుకు ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి(శ్రీ కడియం శ్రీహరి):**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

## గ్రామీణ ప్రాంతాలలో శిశుసదన కేంద్రాల ఏర్పాటు

ప్రశ్న నెం. 30(8046)

సర్వశ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకశిర), పి. వేణుగోపాల్ రెడ్డి, బి. నారాయణ రెడ్డి (అనంతపూర్), వై.జి. శివరామిరెడ్డి(ఉరవకొండ), కె. సూర్యప్రతాప్ రెడ్డి (ధర్మవరం)– గౌరవనీయులైన మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గ్రామీణ ప్రాంతాలలోని తల్లిదండ్రులు తమ పసిపిల్లల భద్రతను కుటుంబంలోని పెద్ద పిల్లలకు అప్పగించి, దినసరి వేతనాల కొరకు బయటికి వెళుతున్నారని, ఈ పద్ధతిని తొలగించడానికి గ్రామీణ ప్రాంతాలలో క్రెచ్ సెంటర్లను(శిశు సంరక్షణా కేంద్రాలు) స్థాపించుటలకు ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నదా?
ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి( శ్రీమతి ఎస్. సరస్వతి):**

అ) అవునండీ
ఆ) జాతీయ శిశు విహార నిధి పథకం క్రింద స్వచ్ఛంద సంస్థల ద్వారా రాష్ట్రంలో 505 శిశు విహార కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నది. మరియు 869 కేంద్రాల కొరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతున్నది. పై వాటికి అదనంగా పిల్లల భద్ర తను చేపట్టేందుకు తగినంత స్థలం, శాశ్వత భవనవం కలిగినట్టి ప్రస్తుత అంగన్‌వాడీ కేంద్రాలలో వినూతన పథకంగా 75 డే కేర్ సెంటర్లను మంజూరు చేయడమైనది. డే కేర్ సెంట్లర్లకు కేంద్ర ప్రభుత్వం బడ్జెటును సమకూరుస్తుంది.

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి: అధ్యక్షా, గ్రామాలలో శిశు విహార కేంద్రాలను నిర్వహించడమన్నది ఒక మహత్తర కార్యక్రమం . కాని ఇది చూస్తుంటే కేవలం కేంద్రప్రభుత్వం యొక్క పథకంగానే కనబడుతోంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనికి ఏదైనా మ్యాచింగ్ గ్రాంటును ఇచ్చి ప్రతి గ్రామంలో వీటిని ఏర్పాటు చేసే పరిస్థితి ఏదైనా ఉందా? రెండవదేమంటే, ప్రస్తుతం ఎక్కడ వెళ్లి చూసినా కూలీలు చాలా ఎక్కువై పోయారు. వర్షాలు సరిగా పడకపోవడం వల్ల , కరువు కాటకాలు ఏర్పడి చాలామంది కూలీలుగా మారారు. సన్నకారు, చిన్నకారు రైతులు కూలీలుగా మారిన పరిస్థితులున్నాయి. ఇంట్లో ఉన్న వాళ్లంతా కూలీలకు వెళ్లిపోతారు. కాబట్టి చిన్నపిల్లలను పెద్ద పిల్లల వద్ద విడిచిపోయే పరిస్థితి ఉంది. స్వచ్ఛంద సంస్థల ద్వారా శిశు విహార్లను నిర్వహిస్తున్నామని చెప్పారు గాని ఆ సంస్థల పరిస్థితి ఏవిధంగా ఉందో మనకందరికీ తెలిసిందే. కొన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి, కొన్ని కార్య క్రమాలు జరగడం లేదు. కాబట్టి ప్రభుత్వమే ఈ కార్యక్రమాన్ని అమలు చేసే విధంగా ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి ఎస్. సరస్వతి: అధ్యక్షా, ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉండే క్రెచ్ సెంటర్లే గాకుండా డే కేర్ సెంటర్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఇవే గాకుండా రాష్ట్రంలో దాదాపుగా 54133 అంగన్‌వాడీ సెంటర్లను కూడా ఏర్పాటు చేశాం . వెయ్యి మంది జనాభా ఉన్న ప్రతి ప్రాంతంలో , అదే విధంగా ఐదు వందల మంది ఉన్న ఎస్.సి., ఎస్.టి హేబి టేషన్స్‌లో ఈ అంగన్‌వాడీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే, దాదాపుగా రాష్ట్రంలో 1,24,12,697 మంది లబ్ధిదా రులు ఈ డిపార్టుమెంటు క్రింద బెనిఫిట్ పొందుతున్నారు.
ఉ. 9.30

## కోట, వాకాడులలో ఐ.టి.ఐ ల నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 30-ఎ(8798-సి)

శ్రీ వి. వేణుగోపాల రెడ్డి(కావలి), శ్రీ ఎ. ప్రభాకర రెడ్డి (అల్లూరు) – గౌరవనీయులైన సాంకేతిక విద్య, శిక్షణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) 5 కిలోమీటర్ల మధ్య దూరం ఉన్న కోట–వాకాడులలో వేర్వేరుగా రెండు ఐ.టి.ఐలను ఏర్పాటు చేసిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ఈ భవనాల నిర్మాణం పై ఖర్చు చేసిన మొత్తమెంత? ఈ భవనాలను స్వాధీనపరచుకోవడం జరిగిందా?

ఇ) రెవెన్యూ డివిజినల్ ప్రధాన కార్యస్థానం, ఉత్తమ విద్యా కేంద్రమైన కావలిలో ప్రభుత్వ ఐ.టి.ఐను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**సాంకేతిక విద్య, శిక్షణ శాఖ మంత్రి (శ్రీ ఎన్. ఆంజనేయులు):**

అ) అవునండీ
ఆ) రెండు భవనాలలో ఆ ఐ.టి.ఐలు పని చేస్తున్నాయి. వరుసగా చిట్టేడు (కోట) ఐ.టి.ఐ పై రు. 114.96 లక్షల మొత్తాన్ని, వాకాడులోని ఐ.టి.ఐ పై రు. 81.93 లక్షల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది.
ఇ) లేదండీ

శ్రీ వి. వేణుగోపాల రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు. రెండు ఐ.టి.ఐలు 5 కి.మి దూరంలో పెట్టారు. అదొకటి. అదే విధంగా వాకాడు-కోట వద్ద అంటే చిట్టేడు వద్ద కట్టిన వాటిలో సుమారు రు. 2 కోట్లు ఖర్చు చేశారు. చిట్టేడులో గల గర్ల్స్ ఐ.టి.ఐ ను నెల్లూరుకు మార్చారా, లేదా? అక్కడ గల వాటర్ ప్రాబ్లమ్ వల్ల

కానీ, సెక్యూరిటీ ప్రాబ్లమ్ వల్ల కానీ నెల్లూరుకు మార్చిన మాట వాస్తవం అవునా, కాదా? గతంలో 5 కి.మి దూరంలో మాజీ ముఖ్యమంత్రి జనార్ధన రెడ్డిగారు కానీ, మాజీ మంత్రి శ్రీనివాస రెడ్డిగారు కానీ వారి ప్రాంతాలలో రెండు ఐ.టి.ఐలను కనీసం మండల హెడ్క్వార్టర్స్ కాకున్నా పెట్టారు. కావలిలో 1 లక్ష జనాభా ఉంది. అనేక కాలేజీలున్నాయి. ఇటువంటి చోట ఐ.టి.ఐ పెట్టకపోవడం కరెక్ట్ కాదు. మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. కారణం ఏమంటే, గతంలో కావలిలో ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ సెంటర్ ఒకటి పెట్టారు. అక్కడ పెద్ద బిల్డింగ్ కట్టారు. హెవీ మిషన్స్ పెట్టారు. కానీ రెండు సంవత్సరాల తరువాత దానిని మూసివేశారు. బిల్డింగ్, మెషిన్స్ ఉపయోగం లేకుండా ఉన్నాయి. కనీసం వాటిని ఉపయోగించుకోడానికి కావలిలో ఐ.టి.ఐ పెట్టవలసిన అవసరం ఉంది. అందుకు ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను. వాకాడులో రెండు భవనాలను ఆక్యుపై చేశామన్నారు. ఇది సత్యదూరం. వాకాడులో బిల్డింగ్ ఇంతవరకూ ఆ కాంట్రాక్టర్ హ్యాండోవర్ చెయ్యలేదు. పెయింటింగ్ పని పూర్తి కాలేదు. ఈ రోజుకీ ప్రైవేటు బిల్డింగ్‌లో నడుస్తోంది. దానిని కూడా త్వరగా పూర్తి చెయ్యాలి. కావలిలో ప్రభుత్వం తరఫున ఐ.టి.ఐ కట్టాలని అడుగుతున్నాము. ఎప్పటి లోగా కడతారనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): అధ్యక్షా, కోట, వాకాడు ఐ.టి.ఐలు స్వాధీనం చేసుకుని ఆ రెండూ పని చేస్తున్నాయని అన్నారు. ఇప్పుడే రెండు నిమిషాల క్రితం ఫోన్ చేసి విషయం కనుక్కున్నాను. వాకాడు ఐ.టి.ఐ కు దాదాపు రు. 82 లక్షలు ఖర్చు చేశారు కానీ ఇంత వరకూ బిల్డింగ్ పూర్తి కాలేదు. తలుపులు పెట్టలేదు. పెయింటింగ్ పూర్తి కాలేదు. స్వాధీనం చేసుకోలేదు. ఇప్పటికీ రెంట్ బిల్డింగ్‌లోనే నడుస్తోంది. మంత్రిగారికి సమాచారం ఇచ్చిన వారెవరో తెలుసుకోవాలని కోరుతున్నాను. చిట్టేడులో వచ్చిన బాలికల ఐ.టి.ఐను నెల్లూరుకు ఎందుకు షిఫ్ట్ చేశారు, అంత భవన వసతి ఉండి కూడా? చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు(ఎల్లారెడ్డి): అధ్యక్షా, వాకాడులో భవనాన్ని స్వాధీనం చేశారనేది తెలిసింది. అటువంటిదేమయినా తప్పుడు సమాచారం ఇస్తే చర్య తీసుకోవడం జరుగుతుంది. కావలిలో ఐ.టి.ఐ కావాలని ప్రభుత్వం వద్దకు ప్రతిపాదన రాలేదు.

ఇంతకు ముందు రాష్ట్రంలో 123 జి.వొ ప్రకారం ప్రతి నియోజక వర్గంలో ఐ.టి.ఐ లేదా ఐ.టి.సి పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. 294 నియోజక వర్గాలలో ఒక ఐ.టి.ఐ, లేదా ఒక ఐ.టి.సి ఉన్న నియోజక వర్గాలు 172 ఉన్నాయి. ఒకటి కంటే ఎక్కువ ఉన్నవి 102 ఉన్నాయి. కేవలం 20 నియోజక వర్గాలలో ఐ.టి.ఐ కానీ ఐ.టి.సి కానీ ఏదీ లేదు. ఈ విధంగా వివిధ జిల్లాలలో ఉంది. కావలిలో కానీ ఎక్కడయినా కానీ పొటెన్సీ ఉంటే, ఐ.టి.ఐ లేదా ఐ.టి.సి పెట్టాలంటే, నోటిఫికేషన్ వచ్చిన తరువాత దరఖాస్తు చేసుకుంటే పరిశీలించడం జరుగుతుంది. డిసెంబరులో నోటిఫికేషన్ వస్తుంది. అప్లికేషన్ పెట్టుకుంటే, పొటెన్సీ ఉంటే పరిశీలించి, ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది.

శ్రీ వి. వేణుగోపాల రెడ్డిః వాకాడు వద్ద బిల్డింగ్ పూర్తయినట్లు తెలిసిందన్నారు. తెలియడం కాదు. ఈ రోజుకీ కాంట్రాక్టర్ హ్యాండోవర్ చెయ్యలేదు. నేను అనేది 5 కి.మి దూరంలో హెడ్ క్వార్టర్స్ కాని చోట కూడా రెండు ఐ.టి.ఐలకు రు. 2 కోట్లు ఖర్చు చేశారు. కావలిలో ఎన్నో విద్యా కేంద్రాలున్నాయి. లక్ష జనాభా ఉంది. ఐ.టి.సి పెట్టి ఎత్తి వేసిన పరిస్థితి వచ్చింది. ఎందుకంటే ఐ.టి.ఐ లేక ఐ.టి.సి తీసివేశారు. ఐ.టి.ఐను తప్పకుండా పెట్టవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులుః వాకాడు భవనం పూర్తయినట్లు అనలేదు. దాని మీద రు. 81 లక్షల 93 వేల మార్చి 2003 వరకూ ఖర్చు అయిందని చెప్పాను. ఆ భవనాన్ని 17.9.03న స్వాధీన పరుచుకున్నట్లు తెలిసింది. ఈ విషయంలో కొత్తగా ఐ.టి.ఐ కానీ ఐ.టి.సి కానీ కావాలంటే నోటిఫికేషన్ వచ్చినప్పుడు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చెయ్యడం జరుగుతుంది. ఇవి రెండూ గతంలో శాంక్షన్ అయినాయి. రెండిటి మీదా రు. 2 కోట్ల వరకూ ఖర్చు చెయ్యడం జరిగింది.

## మహబూబ్‌నగర్ జిల్లాలో కొత్తూరు – తిమ్మాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటుచేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 30– బి (8800 – సి)

డా. పి. శంకర్ రావు (షాద్‌నగర్)– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) మహబూబ్‌నగర్ జిల్లా, షాద్‌నగర్ నియోజక వర్గంలోని కొత్తూరు–తిమ్మాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి సంవత్సరం 15కు పైగా అగ్ని ప్రమాదాలు సంభవించినదు వల్ల, పెద్ద యెత్తున ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతున్న విషయం వాస్తవమేనా?
ఆ) కొత్తూరు–తిమ్మాపూరు పారిశ్రామిక కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా?
ఇ) అయితే, అగ్నిమాపక కేంద్రాన్ని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

**హోం శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్ గౌడ్)ః**

అ) లేదండీ
ఆ) లేదండీ
ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు

డా. పి. శంకర్ రావుః మంత్రిగారు నో అని సమాధానం చెప్పారు. నేను ప్రత్యేకంగా మీ ద్వారా వారి దృష్టికి తేదలుచుకున్నాను. ఈ హైటెక్ ప్రభుత్వంలో హైటెక్ వాస్తవాలు ప్రభుత్వానికి తెలియకుండా ఉన్నాయా? తెలియకపోతే తెలుసుకుని.....

మేడమ్ స్పీకర్ః ప్రశ్న అడగండి.

డా. పి. శంకర్ రావుః వినండి అధ్యక్షా. వాస్తవాలు తెలియచేస్తున్నాను. వారు నో అన్నారు. ఒక వేళ వాస్తవాలు ఉంటే ఫైర్ స్టేషన్‌ను కన్సిడర్ చెయ్యాలని కోరుతున్నాను. 1976లో వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఇండస్ట్రియల్ ఏరియా, బ్యాక్‌వర్డ్ ఏరియాలో ఫైర్ స్టేషన్ వచ్చింది. పోయిన సంవత్సరం నందిగామ గ్రామం వద్ద మార్చిలో ఒక ఫైర్ యాక్సిడెంట్ జరిగింది.. ఒక లారీ, మారుతీ వ్యాన్ ఢీకొని భార్యా భర్తలు మంటలు ఎక్కి, ఆన్ ది స్పాట్ చనిపోయారు. అదే విధంగా పోయిన సంవత్సరం మార్చిలో షార్ప్ ఆర్గానిక్స్ కంపెనీ, కొత్తూరులో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. అక్కడ పని చేసే ఇద్దరు పర్సన్స్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ చనిపోయారు. రు. 1 కోటి వరకూ ప్రాపర్టీ లాస్ అయింది. అదే విధంగా పండోనిగుడా వద్ద చేగూరులో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి సుమారు వంద ఇళ్లు కాలిపోయాయి. 50 మందికి గాయాలు అయ్యాయి. హాస్పటల్‌లో అడ్మిట్ అయ్యారు. పశువులు వేలాది సంఖ్యలో చనిపోయాయి. రెండు సార్లు అమిత్ కాటన్ మిల్స్‌లో ఫైర్ యాక్సిడెంట్స్ జరిగాయి. సుమారు రు. 1 కోటి వరకూ ప్రాపర్టీ లాస్ అయింది. అంకిరెడ్డిగుడాలో కాటన్ మిల్లుకు ఫైర్ యాక్సిడెంట్ అయింది. వివేక్ టెక్స్‌టైల్ మిల్స్‌లో గత జూన్‌లో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. ఈ రకంగా జరిగితే మంత్రిగారు జరగలేదు అంటున్నారు. వారికి తప్పుడు సమాచారం ఇచ్చారు.

దీని విషయంలో వాస్తవాలు తెలుసుకుని తప్పకుండా కన్సిడర్ చెయ్యాలి. గత అసెంబ్లీలో మేము అడిగితే కన్సిడర్ చేస్తామన్నారు. కానీ ఇంత వరకూ చెయ్యలేదు. వాస్తవాలు తెలుసుకుని, నేను చెప్పిన దానిలో ఫ్యాక్ట్స్ ఉంటే తప్పకుండా కన్సిడర్ చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః గౌరవ సభ్యులు చెప్పారు. మొత్తం 15 ఇన్సిడెంట్స్ జరిగాయి. కాకపోతే డిఫరెంట్ డిఫరెంట్ ఇయర్స్‌లో జరిగాయి. ఒకే సంవత్సరంలో కాదు. 1999లో 3 సంఘటనలు, 2001లో 5 సంఘటనలు, 2002లో 5 సంఘటనలు,2003లో ఇప్పటి వరకూ రెండు సంఘటనలు జరుగుతూ వచ్చాయి. రు. 84 లక్షల 38 వేల 800 మేరకు అగ్ని ప్రమాదాలలో నష్టం వచ్చింది.

ఉ.9.40

1,64,25,600 ల వరకు ప్రాపర్టీస్ డామేజ్ కాకుండా సేవ్ చేయడం అయింది. కొత్తూరు ఏరియా అంతా చందులాల్ బారాదరీ ఫైర్‌స్టేషన్ కవర్ చేస్తుంది. ఇక్కడ నేను గౌరవ సభ్యులతో అగ్రీ అవుతున్నాను. ఆ ప్రాంతమంతా ఇండస్ట్రియల్ ఎస్టేట్. నాకు కూడ తెలుసు, ఎందుకంటే అది మా జిల్లా ప్రక్కనే ఉంది. పారిశ్రామికంగా బాగా ఎదుగుతున్న ప్రాంతం అది. అక్కడ ఫైర్ స్టేషన్ అవసరం ఎంతో ఉందని మా డిపార్టుమెంట్ కూడ గుర్తించింది. దీనికి సంబంధించి రిపోర్టును నేను డిపార్టుమెంట్ నుండి కూడ తెప్పించుకొంటున్నాను. అయితే మాకు ఉన్న కొన్ని డిఫికల్టీస్ వల్ల ఏర్పాటు చేయలేకపోతున్నాం . మా డిపార్టుమెంట్‌లో దాదాపు 30 శాతం వరకు వేకన్సీలు ఉండటం వల్ల కొంచెం ప్రాబ్లమ్ వచ్చింది. ఆ వేకన్సీలన్నింటిని ఫిల్ అప్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం . కాబట్టి వారు కోరిన విధంగా తప్పకుండా కొత్తూరులో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ప్రయత్నం చేస్తామని తెలియచేసుకొంటున్నాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము – 1)

MADAM SPEAKER: Question Hour is over. All the papers are deemed to have been laid on the Table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of 19th Annual Report of Andhra Pradesh Meat Development Corporation Limited for the year 1995-96, as required under Section 19(4) of the Companies Act, 1956, together with the reasons for the delay.
2. A copy of Administration Report of Transmission Corporation of Andhra Pradesh Limited for the year 1999-2000, as required under Section 75(1) of Electricity Supply Act, 1948.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : మేడమ్ స్పెషల్ మెన్షన్ . Please allow two minutes, Madam.

మేడమ్ స్పీకర్ : రెండు నిమిషాలంటారు మళ్లీ డైవర్ట్ అయిపోతారు. Minister for Cooperation to move the motion.

## ప్రభుత్వ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల (రెండవ సవరణ) బిల్లు – 2003

SRI CHIKKALA RAMACHANDRA RAO, MINISTER FOR COOPERATION: Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Second Amendment) Bill, 2003."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Cooperative Societies (Second Amedment) Bill, 2003."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : మేడమ్, రెండు నిమిషాలు మేడమ్ స్పెషల్ మెన్షన్ కింద ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : రెండు నిమిషాలు అని చెప్పి మాట్లాడుతారు, అది రెండు గంటల వరకు పోతుంది.  I have been observing this since four days.

SRI J.C.DIWAKAR REDDY: Madam, I will give assurance from our side on this.

MADAM SPEAKER: What do you want to say?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మొట్టమొదటగా మీకు నా ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను. అనంతపురం జిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేవు......

మేడమ్ స్పీకర్ : దాని గురించి రేపు మాట్లాడండి. ఐ విల్ అలౌ.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : వినండి మేడమ్. రెండు నిమిషాలు వినడానికి కూడ మీకు కష్టం ఏమిటి మేడమ్? నాలుగు సంవత్సరాల నుండి వర్షాలు లేవు. జిల్లాలో మొత్తం 20 లక్షల ఎకరాలో వేరుశనగ పంట వేయవలసి ఉండగా, ఏ చెవిటి మేఘమో, ఏ కుంటి మేఘమో వచ్చి, అక్కడక్కడ మొదట్లో కురిసిన వర్షం చూసి రైతులు ఆశతో 16 లక్షల ఎకరాల్లో వేరుశనగ విత్తులు నాటారు. ఇంకా నాలుగు లక్షల ఎకరాల్లో అసలు పంటే వేయలేకపోయారు. వేసిన 16 లక్షల ఎకరాల్లో మొలకెత్తింది కొంత, మొలకెత్తనిది కొంత. ఈ రోజు వర్షాలు రానందువల్ల మొత్తం 16 లక్షల ఎకరాల పంట నాశనమైపోయింది......

MADAM SPEAKER: No, I will not allow.  What is this?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : ప్రక్కన కర్ణాటక రాష్ట్రం ఎటువంటి ప్రచారం, ఆర్భాటం లేకుండా ....

(మైక్ కట్ చేయబడింది )

Madam, what is this?  My request through you to the Government is... It is not a controversial thing. ఈ 16 లక్షల ఎకరాల్లోని పంట ఎండిపోయే పరిస్థితి ఉంది. ప్రక్కన కర్ణాటక రాష్ట్రం కృత్రిమ వర్షాలు కురిపిస్తున్నది. ఎటువంటి ప్రచారం కాని, అడ్వర్టజ్‌మెంట్‌లు లేకుండా మేఘ మథనం కొనసాగిస్తున్నారు. కాని ఇక్కడ మేఘ మథనం చేస్తామని చెప్పారు కాని ఇంతవరకు విమానాలు రాలేదు, మెటీరియల్ రాలేదు, తగిన సామగ్రిని సమకూర్చలేదు. మేఘాలు లేని కారణంగా వర్షాలు కురవడం లేదు. కాబట్టి హెచ్.ఎల్.సి. నుండి మనకు రావలసిన 31,32 టిఎంసిల నీటిని కాకపోయినా కనీసం 19 టిఎంసిల నీటిని అయినా ..........

మేడమ్ స్పీకర్ : నేను ముందే చెప్పాను, ఇలా ఇష్యూను డైవర్ట్ చేస్తారని.  No, I will not allow if you want to speak like this.

SRI J.C.DIWAKAR REDDY: It is not a disputed matter, Madam.  అధ్యక్షా, ఈ పరిస్థితుల్లో అనంతపురం జిల్లా డిసిసి ప్రెసిడెంట్ మాజీ ఎం.పి. అయిన అనంత వెంకట్రామరెడ్డితోపాటు, ఎనిమిది మంది నాయకులు హంగర్ స్ట్రైక్ చేస్తున్నారు. ఇవాళ్టితో ఎనిమిదవ రోజుకు చేరుకున్నది. అయినప్పటికీ ప్రభుత్వం కొంచెం కూడ స్పందించడం లేదు. నిన్న మేము మంత్రి కడియం శ్రీహరితో మాట్లాడం . నేను ఒకటే మనవి చేస్తున్నాను, నిన్న మనం మాట్లాడుకున్న మాటలను అయినా ఆ హంగర్ స్ట్రైక్ చేస్తున్న వారికి కన్వే చేసి, వారి దీక్షను విరమింప చేయమని కోరుతున్నాను. నేనేమి సాగునీరు కూడ కోరడం లేదు, తాగేందుకు కనీసం మంచినీళ్లు అయినా ఇప్పించమని కోరుతున్నాను......

(మైక్ కట్ చేయబడింది )

మేడమ్ స్పీకర్ : ఏమిటండీ ఇది ? రెండు నిమిషాలన్నారు.

SRI J.C.DIWAKAR REDDY: I am just appealing to the Government, Madam.

MADAM SPEAKER: There are certain procedures. What is this? It is not correct. It is not proper.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది సభ్యుల నుండి అంతరాయం )

మనం ఎందుకండీ ఈ రోజు తొందరగా క్వశ్చన్ అవర్ ముగించుకున్నది? మీ నాయకుడు కూడ చెప్పారు, ఇవ్వాళ ఇష్యూని కంప్లీట్ చేయాలని. ఇట్లా టైమ్ వేస్ట్ చేస్తే ఎట్లా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : మేడమ్, అనంతపురం జిల్లా డిసిసి ప్రెసిడెంట్‌తోపాటు 8 మంది తొమ్మిది రోజుల నుండి ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు. నిన్న హెచ్.ఎల్.సి. నుండి వాటర్‌ను ఎట్లా తీసుకోవాలనే దాని గురించి కడియం శ్రీహరితో మాట్లాడటం జరిగింది. మేము ఇవ్వాళ అడుగుతున్నది పంటలకు నీరు అడగటం లేదు, కేవలం త్రాగేందుకు నీళ్ల అడుగుతున్నాం . దానికి కొంతవరకు ప్రభుత్వం స్పందించింది. ఆ స్పందననే మీరు హంగర్ స్ట్రైక్ చేస్తున్న వారికి కన్వే చేయండి. కలెక్టరుకు ఆదేశాలు ఇవ్వండి. దీక్ష చేస్తున్న వారిని లేపేందుకు ప్రయత్నం చేయమని మీ ద్వారా కోరుతున్నాను. ఇదేదో ప్రభుత్వాన్ని క్రిటిసైజ్ చేయడానికో లేదా ఇంకొక దానికో మాట్లాడటం లేదు. అక్కడ ఉన్నటువంటి ఎనిమిది మంది ప్రాణాలను రక్షించండి. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : మేఘ మథనం జరగలేదని గౌ.సభ్యులు చెపుతున్నారు. 14వ తేదీనే ఒక కమిటీని వేయడం జరిగింది. 7 కోట్ల రూ.లు మంజూరు కూడ చేయడం అయింది.

(శ్రీ పి.వేణుగోపాల్‌రెడ్డి, శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డిల నుండి అంతరాయం )

టెండర్లు కూడ ఫైనలైజ్ చేయడం అయింది. ఈ నెల 14వ తేది నుండి మూడు నెలలపాటు ఈ కార్యక్రమం కొనసాగించేందుకు అగ్రిమెంట్ కూడ చేసుకోవడం జరిగింది. కాబట్టి మేఘ మథనం కార్యక్రమం ప్రారంభమయిందని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. బెంగళూరును కేంద్రంగా చేసుకొని ప్రతి రోజు ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించడం జరుగుతున్నదని ఈ సందర్భంగా గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను.

SRI J.C.DIWAKAR REDDY: They have not done anything. He is misleading the House.

(ఈ దశలో శ్రీ పి.వేణుగోపాల్‌రెడ్డి మరియు శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డిలు పోడియం దగ్గరకు వచ్చారు )

మేడమ్ స్పీకర్ : ఏమిటండీ ఇది? నేను ముందే చెప్పాను. క్రిమినలైజేషన్ మీద డిస్కషన్ అవసరం లేదా? రేపు కృష్ణా వాటర్ మీద ఉంది మాట్లాడండి. You want to mention it. What is this? హౌజ్‌ను సజావుగా నడిపించవలసిన అవసరం

లేదా? ఏమిటి పర్మిషన్ ? Who has given permission? ఇవ్వాళ ఎటువంటి పరిస్థితుల్లో అయినా డిస్కషన్ పూర్తి చేసుకోవాలనుకున్నాం . మీ లీడర్ కూడ చెప్పారు. మధ్యలో ఇదేమిటండీ?

(శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి మరియు శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డిలు తమ తమ సీట్ల వద్దకు తిరిగి వెళ్లిపోయారు )

DR. Y.S.RAJASEKHARA REDDY: Madam, I will take only one minute. మేమల్లా ప్రభుత్వాన్ని అడిగేది, మా బాధను అర్థం చేసుకోమని. అంతే తప్ప మరొకటి కానే కాదు. 9 రోజుల నుండి నిరాహారదీక్ష చేస్తున్నారు. వారిని పట్టించుకోకపోవడం ఒక ప్రక్క అయితే, రెండవది, ప్రతి రోజూ మేఘ మథనం మొదలు పెడుతున్నామంటూ దాదాపు నెలన్నర నుండి చెపుతున్నారు కాని, అక్కడకు విమానాలు రాలేదు, మెటీరియల్ రాలేదు, క్లౌడ్ సీడింగ్ జరగలేదు. ప్రక్కన కర్ణాటక రాష్ట్రం మాత్రం ఏమి మాట్లాడకుండానే గడిచిన మూడు వారాల నుండి మేఘ మథనం చేస్తూ ఉన్నారు.
ఉ.9.50

నెలరోజులుగా కర్ణాటక వారు చేస్తున్నారు. నెల రోజుల కంటే ముందుగానే, అంటే ఆగస్టు నెల రెండవ వారంలో వారు మొదలుపెట్టారు. ఇప్పుడు మనం సెప్టెంబర్ నెలాఖరులో వున్నాము. ఇంతవరకు మన రాష్ట్రంలో మొదలుకాలేదు. వారు మాట్లాడకుండా పనులు చేస్తున్నారు. మనం హెచ్చుగా మాట్లాడుతున్నామే తప్ప పనులు జరగడం లేదు. ఎంతో భయానక పరిస్థితులు తాండవిస్తున్న అనంతపురం పరిసర ప్రాంతాలలో కూడా 'మేఘమథనం' కార్యక్రమాన్ని మన రాష్ట్రప్రభుత్వం చేపట్టలేకపోయింది. ఇంతకంటే అన్యాయమైన విషయం మరొకటి వుండదని మనవిచేస్తున్నాను. వారం క్రితం విమానం బెంగుళూరు వచ్చిందని అంటున్నారు. ఆ విమానం అక్కడే వుంది. ఇంకా మిషనరీ రాలేదని అంటారు. మేఘాలు పోయిన తరువాత మిషనరీ వస్తుందా? హైలెవెల్ కెనాల్‌లోకి మనకు రావలసిన నీరును సాధించుకోలేకపోయినాము. కనీసం వీటికన్నా సమాధానం చెప్పమనండి.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా,

(ఇంటరప్షన్స్ )

మేడమ్ స్పీకర్: ఈ విధంగా గొడవ చేయడం మంచిది కాదు. ఎజెండా అంశాలను డీవియేట్ అవుతున్నారు. మీకు ఒక ఎజెండా వుందా? కనీసం హౌస్‌లో అనుకున్న దానికైనా కట్టుబడి వుండాలి కదా. ఆవిధంగా కూడా కట్టుబడి వుండకపోతే ఎలా? ఒక్కొక్కరు ఒక్కొక్క మాట మాట్లాడితే హౌస్ ఎలా రన్ అవుతుంది?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ మాటలకు, ఎస్యూరెన్సులకు, చేతలకు ఎక్కడా పొంతన కనిపించడం లేదు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను రిజెక్ట్ చేసిన తరువాత రాజశేఖరరెడ్డిగారు సుస్పష్టంగా చెప్పారు. ఈరోజు యిది కంప్లీట్ చేసుకొని, రేపు ఎలాగు కృష్ణా వాటర్స్ యిష్యూ డిస్కషన్‌కు వస్తుంది కాబట్టి అప్పుడు డిస్కస్ చేసుకుందామన్నారు. ఈ రోజు ఆన్సర్ పూర్తి చేసుకుందామని ఒక ఒప్పందానికి వచ్చారు. మరలా వారి మెంబర్ లేచి మొదలుపెట్టడం, మరలా రాజశేఖరరెడ్డిగారు మొదలుపెట్టడం, గవర్నమెంట్ నుండి రిప్లయ్ అడగడం సందర్భం కాదు. మనం ఒక బిజినెస్ అనుకున్న తరువాత దానికి కట్టుబడి వుండాలి. ఇది సీరియస్ యిష్యూ అని మాకు, మీకు అందరికీ తెలుసు. శాసనసభలో కొన్ని ప్రొసీజర్స్, రూల్స్, పద్ధతులు, సాంప్రదాయాలు వుంటాయి. వారి లీడర్ ఒప్పందం చేసుకున్న తరువాత కూడా , మరలా వారి మెంబర్ లేచి

మాట్లాడే కార్యక్రమం సమంజసం కాదు.  రిప్లయ్ యివ్వడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వుంది. ప్రభుత్వం రిప్లయ్ యిచ్చే విధంగా చూడండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:  అధ్యక్షా, సమాధానం యిప్పించండి.

శ్రీ నోముల నర్సింహయ్య:  అధ్యక్షా,  In the interest of the House, he is ready to give reply.  Let him give reply.

మేడమ్ స్పీకర్:  ఈరోజు రిప్లయ్ కావాలా, వద్దా?  క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్‌పై చర్చ వద్దా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:  ఎనిమిదిమంది నిరాహార దీక్షలో వున్నారు.  వారి ప్రాణాలు కాపాడే దృష్ట్యా జవాబు యివ్వమనండి.

మేడమ్ స్పీకర్: నేరమయ రాజకీయాలపై నోముల నర్సింహయ్య గారూ, మాట్లాడండి.

## నేరమయ రాజకీయాలు, వివిధ కుంభకోణాలపై చర్చ
## ( కొనసాగింపు)

శ్రీ నోముల నర్సింహయ్య:  నేను మాట్లాడింది కూడా మీరు వినండి.  శాసనసభ ద్వారా స్కాంలకు సంబంధించి, నేరపూరిత రాజకీయాలకు సంబంధించి , రాష్ట్రానికి సంబంధించి, రాష్ట్రానికి వున్నటువంటిచీడ, రాష్ట్రానికి వున్న నష్టాన్ని గురించి, ఎవరెవరు ఏరకంగా వ్యవహరిస్తారనే తీరును గురించి  మనం శాసనసభ ద్వారా ప్రజలకు తెలియజేయాలని అనుకున్నాము. కానీ ఒక అంశం స్పష్టంగా అర్థం చేసుకోవలసిన అవసరం వుంది.

నేరం అంటే కొంతమంది వ్యక్తులు చేస్తే నేరం .  స్కాంలలో వచ్చేది నేరం కాదు.  స్కాంలలో వున్న వ్యక్తులు  చేసినా, నేరపూరితమైన రాజకీయాలలో రాజనీతి కాదు అనే ఆలోచనతో వున్న పెద్దవారు భారత శిక్షాస్మృతి చట్టంలోని సెక్షన్ –40 పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.   What is an offence?  Which one  is permitted and which one is not permitted under the law.... which one is prohibited by Law, all these issues should be taken into consideration, before deciding an offence.  ఈ విషయం పక్కకు పెట్టి , అది వేరు, ఇది వేరు అనడం, నేరం ఒకటి, కుంభకోణం మరొకటి అని చెప్పే పెద్దలను, కప్పదాటు వైఖరితో వారెలా సమస్యను పక్కదారి పట్టిస్తున్నారో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.  కొంతమంది మతి తప్పి, గతి తప్పి, ఈయన కోసమో, ఆయన కోసమో చేస్తున్నారని చెబుతున్నారు.  ఇది తప్పు. ఈనాడు రాజనీతి అనేది లేకుండా పోయి ఆర్థికపరమైన పెసులుబాటు లేకుండా నష్టం జరుగుతోంది.  రెండవవైపు ఆర్టికిల్ –14 Equality before Law, Equal  opportunity before Law అని చెబుతోంది.  కానీ కొంతమందిని ప్రాసిక్యూషన్ నుండి తప్పించే ప్రయత్నం చేయడం,కొంతమందిని ప్రాసిక్యూషన్ నుండి ప్రత్యేకంగా సెట్టివేయడం  అనేది రాజనీతి అవుతుందా లేక

రాజదుర్నీతి అవుతుందా? ఇది నేరపూరిత రాజకీయాలకు సంబంధం అవుతుందా, కాదా అనేది ప్రజలకు సుస్పష్టంగా తెలియజేయవలసిన అవసరం వుంది. అందుకోసమే చెప్పారో, మరెందుకోసం చెప్పారో కాని మహాకవి శ్రీశ్రీ ఒకమాట చెప్పారు.

( శ్రీ యం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )

''అగ్గిపుల్ల, సబ్బు బిళ్ల, కుక్కపిల్ల
కాదేదీ కవితకనర్హం''

అని మహాకవి శ్రీశ్రీ చెప్పారు. అక్షరాలా బాబు పాలన అలా వుంది. ఖడ్గాలతో కంఠాలు తెగనరికి, నోట్లు పంచేసి , భూమి, నీరు, రోగులకు, రోస్టులకు సహాయం చేసే సొమ్ముతో సహా కాదేదీ ఈ రోజ్యంలో దోపిడీకి అనర్హం అన్న రీతిలో ఈ రాజ్యాన్ని దోచుకోవడానికి ఈపాలనలో పూనుకున్నట్లు అర్థం అవుతుంది.

( ప్రతిపక్ష పార్టీల సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఈ పరిస్థితిని అర్థం చేసుకుంటే మనం ఎటువైపు పోతున్నామనే విషయం మనం అర్థం చేసుకునే వీలుంది. ఇందులో ప్రత్యేకంగా శ్కాంలకు సంబంధించి తమ ద్వారా మనవి చేయవలసి వుంది. ముఖ్యమంత్రిగారు 8 సంవత్సరాల పరిపాలనా కాలాన్ని పూర్తి చేసిన సందర్భంగా పండుగ చేసుకున్నారు. ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎక్కువ కాలం పరిపాలన చేసిన ముఖ్యమంత్రి అని పెద్దలందరూ శాలువలు కప్పినంతపని చేసి అభినందించారు. ఈ శ్కాంకు సంబంధించి కొన్ని విషయాలను తమ ద్వారా సూటిగా అడుగుతున్నాను. అధ్యక్షా, ఎవరూ యింటర్‌ఫియర్ కాకుంటే అరగంటలో ముగిస్తాను. ఆ విషయం తమకే ఒదిలివేస్తున్నాను. లేకపోతే యిది పూర్తి కాదు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. హోంశాఖ మంత్రిగారు నిన్న కోపానికి వచ్చారు. హోంశాఖ మంత్రి గారూ, దయచేసి పేపర్ ప్రకటన చూడండి, నేను డేట్స్‌తో సహా చెబుతాను. తరువాత మీకే పంపిస్తాను. దీని ప్రకారం ఉన్న పరిస్థితులను మనం ఒకసారి అర్థం చేసుకుంటే ' అయ్యా, గత మూడు సంవత్సరాల్లో ఈ చిల్లరమల్లర నేరాలు, కృష్ణగారో, యింకొకరో, వేరొకరో కాదు, ఈ నేరాల్లో పెద్దలు చాలామంది వున్నారు. గత మూడు సంవత్సరాల్లో దాదాపు 116 కేసులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నమోదైన మాట వాస్తవమా, కాదా? పోయిన సంవత్సరం 70 కేసులలో 99 మందిని అరెస్టు చేశారు. దానికి సంబంధించిన అంశాలను సభముందుకు వివరంగా తీసుకువస్తారా? 2000 సంవత్సరంలో 17 కేసులలో 29 మందిని అరెస్టు చేశారు. నకిలీ స్టాంపుల కేసులకు సంబంధించి 2002లో 51 కేసులు నమోదు చేశారు. 73 మందిని మాత్రం అరెస్టు చేశారు. దీనిలో మీరు తీసుకున్న చట్టపరమైన చర్యలు ఎన్ని? మీరు నిందితులకు సంబంధించి ఏ రకంగా ఛార్జ్‌షీట్ ఫైల్ చేశారు? ఈ వ్యవహారానికి సంబంధించిన లోటుపాటులు, వివరాలు ఏమిటి? ఇవన్నీ సభముందుకు తీసుకురావలసిన అవసరం వుంది. అప్పుడే మీ నిజాయితీ తేటతెల్లమవుతుంది. మరొక అంశం అధ్యక్షా . 1999లోనే రు. 32 వేల కోట్లకు సంబంధించిన శ్కాం, కుంభకోణం సృష్టికర్త బ్రహ్మను అరెస్ట్ చేశారు. నిన్న మంత్రిగారు కోప్పడ్డారు. వారిని రాజ మర్యాదలతో ఎసి రూంలో కూర్చోబెట్టారు. ఇది నేను అనడం లేదు, పత్రికలు ఘోషిస్తున్నాయి. పత్రికలు అనే మాటలు మంత్రిగారి చెవిదాకా ఎందుకు పోలేదు? వారిపైన బెయిలబుల్ అఫెన్స్ పెట్టారు. ఒక జాతిని నష్టపరిచేటటువంటిది, అంతర్జాతీయంగా కరుడుకట్టిన దుర్మార్గులకు సంబంధం వున్నటువంటి ఒక నేరస్థుడిని బెయిలబుల్ అఫెన్స్ క్రింద మీరు ఎందుకు ఛార్జ్ చేశారు? దీనిలోని ఆంతర్యం ఏమిటి? ఈ విషయం కూడా స్పష్టం చేయవలసిన అవసరం వుంది. మరొక విషయం, ఈ అరెస్ట్ సందర్భంగా అప్పుడున్న ఎసిపి భూపతిరెడ్డి, అప్పుడున్న పోలీస్ అధికారులు ఒక స్పష్టమైన నివేదిక

ప్రభుత్వానికి యిచ్చారని పత్రికలు అంటున్నాయి, నాకు తెలియదు. Is it a fact or not? నిజం అయినట్లయితే వివరణ సభ ముందు పెట్టండి.

ఉ.10.00

సభ ద్వారా ఈ విషయాలన్నిటినీ పరిశీలన చేద్దాము. ఇకపోతే బెయిలబుల్ అఫెన్స్ పెట్టారంట. మేము ఆర్‌టిసి కి అన్యాయం జరుగుతుంటే, అయ్యా ఇది అన్యాయం జరుగుతున్నది అని చెప్పడానికి పోతే మమ్మలను నాన్ బెయిలబుల్ కేసులో ముషీరాబాద్ జైలులో మూడు రోజులు పెట్టారు. హోమ్ మినిస్టర్ గారి ఆధ్వర్యంలో. వారికి మాత్రం రాచమర్యాద లేదంట. బెయిలబుల్ అరెస్ట్ గొప్పట. ఇది నాకు అర్థం కాలేదు. నేను అనేది కర్నాటకకు సంబంధించిన పెద్దలు చాలా విషయాలు చెబుతున్నారు. నాలుగు సార్లు బెయిల్ పిటిషన్ తెల్గీకి సంబంధించి డిస్మిస్ అయింది. వ్యవస్థీకృత నేరాలకు సంబంధించి నేరం క్రింద కేసు బుక్ చేశారు. మీకు మాత్రం అది దొరక లేదు. అర్థ రాత్రి హడావిడిగా ఈ సభ నుంచి పాస్ చేశాము. హోమ్ మినిస్టర్ గారు ఉన్నారు. మొత్తం పేగులు తెగేట్లు ఆన్సర్ ఇచ్చారు. మేము తప్పు చెప్పామని చెప్పారు. తెల్గీ విషయం ఎందుకు చేయలేదు? చెప్పండి. మహారాష్ట్రకు సంబంధించి వ్యవస్థీకృత నేరాలకు సంబంధించి చట్టం అప్లయ్ చేశారు. దీనికి సంబంధించి తమరు ఎందుకు చేయలేకపోయారు? ఇంకో ప్రధానమైన విషయం గమనించండి. 1999 లో హైదరాబాదుకు సంబంధించి బేగంపేట పోలీసులు నమోదు చేసిన కేసు విషయంలో సిట్‌కు సంబంధించి కేసు దర్యాప్తు చేసి డిసెంబర్‌లో కేసు సిఐడి కి అప్పగించి ఛార్జ్‌షీట్ ఎందుకు వేయలేదు? చాలా స్పష్టంగా అడుగుతున్నాను. ఎందుకంటే దాటవేసే వైఖ రితో వెళ్లకండి. దాట వేసే వైఖరితో వెళితే మనం జాతికి ద్రోహం చేసిన వారం అవుతాము. ఆంధ్ర జాతికి ఇంత కంటే కీడు చేసేవారు మరొకరు దొరకరు. ఇప్పటికి మహారాష్ట్ర పోలీసులు ఎంతమంది మీద యాక్షన్ తీసుకున్నారు? నేను హోమ్ మినిస్టర్ గారికి కావాలంటే ఈ పేపర్ కటింగ్స్ పంపిస్తాను. ఇంకా కొంత అదనపు సమాచారం కావాలంటే పంపిస్తాను. "29 మంది పోలీసుల పై చర్య – ఇంకా దర్యాప్తు జరుగుతోంది." 1999 లో బయట పడింది. కానీ నిన్న హడావిడిగా ఇద్దరిని సస్పెండ్ చేసి బలి పశువులను చేశారు. నాకు తెలిసిన వాస్తవాలు చెబుతున్నాను. నిజమో, కాదో నాకు తెలియదు. వాళ్లు సీజ్ చేసిన మెషినరీని హయ్యస్ట్ పోలీస్ ఆఫీసర్స్ విడుదల చేయమన్నారంట. మేము ఇవన్నీ బయట పెడతాము అంటున్నారు. నిజమో, కాదో నాకు తెలియదు. ఇది అంటున్నారు. వాస్తవాలు తేల్చుకోవలసిన అవసరం ఉంది. నేను మిమ్ములను కోరేది ఒక్కటే. మంత్రి గారు ఈ నకిలీ స్టాంపుల విషయం తెలియదు అంటున్నారు. అయ్యా, మే 18, 2001 లో ఈ స్పెక్ట్రమ్‌కు సంబంధించి కొన్ని సంస్థల మధ్య ఒప్పందం కోసం వారు లోను కోసం ఒక బ్యాంకు దగ్గరకు వెళ్లారు. ఒక అడ్వకేటు తన కవరింగ్ లెటర్ పెట్టి ఈ రిజిస్ట్రేషన్ మీద ఎందుకో నమ్మకం సన్నగిల్లి, అయ్యా ఇవి ఏదో నకిలీ స్టాంపులుగా ఉన్నాయి, ఐ.జి గారూ దీని వివరాలు మాకు కాస్త తెలియచేయండి అని మే 18 న పంపితే 23 వ తేదీ నాడు ఐ. జి గారు ఇవి అసలు రిజిస్ట్రేషన్‌లో లేవు అన్నారు. ఈ స్టాంపులు మావి కావు అన్నారు. రెవిన్యూ మినిస్టర్ గారు చూస్తున్నారు. ఇది కూడా ప్రభుత్వ దృష్టికి పోలేదా? అంటే ప్రభుత్వం 18 గంటలు పని చేసుకుంటూ ఉంటే ఇటువంటివైనా మీ దృష్టికి రాకుండా ఏమి చేస్తున్నారు? ఏ పరిస్థితి ఆలోచిస్తున్నారు? ఐ. జి గారు ఆరోజే చెప్పారు. ఇప్పుడు మీరు చేస్తున్నది ఏమిటి? ఈ నకిలీ డాక్యుమెంట్స్‌కు సంబంధించి కావాలంటే సాక్ష్యాలు ఇక్కడ ఉన్నాయి. పత్రికలలో పబ్లిష్ చేసి ఉంది. నేను అన్న మాటలు కాదు. పాపం మంత్రులు రోజు ముఖ్యమంత్రి గారి పక్కన కూర్చుని వీడియో కానఫరెన్సులు చేస్తారు. ఇవి ఎందుకు కళ్ల పడలేదు. మీరు దోషులను రక్షించకుండా ఉండాలని ఎందుకు ప్రయత్నం చేయలేదు? ఈ విషయం గమనించి చెప్పండి. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందంట. ఎక్కడా ఆగడం లేదంట. ఫుల్‌స్టాప్ పెట్టనట్లు.

కృష్ణాయాదవ్‌ను ఎక్కడ అరెస్టు చేశారు? ఒక మాట సెలవు ఇవ్వాలి. ఒకవేళ తప్పయితే నేను రెక్టిఫై చేసుకుంటాను. ఒకసారి చూడండి. 'నేరం కోసం మెస్'' "నో అన్న పూసె పోలీసులు". కృష్ణా యాదవ్‌ను పోలీసు మెస్‌లో అరెస్టు చేశారు. పోలీసు మెస్‌లోకి ఎందుకు పోయారు? అధ్యక్షా, ఈ విషయం గమనించండి. ఈ రాష్ట్రానికి చీడ ఇంతకంటే ఇంకొకటి ఏమిటి?

చూడండి. ఈ పాలకులు చేస్తున్న దగా మనం అర్థం చేసుకోవాలి. పోలీసులు చేస్తున్న దుర్నీతి ఎంత ఉన్నదో అర్థం చేసుకోవాలి. మెస్‌లో అరెస్ట్ అంట. పోలీస్ మెస్‌లో అరెస్ట్ చేయడం ఏమిటి?

శ్రీ కె. విజయరామారావు:– అధ్యక్షా, ––

శ్రీ నోముల నర్సింహయ్య:– I am not yielding. Let them answer next. మంత్రులు లేచి మాట్లాడాలంటే ఎట్లా ? I am only quoting the news published in the News papers.

శ్రీ కె. విజయరామారావు:– అధ్యక్షా, నేను జవాబు చెప్పడం లేదు. I only want to clarify. సభ్యులు ఒక ఫ్యాక్ట్ పైన మిస్‌లీడ్ చేస్తున్నారు. వారికి బహుశా తెలియదేమో. చెబుదామని లేచాను తప్ప జవాబు చెప్పడానికి కాదు. కన్సర్న్డ్ మంత్రి గారు జవాబు చెబుతారు. పోలీస్ మెస్‌కు ఎందుకు తీసుకు వెళ్లారు? పోలీసు కుమ్మక్కయ్యి అని ఇంప్లికేట్ చేస్తూ మెన్షన్ చేస్తున్నారు. పోలీసు మెస్‌లో మహారాష్ట్ర పోలీసులు ఉంటున్నారు కాబట్టి ఆయనను అరెస్ట్ చేసి తరువాత అక్కడ నుంచి తీసుకు వెళ్లారు. అంతే కాని it is nothing to do. పోలీస్ ఆఫీసర్స్ దీనివల్ల కుమ్మక్కయ్యారు, దాని వల్ల ఎందుకు తీసుకు వెళ్లారు అంటే సమాధానం చెబుతున్నాను. నేను క్లారిఫై చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:– అధ్యక్షా, పాపం ఏదైనా వారు మాజీ పోలీస్ ఆఫీసర్ కదాః వారిని మీరు డిఫెండ్ చేయవద్దు సర్. నేను చెప్పేది కాదు. పత్రికలలో వచ్చింది.

నేను అంటున్నాను. ఇది ఓవర్ రైటింగ్ లేదు అని చెప్పండి. కావాలంటే మీకు ఇస్తాను. Arrested at Police Mess అని ఉంది. దయచేసి గమనించండి విజయరామా రావు గారు. ఎవరు బుక్ చేశారు? వారు బుక్ చేశారో, లేదో రూములు నాకు తెలియదు. మీరు కావాలంటే వివరణ ఇవ్వండి. మొత్తం డాక్యుమెంట్స్ హౌస్ ముందు పెట్టండి. నేను అంటున్నది కాదు. పత్రికలలో వచ్చింది. ''Arrested at Police Mess'' అని సరిదిద్దినట్లుగా పత్రికలలో వచ్చింది. వాస్తవాలు నాకు తెలియదు. ఇవి నేను అన్నవి కాదు. పత్రికలలో వచ్చినవి నాకు తెలిసినవి చెప్పాను. రాజ యంత్రం మీ క్రింద ఉంది. రాజ యంత్రం, కార్య నిర్వాహక వర్గం అంతా వారికి ఉంది. నాకు ఏమి పని? పత్రికలలో వచ్చిన సమాచారం ఇతరత్రా తెలిసినది చెబుతుంటే దాని మీద తప్పు పడితే ఎట్లా? రాజ్యం ఏలుతున్నది మీరు. ఈ పరిస్థితికి సంబంధించి అనేక రకాల అపనమ్మకాలు వస్తున్నాయి ప్రభుత్వం మీద. రాజకీయ కుట్ర అంటున్నారు పాపం మీ వారే మొన్నటి దాకా. మా పార్టీ వారే ఇరికించారు అంటున్నారు మొన్నటి దాకా. నేను ఈ విషయం మాట్లాడడం లేదు. నేను ఎందుకు అంటున్నానంటే రోజుకు ఒక రకంగా పత్రికలలో కథనాలు వస్తున్నాయి. వేరే ఉద్దేశ్యం కాదు. అందువల్ల వీటికి ఫుల్‌స్టాప్ కావాలన్నా, ఆపాలన్నా ప్రభుత్వం సరైన విధంగా స్పందించి తగిన విధంగా అన్ని విషయాలను అన్ని కోణాలనుంచి చెప్పవలసిన అవసరం ఉంది. ప్రత్యేకంగా ఈ విషయాలకు సంబంధించి ఈరోజు కూడా పత్రికలలో వచ్చింది. ''పోలీసు ఉన్నతాధికారి పాత్ర – లై డిటెక్టర్ పరీక్షలో కృష్ణాయాదవ్ వెల్లడి.'' నేను చెప్పడం లేదు. ఈ రకమైన వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలంటే మార్గం ఏమిటి? ఈనాడు వాస్తవాలను సభ ముందు పెట్టండి. సభ ద్వారా సభ్యులకు, ప్రజలకు తెలియజేయండి. అది ఇబ్బంది అనిపిస్తే ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మీటింగ్ పెట్టండి. ఫ్లోర్ లీడర్స్ ద్వారా అన్న విషయం మీకు ఇంకా ఏమైనా ఇబ్బంది అవుతుంది అనుకుంటే మాకు చెప్పండి. కానీ అనవసరమైన ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. ఈ నకిలీ స్టాంపుల వల్ల, ఈ స్కామ్ వల్ల తమకు బాగా తెలుసు. ప్రత్యేకంగా రెవిన్యూ మినిస్టర్ గారికి తెలుసు. పాపం వారు లేరు. బయటకు వెళ్లారు. వారేమో 6 శాతం నుంచి 9 శాతం నుంచి 11, 12 శాతానికి రిజిస్ట్రేషన్ ఫీజులు పెంచారు. ఆస్థుల విలువ 50 నుంచి 75 శాతం పెంచారు. ఇవ్వాళ వినియోగదారులు కనీసం రిజిస్ట్రేషన్ చేసుకోలేని పరిస్థితి దాపురించింది. ఇన్ని వేల కోట్లు అని నేను చెప్పను. ఎందుకంటే మాకు ఇన్ని కోట్లా అంటున్నారు. మీరు ఇది చేసుకుంటూ ప్రజల మీద భారం వేస్తున్నారు. దగా

కాదా? రాజనీతా, రాజ దుర్నీతా చెప్పండి. ఈ విషయానికి బాధ్యత ప్రభుత్వం వహించాలి. ఈ అంశానికి సంబంధించి వివరణ ఇవ్వాలి.
ఉ.10.10

అధ్యక్షా, ఇది ఒక సంవత్సరానికి సంబంధించి, రెవెన్యూకి సంబంధించిన అంశం. నికరంగా వ్యత్యాసం 27 శాతం వచ్చిందని పత్రికలలో వచ్చింది. కావాలంటే ప్రెస్ నోట్ మీకు పంపిస్తాను. రూ.1250 కోట్లకి బదులు రూ.66 కోట్లు స్థానిక సంస్థలకు పోవాలి. స్థానిక సంస్థలకు జుట్టు గొరుగుతున్నారు. వాటికి టోపీ పెట్టి, ప్రభుత్వం కుచ్చు టోపీ పెట్టుకుంటోంది. పెద్దలకు మాత్రం ఈ రాజ్యంలో వీరభోజ్యం. పెడుతున్నారు. రూ.812 కోట్లకు బదులు రూ.275 కోట్ల గ్యాప్ వచ్చింది. ఇది ఎటు పోయింది? నేను ప్రత్యేకంగా అనడం లేదు. ఇది ' కాగ్ ' 2000–01 మార్చి నెలది. వారు ఏం తప్పు పట్టారో ఆలోచించండి. రిజిస్ట్రేషన్లు, రికార్డ్సు లేవు. మరియు నెలవారీ వివరణలు సమర్పించలేదు. 1995 ప్రకారం అధీకృత నెలవారీ వివరణలు అధికారులు, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల కమిషనర్, ఇన్స్పెక్టర్ జనరల్ పంపాల్సి ఉంది. అయితే అధికారులు చాలామంది నెలవారీ వివరణలు సమర్పించలేదని గమనించడం జరిగింది. కార్యాలయాల మధ్య ప్రణాళిక లేదు. తత్ఫలితంగా తనిఖీ కాకుండా మిగిలిన కార్యాలయాల సంఖ్య ఆడిట్‌లో సరి చూడకుండా పోయింది.

అయ్యా, మీకు 'కాగ్' తప్పు పట్టినప్పటికీ మీకు ఏమాత్రం సోయి రాలేదే. స్పృహ లోకి రాలేదు ఈ గండికి సంబంధించి మానిటర్ చేసున్నామంటున్నారు, ఏం మానిటర్ చేస్తున్నారు? మానిటర్ చేసేది, ఎవరెవరు ఇరుక్కున్నారో వారిని ఎలా కాపాడాలా అనా? కాగ్ తప్పు పట్టినా కనీసం ఆలోచనకు కూడా మీరు రాలేదే. దీనికి సంబంధించి నాసిక్ నుంచి ఎన్ని వచ్చాయి? మనవాళ్లు ఎంత రిజిస్ట్రేషను చేశారు? ఎంత డెఫిసిట్ వచ్చింది అనేది చూడాలి.

ఇకపోతే జుడిషియరీ స్టాంపులకు సంబంధించి బాగా ఉంది, అది ఏ.జి. వద్దకు పోతుంది అంటారు. ఇది ఏ.జి. చెప్పిన మాటే. దీనికి ఏమీ పట్టలేదా? ఏం చెప్పినప్పటికీ నా సోదరులు లేచి గొడవ చేస్తారు. వెనకటికి ' ఏందయ్యా, అట్లా నగ్నంగా తిరుగుతున్నావు, అంటే, నేను దేవతా వస్త్రాలు కట్టుకున్నా' అన్నాడట. ఈ రోజు రాష్ట్రం నాశనం అవుతోంది. రాష్ట్రానికి వచ్చే ఆదాయం పోతోంది. కాగ్ తప్పు పట్టినా వినడం లేదు. ఎవరికి సంబంధించిన అంశం ఇది అనేది చూడాలి. అరుపులు, పెడబొబ్బలు ఎందుకు దీనికి?

ఇకపోతే, 1997లో రూ.500 స్టాంపును రూ.5000 వరకూ అమ్మడానికి ఇచ్చారని పత్రికలలో వచ్చింది . ఎందుకు? ఎవరు కోరారు మిమ్మల్ని? ప్రైవేటు వెండర్సు దీనిలో ఎక్కువ అమ్మారని ఒక అపవాదు వస్తోంది. నకిలీ స్టాంపులు చేతులు మార్చిన వాళ్లు , డబ్బు రూపంలో సొమ్ము చేసుకున్నవాళ్లు ప్రైవేటు వెండర్సు అని పత్రికలలోవస్తోంది. మరి 1997లో ఇంత గొప్ప పని ఎందుకు చేశారు? ఎవరడిగేరు? దీనికి వివరణ ఇవ్వండి. ప్రజలలో ఏ రకంగా తప్పు చేయలేదని చెప్పండి.

అధ్యక్షా, నేనింకో విషయం చెప్పదలచుకున్నాను. ఈ నకిలీ స్టాంపుల రిజిస్ట్రేషను విషయంలో మీకు తెలుసు, చట్టానికి సంబంధించి చాలా రిజిస్ట్రేషన్సు పూర్తి అయిపోయాయి. ఈ అయిపోయిన వాటికి, రిజిస్ట్రేషను చేసుకున్న వినియోగదారులు మునుగుతారా? ఎవరు మునుగుతారు? మాటిమాటికి ప్రభుత్వం నుంచి ఒక స్టేట్‌మెంట్ వస్తోంది. దీనికి బాధ్యులు మీరు కారా? మీ తప్పు పని వల్ల, ఎప్పటికప్పుడు చూసుకోలేని మీ చేతకానితనం వల్ల వినయోగదారుడు నకిలీ స్టాంపులను కొనుక్కున్నాడు, రిజిస్ట్రేషన్సు చేసుకున్నాడు ఆ పాపం వాడిది కాదు. ప్రభుత్వానిదే పాపం. దానిని అరికట్టలేని వాడిది పాపం. ఏ రకమైన మెసేజ్ ఇవ్వదలచుకున్నాము? ఏ రకంగా దీనిని సరి చేసుకుంటారు? సభ ముందు చెప్పండి. సభ ద్వారా అన్ని అంశాలు బయటకు పంపడానికి చూడండి. మీ వద్ద ఉన్నాయో లేవో గాని, ప్రాక్టీసింగ్ అడ్వకేట్‌గా నా వద్ద ఉన్నాయి, బ్రిటిష్ కాలం

నాటి డాక్యుమెంట్సు. నవాబు కాలంలో తీసుకున్న స్టాంపు పేపర్లు, ల్యాండ్ ఎగ్రిమెంట్‌కి సంబంధించినవి వస్తున్నాయి. నకిలీ పేపర్సు వెంటనే బయటకు వస్తాయా? కొన్ని బ్యాంక్సులో పెట్టుకున్నారు. ఇప్పటికే ఆస్తులు మార్చుకున్నారు. హక్కులు మార్చుకున్నారు. అన్నీ ఒకసారే రావు. వాటికి ప్రాస్పెక్టివ్, రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టివ్ కోసం మీరేం చెబుతున్నారు? వినియోగదారుని ముంచుతున్నారా? తేల్చుతున్నారా? ఈ విషయాన్ని వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

ఇకపోతే, ఇది ఆర్థికపరమైనదా అంటే ఆర్థికపరమైనదే కాదు. రాజకీయ అనైతికత ఉన్న పరిస్థితి. అనైతిక విలువలున్నాయి. చాలా గొప్పగా చెబుతున్నారు. రండి, కార్ల రేసులు అంటున్నారు. మన సభా నాయకుడు, ముఖ్యమంత్రి ఇజ్రాయిల్‌కి పోయాడు. పెద్దలు, మంత్రులు ఆయన వెంబడిపడి పోయారు. ఇంత కంపు దేహానికుంటే, ఇంత కుళ్లు ఉంటే సెంటు రాసుకుంటే పెట్టుబడి పెట్టే వాళ్లు వచ్చి మీ పక్కన కూర్చుంటారా? గమనించండి. ఊరికే అరుపులు, పెడబొబ్బలు అవసరం లేదు. గమనిస్తే ప్రయోజనం ఉంటుంది.

ఇకపోతే, స్టాంపులకు సంబంధించిన కుంభకోణం. దీనికి సంబంధించిన నిన్న, మొన్న రోజూ పత్రికలలో వస్తున్నది. దీనికి ఫుల్‌స్టాప్ పెట్టండి. వాస్తవవంగా మనోవేదనకు గురవుతున్నారు చాలామంది. ఆసుపత్రుల పాలవుతున్నారు. దీనిలో ఎవరెవరున్నారో చెప్పండి. ఎవరికి వాస్తవంగా సంబంధం ఉందో చెప్పండి. ఆ రకంగా చేస్తే ప్రయోజనం ఉంటుంది తప్ప, ఏదో కృష్ణాయాదవ్‌ను పట్టేరు. ఆయనతో ఇది చెల్లు అంటే ఎట్లా? నిన్న సురేష్‌రెడ్డి గారు చెప్పారు, పెద్ద పులులను ఎవరూ బలి ఇవ్వరు. చిన్నచిన్న మేకలను క్షుద్రదేవతలకు బలి ఇస్తారు. అసలు క్షుద్రదేవతల పంచాయితీ మాట బయట పెట్టండి. దీనికి సంబంధించి చిత్తశుద్ధిని నిరూపించుకోండి. అలాగే, కృష్ణాయాదవ్‌ను అరెస్టు చేసిన మర్నాడే మీరొక మాట అన్నారు. అంత తొందరేమొచ్చిందో అర్థం కాదు. ముఖ్యమంత్రి గారు ఎవరికీ సంబంధం లేదని, హోం మినిస్టరు, డిజి గారు ఎవరికీ సంబంధం లేదని స్టేట్‌మెంట్సిచ్చారు. What way you are entitled? 'సిట్' కి సంబంధించిన రిప్రజెంటేషను మీ వద్ద ఉందా? మహరాష్ట్ర పోలీసులు మీకు చెప్పారా? ఇన్వెస్టిగేషనును నాశనం చేయడానికి కాదూ? సప్రెస్ చేయడానికి కాదా? మీకు సంబంధించిందా? ఈ మాట చెప్పాల్సిన అవసరం లేదు. లూజ్ టాక్ చేయాల్సిన అవసరం లేదు. రాజ్యాన్ని నడిపిస్తున్నవారు మీరు. దీనికి వివరణ ఇవ్వాలి మీరు.

మరొక అంశం. నేను చెప్పబోయే ఈ కుంభకోణం స్టాంపుల కుంభకోణానికి తాత లాంటిది. ఇది జరుగబోతోంది. దీనిని సభ దృష్టికి తెస్తున్నాను. నాకు స్వంతంగా తెలిసింది కాదు. దీనిని మీకు పంపిస్తాను. పత్రికలలో వచ్చింది. ఇంతకు ముందు వచ్చిన కుంభకోణం దారిలోనే ఇది నకిలీ పే బిల్లుల వ్యవహారం. ఈ నకిలీ పే బిల్లుల వ్యవహారానికి సంబంధించి, రెండేళ్ల క్రితమే బయట పడింది పత్రికల ద్వారా. కోట్లాది రూపాయలు అధికారులు, వ్యాపారులు పంచుకుంటున్నారు. మనం ప్రజలను దేవుళ్లంటాము. రోజూ పొద్దున్న లేచినప్పటి నుంచి కరెంటు దగ్గర నుంచి అన్నీ కోతలే. మీరు పెద్దలకు భోజనం పెడుతున్నారు. ఏ రకంగా ముందుకు తీసుకుపోదలచుకున్నారో ఎటు వైపు మానిటర్ చేయదలచుకున్నారో చెప్పండి.

అధ్యక్షా, ఒక విషయం. ఇది ఫలానా ఆయనకు సంబంధించింది అనడం లేదు. 17 రాష్ట్రాలలో ఉందంటున్నారు. ఏ రాష్ట్రానికి ఎంత పాపమైనా కానివ్వండి. చిత్తశుద్ధి ఉంటే కేసుల వివరాలు చూడండి. దేని వెనక ఎవడు ఉన్నాడు? ఇన్వెస్టిగేషను కోసం సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జిని పెట్టి పూర్తి వివరాలు తేల్చండి. మొదట ఫ్లోర్ లీడర్సును పిలవండి. వివరాలివ్వండి. తర్వాత శ్వేత పత్రం విడుదల చేయండి. ప్రజలకు చెప్పండి. మా వద్ద తప్పు లేదు, మేము అవినీతిలో లేము, పరిశుద్ధాత్మ కలిగిన వారము అని చెప్పండి. అప్పుడు ప్రజలు వెలివేస్తారా లేదా అనేది ప్రజల ఇష్టం. ఈ స్కాముకి సంబంధించి ఎవరికి ఏమి ఎరుక? దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసుకు సంబంధించిన అధికారులు టెలిఫోను ద్వారా కంఠస్వరం రికార్డింగు చేయడం, యుద్ధ ప్రాతిపదికన హాజరు కావడం పలు సందేహాలకు దారి తీస్తోంది. ఎట్లా పోతాడండీ పిలవంగానే?

ఉ 10 . 20

అట్లా పిలవగానే పోతారా ? పోనీ పోయారు . రాష్ట్రప్రభుత్వానికి కనీసం సమాచారం లేదు . డి జి గారికి కనీస సమాచారం లేదు . ఎంత గొప్పగా ఉందో చూడండి . వారి అణువణువు రెప్ప రెప్ప పరిశీలించి చేస్తున్నారు . ఇది నేను అనడంలేదు . ఇదే స్కాంకు సంబంధించిన వివరాలు పేపర్లో కావాలంటే , ఇది కూడా తమకు పంపుతాను . ఒక విషయం గమనించాలని చెప్పేది ఏమిటంటే, ఇది ప్రమాదసూచికను పట్టించుకోని ప్రభుత్వాలు . ప్రత్యేకంగా మనం స్టాంప్స్‌కు సంబంధించి బిల్ చేశాము . తమరు ఆ రోజు కూడా ఛైర్‌లో వున్నారు . నేను చెప్పాను అశోక్ గారూ, ఏదిబడితే అది చేస్తే, ఇప్పటికే ఎవరు బడితే వారు –నాన్ జుడీషియరీ, జుడీషియరీ స్టాంపులకు ఇప్పటికే షార్టేజి వచ్చిందని చెప్పడం జరిగింది . ఫేక్ కరెన్సీ నోట్లు రు 500 లవి ముద్రిస్తున్నారు . అది బయటకు పోతుంది . ఇది లోపల రికార్డు అవుతుంది, తేలదు అన్నాము . నకిలీ స్టాంపులు ఉన్నాయని తెలిసినందుకు రెవిన్యూ పడిపోకుండా చర్యలు తీసుకున్నామని పాపం రెవిన్యూ మంత్రిగారు చెబుతున్నారు . నకిలీ స్టాంపుల వ్యవహారంలో సిబ్బంది ఉంటే కఠినచర్యలు తీసుకుంటామని అంటున్నారు . ఐ జి మే, 18న పంపిన పేపరు 23 న వాపసు చేసిన తరువాత ఎందుకు తేల్చుకోలేదు ? ఎందుకు సమాచారం ఇవ్వలేదు ? ఐ జి కి మీకు సంబంధం ఉందా, మీరు చెబితే ఆయన వింటారో లేక ఆయన చెబితే మీరు వింటారో మాకు తెలియదు . అది స్పష్టం చేయండి . అప్పుడు అన్ని రకాలుగా ఉపయోగం ఉంటుంది . ఈ పరిస్థితి ఈ విధంగా ఉంటే మొత్తం రాష్ట్రమంతా అన్యాయానికి గురి అవుతున్నారు . త్రాగునీరు, సాగునీరు కరువుకు నేను చెప్పిన స్కాముల అవినీతికి సంబంధం లేదా ? ఈ డెఫిసిట్ వచ్చి కొంతమంది జేబులు, ఇండ్ల లోకి పోవడం వలన రాజ్యయంత్రాగం, రాష్ట్ర ఖజానా లేకుండా పోయింది . వాడిని వీడిని పట్టుకుని ప్రపంచబ్యాంకు దగ్గర అప్పులు తెచ్చుకుంటున్నాము . ఇది రాబట్టాలి, ఈ బాధ్యత మీది అని తేల్చదలచుకున్నాను . ఇది చాలా అనింపార్టెంట్, ఇది ముఖ్యమా అని పెద్దలు చెబుతున్నారు . ఈ దగాకు కారణం మీరు, పెద్దలు మీ వలన జాతి నష్టపోతుంది . ఆంధ్రదేశానికి అన్యాయం జరుగుతున్నది పట్టించుకోకుండా, కార్ల రేసు అవసరమా ? స్కాములు, కుంభకోణాలు రాష్ట్రాన్ని ముంచివేస్తుంటే రైతన్న రోడ్డున పడి అల్లాడుతుంటే, మరొక రకంగా అనేక ఇబ్బందులు పడుతుంటే, అది కూడా రాలేదని పేపర్లో రాశారు . మహారాష్ట్రకు వెళ్లింది . ఇప్పుడున్న పరిస్థితిలో, ఇబ్బందులు ఈ రకంగా ఉంటే , ప్రభుత్వం పట్టించుకోకపోవడం నేరమే కదా ? ఈ స్కాములన్నీ నేరం కాదా ? కాకపోతే ఇప్పటికి 9, 10 అంశాలు చెప్పాను . వీటికి సంబంధించి వివరాలు ఇవ్వండి . మీ దగ్గర ఇంపార్టెంట్ సమాచారం ఉంటే ఇవ్వండి అంటారు పెద్దలు . మేము నోటీసు ఇచ్చాము అధికార పక్షానికి కార్యానిర్వాహక వర్గం వెనుకాల యంత్రగణం మీకు ఉంది . మాకు పత్రికలు, ప్రజలు ఉన్నారు . ప్రజల ద్వారా సమాచారం తీసుకుంటాము . మాకు మీకు సమాసం అయిన తరువాత మీకు ఈ కార్య నిర్వాహక యంత్రాంగం ఎందుకు ? బాధ్యాతాయుతంగా సమాధానం ఇవ్వండి . నేర పూరిత రాజకీయాలు అనే ఇస్యూ వచ్చినపుడు నిన్న మంత్రిగారు తెప్పించుకుని చూశారు . 20 మందిపై జ్యోతి పేపర్ పబ్లిష్ చేసింది . ప్రజా ప్రతినిధులు ఎవరన్నా వద్దన్నారా ? ఎవరన్నా విమ్మలను అగ్రభాగాన వున్న పెద్దలను పట్టుకోవద్దని అన్నారా ? ఈ విషయంలో జయప్రకాశ్ గారు లోతుగా వెళ్లారు . ఎక్కువ నేర చరితులకు టికెట్ ఇచ్చిన పార్టీవారు మీరే . మాకు నేరచరిత లేదని చెబుతారు . ఇది ఎట్లా ఉందంటే, తిననేరనయ్యను తీర్థంలో చూశాను, తాగనేరనయ్యను తాళ్లలో చూశాను అన్నట్లు మాకు ఏ చరిత లేదని మీరు కథలు చెబుతారు . ఎంత కాలం చెబుతారు ? నేరపూరిత రాజకీయాలకు సంబంధించి ఈ నేరాలకు కారణం మరొకరు కాదు . ఈ వేళ తప్పు మరొకరిది లేనే లేదు . బయటకు వెళ్లాక ముఖ్యమంత్రిగారు మీడియా ద్వారా ఏమి చెబుతారంటే, వాళ్ల దగ్గర సమాచారం ఉంటే ఇవ్వమనండి అంటే చూశాను . మేము సమాచారం ఇస్తే మరి రాజ్య యంత్రాంగం మీకు కావాలి . మేము సమాచారం ఇచ్చేంత శక్తిహీనులు, నిస్సహాయులా ప్రభుత్వంలో వున్న పెద్దలు ? This is our accusation against the government. మీరు కాదు అనుకుంటే వివరణ ఇవ్వండి . చేతనయితే ఇట్లా కాదు, ఇట్లా వుంది అని చెప్పండి . మేము క్యాటగరికల్‌గా చెబుతాము . లేదు నేను కోట్ చేసిన వాటిలో ఫలానా అంశంలో తప్పు ఉందని ప్రజలలో చెప్పండి. Because I am on the floor of the House -- నన్ను ఎట్లాగూ చేయలేరు . అందుకని ఈ అంశాలను పరిశీలించండి .

తమరి ద్వారా మనవి చేసే మరొక అంశం ఏమిటంటే, ఈ పెద్దలు చెబుతున్న అంశాలకు సంబంధించి వారికి వారే క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చుకుంటున్నారు . అది కాకుండా నేరచరిత్ర, రాజనీతి గురించి ఇంతకుముందే చెప్పాను . సెప్టెంబరు 17న జస్టిస్ నజికి కె . సి బాన్‌గారు చెప్పిన దానిని తెలుగు పత్రిక ద్వారా చెబుతున్నాను . హత్య కేసు నిందితుడు పి రామసుబ్బా రెడ్డిని రాష్ట్ర మంత్రివర్గంలో కొనసాగించడం ఎంతవరకు సమంజసం అని హైకోర్టు సూటిగా రాష్ట్రప్రభుత్వాన్ని ప్రశ్నించింది . హత్యానేరం ఆరోపణ ఎదుర్కొంటూ, క్యాబినెట్‌లో కొనసాగడంపై పార్లమెంటు, శాసనసభ్యులు స్పందించాలని బుధవారం హైకోర్టు డివిజన్ బెంచ్ వ్యాఖ్యానించింది . మంత్రి నిందుతుడుగా షాద్ నగర్ జంటహత్యల కేసు సందర్భంగా జరిగిన మాటలు . నేను అంత లోతుగా వెళ్లను . ఎవరి మీద వ్యక్తగతంగా నాకు ఏమీ లేదు . నేను అనేది పాపం గోపాల కృష్ణ రెడ్డిగారు సభలోలేరు . సహచర మంత్రిని రక్షించాలని మిస్ ఇంటర్‌ప్రెట్ చేశారు . కావాలంటే రికార్డు చూడండి . ఈ పరిస్థితిలో మీరు చెప్పవచ్చు . ప్రత్యేకంగా న్యాయమూర్తి చెప్పిన నిర్వచనాన్ని మీకు అనుకూలమైన పద్ధతిలో నిర్వచించుకోకండి . దీని విషయంలో హైకోర్టు కామెంట్ చేసిన ముఖ్యమంత్రిగారు చెబుతారు నేను ఇంకా లోతుగా వెళ్లలేదు . ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించాలంటే లోతుగా వెళ్లవలసి ఉంది . లోతు అంటే ఇంకా ఎన్ని గజాల లోతుకు పోవాలి ? ఎందుకు తొలగించలేదు అంటే హైకోర్టు తొలగించమని అనలేదు అన్నారు . హైకోర్టు తొలగించమని చెబుతుందా ? బాబూ, నీ ముఖాన సున్నం ఉంది తుడుచుకో అని చెబుతారు . నాకు సున్నం లేదు మసి ఉంది ఎందుకు తుడుచుకోవాలని ఉంటే , మీ ముఖానికి మసి ఉంది, అందుకని అని ఆలోచించండి . మీరు లోతుగా వెళ్లి చూడాలి . ప్రజలతో ఎన్నికయి ఎంఎల్ఏకు మంత్రిపదవి ఇస్తారు, ఇందులో సుద్దాల దేవయ్య బడుగు బలహీన వర్గాలకు నాయకుడు పాపం ప్రజలతో ఎన్నుకోబడలేదా ? పోచారం శ్రీనివాస రెడ్డిగారు ప్రజలతో ఎన్నుకోబడకుండా డైరెక్టుగా వచ్చారా ? అదన్నా చెప్పండి . It is an offence towards the government. Is it equality before the law? Is it equal opportunity before the law? అందుకని సరైన విధంగా ఆలోచించాలని తమరిద్వారా మనవిచేస్తున్నాను . నేను ఇంకా 1, 2 విషయాలు దీనికి సంబంధించి చెప్పవలసి ఉంది . నిన్న బాగా తెగగొడవ చేసి పెట్టారు, మంత్రులు, పెద్దలు . ఈ కేసుకు సంబంధించి సి నెం . 1453/2000 సెషన్ జడ్జి మహబూబ్ నగర్ కోర్టుకు సంబంధించి దీనికి మిమ్ములను చార్జెస్ ఫ్రేం చేయకుండా డిశ్చార్జ్ చేయమంటే డిస్మిస్ చేశారు . The wife of the first deceased filed petition for the appointment of Special Public Prosecutor for conducting the case as they do not have confidence in the Public Prosecutor, who is closely related to the Telugudesam Party. Is it fact or not? నేను అనేది రావుల చంద్రశేఖర రెడ్డి నెవ్యూ, బంధువు కాదని చెప్పమనండి . ఆయన లక్ష్మా రెడ్డి, appointed to Second Additional Sessions Judge as Public Prosecutor, is he related to Ravula Chandrasekhar Reddy or not? ఎందుకండి, ఎవరిని మోసం చేస్తారు ? అందుకని నేను ఇంతకు ముందు చెప్పాను, ఆర్టికల్ 14 విషయంలో పక్షపాతం ఉండాల్సిన అవసరం లేదు . కానీ మీరు చూపిస్తున్నారు . ఇంకా నేను ఎందుకు అంటున్నాను సుద్దాల దేవయ్యగారు, పోచారం శ్రీనివాస రెడ్డి గార్లను మంత్రిపదవి నుండి తప్పించారు . అటార్నీ జనరల్ ఒపీనియన్ ఇచ్చారు . మీరు ఇచ్చిన ఈ మెటీరియల్ పేజి నెం 20 ......

ఉ.10.30

The Attorney General gave an opinion. It is there at page No.20. It is the part of the papers of the Government. It says, "The prosecution has to be proved that the subtance in question is an explosive substance and that the accused was knowingly in his possession or under control an explosive substance. That situation has given rise to a reasonable suspicion. He is not doing so far any lawful object." తరువాత దీనికి సంబంధించి ఏమంటారంటే "The case of the CBI appears to be.....

CHAIRMAN: You need not go into all those things.

(interruptions)

SRI NOMULA NARASIMHAIAH: Reliance is sought to be placed. Explosive substance and the election material relating to the ensuing Assembly and Parliamentary elections were recovered from the various rooms of the hospital cum residence of Dr. Rao. Explosion took place inside room No.18 of the first floor of the building. మీరు తప్పు చేసారని నేను అనడం లేదు, మీకు క్లీన్ చిట్ రాలేదని అనడం లేదు. ఇంత జరిగిన తరువాత మీరు నిర్భయంగా, నిస్సందేహంగా జుడిషియరీకి దానిని ఒదిలిపెడితే సరిపోయేది కదా. జుడిషియరీ తన పని తాను చేసుకుపోయి వుండేది కదా. మీరు జుడిషియరీ నుంచే క్లీన్ చిట్ తీసుకుని వుంటే ఒక పెద్ద అపవాదు పోయి వుండేది కదా. వారిని అందరు సపోర్ట్ చేయడం లేదు, కొందరు మాత్రమే సపోర్ట్ చేసారని అంటున్నారు. గవర్నమెంట్ ఏజన్సీకి సంబంధించి ఎక్కువ మంది అపోజ్ చేసారని అంటున్నారు. Is it called 'the equality before law?' అందుకనే వాటినన్నిటినీ సభ ముందు వుంచమంటున్నాను. This is the criminal act. నేను అనడం లేదు, వార్తా పత్రికలు అంటున్నాయి. ''పెద్దల జోక్యంతో ఫైల్ క్లోజ్డ్'' ''ఇక్కడ కోడెల ప్రాసిక్యూషన్‌కు కేంద్ర న్యాయ శాఖ పచ్చ జెండా, హోమ్ శాఖ ఎర్ర జెండా''. నాకు మంత్రి కోడెల గారంటే చాలా గౌరవం వుంది. కాని మీరు ఇన్ని ఎదుర్కోవడం కోసం ప్రాసిక్యూన్‌లో ఇరికించడం కోసం కొంత తంటాలు పడతారు, బయటకు తీసుకురావడం కోసం ఎన్ని చీవాట్లనైనా పడతారు, భరిస్తారు. ఇదేనా రాజ్య నీతి ? ఇదేనా రాజ్య యంత్రాంగం యొక్క నీతి అనేది మీరు చూసుకోవలసిన అవసరం వున్నది.

( బెల్ )

నేను ఇంకా కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ''అవినీతికి నిలువెత్తు సాక్ష్యాలు ఇవే'' మీరు ఎందుకని చూడరు ? అధ్యక్షా, మీకు ఈ క్లిపింగ్స్ పంపిస్తాను. ''సింహాచలం స్వామికే నామాలు పెట్టడానికి దేశం నేతల ఎత్తులు, భోజనం చేస్తున్న రు.100 కోట్ల భూములు''. ఈ ప్రభుత్వానికి ఇవన్నీ ఆన్‌లైన్‌లో కనిపించవా ? '' వేల కోట్ల రూపాయల భూములు బకాసురుల పాలేనా '' ? ఇది లోకాయుక్త కోరిన నివేదిక. ఇవన్నీ నేనెందుకు చెబుతున్నానంటే, ఎవరు వున్నా, ఎక్కడ వున్నా, నేరపూరితమైన రాజకీయాలను కూకటివేళ్లతో పీకెయ్యాలని మీరు అంటున్నారు. ముఖ్యమంత్రి గారికి కొద్దిగానైనా చిత్తశుద్ధి వుంటే చూసుకోవాలి. 20 మంది ఎం.పి.లు, ఎం.ఎల్.ఎ.లు వున్నారు. వారి మీద ప్రాసిక్యూషన్ స్టార్ట్ చెయ్యండి.

'' అతనికి గంటం వుంటే నా దగ్గర ఖడ్గం వుంది'' ఇది మీరు చూసుకోలేదా ? Why you are not prosecuting this fellow? '' దివాకర్, తాడిపత్రి ఒదిలేసి వెళ్లు మర్యాదగా ''. ఒక పార్టీ అధ్యక్షుడిగా మీరు అనాల్సిన మాటేనా ? తప్పు కాంగ్రెస్ వారు చేసారు, కమ్యూనిస్టులు చేసారు, అనేది కాదు. రాజ్యాన్ని ఏలుతున్న వారు మీరు. మీకు ఒక రాజ్య నీతి, ఎదుటివారికి మరొక నీతా ? మీది దుర్నీతి. మీరు ఏ రకమైన స్టేట్‌మెంట్ చేసినా ఇది ఖచ్చితంగా ఒక అఫెన్స్. ఆనాడు చిన్న శ్రీశైలం యాదవ్‌కు పచ్చ జండా చూపించింది ఎవరు ? ఆనాటి హోమ్ మంత్రిగారు పెద్ద ఊరేగింపు చేసి ఆయనను కౌగిలించుకుని ఫొటో కూడా తీయించుకున్నారు. ఇప్పుడు ఆయన ఎక్కడున్నారండీ ? మన అవసరం తీరింది, మనం గడచి గట్టెక్కిన తరువాత ఆయనను రౌడీ షీటర్‌గా కటకటాల వెనుక పెట్టాము. అది న్యాయమా ?

కొంతమంది రౌడీలను, కొంతమంది పెద్దలనూ పెంచి పోషించి, తమ అవసరాలు తీరిన తరువాత వారి మీద కత్తి పెట్టిన పరిస్థితి వుందా లేదా ? ఈ పరిస్థితిని కూడా అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ఇది ప్రజలకు సంబంధించిన అంశం. ఏది ఏమైనా నేనేమంటున్నానంటే, ఇప్పటికీ ఓపిగ్గా వింటున్నారు, ఒక వైపున సుపరిపాలన అంటున్నారు, మరొక వైపున పారదర్శకత అంటున్నారు. నేను ఇన్ని విషయాలు చెప్పినా కూడా మీరు ఇంకా సుపరిపాలనగా చెప్పుకుంటే 'మా ఇంటి పేరు కస్తూరి వారు, ఇంట్లో గబ్బిలాల వాసన'' అని చెప్పుకోదలచుకుంటే నేనేమీ చెప్పలేను. మీ పరిస్థితి ఎట్లా వుందో మీరు అంచనా వేసుకోండి.

ఇన్ని కోట్లాది రూపాయలు ఎక్కడకు పోతున్నాయో చూసుకోండి. మా మిత్రులు చెబుతున్నారు, జ్యోతిబసు గారు ఈ మాట అన్నారని. సాక్షాత్తు మన ప్రధాన మంత్రిగారు '' అయ్యో, నేను ఏ ముఖం పెట్టుకుని ఇతర దేశాలకు వెళ్లాలని కంటనీరు పెట్టుకున్నారు. ఆయన మన దేశానికి ప్రధాన మంత్రి కావడం మనకు చాలా గర్వ కారణం. అటువంటి పెద్ద మనిషి కన్నీరు ఎందుకు పెట్టారు. ఇన్ని వేల మందిని ఊచకోత కోసారు, గాంధీ పుట్టిన దేశం ఇట్లా అయిందని ఏడ్చారు. ఆ విధంగా ఊచకోత కోయడం నేరం కాదా ?

పాపం, ఆ రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రి విషయంలో మీరు ఏ రకమైన కామెంట్స్ చేసారు ? అది న్యాయమా, కాదా ? ఎదుటి వారికి చెప్పడానికి నీతులున్నాయి. ఆ గాంధీ గారిని చంపింది ఎవరండీ ? వారు ఎన్నో రూపాలలోకి మారి ఎన్నో స్థలాలలో వున్నారండీ. అధికారులలో లేరా వారు ?

తెలిగి కలకత్తాలో – అవతల నాయకుడు చావగానే నగల పెట్టె పట్టుకుని బయటకు వెళ్లిన పెద్ద మనిషి. ఈ తెలిగికి తెలుగు దేశం పార్టీ సభ్యత్వం వుంది అంటున్నారు. అయ్యా అక్కడ పత్రికలలో ఆ విధంగా వ్రాయించారు. మీ సోదరీమణి మమతా బెనర్జీగారు వున్నారక్కడ. ఆమె చావని వారిని చచ్చారని అంటుంది, బ్రతికి వున్న వారిని చచ్చినట్లుగా చెప్పేస్తుంది. ఇది కాంగ్రెస్, కమ్యూనిస్ట్‌లకు సంబంధించింది, లేకపోతే ఫలానా పార్టీకి సంబంధించింది అని కాదు. ఇది రాజ్యానికి సంబంధించిన దుర్నీతి. ఇది రాష్ట్రానికీ, దేశానికీ ద్రోహం చేస్తున్న దుర్నీతి. ఈ దుర్నీతి .........

( శ్రీమతి కె.పుష్పలీలచే అంతరాయం )

( శ్రీమతి కె.పుష్పలీల వైపు చూస్తూ ) ఎందుకమ్మా అరుస్తావు, అరిస్తే నీకు మంత్రి పదవి రాదు. ఇక విషయానికి వస్తే, ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నది ఎవరు ? మీ నీడన బ్రతికే పెద్దలు, మీ నీడన బ్రతికే దగుల్బాజీలు. ఆ దగుల్బాజీల సంగతి తేల్చండి. అసలు మీరు వారి సంగతిని తేల్చినట్లయితే మీ రాజ్యం వుంటుందా ? రామారావుగారు వుండగా కొంత ప్రశాంతత వుండేది. మీరు వచ్చిన తరువాత దొంగకు తాళం చేతులు ఇచ్చినట్లుగా వారికే అన్నీ అప్పగించారు. ఈ విషయంలో మేము పునీతులము, మాకు ఏమీ అంటదు అంటే కాదు. రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు.

ఈ స్టాంపుల కుంభకోణంలో వారిది రు.29 కోట్లు, కాని మాది కేవలం రు.9 కోట్లే అంటే మరి వారు ఎంత కఠినంగా అణచివేస్తున్నారు, మీరు ఏ విధంగా డీల్ చేస్తున్నారు ? ఏది ఏమైనా సరే ప్రభుత్వం ప్రజల ముందు దోషిగా నిలబడి వుంది. ఇది అవునా కాదా అనేది తేల్చుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. మేము వ్రాతపూర్వకంగా ఏమి ఇవ్వాలని అన్నారు. మీరు శ్వేత పత్రాన్ని విడుదల చేయండి. మీరు ఎటువైపు వెళుతున్నారు, మీ పరిపాలన ఎటువైపు వెళుతోంది, మీరు ప్రజా కంటకులుగా వున్నారా, లేకపోతే ప్రజలకు అనుకూలంగా పరిపాలన చేస్తున్నారా అనేది తెలిసిపోతుంది.

నిన్న యమా కోపపడిపోయారు మా హోమ్‌మంత్రిగారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్లలో కొంతమంది దగ్గర మన రాష్ట్రానికి అప్పు ఇచ్చే అంత డబ్బులు వున్నాయి. మహా ప్రభో, అది మాత్రం వారికి అర్థం కాదు.
ఉ.10.40

ఎందుకంటే, వారిని కన్నంలో దొరికించుకున్న దొంగల్లాగా పట్టుకుని, వారిని బ్లాక్‌మెయిల్ చేసుకుంటూ వీరి విధానాలు అమలు చేస్తున్నారు. వీరు చేస్తున్నటువంటి తప్పుడుపనులు అమలుచేస్తున్నారు. అందుకని అది వారి పద్ధతి ఎలా అవుతుందో చెప్పమనండి. మా పద్ధతి ఇలాగే ఉంటుంది అంటే వారిని ఎవరేమి చేస్తారు. దేవతా వస్త్రాలు కట్టుకుని తిరుగుతూ ఉంటే

మనమేమయినా అంటే వింటారా? అది దేవతలకు అగుపడుతుంది, దేవతలు ఎవరో వారికే అగుపడనివ్వండి, మాకు అగుపడకపోయినా ఫరవాలేదు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రం సర్వనాశనం అవుతుంది. ఇప్పటికయినా ఆలోచించమనండి. వారు తెచ్చిన ప్రపంచ బ్యాంక్ డబ్బు కోట్ల రూపాయలతో కొండలరావు అటువంటి పెద్ద మనిషిని పట్టుకొని స్కూల్ బిల్డింగ్స్ కట్టించారు, అదంతా ఎక్కడంటే అక్కడే పగుళ్లు పట్టి ఉంది. ఎవరూ పట్టించుకోరు. ఆయన రిటైర్ అయిన మనిషి , ఆయన దగ్గర ఏముందంటే గుడిసె. గుడిసె మీద తంతే గ్రామాలలో ఒరిసె అంటారు. ఆయన దగ్గర ఏమీ లేదు. ఆయన వద్ద పెట్టుకున్నది ఏమీ లేదు. మన ఏజెన్సీ మనకు ఉంది. ఆయన ఏమి తీసుకువెళ్లి పెట్టాలి. అవినీతిని ఎందుకు ప్రోత్సహిస్తున్నారు. ఎన్ని కోట్ల రూపాయలు కేంద్రం నుండి వచ్చేది? అప్పళంగా పేదలు మోసపోతున్నారు. మంచి చేస్తే ప్రజలకు ఒక మార్గం వెతికినట్లవుతుంది. ఈ డబ్బు అంతా ఖర్చు పెట్టమనండి. మొత్తం ఖజానాకు వచ్చేదంతా చిల్లు కుండలోపెట్టినట్లు, అక్కడికిపోయి అన్నీ కారిపోయాయనే పద్ధతిలో ఉండొద్దు. తమ ద్వారా మనవిచేసేదేమంటే నేను చెప్పిన ఈ అంశాలన్నింటికీ తగిన విధంగా ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఎంతయినా ఉంది. సుప్రీంకోర్ట్ జడ్జ్‌తో విచారణ జరిపించవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఉన్న అన్ని విషయాలకు ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి. లేకపోతే మేము కంపులో ఉన్నామంటే ఉండమనండి. అత్తర్లు, సెంట్లు పూసుకున్నామని అంటే కాదని తమ ద్వారా మనవిచేస్తూ, నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

CHAIRMAN: I am to annouce to the House that the following Government Bills will be taken up by the Assembly in the evening sitting tomorrow ie., 26th September, 2003. Amendments to the Bills will be received upto 5.00 PM today ie., 25th September, 2003.

1) The Andhra Pradesh Urban Areas (Development) (Amendment) Bill, 2003.
2) The Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2003.
3) The Andhra Pradesh Co-operative Societies (Second Amendment) Bill, 2003.
4) The Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2003.

## సభా కార్యక్రమము

శ్రీ వై. రామకృష్ణుడుః నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ, దౌర్భాగ్యులుఅనే పదాన్ని వాడారు. అది రికార్డ్ నుండి తొలగిస్తే మంచిది.

శ్రీ నోముల నర్సింహయ్యః నేను "దగుల్బాజీలు"అని అన్నాను. ఇది సరయిన పదము. ఇది అన్‌పార్లమెంరీ. మేము నిజాంవారము. మాకు తెలుసు. ' తప్పు చేసేవారు'అని ఆ పదానికి అర్థం.

శ్రీ వై. రామకృష్ణుడుః ఏ మాట అయినప్పటికీ కొంత డీసెన్సీ, డెకోరమ్, డిగ్నిటీ ఉండాలి. ఎందుకంటే సభలో మాట్లాడేటప్పుడు పొలిటికల్ పార్టీస్, పొలిటికల్ లీడర్స్, మెంబర్స్ గురించి డైరెక్ట్‌గాగానీ, ఇన్‌డైరెక్ట్‌గాగానీ రెఫర్ చేస్తూఉంటము. కానీ ఇన్‌డీసెంట్ వర్డ్స్ మాట్లాడే సంధర్భం కాదు. That has to go out of the record or the Member should withdraw it.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిః రామకృష్ణుడుగారు మాట్లాడిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. నర్సింహయ్యగారిని తమ ద్వారా కోరేదేమంటే, దగుల్బాజీలుఅని నేరుగా వారిని సంభోదించకుండా దగుల్బాజీతనానికి పాల్పడుతున్నవారుఅని అంటే

బాగుంటుంది. ఎందుకంటే మామూలుగా అబద్ధాలు చెబుతున్నారంటే అన్‌పార్లమెంటరీ, సత్యదూరమయిన విషయాలు మాట్లాడుతున్నారంటే అది అన్‌పార్లమెంటరీ కాదు. కాబట్టి దగుల్బాజీ అనకుండా దగుల్బాజీతనానికి పాల్పడుతున్నారనే అమెండ్‌మెంట్‌ని వారికి ప్రతిపాదిస్తున్నాను. దానికి వారిని ఒప్పుకోమనండి.

శ్రీ వై. రామకృష్ణుడుః నాకూ మంచి కొటేషన్ చెప్పడం తెలుసు. కానీ అది ఇక్కడ చెప్పను. కాకపోతే డీసెంట్‌గా మాట్లాడండిఅని మనం అంటూ ఉంటే, మేము ఇన్‌డీసెంట్‌గా బిహేవ్ చేస్తామంటే అది వారికే వదిలివేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః ఎవరినీ ఏ రకంగానూ అనేటటువంటి మాట కాదు. ఆర్థిక శాఖామాత్యులు చెప్పిన మాట అన లేదు. ఈ మాటల పదాలు రామారావుగారు అసెంబ్లీలో వాడలేదని అంటే అది వారికే వదలుతున్నాను. తమరే నిర్ణయం తీసుకోండి.

ఛైర్మన్ః వారు ఏదయినా అని ఉంటే మీరు కూడా అనాలనా?

శ్రీ కె. విద్యాధరరావుః నిన్నటి రోజున షుమారు 1 గంట సమయంలో నేను సభలో లేనప్పుడు గౌరవ సభ్యులు ఒవైసీగారు డిస్కషన్‌లో పాల్గొంటూ కొంత మంది పేర్లను ఉచ్ఛరించారు.

( ఆయన సభలో ఇప్పుడు లేరుకదాఅని కాంగ్రెస్‌పార్టీ గౌరవ సభ్యులు కొందరు అన్నారు )

ఒవైసీగారు ఉన్నప్పుడే మాట్లాడాలనేది నా ఉద్దేశ్యం. కానీ ఈ రోజు రేపు ఎలక్షన్స్ కాబట్టి ఆయన రారు. ఒక మాట అన్న తరువాత హౌజ్‌లో పాల్గొనకపోవడం వారికి అలవాటు. అది దురదృష్టకరం. కానీ రికార్డ్‌లో అంతా ఉంది. I don't think that it should be there. Therefore, I would like to set the record straight. I am taking this opportunity as you were kind enough to give me permission. నిన్న క్రిమినైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ స్కామ్స్ డిబేట్‌లో వారు పాల్గొంటూ, కొంత మంది పేర్లు డైరెక్ట్‌గా చెప్పడం, కొంత మంది పేర్లు ఇన్‌డైరెక్ట్‌గా చెప్పే నైతిక విలువ లేక ఇన్‌డైరెక్ట్‌గా ప్రసంగించిన సంధర్భం మనం చూశాము. పేపర్లో అంతా వచ్చింది. చదివి వినిపిస్తాను. అప్పుడు నేను సభలో ఎందుకు లేనని మా సోదరులు అంటారు. Immediately, they are trying to rescue the Member who has made the allegation. ఎందుకంటే decency is most important in this House. I have taken permission of the Chair to abstain from the House as I have to host a lunch to the German delegation. అందుకుగాను నేను లేకపోవడం జరిగింది. వారు మాట్లాడుతూ, కొంత మంది పేర్లు చెప్పడానికి నైతిక విలువలు అడ్డం వస్తాయని అన్నారు. గౌరవ లా శాఖా మాత్యుల కజిన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్అనిచెప్పి ఆయన ఛాలెంజ్ చేస్తూ, నేను అనలేదు, మీ బంధువు కాదు, మీ స్నేహితుడని చెప్పారు. హౌజ్‌లో లేనివారి పేరు ప్రతిపాదించడం న్యాయం కాదు. ఆయన పదే పదే చెప్పడం జరిగింది. ఆయన స్కాండిలెస్ ఆటిట్యూడ్, హోబ్‌నెస్, బ్యాంక్‌రప్సీపేరుతో చేస్తున్నారు. నైతిక విలువలు అడ్డం వస్తాయని చెప్పడం, అరడజను మంది పేర్లు చదవడం జరింగింది who can't defend themselves. అదే సంధర్భంలో ఆయనఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఒక సీనియర్ మంత్రి కొల్లేరు భూములను ఆక్రమించుకున్నారు, ఆయన సన్నిహిత మిత్రులు యం.ఆర్.డి. బలరాం పంపుల చెఱువు, సీతమ్మ నాయుడు చెఱువులు ఆక్రమించుకున్నారని ప్రస్తావించారు. That Member should have known that this allegation was made against me by a Press Reporter from Eluru in a popular daily and the same was made subsequently from Tadepalligudem. When I went and met the Editor, after due verification, the Reporter was dismissed from service. Similarly, for the same item published in Tadepalligudem by a Reporter from Bhimavaram, when it was brought to the notice of the management, he was dismissed from service. అదేకాకుండా ఈ రోజు for making a false allegation against a Member ......

(interruptions)

అదే విధంగా నిన్నటిరోజున ఒవైసీగారు మాట్లాడుతూ, వారికి ఎక్కడి నుండి సమాచారం వచ్చిందో, ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారని ఒక నోట్ చదవడం మొదలుపెట్టారు. ఇదొక అలవాటయింది. వారు ధైర్యంగా ఉండి, ఫలానావారి ద్వారా నాకు సమాచారం వచ్చిందని, నాకున్న సమాచారమని చెప్పి ఉంటే బాగుండేది. ఒక సీనియర్ మంత్రి మీద ఎలిగేషన్స్ చేసేటప్పుడు కేంద్ర సభ్యుల మీద, ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం జరిగింది. ఒక గౌరవ సహచర శాసనసభ్యుడి మీద చేసి ఉంటే గౌరవించేవారు, ఎగ్జామిన్ చేసేవారు, వాస్తవాల మీద చర్య తీసుకుంటే హౌజ్‌కి డీసెన్సీవచ్చేది. But he made an allegation and I challenge him that if he has got an iota of self-respect, let him come and prove. Or let Suresh Reddy prove or Narasimhaiah prove.

ఉ.10.50

(అంతరాయం)

ఛైర్మన్ :- నర్శింహయ్యగారు మీరు కూర్చోండి. మంత్రిగార్ని పూర్తి చేయనీయండి.

శ్రీ కె. విద్యాధరరావు :- హౌజ్ ఆర్డర్‌లోకి రానీయండి. నేను పేపర్స్‌లో చూసి, నా కొలీగ్స్ చెప్పిన దానిని విని క్లారిఫై చేస్తున్నాను. When he comes to the House, either Suresh Reddy or Narasimhaiah can brief him and he can make a clarification on that. If he has got any iota of self-respect and a sense of decency, let him prove that allegation. If he proves or anybody proves that I have even one cent of land in Kolleru, I resign and quit from politics. Or at least if he has got any decency, let him apologize in this House so that the records will get straight. ఇది ఒక అలవాటైపోయింది. నిన్న కాంగ్రెస్ వారు పోస్టర్లను తీసుకు వచ్చారు. పోస్టర్స్ విషయమ్మై క్లియర్‌గా ఎనాక్ట్‌మెంట్ ఉంది. పోస్టర్లను ఎవరు పబ్లిష్ చేశారు, ఏ ప్రెస్ ప్రింట్ చేసింది వంటి విషయాలు ఉండాలి. అవి లేవు. వీరికి ధైర్యం లేదు. అది లేకుండా పోస్టర్లను తీసుకునచ్చి you have to come to the rescue of the respective Member అటువంటి పోస్టర్లు తీసుకువచ్చి వారు మాట్లాడుతుంటే డీసెన్సీ ఎక్కడ ఉంది? How they will understand and what is decency in politics? They are talking of all scams and criminalisation of policics. ఈ విధంగా ఆధారంలేని ఆరోపణలు, అవాస్తవాలు, ప్రకటనలు చేయడం అన్నది criminalisation of politics కాదా? బ్లాక్‌మెయిలింగ్ పాలిటిక్స్ కావా? ఇప్పటికైనా, let us all join. అంతే కానీ ఏదో ఓవైసీ గారు స్టేట్‌మెంట్ చేశారని, వారు కూడా బలపరచడం న్యాయం కాదు, మంచిది కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :-నోముల నర్శింహయ్య గారు మాట్లాడుతుంటే, చాలా అన్యాయంగా, టైమ్ లిమిట్ పెట్టి తొందరగా పూర్తి చేయమని మీరు చెపుతారు. ఆయన (మంత్రి) పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడానికి గాను సమయం తీసుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడడానికి పూర్తిగా అవకాశం ఇస్తారు. ఇది అన్యాయమైన విషయం.

Chairman : Y.S.R. do not make any allegations.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మంత్రి గార్కి విపరీతమైన ఇన్‌ఫ్లూయన్స్ ఉంది. ఆయన గార్కి వ్యతిరేకంగా వార్త వ్రాసిన రిపోర్టర్ డిస్మిస్ అయిపోతారు, వారి ఉద్యోగం పోతుంది. మీ (మంత్రి) ఇన్‌ఫ్లూయన్స్ తక్కువ ఉందని అనుకోవడం లేదు. ఎక్కడైన తప్పడు వార్త వ్రాస్తే ఆ వార్తకి క్లారిఫికేషనో, ఖండించడమో చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ, వార్తలు వ్రాసిన రిపోర్టర్స్‌ని నిర్ధాక్షిణ్యంగా ఇళ్లకి పంపించేంత ఇన్‌ఫ్లూయన్స్ మీకు ఉంది. మీ గొప్ప తనం గురించి మాకు తెలుసు. కొల్లేటి సరస్సుకు సంబంధించిన భూమి, ఒక సెంటైనా తనపేరున ఉంటే ఎటువంటి ఛాలెంజ్‌కైనా సిద్ధమే అని మంత్రి గారు అన్నారు. కొల్లేరుకి

సంబంధించిన మొత్తం ఆస్తుల విషయంలోనూ, ఎంక్రోచ్‌మెంట్స్ విషయంలోనూ, బినామీ ల్యాండ్ హోల్డర్స్‌పైన, ఆయన (మంత్రి) పేరుతో ఉండకపోవచ్చును. అది నాకు తెలియదు. ఎవరెవరి పేర్లతో ఉన్నాయో, మొత్తం భూమికి సంబంధించిన విషయాలపై యింక్వయిరీ చేయించడానికి గాను, హై కోర్టు సిటింగ్ జడ్జీతోనో, లేక హౌజ్ కమిటినో వేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని అడుగుతున్నాను.

కొల్లేరు భూములను ఆక్యుపై చేసుకొన్న వారు, బినామి పేర్లతో వందల మంది ఉన్నారు. ఒక్కొక్కరి పేరుతో వందల, వేల ఎకరాల చేపల చెరువులు ఉన్నాయి. డ్రెయిన్స్‌ని విపరీతంగా అక్వయిర్ చేసుకొన్నారు. మా కైకలూరు శాసనసభ్యులు రాజా గారు రెయిన్స్ వస్తే ఊళ్లకి ఊళ్లు మునిగిపోతున్నాయని, మంచినీటికి తీవ్రమైన ఇబ్బంది ఉందని ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కొల్లేరుకి సంబంధించి మొత్తం ఆస్తులు, బినామీ ఎన్‌క్రోచ్‌మెంట్స్ పైన ఒక.......

(మైక్ కట్ చేయబడింది.) (అంతరాయం)

మైక్ ఇవ్వండి అధ్యక్షా.

Owaisi was quoting the allegations that have come in the Press. He was narrating the sequence of events. గత 54 రోజులుగా మీ ప్రభుత్వం పైన పుంఖాను పుంఖాలుగా అలిగేషన్స్ వస్తున్నాయి. అయినప్పటికీ, మీకు చీమ కుట్టినట్లైనా లేదు. ఇన్ని కుంభకోణాలపై యింక్వయిరీ చేయించాల్సిన అవసరం, ఆలోచన మీకు ఉండదా? కొల్లేటి సరస్సు విషయంలోఒక యింక్వయిరీని వేయండి. Either by the Committee of legislators or sitting High Court జడ్జీతో యింక్వయిరీ చేయించండి. అప్పుడు మొత్తం విషయాలు బయటకు వస్తాయి.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులకి ఒక అంశం నుండి మరో అంశానికి ఏ విధంగా డైవర్ట్ చేయాలో బాగా తెలుసు. నేను ప్రస్తావించిన విషయాల్లో ,ఒక్క విషయమైనా పొరపాటు ఉంటే I stand by it. I am prepared by whatever decision that has been taken. పోస్టర్ల విషయం గురించి చెప్పాను. వాటిపై ప్రింటర్స్ పేరు, పబ్లిషర్స్ పేరు లేదు. ఓవైసి గారు పత్రికలను చూసి చదివారని అన్నారు. ఆయన స్పష్టంగా చెప్పారుట. రిపోర్టు was given to the CM దాని ఆధారంగా చేసుకొని మాట్లాడుతున్నారని అన్నారు. ఆఫీసర్ల పేర్లు సగం మందివి చదివారు. వారు, లేని వారి పేర్లు చదవడానికి హెసిటేట్ చేయలేదు. పి.పి. పేరు చెప్పమని అడిగితే వారు (ఓవైసి) చెప్పకుండా హౌజ్‌లో లేని వ్యక్తి పై మాట్లాడడానికి డీసెన్సీ అడ్డం వస్తోందని అన్నారు. Is it not scandalous attitude? కొంత మంది పేర్లు చెప్పి, హౌజ్‌లో లేని వారి పేర్లు చెపితే scandulous attitude. అది ప్రస్తావిస్తే కొల్లేరు భూముల విషయం గురించి విచారణ జరిపించాలని కోరుతున్నారు. రాజశేఖరరెడ్డి గారు 1989వ సంవత్సరంలో ఈ శాసనసభలో సభ్యునిగా లేరు. Air strip హెలీక్యాప్టర్ ల్యాండ్ చేయడానికి కావాలని తమ ఆనాటి సహచర శాసనసభ్యులు కోరితే, నేను ప్రతిపక్షంలో ఉపనాయకుడిగా ఉండి I demanded an enquiry. I have made that allegation. But your Government has gone back. ఈ రోజు వచ్చి మాట్లాడతారేమిటి? రాజశేఖరరెడ్డి గారు మీ కృష్ణా జల్లా శాసనసభ్యులు ఇక్కడ ఉన్నారు. పిన్నమనేని కోటేశ్వరరావు గారి నియోజకవర్గం కొల్లేరుని ఆనుకొనే ఉంది. వారిని అడగండి, చరిత్ర చెపుతారు. అన్ని విషయాలు తెలుసుకొని మాట్లాడాలి. we are ready.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- విద్యాధరరావు గారు పది సంవత్సరాల క్రితం ప్రతిపక్షానికి సంబంధించి ఉప నాయకుడిగా ఉన్నప్పుడు కొల్లెరుకి సంబంధించి యింక్వయిరీ చేయించమని అడిగారుట. మంచిది. ఆ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో

ఉండి యింక్వయిరీకి ఒప్పుకోలేదు.  ఆ విధమైన పారదర్శకత కాంగ్రెస్ పార్టీలో లోపించింది. కాబట్టే, కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు అధికారం నుండి తీసి వేశారు. fine. ఒప్పుకొంటున్నాను.  మీరు గత 9 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్నారు.  ఇప్పటికైనా యింక్వయిరీ వేయండి.  పది సంవత్సరాల క్రితం మీరు కోరిన యింక్వయిరీని గత 9 సంవత్సరాల నుండి అధికారంలోకి వచ్చి మీరు ఎందుకు వేయలేకపోయారు.  ఇప్పటికైనా యింక్వయిరీ వేయండి.  ఏ ఏ పార్టీల వారు బినామి లీజ్ హోల్డర్స్ డ్రెయిన్స్‌ని ఆక్యుపై చేసుకొన్నారు,  నూటికి నూరు పాళ్లు సుప్రీమ్ కోర్టు జడ్జిమెంట్‌కి వ్యతిరేకంగా అక్కడ ఏ ఏ పార్టీ కార్యక్రమాలు జరుగుతున్నాయి, వంటి  పూర్తి విషయాలను అధ్యయనం చేయడానికిగాను యింక్వయిరీకి ఆదేశించి, వాటిని బయటకు రానీయండి.  కనీసం ఇప్పటికైనా, మీరు ఆ రోజు చేసిన డిమాండ్‌ని పూర్తి చేయాలని కోరుతున్నాను.  పది సంవత్సరాల క్రితం మీరు చేసిన డిమాండ్‌ని 9 సంవత్సరాల నుండి అధికారంలో ఉండి ఎందుకు పూర్తి చేయలేకపోయారు.  ఇప్పటికైనా మీరు పూర్తి చేయండి.  మీకు పారదర్శకత అవసరం లేదా?  అని అడుగుతున్నాను.  ఇప్పటికైనా హౌస్ కమిటీతోనో, లేక సిట్టింగ్ జడ్జీతోనో యింక్వయిరీ చేయించండి.

శ్రీ వై. రామకృష్ణుడు :-  అధ్యక్షా, ఈ హౌజ్ అంతా కామన్ అండర్‌స్టాండింగ్‌కి వచ్చి ఉ.11.30ని.లకు  డిబేట్ చేపట్టాలని అనుకొన్నాము.  పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద మంత్రి గారు లేచారు.  పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఎందుకు ఇచ్చారు. We have to follow certain procedures.  ఎవరైనా సభ్యునిపై అలగేషన్స్ వస్తే, వారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ చెపుతారు.  చెప్పిన తరువాత, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అటు నుండి రాదు.  ఓవైసి గారి తరపున రాజశేఖరరెడ్డి గారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వడం సరైనది కాదు. మనం ఎజండా ప్రకారంగా చర్చించాలి.  కావాలంటే మీరు నోటీస్ ఇస్తే, కొల్లేరు లాంటి అంశాలను ఎన్నింటినైనా చర్చించవచ్చు. we are ready to answer.

ఉ.11.00

(అంతరాయం )

ఛైర్మన్ :  మీ ఫాదర్ పేరు  ఉంది.  మీ పేరు  రిఫర్ చేయలేదు.   మీరంతా ఒకరికొకరు రికమెండ్ చేసుకుంటూ పోతే ఎలాగండీ?  What is this?

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు :  I am on point of order. అధ్యక్షా,  రూల్ 281  చాలా క్యాటగారికల్‌గా చెబుతున్నది. ఎప్పుడైనా ఒక  మెంబర్ మరో మెంబర్ పైన ఎలిగేషన్ చేసినట్లయితే  అతను రూల్ 284 కింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేయడం జరుగుతుంది.   దానికి స్పీకర్ పర్మిట్ చేయడం జరుగుతుంది.  కానీ వెంకటేశ్వర రావు గారి మీద ఎలిగేషన్ ఏమీ చేయబడలేదు.   అలాంటపుడు ఆయన ఆ వంక పెట్టుకుని పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్  కావాలనడం అన్నది ఈ హౌస్ యొక్క సమయాన్ని వృధా చేసేందుకు ప్రయత్నాలు చేయడం, డిబేట్‌ను పూర్తి కానీయకుండా ఉంచేందుకు ప్రయత్నాలు చేయడం తప్ప మరొకటి కాదు.   ఎలిగేషన్ లేనపుడు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్వశ్చన్  అరైజ్ కాదని మనవి చేస్తున్నాను.  అందుచేత  Hon'ble Chair can permit.

( అంతరాయం )

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు(ముదినేపల్లి) : అధ్యక్షా, మంత్రి గారు చెబుతూ కొల్లేరులో భూములన్నీ ఆక్రమించుకోబడ్డాయి అన్నారు. 1989 వ సంవత్సరంలో దానికి సంబంధించి వారు ఎంక్వైరీ కోసం డిమాండ్ చేయడం జరిగింది అన్నారు. మరి అది జరిగి ఇప్పటికి 14 సంవత్సరాలు అయిపోయింది. కొల్లేరు అంతా కూడా పూర్తిగా ఆక్రమణకు గురైంది. మా లీడర్ రాజశేఖర రెడ్డి గారు చెప్పినట్లు కొల్లేరు మీద ఎవరెవరు, ఎంతెంత భూమి, ఎన్నెన్ని ఎకరాల భూమిని ఆక్రమించుకున్నారు? లేదంటే ఆక్రమించుకున్న భూముల ఆక్రమణలన్నీ కూడా పూర్తిగా కొట్టేసి ఈ రోజు కొల్లేరును పాత కొల్లేరుగా తీసుకు రావలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. దానిపై డీటెయిల్డ్ ఎంక్వయిరీ వేయించడమో లేక హౌస్ కమిటీ వేయడమో చేయవలసిందిగానూ, పూర్తిగా ఆక్రమణలకు గురైన కొల్లేరును , ఆ ఆక్రమణలను తొలగించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విధంగా కొల్లేరులోని దురాక్రమణలను తొలగించి రక్షించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

## నేరమయ రాజకీయాలు – వివిధ కుంభకోణాలపై చర్చ (కొనసాగింపు)

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు(సిద్ధిపేట) : అధ్యక్షా, ఇటీవల దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఈ స్టాంపుల కుంభకోణం ఏదైతే ఉందో ఇది పూర్తిగా దేశమంతా సిగ్గుపడే విధంగా మొత్తం జాతికి తలవంపులు తెచ్చే వ్యవహారంగా పరిణమించింది. దానిని ఎవరూ కాదనలేం. ఇది ఏ ఒక్క రాష్ట్రంలోనో జరిగింది కాదు. అనేక రాష్ట్రాలలో వేలాది కోట్ల రూపాయల ఇన్వాల్వ్‌మెంట్‌తో చాలా ఆందోళన కలిగించే కుంభకోణంగా ఇది పరిణమించింది. దీనిపై ఇప్పుడు ఎంక్వైరీ జరుగుతున్నది. అనేక రాష్ట్రాలలో అనేక నేర పరిశోధన సంస్థలు, ప్రభుత్వాలు ఈ విషయమై దర్యాప్తును చేస్తున్న సందర్భంలో మనం ఇక్కడ దీనిని గురించి చర్చిస్తున్నాము. వాస్తవం చెప్పాలంటే ఇది ఎలా ఉందంటే కేంద్ర ప్రభుత్వం ఏ ఏ రాష్ట్రాలలో ఈ కుంభ కోణం జరిగిందో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, ముఖ్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం స్పందించవలసిన స్థాయిలో స్పందించలేదు అని గత పది, పదిహేను రోజులుగా పత్రికలలో ఇంటెలెక్చ్యువల్స్ అంతా అంటున్నారు. మనం ఇక్కడ వాద ప్రతివాదాలు ఏమి చేసినా కూడా ఈ కేసు బయటపడింది. అరెస్టు కావలసిన వారు అరెస్ట్ అయ్యారు. ఎంక్వైరీ జరుగుతున్నది. రేపు తప్పకుండా రావలసిన విషయాలన్నీ బయటకు వస్తాయి. అయినా దానిని ఏదో తొక్కిపెట్టడానికి గాని లేదా తప్పించుకోవడానికి గానీ ఎవరు ప్రయత్నాలు చేసినా అది పనికిమాలిన వ్యవహారం అవుతుంది తప్ప మరోటి కాదు. ఇది ఎవరూ భేషజానికి పోగలిగిన వ్యవహారం కాదు. ఇష్యూ తప్పనిసరిగా ఎంక్వైరీ చేయబడుతోంది. కాబట్టి తర్వాత తప్పకుండా దోషులు ఎవరో బయటకు రావడం జరుగుతుంది. దోషులు బయటకు వస్తారు. ఈ రోజు పేపర్లలో కొన్ని కొత్త కొత్త వార్తలు వస్తున్నాయి. దీని మీద ఎవరూ కూడా అతిగా ప్రవర్తించి అతిగా ఓన్ చేసుకునే ప్రయత్నం గానీ, మేము ఉన్నాం అని గానీ, మేము లేమని గానీ అనడం చేస్తే అది అనవసరమైన చర్చగా కేసును దిగజార్చే పరిస్థితిగా నేను భావిస్తున్నాను. ఇది తీవ్రమైన కుంభ కోణం. ప్రజలందరినీ ఆందోళనకు గురి చేస్తున్న కుంభ కోణం. దీనిని దర్యాప్తు చేస్తున్న సందర్భంలో ఈ చర్చ వస్తే సభ గానీ, ప్రభుత్వం గానీ స్పందించవలసిన పద్ధతి ఏమిటంటే క్రిమినల్స్ సిగ్గుపడే విధంగా వారు ఎక్కడ ఉన్నప్పటికీ వారిని ఛేజ్ చేయడం జరుగుతుంది అన్న విధంగాను, ఇందులో ఉన్న వారు ఎవరినైనా సరే వదలి పెట్టము అనే విధంగాను ఒక పటిష్టమైన మెసేజ్ పోయే విధంగా చర్చలు జరిపితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ప్రతిపక్షాలు మాట్లాడితే ప్రభుత్వం నుంచి బ్లాక్ చేసే ప్రయత్నాలు

అన్నట్లుగా పేపర్లలో వస్తున్నది. ఈ రోజు అడుగడుగునా వారికి అడ్డుతగులుతున్నారని, అలా ఇలా అని ఉంది, పేపర్లలో వస్తున్నది. నిజానికి ఒక పాయింట్ ఆలోచించక తప్పదు. ప్రతిపక్షాలలో ఉన్న వాళ్లు తప్పకుండా వాళ్ల దృష్టికి వచ్చిన విషయాలు సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తేవడం, లేదా వారి మీద ఎలిగేషన్స్ పెట్టడం చేస్తారు. ప్రభుత్వంలో ఉన్న వారికి ఆ సమయంలో సంయమనం, ఓపిక ఉండాలి. వాటిని రిసీవ్ చేసుకుని తప్పకుండా సమాధానం ఇచ్చే విధంగా ఉండాలి. ఆ అవకాశం ప్రభుత్వానికి ఉంది. కాబట్టి ఆ సమయంలో ప్రతిపక్షాలు చెప్పిన విషయాలను గురించి వారు చెప్పిన విధంగా కాదు, ఇలా జరిగింది అని చెప్పవచ్చు. వారు చెప్పేది తప్పుడు సమాచారం అని మంచి భాషలో చెబితే అది డిగ్నిఫైడ్ ' వే ' లో పోతుంది. కానీ మీరు నిమిష నిమిషానికీ రన్నింగ్ కామెంటరీ చేయడం, సభను స్టాల్ చేయడం కొంత ఇబ్బంది కరంగా ఉంది. ఇక్కడ జరిగిన దాని గురించి ఇక్కడ ఉన్న సమస్యను గురించి చాలా మంది బయట మాట్లాడుతున్నారు. నేను కూడా పేపర్లలో చదివాను.

నాసిక్‌లో ఉన్న ' ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్ ' ఈ తెల్గీ అనే అతను ఏమి చేశాడో, ఎలా చేశాడో కానీ మొత్తం అసలు స్టాంపులను ముద్రించే యంత్రాలను పట్టుకు వచ్చాడు . ఆ స్టాంపులను వేలం వేయడం చేశాడు. ఇంత భారీ స్టాంపుల వేలం వేయడం అన్నది చాలా దిక్కుమాలిన విధానం . మరి అందుకు ప్రభుత్వం ఏ విధంగా పర్మిషన్ ఇచ్చింది? దీనిలో ఎవరెవరు ఇన్వాల్వై ఉన్నారు?

ఇది ఒక పెద్ద చిక్కు ముడి. ఇప్పుడు ఉన్న మన డి.జి సుకుమార్ అప్పుడు పోలీసు కమీషనరుగా ఉన్నారు. బేగం బజారులో, పంజగుట్ట పోలీసు స్టేషనులో ఆ కేసులు రిజిస్టర్ అయినపుడు ఆయన పోలీసు కమీషనర్‌గా ఉన్నారని నాకు తెలిసిన పేపర్ సమాచారం . According to my knowledge డి.జి. గారు ఐ.జి రిజిస్ట్రార్ ఆఫ్ స్టాంప్స్‌ను పిలిపించి స్టాంప్స్ చూపించి ఇవి పట్టుబడ్డాయి , ఇవేమిటి అని అడిగితే ఐ.జి రిజిస్ట్రార్ అండ్ స్టాంప్స్ expressed his inability to distinguish the duplicate and original stamp papers. ఎందుకంటే సేమ్ ప్రభుత్వం అధికారికంగా ముద్రించిన ముద్రణా యంత్రాలు, నాలుగు లారీల లోడ్ బ్రహ్మాండంగా తెల్గీ సంపాదించారు. అంతేకాకుండా ఎవరయితే ప్రభుత్వ ముద్రణాలయంలో అంటే ' ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్‌లో ' పని చేశారో వారినే అతను తన వద్ద ఉద్యోగస్థులుగా పెట్టుకున్నాడు. This is another great unfortunate thing. అక్కడ నుంచి వచ్చినటువంటి ఒక రిజిస్ట్రేషన్ ఆఫ్ స్టాంప్స్, పోస్టల్ స్టాంప్స్, జ్యుడీషియల్ అండ్ నాన్ జ్యుడీషియల్ స్టాంప్స్, ఎడ్హెసివ్ స్టాంప్స్ వంటి రకరకాల స్టాంప్స్‌ను వాళ్లు ముద్రించి యావత్ దేశం మీదకు వదలిన సందర్భం ఉంది. ఇదేదో చిన్నా చితకా అంశం కాదు. ఈ కుంభకోణం ఏదో పది రూపాయలు లంచం తీసుకోవడం వంటిది కాదు.

ఈ కరీం తెల్గీ international under-world తో సంబంధం ఉన్న , ఐ.ఎస్.ఐ. లతో సంబంధం ఉన్నటువంటి వ్యక్తి అని మనకు స్పష్టంగా నివేదికలు వస్తున్నాయి. ఐ.ఎస్.ఐ పథకం ప్రకారం భారత దేశాన్ని అస్థిర పరచడం కోసం ఇక్కడ వేల కోట్ల రూపాయలు విలువ గల నకిలీ కరెన్సీ, నకిలీ స్టాంపులు అన్నింటినీ సృష్టించి మన దేశానికి, మన ప్రభుత్వానికి ముప్పు తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నదన్న విషయం మన అందరికీ తెలుసు. వారి ప్రయత్నాలు unfold అవుతున్నాయి.

ఇంత తీవ్రమైన విషయంపై ఆరోపణలు వచ్చినపుడు దానిపై కేంద్ర ప్రభుత్వం కొంత వైఫల్యం చెందిందనే నేను ఆరోపణ చేస్తున్నాను. ఎందుకంటే వెంటనే ఈ విషయంపై యూనియన్ హోమ్ మినిస్టర్ గాని, ప్రధాన మంత్రి గానీ , అన్ని రాష్ట్రాల హోం మినిస్టర్స్ తోను, డిజి లతో అవసరం అయితే అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులతో చర్చలు జరిపి ఒక integrated approach పద్ధతిలో స్పందించాలి. ఎందుకంటే ఇది ఏదో ఒక వ్యక్తికి సంబంధించిందో, ఒక రాష్ట్రానికి సంబంధించిందో కాదు. అనేక రాష్ట్రాలలో జరుగుతున్నది. మరో ప్రక్క ఐఎస్ఐ తో సంబంధం కలిగి ఉన్నది. దేశ భద్రతకు సంబంధించిన విషయం దీనిలో ఇమిడి ఉంది. ఇవన్నీ తెలిసి కూడా తెలియనట్లు నటించే వ్యవహారం ఏదైతే ఉందో అది క్షంతవ్యం కాదు. ఇంత

భయంకరమైన ఈ విషయాన్ని లైట్‌గా తీసుకోవడం , అలాగే ఈ ప్రభుత్వం రేపు రాబోయే రోజులలో ఫలితాలు ఎలా ఉంటాయో విజువలైజ్ చేయకపోవడం అన్నది బాధ్యతా రహితమైన విషయంగా నేను భావిస్తున్నాను.

ఉ.11.10

ఇప్పటికైనా చిల్లర వాదనలు మాని మన ముఖ్యమంత్రిగారికి కేంద్రంలో బాగా సంబంధాలు ఉన్నాయి, వారు సపోర్టు చేసే గవర్నమెంటుఅక్కడ వుంది. ఇష్యూ అయితే మొత్తం డీల్ చేయడానికి ఏ స్థాయిలో స్పందించాలనో, ఏ స్టాయిలో కేంద్రం స్పందించిలనో, ఏ స్థాయిలో కేంద్ర పరిశోధక సంస్థ స్పందించాలనో ఆ స్థాయిలో దీనిని తీసుకొని వెళ్లాలి. అది కూడా ఎక్కడికక్కడ బయటపడ్డా ఈ పనులు చేసే వాళ్లు సిగ్గు పడే విధంగా, తలవంచుకొనే విధంగా ప్రవర్తించాలి తప్పా, ఈ అసెంబ్లీలో ప్రతిపక్షం వాళ్ల అలిగేషన్సు పెట్టారు. వాదన దీనికి పనికి వచ్చేది కాదు. ఇంత పెద్ద అంశాన్ని చర్చిస్తే మడ్‌సిల్లింగ్ ట్యాక్టిస్ వుందో , it is unfortunate. నేను మాత్రం బాధను వ్యక్తం చేస్తున్నాను. సభలో 2,3 రోజుల నుంచి జరుగుతున్నది చూస్తువుంటే మొత్తం మీద నేను మాత్రం ఫీలు అవుతున్నాను. 2,3 విషయాలు నేను చెప్పలేకుండా ఉండలేకపోతున్నాను. గత 7,8 సంవత్సరాలుగా కొన్ని కుంభకోణాలు గురించి మన సభలో ప్రస్తావన చేశాము. ప్రభుత్వం నుంచి ప్రతిపక్షాలు కాని ప్రజలు కాని ఆశించేది ఏమిటి? Issues do come before the House. Issues do come before the Government. గవర్నమెంటు అల్టిమేట్‌గా ఏమి చేశారు, ఎంతమందిని శిక్షించారు? ఏ విషయంలో ఎట్లా వ్యవహరించారు అనేది ఒకటి వస్తుంది. హోం మంత్రిగారు కాని, ముఖ్యమంత్రిగారు కాని సమాధానం నా పాయింట్ మీద సూటిగా చెప్పమని నేను కోరుతున్నాను. ప్రభుత్వం ఎన్ని రకాలుగా చెప్పినా తప్పించుకోలేని విషయం. It is a fact on record. కరీమ్ తెల్గీ అనేవాడు మొట్టమొదట పట్టుబడ్డది మనం రాష్ట్రంలోనే వానితోబాటు ఇంకా దాదాపు 39, 40 మందిని పట్టుకున్నట్లు చెబుతున్నారు. ఎఫ్ఐఆర్ ఇష్యూ అయినది, కేసు రిజిస్టర్ అయినది, అంతా జరిగింది. ఇదే ఇష్యూలో 3,4 నెలలు క్రితం మహారాష్ట్రలో 54 మంది అరెస్టు అయ్యారు. మహారాష్ట్రలో 54 మెంబర్సు అరెస్టు అయిన వాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినా సింగల్ ఇండివిడ్యువల్ వరకు బెయిల్ దొరకలేదు. కాని ఇక్కడ పట్టుబడ్డ వాళ్లకు మాత్రం రెండు వారాల్లో తెల్గీతో సహా 40 మందికి చాలా తొందరగా బెయిల్ దొరికిపోయింది. What is the reason behind it? వాళ్లకి స్యూరిటి ఇచ్చిన వాళ్లు ఎవరు? వాళ్ల పేర్లు ఏమిటి? వాళ్లకి స్యూరిటి ఇచ్చి అంత ఆత్రపడి విడిపించడానికి ప్రయత్నాలు చేసిన వ్యక్తులు ఎవరు? You must take them to task whosoever they are, whatever it is. దాని మీద స్పందించవలసిన అవసరం వుంది. దయచేసి without any ambiguity, I hope the Government shall come straight on this issue to satisfy the House. నేను ప్రభుత్వానికి ఇంకొక సలహా కూడా చెబుతున్నాను. ఇట్లాంటి విషయాలు దృష్టికి వచ్చినప్పుడు ప్రతిపక్షాలు డిఫనెట్‌గా కొద్దిగా విమర్శనాత్మక ధోరణితో మాట్లాడుతారు. ప్రతిపక్షాలు, ప్రభుత్వానికి భజన చేసేందుకు ఉండరు. డిఫనెట్‌గా క్రిటికల్‌గా వుంటారు. You must have the tolerance. You must have the bearance. ఆ రకంగా మొత్తం మందిని హౌస్‌లో కాన్ఫిడెన్సులోకి తీసుకొని ఇష్యూని చీల్చిచెండాడే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేయాలి. హౌస్‌ని కాన్ఫిడెన్సులోకి తీసుకొని ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు, ప్రభుత్వం చాలా హుందాగా ఔనత్యంగా చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే స్టాంప్సు కుంభకోణం ఒక్క ప్రభుత్వం సమస్య కాదు. ఇది మొత్తం రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు, దేశ భద్రత సమస్య కాబట్టి అల్టిమేట్‌గా ఔన్నత్యం రావాలి. ఉన్నతమైనటువంటి విజన్‌లో ముందుకు పోయేటట్లు నైపుణ్యాన్ని మన చర్చయొక్క ఔన్నత్యం ఆవిధంగా వుంటేనే మన రాష్ట్రానికి, మన అందరికి గౌరవం, కాని ఏదో మనం బురద చల్లుకొని, మాట్లాడేసి మేము పై చేయి అయినామా అని అనుకుంటే ఎట్లా? పైచేయి, క్రింద చేయి నాకు అయితే అర్థం కాదు. ఏ పూటకు ఆపూటనే, ఏ గంటకు ఆ గంటకేనా అది కాదు కదా అసలు సమస్య. దాని మీద స్పందన ఎట్లా వుంది? మన అప్రోచ్ ఎట్లా వుంది? బయట దేశం చూస్తుంది. ఈ మడ్‌సిల్లింగ్ ఏదో చేస్తున్నాము, దానికి ఇది తాత్కాలికమే తప్ప

దీర్ఘకాలికం కాదు. ప్రజాప్రయోజనాలు పరిరక్షించాలి. ఆ రకంగా ముఖ్యమంత్రిగారు కాని హోం మంత్రిగారు కాని ప్రభుత్వం జవాబు చెప్పే దానిలో కూడా మళ్లీ ఆరోపణలు దానికి దీనికి కాకుండా వ్యక్తిగత దూషణలు కాకుండా చాలా హుందాగా వ్యవహరించాలని, ప్రభుత్వం నుంచి ఔన్నత్యం విధానంతో వస్తుందని నేను ఆశిస్తున్నాను. ఒకటి బెయిల్ రావడానికి కారణం ఏమిటి? దానికి భాధ్యులైన అధికారులు ఎవరు? రెండు క్రైమ్ మీటింగ్ జరుగుతుంది. క్రైమ్ మీటింగ్ జరగడమే కాదు ఒక్కోసారి కోట్ల రూపాయల్లో ఇన్‌వాల్వు అయితే క్రింది స్థాయి అధికారుల మీద ఉండదు. ప్రభుత్వంలో నార్మల్‌గా ఉండే ప్రాక్టీస్ it is informed to the Heads of the Departments immediately. మొట్టమొదట ఈ విషయం బేగంబజారులో అయినటువంటిది, అయితే హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంటు దృష్టికి వచ్చిందా ? లేదా? వస్తే ఆ హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంటు ఎందుకు మౌనం వహించారు, కారణం ఏమిటి? చార్జ్‌షీట్ వేయకపోవడానికి కారణాలు ఏమిటి? పత్రికలు, ప్రతిపక్షాలు శాసన సభలో ప్రశ్నిస్తున్న సందర్భంలో ఇద్దరు, ముగ్గురుని సస్పెండు చేసినట్లు పేపర్లో మేము చూశాము. కమల్‌కుమార్ అడిషనల్ డి.జి. రాంక్ ఆఫీసర్‌ను అపాయింట్ చేశామని చెప్పారు. ఇప్పుడు బాధ కల్గేది ఏమంటే ముఖ్యమంత్రిగారు పేపరు వాళ్లతో మాట్లాడుతూ మేము ఎంక్వైరీ ఆఫీసర్‌ను అపాయింటు చేశామని ఒక మాట చెప్పారు. సిబిఐ వాళ్లు ఉన్నారు వాళ్లుచార్జీ షీట్ వేయడంలో విఫలం అయినారు కాబట్టి దానిని కొనుక్కోడానికి మేము ఇంకో అడిషనల్ డి.జి.ని వేశామని చెప్పారు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్టు బాగా హైలేట్టై తే సబ్ క్యాప్షన్ పెట్టి పేపర్లో రాశారు. ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారు సిబిఐ వాళ్లు విఫలం అయినారు దానిని కొనుక్కోడానికి ఎంక్వైరీ వేశాము ప్రస్తుతం ఉన్న సిఐడి డిజి కుమావత్ ఉన్నారో ఆయన చాల మంచి ఆఫీసర్, ఆయనకు దీనికి సంబంధం లేదని ముఖ్యమంత్రిగారు చెబుతారు. ఒక ప్రక్కన ఎంక్వైరీ ఆఫీసర్‌ను వేశారు, ఆ ఎంక్వైరీ ఆఫీసర్ సరిపోడు ఎందుకంటే ఆయన అడిషనల్ డి.జి. ఈయన అడిషనల్ డి.జి. ఇద్దరు 20 సంవత్సరాలుగా ఒకే డిపార్టుమెంటులో పనిచేస్తున్నారు. ఇది రాయి అంటే ఈయన రాస్తాడా? సాధ్యం అవుతుందా? ప్రాక్టికల్‌గా జరిగే పనేనా? కాబట్టి ఏ విధంగా మీరు సమర్ధిస్తారా? How do you justify this? ఇది ఆయనకు తగిన స్థాయికి స్పందనేనా? ఈ కుంభకోణానికి ఉన్నటువంటి లెవెల్‌కు తగినటువంటి స్పందనేనా దీనిని ప్రభుత్వం క్లారిఫై చేయాలని నేను కోరుతున్నాను. Do you want to own it? It is the problem of the State. సమాజం అన్నప్పుడు ప్రభుత్వం మీరు నడుపుతున్నప్పుడు తప్పకుండా కొన్ని కుంభకోణాలు వస్తాయి, కొన్ని చెడ్డవి వస్తాయి, కొన్ని మంచివి వస్తాయి. మీరు ఇది ఎందుకు మీద వేసుకుంటారు నాకుఅర్థం కాదు It is not the problem of the Government alone. The whole 8 ½ crore people are involved in it. Everybody is concerned about it. మీరు దానిని ఏవిధంగా నైపుణ్యంగా పరిష్కరించాలనే వైపు ఆలోచన చేయాలి తప్ప, మీరు మొత్తం మీద వేసుకున్నట్లుగా మీరు దానిని గందరగోళమైన పరిస్థితికి తీసుకొని వస్తున్నారు. మీరు అనవసరంగా దానిని కన్‌సీల్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు అనే దానికి దారితీస్తావుంది. బయట ప్రజలలో ఇది బలమైన అనుమానాలకు కారణం ఏమంటే కృష్ణయాదవ్ తప్ప ఇంకా ఎవరు లేరని కడియం శ్రీహరిగారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు, దేవేందర్‌గౌడ్‌గారు ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు. ఎట్లా చెబుతారు నాకు అర్థం కాదు. వాట్ అథారిటీ, మహారాష్ట్ర పోలీసులు కృష్ణయాదవ్‌ను పట్టుకుపోయారు అక్కడ ఎంక్వైరీ జరుగుతోంది. తొందరపడి, ఆత్రపడి కామెంటు చేయవలసిన అవసరం ఏమి వుంది? పత్రికల్లో చాలా వార్తలు వస్తాయి. వాళ్లకు వచ్చిన సమాచారం మేరకు వాళ్లు రాస్తారు. ఇప్పుడే ఒక మంత్రిగారు చెప్పారు, నా మీద రాస్తే నేను డిస్‌మిస్‌చేసి పారేస్తానని చెప్పి, అది మంచిదా అండి, under what authority? మాకు ఎదురుగా మాట్లాడితే తల నరికివేస్తాము, మేము డిస్‌మిస్ చేయిస్తాము. By this what message you are giving from the Government Benches? Is it decent? Is it dignified? What is this? You should have tolerance. You can give clarification.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు మాట్లాడారు, చంద్రశేఖరరావుగారు హుందాగా మాట్లాడుతూ మళ్లీ అర్థంలేని ప్రసంగం చేశారు, ఎంతవరకు సమంజసం I went and represented to the Chief of the Press? ఆయన ఎంక్వైరీ చేసి యాక్షన్ తీసుకున్నారని చెబితే అది కూడా తప్పా. I went and asked him to show the facts of the case. I went in appeal to him. ఇది ఏమిటండీ ఒక పబ్లిక్ లైఫ్‌లో ఉన్న ఒక వ్యక్తి మీద ఈ విధంగా అన్యాయంగా రాయడం ఇది

సమంజసమా అని అడిగాను. He stated that he will get it enquired and take action. ఎంక్వైరీ మీద యాక్షన్ తీసుకున్నారు, అది కూడా తప్పు అని చెప్పి డిస్మిస్ చేశారు అంటే నేను డిస్మిస్ చేయడం అంటే ఒక ప్రయివేటు యాజమాన్యంలో I went and represented to him. అది చెబితే కూడా he got the matter enquired. To show that this case is fraudulent allegation అని చెప్పి నేను చెబితే దానిని చంద్రశేఖరరావు ఈ విధంగా వక్రీకరించి మాట్లాడడం ఇది సబబుగా లేదు.

శ్రీ కె. చంద్రశేఖరరావు: అధ్యక్షా, సబబు ఏదో బేసబబు ఏదో let us leave it to the wisdom of the people. స్టాంపు కుంభకోణంలో ప్రభుత్వం ఇప్పటికి స్పదించవలసిన స్థాయిలో స్పదించలేదు. ఇప్పుడే బాగా ఇండికేటెడ్ అప్రోచ్ అందులోని నిజానిజాలు బయటపెట్టడానికి I do not want to go into it. Let the people decide. I do not want to waste much of my time and your time. Further probe without any ambiguity చేయడానికి నిస్పాక్షికంగా ప్రభుత్వం వివరించి పద్ధతిగా ప్రభుత్వంయొక్క పనితీరును పదును పెట్టడానికి ప్రభుత్వం ముందుకు రావాలని చెప్పి ఈ సందర్భంలో కోరుతున్నాను. గతంలో మనం చాలా,చాలా కుంభకోణాలు విన్నాము, ఏలేరు భూమి కుంభకోణం విన్నాము ఇక్కడనే చర్చ జరిగింది, కోర్టులో పోయింది. అర్బన్‌బ్యాంక్ కుంభకోణాలు శరపరంపరగా కొనసాగుతూనే ఉన్నాయి. కృషి బ్యాంకు ఎం .డి. వెంకటేశ్వరరావును 2 సంవత్సరాల తరువాత కూడా పట్టుకోలేకపోయాము. అటువంటి దుస్థితి వెనుక బలహీనత ఏమిటి? కృషి బ్యాంక్ తతంగం ఏమిటి? ఎందుకు పట్టుకోలేకపోతున్నాము. ఆయన అంత శక్తిమంతుడా? ఆయన కుటుంబ సభ్యులు ఇక్కడ లేరా? ఆయన ఆస్తులు లేవా? జప్తు చేయరా? ఎందువల్ల కృషి బ్యాంక్ ఎం .డి.ని పట్టుకోలేకపోతున్నాము దాని మీద స్ట్రైట్‌గా చెప్పాలని కోరుతున్నాను. ఈ విషయం ఈ రోజు కూడా పత్రికల్లో వచ్చింది.
ఉ.11.20

అదేవిధంగా టైమర్ల కుంభకోణంలో ఏమి జరిగిందో ప్రభుత్వం చెబితే మంచిది. స్కాలర్‌షిప్స్ కుంభకోణం శాసనసభ ఎంక్వైరీలో ఉన్నది. The House Committee is seized of the matter. పెద్దిరెడ్డిగారు ఒక ప్రకటన చేశారు. రూ.100 కోట్లు అని పత్రికల్లో వ్రాస్తున్నారు, రూ.50 కోట్లు వరకు నిర్ధారణ అయినదని చెప్పారు. ఎవరి మీద చర్యలు తీసుకుంటున్నారు? ఎవరి మీద కేసులు పెడుతున్నారు? అనేక కుంభకోణాలగురించి హౌస్‌లో డిస్కస్ చేస్తాము. కొన్నిసార్లు గవర్నమెంట్ యాక్ట్ చేస్తోంది.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: పర్టిక్యులర్ కేసుగురించి మాట్లాడారు కాబట్టి ప్రస్తావించదలచాను. ఈ రాష్ట్ర చరిత్రలో ఈ కుంభకోణంపై తీసుకున్న చర్య గతంలో ఎప్పుడూ జరగలేదు. అధ్యక్షా, దీనిపై ఎవరూ ప్రస్తావన చేయలేదు. ఇది ఎవరో మా దృష్టికి తీసుకువచ్చింది కాదు. ఒక pseudonomous petition మాకు వస్తే దానిపై ఎంక్వైరీ వేశాము. సి.సి.ఎస్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎ.సి.బి. ముగ్గురుచేత ఎంక్వైరీ చేయించాము. మొత్తం 49 మంది ఎక్యూజ్డ్‌లలో 47 మందిపైన యాక్షన్ తీసుకున్నాము. అదేమాదిరిగా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఒక ఎక్స్‌పర్ట్ కమిటి వేస్తే రూ.42 కోట్ల కుంభకోణం జరిగిందని వారు చెప్పటం జరిగింది. 27 మంది అఫిషియల్స్‌లో 14 మందిని డిస్మిస్ చేయటం జరిగింది. గతంలో ఎన్నడూ ఇట్లా జరగలేదు. 47 మంది మీద క్రిమినల్ చర్యలు, ఎవరైతే ఆఫీసర్స్ ఇన్‌వాల్వ్ అయ్యారో వారిని డిస్మిస్ చేయటం జరిగింది. దీని కోసం ఒక స్పెషల్ కోర్టు కాన్‌స్టిట్యూట్ చేశాము. 25వ తేదీనుండి ట్రయల్ మొదలుపెడుతున్నాము. ఒక హౌస్ కమిటి వేసి ప్రొసీజర్స్ ఏవైనా ఇంప్రూవ్ చేయటానికి సలహాలు ఇవ్వమని కోరటం జరిగింది. నేరస్థులు ఎన్ని రకాలుగా మోసాలు చేయాలో చేశారు. ఏవిధంగా వారిని శిక్షించాలో, వ్యక్తులపై ఏవిధంగా చర్యలు తీసుకోవాలో తీసుకున్నాము. స్టెర్న్ యాక్షన్, క్రిమినల్ యాక్షన్, స్పెషల్ కోర్టు, హౌస్ కమిటివేసి we want to show to the people of the state as this is for the first time wherein such type of action is initiated.

శ్రీ కె. చంద్రశేఖరరావు: ఇదెట్లా పోతోందంటే, చర్చ పెడదారి ఎట్లా పడుతోందంటే నేను ప్రస్తావించిన అంశాలపై రిప్లై చెప్పేప్పుడు సమాధానం చెప్పమని హంబుల్‌గా కోరాను. గతంలో, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మూడు ఎంక్వైరీలు, స్పెషల్ కోర్టులు పెట్టామని అంటున్నారు. మహరాజు అట్లా చెబితే ఎట్లా? గతంలోఎప్పుడూ కూడా స్కాలర్‌షిప్స్‌లో ఇంతపెద్ద కుంభకోణం జరగలేదు. ........... What is this? This is not the way.

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: నేను మనవిచేసేదేమంటే ఈ విషయం మా దృష్టికి వచ్చింది. Pseudonomous Petition వస్తే దానిపై దర్యాప్తు చేసి అతి తక్కువ కాలంలో మేము చర్య తీసుకోవటం జరిగింది. నేరస్థులందరిపై క్రిమినల్ యాక్షన్ తీసుకున్నాము. వారిని అరెస్ట్ చేశాము. ఇన్‌వాల్వ్ అయిన గవర్నమెంట్ ఎంప్లాయీస్ అందరినీ డిస్మిస్ చేశాము. అదేమాదిరిగా ఒక స్పెషల్ కోర్టును కూడా కాన్‌స్టిట్యూట్ చేశాము. అధ్యక్షా, గతంలో ఎప్పుడూ ఇంత పెద్దయెత్తున జరగలేదని గౌరవసభ్యులు చెబుతున్నారు. ఈ ఏడెనిమిది సంవత్సరాలలోనే కాదు గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా చాలా కుంభకోణాలు జరిగాయి. అవి చెప్పవలసిన అవసరం లేదు. మీ బండారం అందరకూ తెలుసు.

శ్రీ కె. చంద్రశేఖర్: అధ్యక్షా, నేను గొడవలలోకి పోదలచుకోలేదు. ప్రభుత్వాన్ని నేను రిక్వెస్ట్ చేసేదేమంటే అర్బన్ బ్యాంక్స్ విషయంలో, కృషి బ్యాంక్ వెంకటేశ్వరరావును ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవటానికిగల కారణాలు ఏమిటి? నేను ఆరోపణలు చేయాలని చెప్పటంలేదు, నాకు తెలిసిన విషయం చెబుతున్నాను. అక్కడ కూడా పోలీసు ఉన్నతాధికారులయొక్క ప్రమేయంవల్ల, వారి బంధువులు దీనిలో ఉన్నందువల్లే ఇట్లా జరిగిందనే చర్చ బయట జరుగుతోన్నది. ఆ పోలీసు అధికారులను శిక్షించే సాహసం చేయండి. ప్రభుత్వం అనుసరించబోతున్న వ్యూహం ఏమిటో సభ ముందు పెట్టమని కోరుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారు తన సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను.

టైమర్స్ కుంభకోణంగురించి పత్రికలు పుంఖానుపుంఖాలుగా వార్తలు వ్రాస్తున్నాయి. దీనికి సంబంధించి తీసుకున్న చర్యలు ఏమిటో ప్రభుత్వం తన సమాధానంలో చెప్పాలి.

మెడికల్ స్కామ్ జరిగింది. నావద్ద పూర్తి అసెంబ్లీ ప్రొసీడింగ్స్ ఉన్నాయి. ఇది రూ.100 కోట్లపైన జరిగిన కుంభకోణం. ఒకరిద్దరు డి.ఎమ్. అండ్ హెచ్.ఒ.లను సస్పెండ్ చేశారు. అరుణగారు హెల్త్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు అసెంబ్లీలో డిబేట్ జరిగింది. ఎవరైతే డి.ఎమ్. అండ్ హెచ్.ఒ.లను సస్పెండ్ చేశారో వారిని తరువాత రీఇన్‌స్టేట్ చేశారు. వారు ఇప్పుడు పనిచేస్తున్నారు. ప్రభుత్వంయొక్క నిబద్దత ఏమిటో అర్థమౌతోంది. They are taken back in the Department. ఎవరైతే దారుణంగా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసి రీసైకిల్ అయిన మెడికల్ వస్తువులను, సర్జికల్స్‌ను అమ్ముకుంటున్న దుర్మార్గులకు ఉరిశిక్ష వేసినా తప్పులేదు. మెడికల్ స్కామ్‌లో అధికారులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? సస్పెండ్ అయిన ఉద్యోగులపై క్రిమినల్ కేసులు ఎందుకు బుక్‌చేయలేదు? దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

ఫుడ్ ఫర్ వర్క్ పనుల్లో 20% మిస్‌యూజ్ అయ్యాయని ముఖ్యమంత్రిగారే స్వయంగా జవాబులో చెప్పారు. 50% అని అపోజిషన్ అంటే 20% అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అందులో రూ.100 కోట్ల అవినీతి జరిగిన మాట వాస్తవం. లారీల కొద్దీ, టన్నుల కొద్దీ బియ్యం దుర్వినియోగం అయిన మాట వాస్తవం. వ్యక్తుల పేర్లతో సహా పత్రికల్లో వార్తలు వచ్చాయి. మీరు ఎవరినైనా శిక్షించారా? ఎంతమందిని శిక్షించారు? వందల కోట్ల రూపాయలు తిన్నవారు తప్పించుకుపోతున్నారు. ఒక్కరి మీద కూడా శిక్ష పెట్టకపోవటానికి గల కారణాలేమిటి?

నకిలీ పే బిల్స్ కేసు విషయంలో ఎంతమందిపై ఛార్జ్‌షీట్ దాఖలుచేశారు? ఎంతమందిపై క్రిమినల్ కేసులు పెట్టారు? కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఎన్నో నకిలీ పే బిల్స్ సీజ్ చేయబడ్డాయి. దీనిపైన సమాధానం చెప్పాలి.

పసిపిల్లల అమ్మకం కుంభకోణం కూడా జరిగింది. మనందరం ఇన్‌సల్ట్‌గా ఫీల్ అయ్యాము. అసెంబ్లీలో చర్చ కూడా జరిగింది. ఎంతమందిపై క్రిమినల్ కేసులు బుక్‌చేశారు? ఎంతమందికి శిక్షపడింది? దీనిపై కూడా మంత్రిగారు సమాధానంలో చెప్పాలి.

సి.ఎమ్. రిలీఫ్ ఫండ్ విషయంలోనూ కుం భకోణం జరిగింది. ముఖ్యమంత్రిగారు స్వయంగా సంతకం పెడితే మంజూరయ్యే సి.ఎమ్. రిలీఫ్ ఫండ్‌లో కొన్ని కోట్ల రూపాయల కుంభకోణం జరిగినట్లు వార్తలు వచ్చాయి. కొంతమంది అధికారులను సస్పెండ్ చేయటం చూశాము. ముఖ్యమంత్రి కార్యాలయంలోనే, ప్రభుత్వ అధినేత కార్యాల యంలోనే, ఆయన కనుసన్నలలో మెలిగే కార్యాలయంలోనే అవినీతి జరగటం రాష్ట్ర ప్రజలకు కొంచెం అనుమానకరంగా ఉండే విషయం. ఎవరికైనా క్రిమినల్ శిక్ష పడిందా అంటే అది లేదు. ఎంక్వయిరీ వేశారు. ఎంక్వైరీలో కనుగొన్న విషయాలు ఏమిటి, ఏమేరకు అవినీతి జరిగింది, కుంభకోణం లోతుపాతులు ఏమిటి అనే విషయాలు తెలుసుకోగోరుతున్నాము. ప్రభుత్వం ఈ విషయాలు వారి సమాధానంలో చెప్పాలని కోరుతున్నాము.

ఉ.11.30

అలాంటి అవినీతి కేసుల్లో మీ నిబద్ధతను నిరూపించుకొమ్మంటే మాకు తెలియదని కొన్ని సందర్భాలలో మాకు తెలుసని కొన్ని సందర్భాలలో చెప్పడం బాధాకరం. మాది గుడ్ గవర్నెన్స్ అని, ఆన్‌లైన్ కనెక్టివిటీ వుందని మినిట్ టు మినిట్ తెలుసుకుంటామని, ఫైల్ ట్రాకింగ్ వుందని, స్మార్ట్ గవర్నమెంటని చెబుతున్నారు. ఏప్రిల్ ఫోర్త్, 2003 నాడు హిందూ పేపర్లో చాలా పెద్ద న్యూస్ ఐటమ్ పబ్లిష్ అయింది. That Maharashtra SIT Police is coming to Hyderabad to pick up Mr.Krishna Yadav for voice testing at Pune. This has been a glorified report in the Hindu Newspaper on 4th April, 2003. అయితే ముఖ్యమంత్రి గారు ఇక్కడ నేను హెలికాప్టర్ నుండి దిగేవరకు క్రిష్ణా యాదవ్‌ను అరెస్ట్ చేసే విషయం తెలియదని చెప్పారు. ప్రక్క రాష్ట్రాలకు సంబంధించిన సిట్ పోలీసులు ఒక మాజీ మంత్రిని అరెస్ట్ చేసే విషయం తెలియదంటే మీ డీజీపీ ఏం చేస్తున్నారు? మీ ఇంటలిజెన్స్ డీజీ ఏంచేస్తున్నారు? ఇది నిజంగా తెలియదా? లేక తెలిసి కూడా వూర్కున్నారా? అదేరోజు హైదరాబాదు ఎడిషన్‌లోని హిందూ పేపర్లో ఆ న్యూస్ వచ్చినా తెలుసుకోలేదంటే మీ పోలీసు ఉన్నతాధికారులను, ముఖ్యమంత్రిని ఇతర ప్రభుత్వ పెద్దలను ఏమనుకోవాలి? ఈ విషయాన్ని ఏ స్పిరిట్‌లో తీసుకోవాలి? దీనిపైన ప్రభుత్వం స్పందన ఏమిటి? తెలిసి కూడా తెలియదంటున్నారా? వాస్తవాలు ఏమిటి? ఈ విషయంలో మీ ఇగ్నోరెన్స్‌ను ఏమనుకోవాలి? ఇది మీ ఇంటలిజెన్స్ ఫైల్యూర్ కాదా? How do you justify this? అందువల్ల ఇలాంటి అవినీతి కుంభకోణాల విషయంలో ప్రభుత్వం చురుకుగా స్పందించి ముందుకు రావాలని కోరుతున్నాను. నిన్న దేవేందర్ గౌడ్ గారు ఆంధ్రప్రదేశ్‌లో 60 మంది ఐఎఎస్, ఐపిఎస్ అధికారులపై రకరకాల సందర్భాలలో చార్జెస్ పెట్టామన్నారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులేమీ గంధర్వులు కాదు. వారంతా పవిత్రులని చెప్పడానికి లేదు. వారిలో కూడా ఎంతోమందిపై అనేక అవినీతిఆరోపణలున్నాయి. వారి మీద తప్పకుండా చర్యలు తీసుకోవాలి. When it has come to your notice that it is the failure of the intelligence you act very seriously on that. Why do you take it on you? Whose responsibility it is? Let him face that. Why you are not able to act? అయితే రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి నిర్మూలన విషయంలో మీరు చేసే ప్రచారానికి, మీ ఆచరణకు ఎంతో తేడా వుంది. అవినీతి నిర్మూలన విషయంలో పబ్లిక్ రెప్రజెంటేటివ్స్, పబ్లిక్ సర్వెంట్స్ ఎంతటి వున్నత స్థానంలో వున్నప్పటికీఅవినీతికి పాల్పడితే వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్న మీ ప్రచారం కేవలం ప్రచారంగానే మిగిలిపోతున్నది తప్పితే

అది ఆచరణలోకి రావడం లేదు. I am alleging the Government. ఎన్ విఠల్ చీఫ్ విజిలెన్స్ కమీషనర్‌గా వున్నప్పుడు సాహసోపేతంగా ఎన్నో అవినీతి కుంభకోణాలను వెలికితీసి ఎంతో గొప్ప ఆఫీసరని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. మన రాష్ట్రంలో పబ్లిక్ రెప్రజెంటేటివ్స్, పబ్లిక్ సర్వెంట్స్ చేసే అవినీతికి సంబంధించిన కేసులను విచారించడానికిఆయన ఆధ్వర్యంలో ఒక కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమీషన్‌కు చట్టబద్ధత గాని, అధికారాలు గానీ ఇవ్వకుండా కేవలం అలంకార ప్రాయంగా ఉన్నప్పటికీ ఆయన ఏప్రిల్‌లోనే తన రికమెండేషన్స్ చేస్తూ ప్రభుత్వానికి ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆయన తన రిపోర్టులో ఒక బ్రహ్మాండమైన రికమెండేషన్ చేయడం జరిగింది. అదేమంటే ఈ అవినీతి నిర్మూలన విషయంలో ఒక కాంప్రహెన్సివ్ యాక్ట్ తీసుకరండి, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, మినిష్టర్లు, ఎంఎల్‌ఏలు ఎవరు అవినీతికి పాల్పడినా వారి ఆస్తులను జప్తు చేసే విధంగా ఒక కాంప్రహెన్సివ్ యాక్ట్‌ను తీసుకొచ్చి దానికి చట్టబద్ధతను కల్పించాలని ఆయన తన రిపోర్టులో పేర్కొంటే దాన్ని అమలుపరచడంలో మీకు సిన్సియారిటీ లేక బుట్టదాఖలు చేశారు. ఇంటర్నేషనల్ లెవెల్‌లో రెప్యుటేషన్ ఉన్న ఒక ఉన్నతాధికారి ఇచ్చిన రిపోర్టును మీరు బుట్టదాఖలు చేశారంటే మీ సిన్సియారిటీ ఏమిటో తెలుస్తోంది. అవినీతి నిర్మూలన విషయంలో మీకు కేవలం ప్రచార ఆర్భాటం తప్ప ఏమాత్రం సిన్సియారిటీ లేదని అంతటి సిన్సియర్ ఆఫీసర్ మాజీ చీఫ్ విజిలెన్స్ కమీషనర్‌గా వున్న విఠల్ కమిషన్ రిపోర్టును అమలు పరచకుండా బుట్టదాఖలు చేయడంలోనే తెలుస్తున్నది. ఆయన ఏప్రిల్‌లోనే ఇచ్చిన రిపోర్టును శాసన సభలో ప్రవేశపెట్టివుంటే దానికి చట్టబద్ధత కల్పించడానికి అందరం సహకరించేవాళ్లం. You should have brought an ordinance. కాని అప్పుడు మీరు ఎందుకు సైలెంట్‌గా వున్నారు? అందువల్ల మీరు అవినీతి నిర్మూలన విషయంలో కేవలం ప్రచారం తప్ప ఆచరణలో చేసింది ఏమీ లేదు.విఠల్ కమిషన్‌కు ఉన్న చట్ట బద్ధత ఎంత? ఆయన రిపోర్టును అమలు కాకుండా అడ్డుకోవడంలో గవర్నమెంట్‌కున్న నిబద్ధత ఏమిటో తెలుస్తోందని, అవినీతి నిర్మూలన విషయంలో ప్రభుత్వం కేవలం ప్రచార్భాటం తప్ప ఆచరణలో విఫలమైందని ..... ఇవన్నీ నేను చెప్పడం లేదు, ఆంధ్రజ్యోతి పేపర్లో ఈ విషయాలన్నీ పేర్కొనడం జరిగింది. కాబట్టి విఠల్ కమిటీ రిపోర్టును ఇప్పటికైనా వెలుగులోకి తెచ్చి దానిని తక్షణమే అమలు చేస్తారా? ఇదే సభలో ఆ రిపోర్టుకు చట్టబద్ధత కల్పించి ముందుకు తీసుకొచ్చి కల్‌ప్రిట్స్‌ను బుక్ చేసినట్లయితే ఈరోజు కాకపోతే రేపైనా ఈ అవినీతి పరులను అడ్డుకోవడానికి వీలవుతుంది. చెడ్డ అనేది ఎప్పటికీ చెడ్డే. ఈరోజు కాకపోయినా రేపైనా బయటకు రావలసిందే. కాబట్టి ఈ రోజే ఆ పని చేసినట్లయితే సమాజం బాగుపడుతుంది. ఉన్నతస్థాయిలోని అవినీతి అధికారులపై చర్య తీసుకోడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నది? కనీసం ఉన్నత స్థాయిలో ఉన్న ఒక్కరో, ఇద్దరో అవినీతి అధికార్లపై చర్యలు తీసుకోకపోతే క్రింది స్థాయిలో ఉన్న వారు కూడా అవినీతికి పాల్పడే అవకాశాలున్నాయి. ఉన్నతాధికార్లపై మీరు చర్యలు తీసుకోవడానికి వెనుకాడినట్లయితే వారితో లింకై వారిని షీల్డ్ చేసే ప్రాసెస్‌లో అల్టిమేట్‌గా మీరు మునిగిపోతారు. అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వం యొక్క అలసత్వాన్ని, ముఖ్యమంత్రిని కూడా అనుమానించాల్సి వస్తోంది. అందుకే ప్రతిపక్షాల బాణాలు కూడా ఆ కోణంలోనే కొనసాగుతుంటాయి. ఈ స్టాంపుల కుంభకోణం చూసినట్లయితే ఇది జాతి సిగ్గుపడవలసిన కుంభకోణం . ఇది బిగినింగ్ మాత్రమే. ఇందులో ఇద్దరు ఎమ్మెల్యేలు వారికి సంబంధించిన పోలీసు అధికార్లకు సంబంధమున్నదని పుణెలోని సిట్ అధికారులకు సమాచారమందినట్లు వార్తా పత్రికలలో వచ్చింది. ఇందులో ఇంకా ఎన్నో విషయాలు బయటపడే అవకాశముంది. ఇది ఇంకా ఎన్ని పరిణామాలకు దారి తీస్తుందో ఎవరికీ తెలియదు. ఈ కుంభకోణం జాతి భద్రతకు ముప్పు కలిగించేది. విదేశీ గూఢచారి సంస్థలు ప్రవోక్ చేస్తే వచ్చిన జాడ్యం, మహమ్మారి ఇది. మనదేశాన్ని కులించడానికి విదేశీ శక్తులు వేసిన ఎత్తుగడలో భాగమిది. ఈ దుర్మార్గాన్ని అందరమూ ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి కుంభకోణంలో ఎవరు పాలుపంచుకున్నా ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి వారిని ఉపేక్షించచదని, తప్పకుండా అలాంటి దోషులనుప్రభుత్వం శిక్షించకుండా వదలదనే భావనను మనమందరమూ ఈ శాసనసభ ద్వారా ప్రజలకు తెలియజేసి వారిలో నమ్మకం కల్పించవలసిన అవసరం ఉంది. ఆ తత్వంలో ప్రజలకు ఒక మంచి సంకేతాన్ని మనందరం ఇవ్వడం ద్వారాఈ కుంభకోణానికి అటువంటి ముగింపు నిద్దాం . Why the Government is silent? ఈ విషయంలో ప్రభుత్వంతో సహకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం . The House will stand behind you. ఈ విషయాన్ని రాజకీయం చేసి ప్రతిపక్షాలపై బురద జల్లే భావనతో కాకుండా శాసన సభను విశ్వాసంలోకి తీసుకొని ఈ కుంభకోణంలో పాలుపంచుకున్న ఎవరినీ వదలిపెట్టే అవకాశం లేదని, ఈ కుంభకోణంలో

పాలుపంచుకున్న వారెవరైనా సరే నిజానిజాలు బయటపెట్టి ఈ ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరిస్తుందన్న భావనను ప్రజలకు ఈ శాసనసభ ద్వారా సందేశం ఇచ్చే విధంగా ప్రభుత్వం ముందుకెళ్లాలని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. థ్యాంక్స్

శ్రీ దాడి వీరభద్ర రావు(అనకాపల్లి): అధ్యక్షా, ప్రముఖ హాలీవుడ్ నటులు ఛార్లీ ఛాప్లిన్ నటనను ఇమిటేషన్ చేసే కాంపిటీషన్స్ ఒక థియేటర్‌లో జరుగుతూ ఉంటే, తన నటనను ఎలా ఇమిటేట్ చేస్తున్నారో చూడాలని ఛార్లీ ఛాప్లిన్ ఆ థియేటర్‌కు ఎవరికీ తెలియకుండా వెళ్లి చూస్తు ఇంప్రెస్ అయి తాను కూడా వేరే పేరుతో ఆ కాంపిటీషన్స్‌లో పాల్గొన్నాడు. చివరికి ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్‌లో తనకు రాకుండా వేరే వాళ్లకు బెస్ట్ ప్రైజ్ వచ్చిందట అంటే దీనిని బట్టి చూస్తే ఒరిజినాలిటీ కంటే ఇమిటేషనే ఎక్కువ ప్రభావం ఉందని ఆయన ఇమిటేషన్ చేసిన వారికి జోహార్లు అర్పించారట.

ఈరోజు ఈ నకిలీ అనేదే అసలు కంటే నిజమైన నిజంగా కనపడే పరిస్థితి వచ్చింది. కొన్ని వందల, వేల కోట్ల రూపాయల నకిలీ స్టాంపుల కుంభకోణం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. అదే విధంగా నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు ఎన్నో మనం చూశాం. నకిలీ ఎస్.ఐ అని, నకిలీ పోలీసు అధికారుల పేరుతోనూ, ఇతర అధికారుల పేర్లతో డబ్బులు కూడా కలెక్ట్ చేయడం చూశాం. అదే విధంగా నకిలీ కరెన్సీ సంగతి మనందరికీ తెలిసిందే. ఈ నకిలీ స్టాంపుల విషయానికి సంబంధించి అవి నకిలీవా లేక నిజమైనవా అని తెలుసుకోడానికి పుణెలో ఒకే ఒక వ్యక్తి ఉన్నాడు. ఎన్నో వేల లక్షల నకిలీ స్టాపులను ఐడెంటిఫై చేయడానికి అతనికి ఒకటిన్నర సంవత్సరం నుండి రెండు సంవత్సరాలు పడుతుంది.
ఉ.11.40

అతను తప్ప మరొక రకంగా ఇన్వెస్టిగేట్ చేసి చెప్పే నాథుడే లేడు. ఒక నాడు విశ్వామిత్ర మహర్షి సృష్టికి ప్రతిసృష్టి చేస్తానని చెప్పి స్వర్గాన్ని మించిన త్రిశంకు స్వర్గాన్ని సృష్టించారు. ఈరోజు ఒక సామాన్య మానవుడు సృష్టికి ప్రతిసృష్టి చేయాలనుకుంటున్నాడు, ప్రతివాడు విశ్వామిత్రుడైపోవాలనే ఉద్దేశ్యంతో సృష్టికి ప్రతిసృష్టి చేస్తున్నాడు. ఈరోజు మనిషిలో స్వార్థం విపరీతంగా పెరిగిపోయింది, స్వార్థం విశృంఖలంగా పెరిగిపోయి రాక్షసునిగా మారి, రెండు కళ్లు, రెండు చేతులున్న మనిషి రెండు కళ్లు, పన్నెండు చేతులు గల మనిషిగా తయారైపోయి విపరీతంగా డబ్బు ఆర్జించాలని, రారా తేతే అనే రీతిలో ఈ డబ్బుపై వ్యామోహం పెరిగిపోయి, స్వార్థం పెరగడం వల్ల ఈ స్కాములు జరుగుతున్నాయి. రాజకీయ రంగంలో ఉన్న కొంతమంది వ్యక్తులు ఈ స్కాములలో ఇన్‌వాల్వ్ కావడమన్నది రాజకీయ చరిత్రకే అవమానకరంగా తయారవుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో కూడా లోపాలున్నాయి. నకిలీ రాజ్యాలను సృష్టించి ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయడం వల్ల ప్రజాస్వామ్యం బీటలు బీటలుగా మారిపోతోంది. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు కూడా స్కాముల్లో ఉండడం వల్ల రాజకీయ నాయకుల మీద ప్రజలకు విశ్వాసం పోయే పరిస్థితి ఈరోజు ఏర్పడుతోంది. ఒక రాజకీయ నాయకుడు ఈ స్కాముల్లో ఉంటే మిగిలిన రాజకీయ నాయకులంతా కూడా సిగ్గుతో తల దించుకునే పరిస్థితులు ఈరోజు ఉన్నాయి. దీనికంతటికీ కారణం అవినీతి. Corruption has become an international phenomenon అని అన్నారు ఇందిరాగాంధీగారు. నిస్సహాయులైపోయారు. దాన్ని ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఇది అంతర్జాతీయంగా ఉన్న సమస్యగా మారిపోతోందని ఆనాడు వాపోవడం జరిగింది. ఈ అవినీతి ఈనాటిది కాదు, వేద కాలం నుంచి కూడా అవినీతి జరుగుతోంది. అవినీతిని అంతమొందించడానికి ఎవరికి వారే ఎక్కడికక్కడే ప్రయత్నాలు చేస్తున్నారు. అయి తే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత అవినీతిపై యుద్ధం చేసే ప్రభుత్వంగా అది పని చేయడం మొదలుపెట్టింది. ఆనాడు అవినీతిని అంతమొందించడానికి ఒక మంత్రి మీద ఎసిబి దాడి చేయించి, ట్రాప్ చేయించి సదరు మంత్రిని మంత్రి పదవి నుంచి తొలగించిన నాటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు తెలుగుదేశం పార్టీకి చెందిన వారనే విషయాన్ని ఇక్కడ మనమందరమూ గుర్తించవలసిన అవసరం ఉంది. కరప్షన్ మీద యుద్ధం చేసే పార్టీగా తెలుగుదేశం పార్టీ రూపుదిద్దుకోవడం జరిగింది. ఈరోజు చంద్రబాబు నాయుడు గారు ప్రతి నెలా పార్టీ కార్యకర్తల సమావేశాలు

ఏర్పాటు చేసి, మీ అధికారుల పని తీరు ఎలా ఉంది, ఫలానా అధికారి పనితీరు ఎలావుంది, మీ ఎంఎల్ఏ, ఎంపి ల పని తీరు ఎలా వుంది, అదే విధంగా మీ మంత్రిగారి పని తీరు ఎలా వుంది, చివరికి నా పని తీరు ఎలా వుంది, నామీద మీకేమైనా ఫిర్యాదులు న్నాయా, ఉంటే చెప్పండి అని కార్యకర్తలందరికీ ఓఎంఆర్ షీట్‌లో రెండు ఫార్మ్స్ పెట్టి వారి తాలూకు అభిప్రాయాలను సేకరిస్తున్న పరిస్థితులు ఈరోజున్నాయి. మాపార్టీ కార్యకర్తలు కూడా నిర్మొహమాటంగా మీ పని తీరు బాగా ఉంది, లేకపోతే ఫలానా వారి పనితీరు బాగా లేదని చెబుతుంటే , దాన్నంతా కూడా నోట్ చేసుకుని తన తాలూకు పెర్ఫార్మెన్స్‌ను కూడా ఎవాల్యుయేట్ చేసుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారని ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను. That is Telugudesam party. Today TDP is striving for quality of administration. రాజకీయాలలో విలువలను పెంపొందించవలసిన అవసరం ఈరోజు కనబడుతోంది. రాజకీయ రంగంలో విలువలతో కూడిన రాజకీయాలు చేయాలనే అభిప్రాయంతో ఈనాడు తెలుగు దేశం పార్టీ గాని, తెలుగుదేశం ప్రభుత్వం గాని పని చేయడం జరుగుతోంది. ఈరోజు 32 వేల కోట్ల కుంభకోణం జరిగింది. ఈ కుంభకోణం మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం తాలూకు అనుచరుడు అబ్దుల్ కరీం తెల్గీ ఉరఫ్ కరీంలాలా ఆధ్వర్యంలో జరిగింది. అతను ఈరోజు ప్రపంచాన్నే వణికించే పరిస్థితి తీసుకరావడం జరిగింది. ఈరాష్ట్రంలోనే ఈ కుంభకోణం చోటు చేసుకుందని చిత్రీకరించడానికి ప్రయత్నించడం దురదృష్టకరం . ఇది జాతీయ స్థాయిల్లో అంతార్జాతీయ స్థాయిలో, ఈ దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయడానికి పన్నిన కుట్ర అని చాలా స్పష్టంగా గోచరిస్తోంది. ఈరోజు నాసిక్‌లోని ప్రభుత్వ ప్రింటింగు ప్రెస్ అతని అజమాయిషీలోకి వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్కడి మహారాష్ట్ర ప్రభుత్వ తాలూకు అధికార్లతో కుమ్మక్కై , వాళ్లను లోబరుచుకుని, ప్రజాప్రతినిధుల నుంచి, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు నుంచి, మంత్రుల నుంచి అందరినీ గుప్పిట్లో పెట్టుకుని తెల్గీ ఈ కుట్రను చేయడం జరిగింది. స్టాంపుల స్కేర్‌సిటీని సృష్టించారు. మనం వాడే స్టాంపులను నాసిక్ లోని ప్రెస్ సరఫరా చేయలేని పరిస్థితి తీసుకొచ్చారు. స్కేర్‌సిటీని అదనుగా తీసుకుని నకిలీ స్టాంపులను గత పది సంవత్సరాలుగా ముద్రించడం జరుగుతోందనే విషయం ఈరోజు వెలుగులోకి వచ్చింది. ఈ రూ. 3200 కోట్ల కుంభకోణం ఆంధ్రప్రదేశ్‌లో జరిగింది కాదు. పది రాష్ట్రాలలో జరిగిన స్కాము ఇది. మహారాష్ట్ర, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, వెస్ట్ బెంగాల్ , మధ్యప్రదేశ్, తమిళనాడు లలో జరిగిన కుంభకోణం ఇది. ఈ స్కాము పుట్టింది ఆంధప్రదేశ్‌లో కాదు, పుట్టింది మహారాష్ట్రలో . పెరిగింది కర్ణాటకలో . విస్తరింపబడింది పది రాష్ట్రాలలో . ఇంకా ఎన్నో రాష్ట్రాలలో విస్తరింపబడుతోంది. అది కూడా వెలుగులోకి రావలసిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ స్కాము జరిగిందనే భావన కల్పించడం సరైనది కాదని సబ్‌మిట్ చేస్తున్నాను. నకిలీ స్టాంపుల కుంభకోణానికి సంబంధించి మొన్న ప్రతిపక్షం వారు వాయిదా తీర్మానం ఇస్తే, దాన్ని స్పీకర్‌గారు అనుమతిస్తారా లేదా, ప్రభుత్వం వారు అంగీకరిస్తారా లేదా అనే చర్చ జరుగుతుందని భావించారు. అయితే ప్రభుత్వమే ముందుకు వచ్చి ఆ అంశం మీద చర్చ జరిపించడానికి పూనుకుంది. ఈ అంశంతో ఇతర కుంభకోణాలు, నేరపూరిత రాజకీయాలు తదితర అంశాలు కలపడం సరైన విధానంగా కనిపించడం లేదనే అభిప్రాయాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దలే వ్యక్తం చేశారు. శాసనసభ సమావేశానికి రాకముందు తెలుగుదేశం పార్టీ మీద కొంతమంది మెంబర్స్ వాల్‌పోస్టర్స్ ప్రదర్శించడం జరిగింది. ఆ వాల్‌పోస్టర్లను ఎంఎల్ఏ క్వార్టర్స్‌లో కూడా అతికించడం జరిగింది. ఆ వాల్‌పోస్టర్లలో తెలుగుదేశం పార్టీని, ప్రభుత్వాన్ని దుర్భాషతో తూలనాడారు. వాల్‌పోస్టర్ల మీద ప్రింట్ చేసిన వారి పేరు గాని, పబ్లిష్ చేసిన వారి పేరు గాని ప్రచురించడం జరుగలేదు. రూల్స్‌కు విరుద్ధంగా వాల్‌పోస్టర్లను ప్రదర్శించారు. కాంగ్రెస్‌పార్టీ మిత్రులందరూ కూడా వాల్‌పోస్టర్లను శాసనసభలోకి కూడా తీసుకొచ్చి ప్రదర్శించడం దురదృష్టకరమైన విషయమని నేను భావిస్తున్నాను. మొన్న ప్రతిపక్ష నాయకులు ఈ కుంభకోణం విషయం మీద డిస్కషన్ ఇనీషియేట్ చేసినపుడు అన్ని విషయాలను వెలుగులోకి తీసుకొస్తారని ఆశించాం . The then British Prime Minister Mr. Herald Mc.Melon said that " in our unique system of government, the Leader of Opposition has a very special responsiblity to the Parliament and the Nation. దేశం గాని, రాష్ట్రం గాని ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద ఎంతో బాధ్యతాయుతంగా ప్రవర్తించవలసిన వారు ప్రతిపక్షనాయకులని ఆయన చెప్పడం జరిగింది. ప్రతిపక్షనాయకులు ఈ స్కాము గురించి బాగా స్పందించి అన్ని విషయాలను చెప్పి ఇన్‌స్పైర్ చేస్తారని, కొన్ని సలహాలు ఇస్తారని ఆశించాం . కాని ఎందుకో నేషనల్ ఇంపార్టెన్స్ ఉన్న ఈ సబ్జెక్ట్ మీద మాట్లాడవలసిన నాయకులు మాట్లాడకుండా మిన్నకున్నారు. స్పీకర్‌గారు ఏదో ఒక విషయం

మీద మైకు ఇవ్వలేదనే భావంతో స్పీకర్‌గారి మీద కారాలు మిరియాలు నూరారు గాని జాతినే కుదిపేసిన ఈ కుంభకోణం మీద మాట్లాడకుండా మౌనవ్రతం పాటించారంటే, రాష్ట్ర ప్రజలందరికీ ఏవిధమైన అనుమానాలు వస్తాయో ఒక్కసారి ఆలోచించవల సిందిగా మనవి చేస్తున్నాను. ఈ దేశానికి సంబంధించిన, జాతి విపత్తుకు సంబంధించిన ఈ స్కాము మీద ప్రతి ఒక్కరు మాట్లాడవలసిన అవసరం ఉంది. కాని వారు మాట్లాడకుండా ఏవిధంగా మౌన వ్రతం పాటించారో నాకైతే అర్థం కావడం లేదు. వారే సమాధానం చెప్పాలి. ఆ పార్టీ వాళ్లు ఏదో కాలక్షేపం చేసి, మేము అడిగాం, చెప్పాం, మాట్లాడామని అనిపించుకుని, చేతులు దులుపుకోవడానికి ఏదో మూజువాణీ అడ్జోర్న్‌మెంట్ మోషన్ మూవ్ చేశారే తప్ప దీని మీద నిజానిజాలు తేల్చాలని, మాట్లా డాలనే సీరియస్‌నెస్ ఆ పార్టీలో కనిపించలేదన్నది మా అభిప్రాయం . ఈ రూ. 3200 కోట్ల స్కాములో మహారాష్ట్ర గవర్న మెంటు రూ. 2500 కోట్ల స్కామును వెల్లడి చేసింది.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, I want to set the records straight. మొన్నటి రోజున నా గొంతు బాగా లేనందున మాట్లాడలేక మా పార్టీకి చెందిన సురేష్‌రెడ్డిగారు మాట్లాడితే, మాట్లాడవలసిన అపోజిషన్ లీడర్ మాట్లాడలేదు కాబట్టి అపోజిషన్ లీడర్‌కు కూడా ఈ స్కాముతో సంబంధం ఉందనే పద్ధతిలో ఈయనగారు మాట్లాడుతుంటే, ఇదేమైనా ఆలో చన ఉండి మాట్లాడుతున్నారా, లేక మాట్లాడుతున్నారా?

ఉ.11.50

ఈ స్కామ్‌కు సంబంధించి నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ స్కామ్‌కు మాకు సంబంధం ఉందని చెప్పండి. కృ ష్ణయాదవ్ మా పార్టీకి సంబంధించిన వాడని చెప్పండి. ఈ రాష్ట్రంలో సిబిసిఐడి మా కంట్రోల్‌లో ఉందని చెప్పండి. సిబిసిఐడి వారు గడిచిన నాలుగు సంవత్సరాలుగా ఇన్వెస్టిగేషన్‌ను తొక్కిపట్టి, ఏ కొంచెం పట్టించుకోకపోవడానికి కారణం మేమే అని చెప్పండి. సిబిసిఐడి వారు సక్రమంగా ఎంక్వైరీ చేయలేకపోయిందని గమనించి కూడా, ఏ కొంచెం పట్టించుకోని ముఖ్యమంత్రి కాంగ్రెసు పార్టీ వాడేనని చెప్పండి దాడిగారు. ఏదో ఒక విధంగా ఇది చాలా చిన్న ఇష్యూ అని చెప్పడానికి చూస్తున్నారు. ఇది రు.3,200కోట్ల కుంభకోణమని మీరు అంటున్నారు. కాని భారత ప్రభుత్వానికి సంబందించిన హోమ్ సెక్రటరి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రు.32వేల కోట్ల కుంభకోణం అని చెప్పారు. నేను కాదు. ఇతర రాష్ట్రాలలో ఎక్కువ మొత్తం ఉందని, మన రాష్ట్రంలో చాలా తక్కువని చెబుతున్నారు. ఇది చాలా పెద్ద తప్పు. కావాలంటే దీనికి నేను చిన్న క్లారిఫికేషన్ ఇస్తాను.

(అంతరాయం)

నేను నా అంతట నేనుగా స్టేట్‌మెంట్ గురించి మాట్లాడడం లేదు. ముఖ్యమంత్రిగారు మొన్న చెప్పిన విషయాన్ని నేను కొంచెం అనలైజ్ చేసి మీ దృష్టికి తెస్తాను. దాని గురించి సమాధానం చెప్పండి దాడిగారు.

(అంతరాయం)

ఛైర్మన్ః ముఖ్యమంత్రిగారు రిప్లై ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్ అడగవచ్చు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః ఒ.కె.

శ్రీ దాడి వీరభద్రరావుః ఒక సీరియస్ మేటర్ మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి గొంతు బాగ లేదనే సమాధానం చెప్పం బాగాలేదు. ఏ పార్టీకి ఎంతవరకు బాగా ప్రాధాన్యత ఉందనేది వారు చెప్పారు. ఈ స్కామ్‌లో ఎక్కువ నెంబర్ కర్నాటక,

మహారాష్ట్రలకు సంబందించింది. ఇందులో ఆంధ్ర ప్రదేశ్‌కు సంబందించి రు.19 వేల కోట్ల రూపాయల స్టాంపులు మాత్రమే సీజ్ చేయడం జరిగింది. మిగిలిన తొంబై శాతం స్కామ్ మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలోనే జరిగిందని చాలా స్పష్టంగా ప్రభుత్వాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ డబ్బును సద్వినియోగం చేసినట్లయితే వంద సంవత్సరాల పాటు ఉచిత విద్యుత్ ఇచ్చే అవకాశం ఉంటుందని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. మహారాష్ట్ర , కర్నాటకలలో వచ్చిన స్కామ్ డబ్బులతో కూడా పూర్తి స్థాయిలో ఉచిత విద్యుత్ ఇచ్చి ఉండేవారు. కాని వారి తాలూకా జేబులు నింపడానికి, ఈ స్కామ్‌లో ఉన్న వారిని ఎంకరేజ్ చేశారని తెలియచేస్తున్నాను. నకిలీ స్టాంపుల కుంభకోణంలో కృష్ణయాదవ్ ఒక ఇన్‌స్ట్రుమెంట్‌గా ఉండడం వల్ల, అతనిని తెలుగుదేశం పార్టీ క్షమించలేదు. అందుకని అతనిని వెంటనే పార్టీ నుండి బహిష్కరించడం జరిగింది. అతను తప్పు చేశాడని నిర్ధారణ అయిన తరువాత మా పార్టీలో కొనసాగడానికి అంగీకరించని వ్యక్తి మా నాయకుడు. అటువంటి బహిష్కరణ మీరు చేయాలంటే , మీరు ఢిల్లీ వరకు వెళితేనే తప్ప అటువంటి వారి మీద చర్య తీసుకోలేరు. కాని మా పార్టీలో తక్షణం చర్య తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే కృష్ణ యాదవ్‌ను పార్టీ నుండి ఎక్స్ పెల్ చేయడం జరిగింది. మా పార్టీ నైతిక విలువలకు చాలా విలువనిచ్చే పార్టీగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నడుస్తుంది. ప్రపంచంలోనే బెస్ట్ అడ్మినిస్ట్రేటర్‌గా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు పేరు తెచ్చుకున్నారు. ఇటువంటి మంచి పర్‌ఫార్మెన్స్ ఉన్న మా ముఖ్యమంత్రిగారు మరో ఇరవై సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగాఉంటారేమోనని భయపడి, ఇటువంటి స్కామ్స్ మా పార్టీ మీద వేసే స్థితికి వచ్చారు. మా నాయకుడి మీద అక్కసుతో అడ్డదారులలో తప్పుడు ఆరోపణలు చేసే ఆలోచనతో ఈ స్కామ్‌ను మా పార్టీకి అంటకట్టడానికి చూస్తున్నారు. నేరం చేస్తే రాజకీయం, నేరం చేయకపోతే రాజకీయం, ముద్దాయిలను అరెస్ట్ చేస్తే రాజకీయం, ముద్దాయిలను అరెస్ట్ చేయకపోతే రాజకీయం, ఎక్కడ ఏమి జరిగినా అన్నిటికీ రాజకీయం చేసేటువంటి స్థాయిలో మీరున్నారు. ఎండ కాస్తే రాజకీయం, ఎండ కాయకపోతే రాజకీయం, వర్షం పడితే రాజకీయం, వర్షం పడకపోతే రాజకీయం, నీళ్లు ఇస్తే రాజకీయం, నీళ్లు ఇవ్వకపోతే రాజకీయం, నిల్చుంటే రాజకీయం, కూర చ్చుం టే రాజకీయం, అడుగడుగుకి రాజకీయం, 24 గంటలు రాజకీయం, చివరికి నిద్రలో రాజకీయం, కలల్లో కూడా రాజకీయం చేయడం కాంగ్రెసు సంస్కృతి అయిపోయింది. మెరిట్సు మీద పర్‌ఫార్మెన్స్ మీద ఓటు సంపాదించే ధ్యాస లేకుండా పోయింది కాంగ్రెసుకు. అందుకే కాంగ్రెసు పార్టీ దేశంలో రాష్ట్రంలో అధికారంలో లేకుండా పోయింది. కాంగ్రెసు పార్టీ ఇరవై సంవత్సరాల నుండి (మధ్యలో ఒకసారి మాత్రమే అధికారంలోకి రాగలిగారు. ) వారు అధికారంలోకి రాలేకపోయారు. అధికారం కోసం మాత్రమే పనిచేసే పార్టీగా ఉంది. మీకు ఆశయాలే లేవు. అధికారానికి సంబంధించి ఆశే తప్ప వేరే ఆశయం లేదు. అంత ఎక్కువ ఆశ ఉంటే ఆశలు, దురాశలని తెలియ చేస్తున్నాను. ఇటువంటి రాజకీయాలు చేస్తే మీరు శాశ్వతంగా ఆ సీటులోనే ఉంటారు. ఈ సీటులోకి (అధికార పక్షం సీట్లలోకి ) వచ్చే ప్రయత్నం చేసినా అది జరిగే పని కాదు. చివరికి ఇప్పుడున్న సీట్లన్నా కోల్పోకుండా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెసు పార్టీ వాళ్లు, తెలుగుదేశం పార్టీ ఎమ్ఎల్ఏ ఈ స్కామ్‌లో ఉన్నాడని, తెలుగుదేశం ప్రభుత్వాన్ని రద్దు చేయమని గవర్నర్‌గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ రోజున్న గవర్నర్ రామ్‌లాల్‌గారు కాదు, బర్నాలాగారు. ఎంతసేపూ ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వాన్ని ఏ రకంగా రద్దు చేయాలా? అనేది తప్ప ఇంకొకటి కాదు. ఆనాడు రామ్‌లాల్‌గారు ఎన్‌టిఆర్ గవర్నమెంట్‌ను బర్తరఫ్ చేస్తే , మీ నాయకులు ఇందిరాగాంధీగారు ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను గమనించి, మీరంతా అనవసరమైన తప్పుడు నిర్ణయాలు తీసుకున్నారని, మరల ఎన్‌టిఆర్‌గారిని ముఖ్యమంత్రిగా కూర్చో పెట్టిన విషయం మీకు గుర్తు ఉండే ఉంటుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలనే నినాదాలు చేస్తూ గవర్నర్ దగ్గరకు వెళ్లడం చాలా సిగ్గు చేటైన విషయం . రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన అధ్యాయం మా పార్టీకే దక్కింది. మీకు ఓట్లు వేసిన ప్రజలు జ్ఞాపకం ఉండరు. ప్రతిపక్ష పాత్ర ఏమిటో మీరు మరచిపోయే పరిస్థితిలో ఉన్నారు. అటువంటి మంచి చరిత్ర కలిగిన మా ప్రభుత్వాన్ని రద్దు చేయాలని అడగడం ప్రపంచంలోనే ఎనిమిదవ వింతగా చెప్పుకునే విషయం .

మ.12.00

అంతేగాక ప్రతి రాష్ట్రంలో ఈ స్కాం నిర్వహించే కరీంలాలా తెల్గీ ఎవరో పెద్దలు అడిగారు. ఇందులో వున్న కృష్ణ యాదవ్ తెలుగుదేశం పార్టీ వాడు కాదా అని అడిగారు. కృష్ణ యాదవ్ ఎవరో, ఏ పార్టీకి సంబంధించిన వారో కాంగ్రెస్ పార్టీకి తెలియదా? తెల్గీ స్వంత తమ్ముడు అబ్దుల్ అజాంతెల్గీ కర్నాటక రాష్ట్రంలో కర్నాటక కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీస్ సెల్‌కి స్టేట్‌వైజ్ ప్రెసిడెంట్ అనే విషయం కాంగ్రెస్ పార్టీ వారికి తెలియదా? అని నేను ప్రశ్నిస్తున్నాను. కర్నాటక రాష్ట్రంలో తెల్గీ సోదరుడు బెల్గాం జిల్లాలో ఖానాపూర్ పట్టణ పంచాయితీకి కాంగ్రెస్ పార్టీ తరఫున వైస్-ప్రెసిడెంట్‌గా ఎన్నికైన విషయం వారికి తెలియదా అని నేను ప్రశ్నిస్తున్నాను. కర్నాటక రాష్ట్రంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకులైనటువంటి తెల్గీ కుటుంబసభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి వారు ఎవరు అనేటటువంటిది సిగ్గుచేటైన విషయమని తమరి ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ కారణం చేతనే తెల్గీ కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు అయినందువలననే ఈరోజు కాంగ్రెస్ పార్టీ మౌనవ్రతం పాటించిందనే అనుమానం వచ్చేటటువంటి పరిస్థితి వచ్చింది. ఈరోజు స్టాంపుల స్వర్గానికి సృష్టికర్త అయినటువంటి దేశద్రోహి తెల్గీ కుటుంబం మీ కాంగ్రెస్ వారే అయినందుకు ఈపార్టీని ఏమి చేయాలి అధ్యక్షా? కేవలం ఇందులో వెపన్‌గా మారినటువంటి కృష్ణయాదవ్ తెలుగుదేశం పార్టీకి చెందినవాడు అయినందువలన ఈ పార్టీనే మీరు భర్తరఫ్ చేయాలనే అవసరం వుందని నేను మనవిచేస్తున్నాను. ఆనాడు బ్రిటీషువారిని బయటకు పొమ్మని క్విట్‌ఇండియా అనే ఉద్యమాన్ని లేవనెత్తారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ కూడా ఇటువంటి స్కాంలో ఇరుక్కుపోయినటువంటి వారందరికీ కూడా సభ్యత్వాలు ఇచ్చి వారందరూ ఈ పార్టీకి చెందిన వారయినందువలన ఈ దేశంను విడిచి వెళ్లిపోండని అనే క్విట్ ఇండియా తీర్మానాన్ని ఈరోజు ఈదేశ ప్రజలందరూ కూడా ఆచరించవలసిన అవసరం, ఈ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా చేయవలసినటువంటి అవసరం కూడా ఈరోజు వుంది అధ్యక్షా. కర్నాటక రాష్ట్రంలో జనవరి నుండి కూడా జరుగుతున్న విశేషాలు తమరి దృష్టికి తీసుకువస్తాను. అక్కడి శాసనసభ, శాసన మండలిలో .....

( ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

ఈ శాసనసభ ఏమి చేస్తుందో అన్ని శాసనసభలు చూస్తున్నాయి. వేరే శాసనసభలు ఏమి చేస్తున్నాయో మనం కూడా చూడాలి. మనం కళ్లు మూసుకుంటే అయ్యేది కాదు. మనం ఏం చేస్తున్నామో అందరూ చూడాలి. వాళ్లేం చేస్తున్నారో మనం కూడా చూడాలి. కర్నాటక శాసనసభ, శాసనమండలి రెండూ కూడా నిరవధికంగా వాయిదాలు పడేటటువంటి పరిస్థితులు వచ్చాయి. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలు జరుగలేదు. 8 రోజుల పాటు ప్రతిరోజూ వాయిదా వేయడం జరిగింది. చివరకు చర్చ లేకుండానే వాయిదా వేసేటటువంటి పరిస్థితి కర్నాటక శాసన సభలో, శాసన మండలిలో జరిగింది. ఇంతకంటె ప్రజాస్వామ్య వ్యవస్థలో సిగ్గుచేటైన విషయం శాసన సభకు, శాసన మండలికి, శాసన సభ్యులకు వుంటుందా? అని అడుగుతున్నాను. కర్నాటక రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి రోషన్‌బేగ్ సోదరుడికి కూడా ఈ స్కాంతో సంబంధాలు వున్నాయని అక్కడ ఆరోపణ. దాని మీద ముఖ్యంగా కర్నాటక రాష్ట్రంలో తెల్గీ వ్యాపారం చేసుకొనడానికి అనువుగా వుండేలా అక్కడి మంత్రి రోషన్‌బేగ్ తన స్వంత భవనాన్ని తెల్గీకి అద్దెకు ఇవ్వడం జరిగింది. ఒక కాంగ్రెస్ మంత్రి భవనంలో తెల్గీ వ్యాపారాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా మంత్రి కుటుంబ సభ్యుల పాస్‌పోర్ట్సును సీజ్ చేశారు. మంత్రి సోదరుడిని కూడా సిట్ వారు అరెస్ట్ చేయడం జరిగింది. పాకిస్థాన్ ఏజెంట్‌గా అక్కడి మంత్రి పనిచేస్తున్నారనే ఉద్దేశ్యంతో అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో స్థానికంగా సంబంధాలు వున్నటువంటి తెల్గీతో కర్నాటక మంత్రికి, మంత్రి సోదరులకు, వారి కుటుంబానికి సంబంధాలు వున్నాయి కాబట్టి ఆ మంత్రిని మంత్రిపదవి నుండి తొలగించాలని లేదా అతను రాజీనామా చేయాలనే డిమాండుతో 8 రోజుల పాటు చట్ట సభలను మూసివేసే పరిస్థితి రావడమనేది కాంగ్రెస్ పార్టీకి సిగ్గుచేటని చెప్పి తెలియజేస్తున్నాను. ఈ రోజు ఆ కాంగ్రెస్ మంత్రి చేత రాజీనామా ఇప్పించేటటువంటి పరిస్థితి, అతనిని భర్తరఫ్ చేసేటటువంటి పరిస్థితులు మీ పార్టీలో లేవు. ఒక శాసనసభ్యుడిని బహిష్కరించడం అనేది జరిగింది. కాని మీరు అది చేయలేకపోతున్నారు. ఇతని తాలూకా ప్రమేయం వుందని నిర్ధారణ అయినప్పటికీ కూడా అతనిని మంత్రి పదవి నుండి తీసివేయలేనటువంటి నిస్సహాయ పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ వుంది. అందుకు మీరంతా సిగ్గుపడవలసిన పరిస్థితి వుంది. కర్నాటక ఉభయసభల్లో మంత్రి రాజీనామా చేయాలన్నారు. సిబిఐకి అప్పుచెప్పాలని చెప్పడం జరిగింది. ఇక్కడ మా ముఖ్యమంత్రిగారు రెండు పర్యాయాలు సిబిఐ.,కి అప్పుచెప్పాలని చెప్పడం జరిగింది.

మీ కాంగ్రెస్‌కు నేరాలతో ప్రత్యక్ష సంబంధాలు వున్న మంత్రిని తొలగించలేకపోయారు. కాంగ్రెస్ పదవి నుండి కూడా తప్పించలేనటువంటి పరిస్థితులలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ అక్కడ వుండడం జరిగింది. సిబిఐ., ఎంక్వయిరీ వేయవలసిందిగా అందరూ డిమాండ్ చేసే పరిస్థితి వాస్తవమా? సిబిఐ., ఎంక్వయిరీకి కర్నాటక ప్రభుత్వం అంగీకరించలేదా? సిబిఐ., ఎంక్వయిరీ జరిగి వున్నట్లయితే తెల్గీ గుట్లుపట్లు బయటపడి వుండేవి. కేంద్ర ప్రభుత్వం సిబిఐ., ఎంక్వయిరీకి ఆర్డర్ వేసేటటువంటి అవకాశం లేకుండా అటు మహారాష్ట్ర ప్రభుత్వం, ఇటు కర్నాటక ప్రభుత్వాలు రెండూ కాంగ్రెస్ ప్రభుత్వాలు అయినందువలన అవి అడ్డుపడుతున్నాయని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఈరోజున ఈస్కాంతో మంత్రిని సీజ్ చేస్తున్నారు. కాంగ్రెస్ మంత్రిని సపోర్టు చేసే పరిస్థితి ఈరోజున వుంది. ఎందుకంటే సిబిఐ.,కి రిఫర్ చేసినట్లయితే కాంగ్రెస్ నాయకులు తెల్గీ గుట్టుమట్లు బయట పడతాయేమో అన్న భయంతో ఆ రెండు రాష్ట్రాలు కూడా సిబిఐ., ఎంక్వయిరీకి అంగీకరించడం లేదు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కర్నాటకలో ఈ కేసును సిబిఐ.,కి అప్పగించడానికి వీలులేదనేటటువంటి తీర్మానం పాస్ చేయడం జరిగింది. ఏ పార్టీ అయినా లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఫలానా కేసును సిబిఐ.,కి అప్పగించరాదు, ఈ కేసుపై దర్యాప్తు చేయరాదు, ఇతనిపై చర్యలు తీసుకొనరాదు అనేటటువంటి తీర్మానాలు ఎవరైనా చేస్తారా? కాని కర్నాటక ప్రభుత్వంలో ఆ విధమైన తీర్మానాలు చేసేటటువంటి పరిస్థితికి వారు దిగజారడం కూడా జరిగింది. అంతేకాకుండా కర్నాటకలో సిటీ పోలీసు కమీషనర్ హెచ్.డి. సంఘాలియా ఈ కేసును సిబిఐ.,కి అప్పగించాలని పబ్లిక్‌గా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. The Hindu says, "While Bangalore City Police Commissioner, Mr.Sangalia suggested that a probe by C.B.I. into the case be ordered, the Government saw no reason to do so. It even rebuked Mr.Sangalia for making the suggestion publicly." సిబిఐ.,కి అప్పచెప్పాలని పోలీసు కమీషనర్ బాహాటంగా ప్రకటన చేసినందుకు అక్కడ వున్నటువంటి ప్రభుత్వ నాయకులందరూ ఆ పోలీసు కమీషనర్ మీద తిరగబడుతున్నారు. పబ్లిక్ లిటిగేషన్ క్రింద హైకోర్టులో ఒక వ్యక్తి ఈ కేసును సిబిఐ.,కి అప్పగించాలని కోర్టులో వేస్తే ప్రభుత్వం కామ్‌గా వుండాలి, కాని రాష్ట్ర ప్రభుత్వం ఒక కౌంటర్‌ను సబ్‌మిట్ చేసింది. ఆ కౌంటర్ ద్వారానే ఇది సిబిఐ.,కి అప్పచెప్పరాదని ప్రభుత్వం తనే స్వయంగా ఆర్గ్యూ చేయడం చాలా దురదృష్టకరమైన పరిణామం . ఇవన్నీ చూస్తే కాంగ్రెస్ పార్టీ హస్తం ఈ తెల్గీ కుంభకోణంలో వుందని చాలా స్పష్టంగా రుజువవుతుందని నేను సబ్‌మిట్ చేస్తున్నాను. Pune police have revealed that groups masterminded by Karimlala were involved in nefarious activities in ten States and the racket has made the States' exchequer poor. The Pune police have also revealed that racketeers who operated for over ten years floated several companies and purchased 30 items of property in Karnataka and Maharastra.

మ. 12.10

అధ్యక్షా, ఈ విధంగా చాలా స్పష్టంగా పూనె పోలీసులు కూడా తెలియపరచడం పరచడం జరిగింది. కర్నాటక, మహరాష్ట్రలో ఈ ప్రాపర్టీస్‌ను వాళ్లు అక్వైర్ చేసినటువంటి విషయం చాలా స్పష్టంగా చెబుతున్నారు, అందుకని ఇది సి.బి.ఐకి ఎంట్రస్ట్ చేయవలసిన అవసరం ఉంది, ఎల్.కె.అద్వాని గారు కూడా చాలా స్పష్టంగా చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సి.బి.ఐ ఎంక్వయిరీని వేయాలనింది కాని కర్నాటక, మహరాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించడం లేదు. వారు అంగీకరిస్తే తప్ప మేము సి.బి.ఐ ఎంక్వయిరీకి ఆర్డర్ వేయలేము. దానిని వారు అంగీకరిస్తే మేము ఆర్డర్ వేయడానికి రెడీగా ఉన్నాము. కాని, కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాత్రం సి.బి.ఐ ఎంక్వయిరీకి అంగీకరించడం లేదు కారణం ఏమిటంటే మహరాష్ట్ర ముఖ్యమంత్రి విలాస్ రావ్ దేశ్‌ముఖ్ మీద గత సంవత్సరం నో కాన్ఫిడెన్స్ మోషన్ రెయిజ్ చేసినప్పుడు కర్నాటకలో మొత్తం కాంగ్రెస్ ఎం.ఎల్.ఏల బస చేయడం జరిగింది. బస ఏర్పాటు చేయబడినటువంటి హోటల్‌కి ఫైనాన్స్ ఇచ్చినటువంటి వ్యక్తి తెల్గీ. అంతేకాకుండా, హోటల్‌లో పీస్‌ని పేల్చేసినటువంటి తెల్గీ అనేటువంటి విషయాన్ని అనేక పత్రికలలో రాయడం జరిగింది. ఈ విధంగా కాంగ్రెస్ పార్టీని ప్రొటెక్ట్ చేస్తూ తెల్గీ వాళ్ల తాలుకు నో కాన్ఫిడెన్స్ మోషన్‌లో తను ఆర్థికంగా వాళ్లందరికీ సహాయం చేస్తూ కాంగ్రెస్ పార్టీని కాపాడటంలో కూడా తన పరపతిని ఉపయోగించుకుంటునారని నిర్ధారణ అయింది. మహరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సెగన్ భుజబల్‌కు ఈ స్కామ్‌లో ప్రమేయం ఉందని అక్కడ అపోజిషన్ లీడర్ మాట్లాడడం జరిగింది. అందుకని సి.బి.ఐ ఎంక్వయిరీకి ఇటు కర్నాటక ప్రభుత్వం కాని మహరాష్ట్ర ప్రభుత్వం కాని అంగీకరించడం లేదు. ఈ స్కామ్ అంతా ఆ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాల తెల్గీ

ప్రమేయంతో జరుగుతుంది కాబట్టి వాళ్లు సి.బి.ఐకి అంగీకరించడం లేదని స్పష్టంగా తెలుస్తుంది. ఒక ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్, డి.ఎస్.పి ప్రభుత్వాధికారులు అందరి మీద అవినీతి గురించి మాట్లాడుతున్నారే, దయచేసి శాసనసభ్యులందరినీ నేను కోరుతున్నాను వారు ఇక్కడ కాదు మాట్లాడవలసింది, కర్నాటక, మహారాష్ట్రలకు తక్షణం వెళ్లి ఒక పది రోజులు ఉండి అక్కడ మంత్రులను రిమూవ్ చేయమనండి. వారు పది రోజులు శాసనసభలో లేకపోయినంత మాత్రాన ఆంధ్రప్రదేశ్‌కి నష్టం ఏమి లేదు.

అధ్యక్షా, తెల్గీ ఇన్‌ఫ్లుయెన్స్‌ను కాంగ్రెస్ పార్టీ మీద ఉపయోగించి స్కామ్‌లో ఉన్నటువంటి దోషులను శిక్షించడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా, మహరాష్ట్రలో ఒక తెల్గీ ఉన్నారని కమ్యూనిస్ట్ నాయకులు నరసింహం గారు చెప్పారు. తెల్గీ తాలుకు గురువు వెస్ట్‌బెంగాల్‌లో ఉన్నటువంటి చక్రవర్తి. చక్రవర్తి అనేటువంటి వాడే ఈ నకిలీ స్టాంపులు ఏ రకంగా తయారు చేయాలో నేర్పించినట్లుగా తెల్గీ కూడా చాలా స్పష్టంగా ఒప్పుకున్నారు. ఆ తెల్గీ కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటి చక్రవర్తికి శిష్యుడని స్పష్టంగా తెలియపరుస్తున్నాను. ఈ విధంగా తెల్గీ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాడు, తెల్గీ తాలుకు గురువు కమ్యూనిస్ట్ పార్టీకి సంబంధించిన వాడు. అందుచేత, ఈరోజు ఈ రకమైన సెక్యూరిటీని కాంగ్రెస్ పార్టీ తెల్గీ తన తాలుకు శాక్తిని ఉపయోగించి ఇస్తున్నాడు. ఈ కాంగ్రెస్ పార్టీ చరిత్ర చూసినట్లయితే .....................................

**(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)**

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్ర రావు గారు Please conclude.

**(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)**

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, మాకు రెండు నిమిషాలు ఇవ్వండి.

MR. CHAIRMAN: You have taken sufficient time. Yesterday you have taken 21/2 hours time, you must have the patience to listen. You have spoken for long hours. వీరభద్ర రావు గారు మీరు క్లోజ్ చేయండి.

(అంతరాయం)

You had an opportunity. Let him complete, I will give you a chance.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ : ఏమిటి సార్ మీరు?

(అంతరాయం)

MR. CHAIRMAN: You all have given time to talk. You had an opportunity, let him complete I will give you a chance. వీరభద్ర రావు గారు మీరు కంక్లూడ్ చేయండి.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మూడు గంటల సేపు కాంగ్రెస్ సభ్యులు మాట్లాడారు, మేము విన్నాము. మేము మాట్లాడుతుంటే, మాట్లాడనివ్వకుండా చేస్తున్నారు. ఇది ఏమి పద్ధతి? ఇది చాలా అన్యాయం.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : ఆయన మాట్లాడకుండా మీకు ఛాన్స్ రాదు. ఆయన మాట్లాడక్కరలేదా? ఆయన మాట్లాడాలి కదా.

(కాంగ్రెస్, సి.పి.ఐ(యం)సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు )

మిస్టర్ ఛైర్మన్: ఆయన మాట్లాడడం అయిపోతుంది కదా, అప్పుడు మీ లీడర్‌కి ఛాన్స్ ఇస్తాను. అంతేకాని, మీరు ఇక్కడికి రావడం మంచి పద్ధతి కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు గారు: అధ్యక్షా, మాకు గంట కూడా మాట్లాడానికి అవకాశం ఇవ్వడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఆత్మ మథనం చేసుకోవలసిన అవసరం ఉంది. మేము ఏమి మాట్లాడినా వారు నెగటీవ్‌గా తీసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉండేటువంటి దామోదరం సంజీవయ్య గారు ఒక పర్యాయంలో ఇండోర్‌లో జరిగినటువంటి జాతీయ కాంగ్రెస్ తాలుకు సమావేశంలో మాట్లాడుతూ Congress Party lamented at the participation that congress men who ever propers in 1947 are now millionaires and multi-millionaires. దామోదరం సంజీవయ్య గారు కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఉండేటప్పుడు జనరల్ బాడి సమావేశంలో ఆయన చెప్పిన మాటలివి. 1947లో ఎవరైతే వాళ్లు ప్రాపర్స్‌గా ఉన్నారో, వారు మిలియనీర్స్, మల్టీ మిలియనీర్స్ అయ్యారని వారు చెప్పడం జరిగింది. అంతేకాదు, ఫార్మర్ ఛీఫ్ మినిస్టర్ అఫ్ కర్నాటక .............................

(అంతరాయం)

MR. CHAIRMAN: Please Conclude.

(కాంగ్రెస్, సి.పి.ఐ(యం)సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు )

శ్రీ నోముల నరసింహయ్య: ఇది ఏమి పద్ధతి? మాకు 5 నిముషాలు ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఇక్కడికి రావడం మంచి పద్ధతి కాదు. 5 నిమిషాలు కాదు, రెండు నిమిషాలు కూడా ఇవ్వను. You cannot speak for the second time on the same subject. You cannot demand like that. You please go back and resume your seats. With respect I am telling "you please go back".

**మ. 12.20**

CHAIRMAN; Kindly go back. I have given a chance. Please go back. I cannot be dictated by you.

(Interruptions)

చూడడం చేతకాదు, వినడం చేతకాదు, ఆలోచించడం చేత కాదు. మీలా మాకు నోరు లేదనుకుంటున్నారా? Please go back. ఆయన మాట్లాడిన తరువాత ఛాన్స్ ఇస్తాను. మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ ఎఫైర్స్ ...

(Interruptions )

I have given you one and half hours time. You have utilised it. It is absolutely bad. I donot care.

SRI D. NAGENDER: You called me.

ఛైర్మన్ః ఎందుకు గొడవ? మీకూ ఇస్తాను. ఊరుకోండి. ఎందుకు గొడవ పెట్టుకుంటారు?

శ్రీ టి. సీతారాంః అధ్యక్షా, ఈ చర్చ ప్రారంభించిన తరువాత కాంగ్రెస్ పార్టీ వారు మాట్లాడారు. సభలో బి.జె.పి వారు, ఎం.ఐ.ఎం వారు సి.పి.ఎం వారు, టి.ఆర్.ఎస్ వారూ మాట్లాడారు. ఈ రోజు తెలుగుదేశం పార్టీ నుండి దాడి వీరభద్రరావుగారు మాట్లాడుతున్నారు. వారిని మాట్లాడనివ్వండి. ఈ సమస్య ఆంధ్రప్రదేశ్‌లోనే లేదు. ఇది అంతఃరాష్ట్ర సమస్యగానూ, జాతీయ సమస్యగానూ ఉంది. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రారంభమయిందని కాదు. సమస్య తీవ్రతరం అయింది. జాతిని ప్రతిష్టంభింపచేస్తోంది.కనుక కర్నాటక గురించి మాట్లాడాలి. మహారాష్ట్ర గురించి మాట్లాడాలి. ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడాలి. వెస్ట్ బెంగాల్‌లో జరిగిన దానిని గురించి మాట్లాడాలి. మాట్లాడకుండా ఆపడానికి ఇక్కడ హక్కు లేదు. వారు మా మీద బురద చల్లవచ్చును. వాస్తవాలు అడ్మిట్ కావాలి. గౌరవ చంద్రశేఖర రావుగారు సూచించారు. సమస్యకు మంచి పరిష్కారం జరగాలి అన్నారు. ఎక్కడ పుట్టింది, దేశ వ్యాప్తంగా ఏ విధంగా విస్తరించింది అనేది తెలియాలి. దీనికి ఈ నాడు చర్చ ప్రారంభం కావాలి. ఈ సమస్యకు పరిష్కారం కావాలి. ఈ నాడు జాతి భద్రత అంతే కాకుండా దేశ ఎకానమీ మీద దెబ్బకొట్టే స్థితి మీద జరిగే చర్చను అడ్డం పెట్టడం మంచిది కాదు. వారు మాట్లాడారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. మేము సహనంతో ఉన్నామే. ఏ ఏ రాష్ట్రాలలో ఉంది అనేది చెబుతుంటే ఎందుకు ఉలిక్కిపడుతున్నారు? ఆధారాలతో రుజువు చెయ్యండి కాదంటే. ఒక ఆరోపణ చేస్తే ప్రూఫ్స్ వస్తాయి. గవర్నమెంట్ సైడ్ నుంచి మేము ఏ చర్యలు తీసుకుంటామనేది హోం శాఖ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. సహనంగా ఉండండి. మా మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడారే. మేము సహనంగా ఉన్నాము. వెస్ట్ బెంగాల్‌లో గల చక్రవర్తి ఎవరయితే ఉన్నారో వారు తెల్గీ గురువు. అది బయట పెడుతుంటే ఎందుకు భయం? చర్చ జరుగుతోంది. ప్రజలకు తెలియనివ్వండి. చర్చ జరిగితే మాట్లాడుకోగలము. ఇందులో ప్రభుత్వానికి దాపరికం ఏమీ లేదు. ప్రభుత్వం ఇవ్వబోయే సమాధానంలో అన్ని విషయాలు స్పష్టంగా సభకు, ప్రజానీకానికి చెప్పదలచుకున్నాము. దీని మీద విస్తృతంగా చర్చ జరగాలని ప్రభుత్వం కోరుతోంది. ముందు ఇది ఎక్కడ జరిగింది అనే దాని మీద సభకు, ప్రజానీకానికీ చెప్పవలసిన అవసరం ఉంది. మేము ఏదీ దాచిపెట్టాలని అనుకోవడం లేదు. ఈ ప్రభుత్వం పాపంలో పాలు పంచుకోలేదు. పంచుకోవలసిన అవసరం లేదు. దోషులెవరయినా సరే, ఏ స్థాయి వారయినా సరే శిక్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అటువంటప్పుడు మాట్లాడడానికి అవకాశం ఇవ్వకుండా చెయ్యడం బాగాలేదు. వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు. మేము మాట్లాడుతుంటే ఎం దుకు అడ్డం పడతారు? దాడి వీరభద్రరావుగారు మాట్లాడుతున్నారు. వారికి అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ః నాగేందర్‌గారూ క్లారిఫికేషన్ అడగండి. టూ మినిట్స్ మాత్రమే.

శ్రీ డి. నాగేందర్ః పాపం సీతారాం గారు చాలా ఆవేశంతో మాట్లాడారు. ట్రెజరీ బెంచెస్ వారు సమన్వయం పాటించవలసిన బాధ్యత వారి మీద ఉందని చంద్రశేఖర రావుగారు చెప్పారు. ఎందుకు చెప్పారంటే మా సభ్యుడు ఇనీషియేట్ చేసేటప్పుడు, ట్రెజరీ బెంచెస్ నుండి మంత్రులు 20 నిమిషాల పాటు హౌస్‌ను స్టాల్ చేశారు. Is it not shame on their part Sir? ఈ రోజు పరిస్థితి ఏమంటే ఈ దేశ ఎకానమీ, అదే సందర్భంలో ఇంటర్నల్ సెక్యూరిటీకి దెబ్బ, త్రెట్ ఉంది అని గ్రహించిన తరువాత సుదీర్ఘంగా చర్చ జరగాలనే ఉద్దేశంతో మా సభ్యుడు మాట్లాడడం మొదలు పెట్టిన తరువాత ఎన్ని సార్లు ఇంటరప్ట్ చేశారో ఆలోచించండి. ఏదో ఆవేశంతో మా పెర్‌ఫామెన్స్ ఇదని గొప్పగా పత్రికలలో ఇచ్చుకోవడం కాదు.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

మీకు వ్యతిరేకంగా ఏమీ చెప్పలేదు. వీరభద్రరావుగారు మాట్లాడుతూ చిన్న మాట మొదట్లో చెప్పారు. నేను ఎప్రీషియేట్ చేస్తున్నాను. చార్లీచాప్లిన్ గురించి చెప్పారు. వారిని ఇమిటేట్ చేసే వారు చాలా గొప్పగా చేశారని, ఒరిజినల్ మనిషి కంటే ఇమిటేట్ చేసిన అతనికే ప్రైజ్ వచ్చిందని చెప్పారు. ఆ ప్రాబ్లమ్, ఆ త్రెట్ ఇప్పుడు వారికుందని భయం వేస్తోంది. పేపర్లలో, ఎలక్ట్రానిక్ మీడియాలో చూస్తున్నాము. ముఖ్యమంత్రిగారిని రోజూ ఎవరో ఒక వ్యక్తి ఇమిటేట్ చేస్తున్నారు. ఒక వ్యక్తయితే ముఖ్యమంత్రిగారిలా గడ్డం పెట్టుకున్నారు. డ్రెస్ వేసుకున్నారు. ఇమిటేట్ చేస్తున్నారు. దాని గురించి భయపడుతున్నాము.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం )

What nonsense? I am not just joking. You just try to understand. ఆలోచించాలి. ఇది చాలా సీరియస్ ఇష్యూ.

CHAIRMAN: That is not correct.

శ్రీ డి. నాగేందర్ః మా ఆవేదన అర్థం చేసుకోండి. ఈ రోజు ఏం మెసేజ్ పంపుతున్నాము? ఈ రోజు గల పరిస్థితిని, పరిస్థితి తీవ్రతను పరిగణనలోకి తీసుకోవాలి. దీనిని డీవియేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ ఎన్. స్వామిదాస్ః అధ్యక్షా, ...

శ్రీ డి. నాగేందర్ః బ్లాక్ డ్రెస్ వేసుకొచ్చి ప్రొటెస్ట్ చేస్తున్నావు కూర్చో. అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను. దయచేసి అర్థం చేసుకోండి. ఎవరినీ వ్యక్తిగతంగా క్రిటిసైజ్ చెయ్యాలని కాదు. సబ్జెక్ట్ డీవియేట్ చెయ్యాలని కాదు. నా కోరిక ఒకటే. డిమాండ్ ఒకటే. ఈ రోజు చర్చ జరుగుతోంది. దీని ఇంపార్టెన్స్‌ను నీరు కార్చే విధంగా ప్రవర్తిస్తున్నారు. సురేష్ రెడ్డి గారు మాట్లాడిన మాటలు తీసుకోండి. దాడి వీరభద్ర రావుగారు మాట్లాడిన మాటలు తీసుకోండి. వారేమన్నారు? కర్నాటక, తెల్గీ అరెస్టు అన్నారు.

ఛైర్మన్ః రెండు నిమిషాలు టైం ఇచ్చాను మీకు. ఎంత సేపు తీసుకుంటారు? నేను ఎలవ్ చెయ్యను.

శ్రీ డి. నాగేందర్ః నేను డీవియేట్ చెయ్యడం లేదు. సభా నాయకుడికి కూడా ప్రమాదం ఉందని చెబుతున్నాను. వారిని కూడా ఇమిటేట్ చేస్తున్నారు. నేను చాలా రిలెవెంట్‌గా మాట్లాడుతున్నాను. ఇర్రిలెవెంట్‌గా మాట్లాడితే కట్ చెయ్యండి. నాకు అభ్యంతరం లేదు. ఈ సభలో మా రెస్క్యూకి రావాలి.

ఛైర్మన్ః మీకు టైం ఇచ్చాను. క్లారిఫికేషన్ కోసం టైం ఇచ్చాను. You are going beyond limit.

శ్రీ డి. నాగేందర్ః హౌస్ ఆర్డర్‌లో లేకపోతే ఎట్లా మాట్లాడాలి? You are allowing me to speak.

CHAIRMAN: I will give you only half minute. Please conclude.

శ్రీ డి. నాగేందర్ః వారేం చెప్పారు? ఇది కర్నాటకలో పుట్టింది, మహారాష్ట్రలో ఉంది, హైదరాబాదులో పెంచి పోషించిన పాపం మీకు తగులుతుందని అన్నారు. హైదరాబాదులో తెల్గీ అరెస్ట్ అయిన తరువాత చాలా ఈజీగా బెయిలబుల్ కేసులు పెట్టడం వల్ల ఇక్కడ నుంచి తప్పించుకుని పోగలిగారు.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇచ్చారు. పూర్తి చెయ్యనివ్వండి. మన రాష్ట్రంలో కేసులు పెట్టిన తరువాత తప్పించుకున్న వ్యక్తి, కర్నాటకలో అరెస్ట్ అయిన తరువాత ఇప్పటి వరకూ బెయిల్ మీద రాలేని పరిస్థితి ఉంటే వారు కర్నాటక విషయం చెబుతున్నారు. మహారాష్ట్ర వారు యాదవ్‌గారిని అరెస్ట్ చేసిన తరువాత.....

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్ః వీరభద్రరావుగారూ కంప్లీట్ చెయ్యండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అరగంట అయింది. 5 నిమిషాలు ఇచ్చాను. ఇంకా ఏమిటి?

శ్రీ వై. రామకృష్ణుడుః సెషన్ బిగిన్ అయినప్పుడు ఈ రోజు ఇది క్లోజ్ కావాలంటే 11.30కు రిప్లయ్ కావాలనుకున్నాము. 12.30 అయింది. ఇప్పుడయినా రిప్లయ్‌కి అవకాశం ఇస్తే సకాలంలో రిప్లయ్ అవుతుంది. మినిస్టర్ గారు రిప్లయ్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్ అడుగుతారు కానీ మెంబర్ మాట్లాడుతుంటే మెంబర్‌ని క్లారిఫికేషన్ అడిగే సందర్భం ఉండదు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః తమరు ఎట్లా ఎలవ్ చేస్తున్నారు చెప్పండి.

మ.12.30

శ్రీ వై. రామకృష్ణుడు:-అందుచేత వారికి ఏ క్లారిఫికేషన్ కావలసినప్పటికీ కూడా రెవిన్యూ మినిస్టర్ గారు, హోమ్ మినిస్టర్ గారు, ముఖ్యమంత్రి గారు రిప్లయ్ ఇస్తారు. మూడు విధాలుగా వారికి కావలసిన క్లారిఫికేషన్స్ అడగవచ్చు. అన్ని క్లారిఫికేషన్స్ వారికి క్లారిఫై చేయడానికి గవర్నమెంట్ సిద్ధంగా ఉంది. ఇప్పటికే చాలా లేట్ అయింది. ఇంతకు ముందే ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. రెండు గంటలకు నేషనల్ కాన్ఫరెన్స్ ఒక సెమినార్ జరుగుతున్నది. టాస్క్ ఫోర్స్ రిపోర్ట్ సబ్మిట్ చేయడానికి 8 మంది మంత్రులు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి వచ్చారు. We have got time constraint. This is not the way to distrub the House proceedings. వారికి క్లారిఫికేషన్స్ ఎంతమందికి ఏ విధంగా అడిగినప్పటికీ గవర్నమెంట్ క్లారిఫై చేయడానికి సిద్ధంగా ఉన్నప్పుడు మధ్యలో మళ్లీ ఇంటర్విన్ కావడం మంచిది కాదు. వీర భద్ర రావు గారితో మాట్లాడించి 5 నిముషాలలో క్లోజ్ చేయిస్తే మంత్రి గారు రిప్లయ్ మొదలు పెడతారు.

శ్రీ డి. నాగేందర్:- ఫైనాన్స్ మినిస్టర్ గారు మంచి మాట చెప్పారు. With due respect to him -- వారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. వారు ఇంటరప్ట్ చేస్తున్నారు, ఇంటరప్ట్ చేస్తున్నారు అంటున్నారు. ఇర్రెలెవెంట్ మాటలు మాట్లాడినప్పుడు ఇంటరప్ట్ చేయవలసిన బాధ్యత మా పైన ఉంది. మీరు కూడా మా సభ్యులు మాట్లాడినప్పుడు ఆల్‌మోస్ట్ ఆల్ ది మినిస్టర్స్ ఆన్సర్ చెప్పారు. మీరు ఎందుకు ఇంటరప్ట్ అయ్యారు? You should have patience.

CHAIRMAN: What is this? How many times do you want to interrupt? How much time do you take?

శ్రీ డి. నాగేందర్:- లెట్ మి కంప్లీట్.

(అంతరాయం)

ఛైర్మన్:– ఏమిటి ఇది? Why do you want to go for the interruptions?

శ్రీ డి. నాగేందర్:– నేను చెప్పేది మీరు విన్న తరువాత మా దానిలో రిలెవెన్సీ లేకపోతే మీరు రికార్డుల నుంచి తొలగించండి.

CHAIRMAN: I am not interested in removing it from the records. It will remain in the records.

శ్రీ డి. నాగేందర్:– వారు చెప్పిన మాటలు ఒకసారి మీరు చూడండి. రికార్డులు చూడండి. రికార్డులు సరి చేయవలసిన అవసరం ఉంది. ప్రతి దానికి కాంగ్రెస్ వారు చేశారని అన్నారు. ఈ రోజు అధికారంలో మీరు ఉన్నారు కాబట్టి ఈ బాధ్యత మీ పైన ఉంది. మీ బాధ్యత నుంచి ఎస్కేప్ కావడానికి ప్రయత్నం చేస్తారా? You are trying to shield some of the officers and legislators. మేము ఏమంటున్నామంటే –మీరు దయచేసి ఇందులో ఏదైతే చెప్పదలచుకున్నారో మీరు చక్కగా స్ట్రెయిట్‌గా చెప్పండి. కాంగ్రెస్ పార్టీ ఏదో ఉంది, కాంగ్రెస్ పార్టీ చేసింది అని లేని రంగు పూయడానికి ప్రయత్నం చేస్తే -- congress party will not remain as a spectator here. Definitely, we will protest. అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పారు. వారు చెప్పిన మాట నేను చెబుతాను.

ఛైర్మన్:– నో. వీరభద్ర రావు గారు మాట్లాడండి. Not more than five minutes.

శ్రీ దాడి వీరభద్ర రావు:– కాంగ్రెస్ మిత్రులకు ఇంటరప్షన్స్‌తో మూడు గంటలు సమయం ఇచ్చారు. నాకు ఒక గంట కూడా సమయం ఇవ్వడానికి అభ్యంతర పెడుతున్నారు.

CHAIRMAN: Please observe the time.

శ్రీ దాడి వీరభద్ర రావు:– అధ్యక్షా, కాంగ్రెస్ ప్రెసిడెంట్ దామోదరం సంజీవయ్య గారు వారు ఇండోర్‌లో మాట్లాడుతూ "Congress President lamented at the party session in Indoor that congressmen, who were paupers in 1947 are now millionaires and multi millionaires." 1947 లో పాపర్స్ గా ఒక్క రూపాయి కూడా ఆస్థి లేని వారు ఇవ్వాళ కోటీశ్వర్లు కావడం జరిగింది. మిలియనీర్స్, మల్టీ మిలియనీర్స్ కావడం జరిగింది అని వారు కాంగ్రెస్ పార్టీలో పేరుకు పోయిన అవినీతి గురించి చెప్పడం జరిగింది. అదే సమయంలో ఫార్మర్ సి. ఎం ఆఫ్ కర్నాటక కె. హనుమంతయ్య గారు మాట్లాడుతూ " while addressing congress party session in New Delhi, he told to his colleagues that with a few lakhs of rupees, he could become Chief Minister and with a few crores of rupees he could snatch even the Prime Minister's post." అది కాంగ్రెస్ పార్టీలో డబ్బుకు ఉన్నటువంటి విలువ అని ఆనాడు కర్నాటక మాజీ ముఖ్యమంత్రి హనుమంతయ్య గారు కూడా చెప్పడం జరిగింది.

అంతే కాదు జవహర్‌లాల్ నెహ్రూ గారు కూడా ఒక సమయంలో కాంగ్రెస్ పార్టీ మంత్రుల తాలూకు వైఖరి గురించి మాట్లాడితే నేను మాట్లాడుతున్నాను అంటున్నారు. నేను మాట్లాడడం లేదు. కాంగ్రేస్ పార్టీ నాయకులు మాట్లాడింది చెబుతున్నాను. "I feel strongly that congress ministers are working ineffectively. Of course, we are losing high positions that we have built up. We are seeking to the level of ordinary politicians, who have no principles to standby and whose work is governed by day to day opportunism." ఇవ్వాళ అవకాశవాదం కోసం తాపత్రయపడుతున్నటువంటి మంత్రి వర్గాలు మాకు తయారవుతున్నాయి అని జవహర్‌లాల్ నెహ్రూ గారు కూడా చెప్పారు.

అందుచేత మీరు ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తూ స్కామ్స్ గురించి మాట్లాడమన్నారు. రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న అన్ని విషయాలు కాకుండా క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ గురించి మాట్లాడమన్నారు. మీరు మాట్లాడవచ్చు. మేము మాట్లాడితే అన్నిటికీ అభ్యంతరం చెప్పే పరిస్థితిలో ఉన్నారు. కుంభకోణాల గురించి మాట్లాడమన్నారు. కుంభకోణాల గురించి మేము మాట్లాడాలి కాని వాటి గురించి మాట్లాడే హక్కు మీకు లేదు. The congress party itself is an encyclopaedia of notorious scams in India. క్రీడా రంగంలో దేశాలకు దేశాలకు మధ్య క్రికెట్, హాకీ మ్యాచెస్ పెడుతున్నారు. స్కామ్‌ల మీద స్పోర్ట్స్ కాని, గేమ్స్ కాని పెడితే నేషనల్ లెవల్‌లో కాంగ్రెస్ పార్టీ వారు అందులో పార్టిసిపేట్ చేస్తే ప్రపంచంలో ఎవరూ కూడా ఆ గేమ్స్‌లోవారిని ఓడించే హక్కు ఉండేది కాదు. అటువంటి గొప్ప వారు ఆ పార్టీలో ఉన్నారు. ఇవ్వాళ స్కామ్స్ గరించి అడుగుతున్నారు. భూమి మీద ఏ వస్తువు చూసినా కాంగ్రెస్ పార్టీ జ్ఞాపకం వస్తుంది. ఏ వస్తువు చూసినా కాంగ్రెస్ స్కామ్స్ గుర్తుకు వస్తాయి. విమానం చూస్తే స్కామ్. రైలు ఇంజిన్ చూస్తే స్కామ్. టెలిఫోన్ చూస్తే స్కామ్. పిస్టల్ చూస్తే స్కామ్. ఏ సూట్‌కేస్ చూసినా స్కామ్. పెట్రోలు బంక్‌లు చూస్తే స్కామ్. గ్యాస్ కనెక్షన్స్ చూస్తే స్కామ్. ఆర్డినరీ డైరీ చూస్తే స్కామ్. ఏది చూసినా స్కామ్. అన్ని పరిస్థితులలో స్కామ్స్ క్రియేట్ చేశారు. స్కామ్స్ కాంగ్రెస్ పార్టీకి కలికి తురాయి. ఇవ్వాళ బోఫోర్స్ కుంభ కోణం ప్రపంచం మర్చిపోలేదు. నేషనల్ ఫ్రంట్ లీడర్ ఆనాడు ఎన్. టి. రామారావు గారు పిలిపిస్తే దానికి వ్యతిరేకంగా 108 మంది ఎం.పి లు రాజీనామా ఇచ్చిన చరిత్ర ఈ దేశం మర్చిపోదు అని మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఆ స్కామ్‌లో ఉన్నటువంటి ఖత్రోచిని ఎక్కడ దాచారో చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. మీరు స్కామ్ గురించి మాట్లాడుతున్నారు. షుగర్ స్కామ్ చూసినట్లయితే రు.3,000 కోట్ల చక్కెర దిగుమతుల కంట్రాక్ట్‌లో అవినీతి మంత్రి కల్పనాథ్‌రాయ్ చేయడం జరిగింది. బాంబే బాంబుల దాడిలో ఆనాడు విద్రోహులకు ఆశ్రయం ఇచ్చినందుకు కల్పనాథ్‌రాయ్ ఈనాటికీ జైలులో ఉన్న విషయం ప్రజలకు తెలియదా? షేర్ల కుంభకోణంలో 3 వేల నుంచి 7 వేల కోట్ల వరకు 31 ప్రభుత్వ రంగ ఆస్థుల వాటాలను దోపిడీ చేసిన వ్యవస్థ తెలియదా? 16 నెలల పాటు ఎంక్వయిరీ చేయించి జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్ మర్చిపోగలమా? రు.2500 కోట్లకు లీజ్ ఒప్పందంతో రు.200 కోట్లు ముడుపులు అందుకున్న ఎయిర్ బస్ స్కామ్ మర్చిపోగలమా? 21 మంది ఎమ్.పి ల సంతకాలు ఫోర్జరీ చేసి దిగుమతి లైసెన్సులు మార్చిన ఫిల్‌మోహన్‌రాయ్, ఎమ్.పి చరిత్ర మర్చిపోగలమా? ముద్రణాశాలల కుంభకోణం గురించి మనం మర్చిపోగలమా? టెలికామ్ కుంభకోణాల గురించి సుఖ్‌రామ్ మంత్రి రు.3.50 కోట్లు తీసుకుని రు.168 కోట్లు ప్రభుత్వానికి నష్టం చేసిన సంగతి మర్చిపోగలమా? పెట్రోలు, గ్యాస్ కనెక్షన్స్ లో కెప్టెన్ సతీష్ శర్మ 96 వేల గ్యాస్ కనెక్షన్స్, పెట్రోలు బంక్స్ ఇచ్చి అభాసు పాలైన విషయం మర్చిపోగలమా? రైల్వే ఇంజన్స్ స్కామ్‌లో జాఫర్ షరీఫ్ రు.700 కోట్లు స్వాహా చేసిన విషయం దేశం మర్చిపోతుందా? యూరియా లో రు.300 కోట్లు స్కామ్ చేసి రైతులను నాశనం చేసిన కాంగ్రెస్ తాలూకా మంత్రులను ఈ దేశం ఎలా మర్చిపోతుంది? ఏ సూట్‌కేస్ చూసినా అర్షద్ మెహతా షేర్స్ కుంభకోణం జ్ఞాపకం వస్తుంది. ఆకాశంలో ఏ స్టార్ చూసినా గోల్డ్‌స్టార్ కుంభకోణం జ్ఞాపకం వస్తుంది. ఏ చిన్న తుపాకీ చూసినా అసలే పేలని కుంభకోణం గుర్తుకు వస్తుంది. అరుణ్ నెహ్రూ నాణ్యత లేని 55 వేల పిస్టల్స్‌ను ప్రధాని భద్రతకు రు.22 కోట్లకు కొనగా ఆ ఒప్పందం రద్దు చేశాక ఈరోజున సిబిఐ కేసు జరుగుతోంది.

మ. 12.40

జైన్ డైరీ విషయం తీసుకుంటే అందులో 115 మంది తాలూకు చరిత్ర వుంది. 8,700 ప్రభుత్వ గృహాల కేటాయింపులో రు. 20,000 కోట్లు చేతులు మారిన విషయంలో మంత్రి సుశీలా కౌర్ తాలూకు చరిత్ర ఈ దేశం మర్చిపోతుందా? ఎ.ఆర్. రస్తోగీ తాలూకు అవినీతిని ఈ దేశం మర్చిపోగలదా? ఆఖరికి గౌరవింపదగిన స్వాములవారిని కూడా ఈ శ్కాంలలోకి ఈడ్చారు. చంద్రస్వామి ద్వారా అనేక అక్రమాలు చేయించిన కాంగ్రెస్ పార్టీని ఈ దేశం ఏనాటికీ మర్చిపోదు అధ్యక్షా. ఈవిధంగా శ్కాంలను చేస్తూ, చిన్న చిన్న యిర్రెగ్యులారిటీస్, అడ్మినిస్ట్రేటివ్ ల్యాప్సెస్ వుంటే వాటిని శ్కాంల క్రింద చెప్పే కాంగ్రెస్ పార్టీ వారు తమ శ్కాంలను గురించి మర్చిపోతున్నారు. వీరి శ్కాంలను మర్చిపోలేదు కాబట్టే ఈ దేశ రాజకీయ వ్యవస్థలో కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ దూరంగా నిలపడం జరిగింది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని అడ్రెస్ లేకుండా చేయడం జరిగింది. వీరు చేసిన

శ్కామ్‌లను దేశం మర్చిపోదు. ప్రజలు మర్చిపోతారని వారనుకుంటున్నారు. ప్రజలది షార్ట్ మెమొరీ అని వారనుకుంటున్నారు. షార్ట్ మెమొరీ వారనుకుంటున్నట్లుగా రాష్ట్ర ప్రజలకు లేదు. ప్రతి ఒక్కరికి జ్ఞాపకం వుండే పరిస్థితి వుంది. క్రిమినాలజీగురించి మాట్లాడమన్నారు. రాష్ట్ర శాసనసభలో అనేకమంది క్రిమినల్స్ రావడం అనేది జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో వున్నటువంటి క్రిమినల్ ఎట్మాస్ఫియర్ గురించి మీ అందరికీ తెలుసు. ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో క్రైమ్స్‌ను, క్రిమినల్ యాటిట్యూడ్‌ను ప్రవేశపెట్టిన వారు కాంగ్రెస్ వారు కాదా? వారిని మించిన క్రిమినల్స్ ఎవరు వున్నారు? వారికి మించిన కేసులు ఈ రాష్ట్రంలో ఎవరికి వున్నాయని అడుగుతున్నాను. నీరు అధికార దాహంతో క్రైమ్స్ చేస్తున్నారు. ప్రజలు మీ పార్టీకి ఒకసారి అధికారం యిస్తే వారి ముఖ్యమంత్రిని దించడానికి క్రైమ్ చేసిన పరిస్థితి ఈ కాంగ్రెస్ పార్టీకి వుంది అధ్యక్షా. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారిని గద్దె దింపడానికి ఈ రాష్ట్రాన్ని అతలాకుతలం చేయడం, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం సృష్టించడం, మారణహోమం చేయడం జరిగింది. రెండవ ముఖ్యమంత్రిని కూడా దించడానికి ప్రయత్నం చేశారు. తరువాత మూడవ ముఖ్యమంత్రి వచ్చారు. కురుక్షేత్రం నాటకంలో కృష్ణ పాత్రధారులు మారినట్లుగా ఒక ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వంలో ముగ్గురు ముఖ్యమంత్రులను మార్చిన ఘనత వారికే దక్కిందని శాసనసభ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ క్రైమ్స్‌ను వారు ఆధారంగా చేసుకొని నడుస్తున్న విషయం అందరికీ తెలుసు. ఈనాడు కాంగ్రెస్ పార్టీ వారు చిత్తశుద్ధితో , క్రైమ్స్ జరగకుండా వుండడం కోసం వారు తమను తాము మార్చుకోవాలి. క్రిమినల్స్ వుండడానికి వీలులేదని, రాష్ట్రం బాగుపడాలని కాంగ్రెస్ వారికి వుంటే , ప్రజలమీద కనికరం వుంటే క్రిమినల్ మెంటాలిటీని మార్చుకొని రాష్ట్ర ప్రజలను కాపాడవలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు తమ ద్వారా విజ్ఞప్తి చేస్తూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పాపం దాడి వీరభద్రరావు గారు కమ్యూనిస్టు పార్టీ మీద కూడా దాడి చేసే ప్రయత్నం చేశారు, అది తప్పు. ఆయన చక్రవర్తి గారి శిష్యుడైనా, బాబు గారి శిష్యుడైనా కాదనను. బెయిలబుల్ కేస్ పెట్టింది ఎవరు, నాన్‌బెయిలబుల్ కేస్ పెట్టింది ఎవరన్నది అందరికీ తెలుసు. బెంగాల్‌కు సంబంధించి మమతా బెనర్జీ సిస్టర్ వుంది. చావని వారిని చచ్చినట్లు, కాలని వారిని కాలినట్లు చెబుతుంది. ఆమెతో మాట్లాడండి మీరు. మీ సిస్టరే యన్‌డిఎను సపోర్ట్ చేస్తోంది అక్కడ . ఈ శ్కామ్స్ యింత పెద్దగా వున్నాయని దేశం, జాతి అంటూ వుంటే 'మీరు చాలా చేశారు' అంటున్నారు. ఇది సమాధానం అవుతుందా? ఇది పద్ధతా? చెప్పండి. కమ్యూనిస్టు పార్టీ సంగతి తేల్చండి, కాదనడం లేదు. కాంగ్రెస్ బయట చేసిన దాన్ని ఎందుకు చెబుతున్నారు?

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, మరొక సభ్యుడు మాట్లాడడానికి మరొక పది నిముషాల సమయం యివ్వండి. Our member wants to pass on some information to the government.

ఛైర్మన్: మంత్రిగారి సమాధానం తరువాత మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మూడు రోజులుగా జరుగుతున్న డిస్కషన్‌కు సంబంధించి చాలామంది సభ్యులు మాట్లాడారు.

డాక్టర్ యం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా,

ఛైర్మన్: మైసూరారెడ్డిగారూ, హోం మినిష్టర్ గారి రిప్లయ్ అయిపోయినాక మీకు యిస్తాను.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి: ఏదైనా యిన్ఫర్మేషన్ వుంటే పాస్ ఆన్ చేయండని అన్నారు. మేము కొంత సబ్జెక్ట్ పాస్ ఆన్ చేయాలనుకుంటున్నాము.

ఛైర్మన్: మినిష్టర్ గారి రిప్లయ్ తరువాత అవకాశం యిస్తాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మొదటిసారిగా ఒక యిస్యూపైన నేను, రెవిన్యూ మినిష్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు, ఆవిధంగా ముగ్గురం జవాబు యివ్వవలసి వున్నది. కావాలంటే వారు క్లారిఫికేషన్స్ అడగవచ్చు. ఇప్పటికే ఒంటిగంట కావలసి వస్తోంది. మాకు ఉదయం 11.30 గంటలకు అవకాశం యిస్తామని అన్నారు. కావాలంటే వారు క్లారిఫికేషన్స్ అడగవచ్చు. నేను, రెవిన్యూ మంత్రిగ్రారు, ముఖ్యమంత్రిగారు ఈ యిస్యూకి సంబంధించి జవాబు యిస్తున్నాము.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: ఒక్క నిముషం అవకాశం యివ్వండి. మీరు చెవులకు హియర్ ఫోన్స్ పెట్టుకున్నారు. మాకు మైక్ రాకాపాయె. మీకు ఎలా వినబడుతుంది? మాకు అర్థం కావడం లేదు. మా విన్నపం కూడా వినండి.

CHAIRMAN: Don't attribute motives to the chiar. Why do you blame the chair? The chair has to run the House. You cannot interrupt the proceedings of the House and that is not correct.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: నేను తమ పైన యాస్పర్షన్స్ చేయడం లేదు.

CHAIRMAN: You cannot talk like that. It is highly improper. Do you want to make any speech?

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, నేను చెప్పేది వినండి. మా పార్టీ తరఫున ఒక మెంబర్‌కు యిచ్చారు. తరువాత మిగతా వారికి ఒక్కొక్కరికి యిచ్చారు. తెలుగుదేశం పార్టీ వారికి యిచ్చారు. హోంమినిష్టర్, రెవిన్యూ మినిష్టర్, ఛీఫ్ మినిష్టర్ ముగ్గురు రిప్లయ్ యిస్తున్నారు. కనీసం మాకు కన్‌క్లూజన్ అయినా రావాలి కదా. ' ఈ వేదికను మేమే ఉపయోగించుకుంటాము. మా భృత్యులు తయారు చేసినవి చదివి వినిపిస్తాము' అని వారనుకుంటే ఎలా? యంత్రాంగం తయారు చేసినవి చదివి వినిపిస్తామంటారా?

ఛైర్మన్: గవర్నమెంట్‌లో ఎవరు తయారు చేసినవి ఎవరు చదువుతారనేది వారి యిష్టం . మంత్రిగారు మాట్లాడుతూ వుంటే మధ్యలో అడిగితే ఎలా?

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: మాకు కన్‌క్లూజన్ అయినా రాకపోతే ఎలా?

CHAIRMAN: But that is not possible.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: కన్‌క్లూజన్‌కు అవకాశం యివ్వకపోతే క్లారిఫికేషన్ ఏమి అడుగుతాము?

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మైసూరారెడ్డిగారికి రూల్స్ బాగా తెలుసు. బడ్జెట్ సందర్భంగా, డిమాండ్స్ సందర్భంగా వైండింగ్ అప్‌కు స్కోప్ వుంటుంది. ఈ డిబేట్స్ సారాంశం చూసినట్లయితే సుమారు రెండున్నర గంటలకు పైగా సురేష్‌రెడ్డిగారు మాట్లాడారు. టిడియల్పి తరఫున 40 నిముషాలు మాట్లాడారు. టైమ్ కరెక్ట్‌గా షేర్ చేసుకోవడం జరిగింది. క్రిమినల్

యాక్టివిటీస్ హోం మినిస్టర్ గారి సబ్జెక్ట్. రెవిన్యూ లాసెస్ గురించి రెయిజ్ చేశారు కనుక స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ యిన్‌ఛార్జ్ మినిస్టర్‌గా రెవిన్యూ మినిస్టర్ రిప్లయ్ యిస్తారు. కామన్ యిస్యూస్, జనరల్ యిస్యూస్, పార్టీ యిస్యూస్‌కి సంబంధించి , ప్రభుత్వం గురించి చెప్పిన యిస్యూస్‌కి సంబంధించి ముఖ్యమంత్రి జవాబు యిస్తారు. మేము చాలా క్లియర్‌గా వున్నాము. ముగ్గురు మంత్రులు జవాబు చెప్పడానికి యిదీ కారణం . దీని వంకతో వైండప్ చేస్తాము, క్లోజ్ చేస్తామనడం సమంజసం కాదు. డిబేట్‌కి సంబంధించి వైండింగ్ అప్ వుండదు.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మొత్తం ప్రపంచం చూసింది, సురేష్ రెడ్డి మాట్లాడిన రెండున్నర గంటల సమయంలో గంటన్నర కాలం యింటరప్షన్స్‌కు తీసుకున్నారు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ పేరుతో రామసుబ్బారెడ్డి ఎంత సమయం తీసుకున్నారో అందరం గమనించాము. రెండున్నర గంటలపాటు ఆయన్ను సక్రమంగా మాట్లాడనిచ్చారా? గంటన్నర సమయం యింటరప్షన్స్‌కు పోయింది. కావాలంటే లెక్కవేయండి.
మ.12.50

ఒక గంట ఆయన మాట్లాడారు. ఒక గంటేమో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ నుండి, గంట కన్నా ఎక్కువే, మాట్లాడారు. అయితే ఇంటరప్షన్స్‌కు సంబంధించి ఒకటిన్నర గంట వాళ్ల ఖాతాలోకి వేయవలసిందే . మా ఖాతాలోకి ఎట్లా వేస్తారండీ? ఇప్పుడు హోమ్ మినిస్టర్, రెవెన్యూ మినిస్టర్ ఆ తరువాత ముఖ్యమంత్రి రిప్లయ్ ఇస్తారంటున్నారు. ఇంత మంది మంత్రులు ఎందుకండీ? ముఖ్యమంత్రి చాల పవర్‌ఫుల్ కదా ! ఆయన ఒక్కరే చెప్పవచ్చు కదా ! క్యాబినెట్ అంటే కంబైన్డ్ రెస్పాన్సిబిలిటీ ఉంటుంది . But the Chief Minister is No. 1 among the Council of Ministers. ఉన్న పరిస్థితులను బట్టి, మాకు ఇంకొక ఇద్దరి మెంబర్స్‌కు మాట్లాడేందుకు అవకాశం ఉంటుందనే పద్ధతిలోనే వ్యవహరించాం . ఇప్పుడు మంత్రులు ఇచ్చే రిప్లయ్‌కు తీసుకొనే సమయాన్ని కూడ కలిపి వేసుకోవాలి. ముందు మైసూరారెడ్డిగారికి కనీసం అరగంట అయినా ఇవ్వండి, తరువాత మంత్రులను రిప్లయ్స్ ఇవ్వమనండి. ఇప్పుడేమంత టైమ్ అయిందండీ? నౌ ఇట్ ఈజ్ జెస్ట్ ట్వెల్వ్ ఫిఫ్టీ. ఒకటిన్నర కల్లా మైసూరారెడ్డిగారు పూర్తి చేస్తారు. తరువాత మంత్రులను మాట్లాడనీయండి, ఇబ్బంది ఏమి ఉంటుంది? ఇవ్వాళ ఎంతసేపైనా మాట్లాడుకొందాం . నాలుగు గంటలు ఎక్కువ కూర్చొంటే వచ్చిన ఇబ్బంది ఏమిటి?

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మీరు కనుక టైమ్ యొక్క లెక్కలు తీసినట్లయితే, ఎవరు ఎంతసేపు మాట్లాడారో చాల సుస్పష్టంగా తెలుస్తుంది. ఎట్లా మనం టైమ్ తీసుకొంటున్నాం తెలుస్తుంది. రాజశేఖర్‌రెడ్డిగారు ప్రతి ఒక్కరి దాంట్లో ఇంటర్‌ఫియర్ అయి, ఆయన ఎంత టైమ్ తీసుకొన్నారో తెలుస్తుంది. మనం టైమ్ కనుక కాలిక్యులేట్ చేస్తే, హాఫ్ ఆఫ్ ది టైమ్ కేవలం కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీయే తీసుకుంది. మా పార్టీ తరఫున ఒక్క దాడి వీరభద్రరావేగారే మాట్లాడారు. రూలింగ్ పార్టీ తరఫున ఇంకా నలుగురైదుగురు మాట్లాడవలసి ఉన్నప్పటికీ, టైమ్ కన్‌స్ట్రేయింట్స్ వల్ల ఒకరితోనే మాట్లాడించాం . అందుకే ఆ మెంబర్ ఎక్కువ టైమ్ తీసుకోకుండా కట్ చేయమని చెప్పి కూడ మీకు కబురు పంపించడం జరిగింది. టైమ్ కన్‌స్ట్రేయింట్స్ వల్ల మా మెంబర్స్ ఇక ఎవరూ మాట్లాడటానికి సిద్ధంగా ఉండవద్దని కూడ చెప్పాం . ఉదయమే మనం అనుకున్నాం పదుకొండున్నర కల్లా మెంబర్స్ మాట్లాడాలి, ఆ తరువాత ఒంటి గంటకల్లా రిప్లయ్ పూర్తి చేయాలనుకున్నాం. రూల్స్ ప్రకారం ఇందులో క్లోజింగ్, వైండింగ్ అప్‌కు ఛాన్స్ లేదు. The discretion is left to the Speaker. There would not be any closing. అంచేత హోమ్ మినిస్టర్ రిప్లయ్ ఇచ్చేందుకు అవకాశం ఇవ్వండి. దాని తరువాత మిగతా మంత్రులు కూడ రిప్లయ్ ఇస్తారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఛైర్మన్ : హోమ్ మినిస్టర్‌గారు రిప్లయ్ ఇవ్వండి.

SRI T. DEVENDER GOUD: Whenever I am called, I am raising. But I am not being given opportunity to speak.

(అంతరాయం )

స్పీకర్ సార్, ఈ కీలకమైన అంశంపైన గత మూడు రోజులుగా హౌజ్‌లో డిబేట్ జరుగుతున్నది.....

శ్రీ డి. ప్రసాదరావు(నర్సన్నపేట్) : నో ....నో.....ఒకసారి మైక్ ఇవ్వండి..

SRI T. DEVENDER GOUD: Sir, I would like to put a straight question. రాజశేఖర్‌రెడ్డిగారూ, ఉదయం కూడ మనం అనుకున్నాం . అదే విధంగా స్పీకర్‌గారి దృష్టికి తీసుకొని వచ్చాం . ఇది మూడవ రోజు. మొదటిరోజు బిఎసిలోనే మేము చాల స్పష్టంగా చెప్పాం. ఒక స్పెసిఫిక్ ఇష్యూ మీద ఇవ్వండి, అన్ని స్కామ్స్ పైన అంటే చాల గందరగోళంగా ఉంటుంది. పేపర్లో రకరకాలుగా వార్తలు వస్తున్నాయి. దానిపైన గవర్నమెంట్ యొక్క స్టాండ్ ఏమిటో క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. **కాని** let us discuss on the scams అని మీరు జనరలైజ్ చేసేశారు. కనీసం నోట్ కూడ ఇవ్వలేని పరిస్థితిని వాళ్లు కల్పించారు. కనీసం నోట్ అయినా ఉంటే, దానిని ఆధారంగా చేసుకొని కొంతైనా డిబేట్ జరిగి ఉండేది. నోట్ లేకపోవడంతో, ఎవరికి తోచిన విధంగా వారు మూడు రోజులుగా ఒకే అంశంపైన మాట్లాడుతున్నారు. మేము ఈ రోజు ఉదయం మిమ్మల్ని రిక్వెస్టు చేశాం. మధ్యాహ్నం రెండున్నరకు ఎనిమిది రాష్ట్రాలకు చెందిన మంత్రులతో కూడిన టాస్క్‌ఫోర్స్ ఒకటి వస్తున్నది, కేంద్రం నుండి మంత్రులు వచ్చారు, కాబట్టి పదుకొండన్నర కల్లా రిప్లయ్‌కు మాకు అవకాశం ఇవ్వమంటే, సరేనన్నారు. ఇప్పుడు ఒంటి గంట అవుతున్నది. ఒంటి గంట తరువాత కూడ రిప్లయ్ ఇవ్వడానికి అవకాశం లేకుండా చేస్తే ఎట్లా? యు మస్ట్ టెల్. ముఖ్యమంత్రిగారినే జవాబు చెప్పమని అంటే, వారు చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. But you must give an opportunity. కనీసం మీరు అర్థం చేసుకోండి. మీరు కావాలంటే, we will state. రిప్లయ్ తరువాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి, మేము తప్పనిసరిగా ఇస్తాం . మీరు ఏ క్వశ్చన్స్ అయినా వేయండి, We are here to clarify all the points. రేపు కృష్ణా వాటర్‌పైన డిస్‌కస్ పెట్టుకుందాం . దయచేసి మీరు ఆలోచన చేయండి . నేను నా జవాబును కూడ, I don't want to give a lengthy reply. రెండు గంటలపాటు నేనేమి జవాబు చెప్పదలచుకోలేదు. ఫ్యాక్ట్స్‌ను మీ ముందు పెడతాను. ఆ తరువాత రెవెన్యూ మినిస్టర్, ఆ తరువాత ముఖ్యమంత్రిగారు మాట్లాడుతారు. కావాలంటే మీరు క్లారిఫికేషన్స్ అడగండి. మేము చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం . దయచేసి దీని గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, మీరు కాని, మేము కాని ఇంత ముఖ్యమైన అంశంపైన, సమస్యపైన సగమే డిస్‌కస్ చేసి, పూర్తి చేయడం భావ్యమా? ఇంత ముఖ్యమైన అంశం మిద ఇంకా కొంత క్లారిటీ రావలసిన అవసరం ఉంది. రెండవది, ఈ రోజు తప్పనిసరిగా పూర్తి కావాలని ముఖ్యమంత్రిగారంటే మేము వారితో పూర్తిగా ఏకీభవించాం . ఇంకా తెల్లవారటానికి 17 గంటలపైనే టైమ్ ఉంది. అంతలోపల పూర్తి చేద్దాం . ఇంకా నాలుగైదు గంటలు కూర్చొందాం . ఇంకొక ఆరు గంటలు ఎక్కువే కూర్చొందాం . ఈ లోపల ముఖ్యమంత్రిగారికి పని ఉంటే, పోయి రమ్మనమండి, ఈలోపల మెంబర్లు మాట్లాడుతారు, నాలుగున్నరకల్లా పూర్తి చేయించండి, ఆ తరువాత ముఖ్యమంత్రిగారు వచ్చి రిప్లయ్ ఇస్తారు. ఇవన్నీ పూర్తి కావడానికి రాత్రి ఎనిమిదిన్నర, తొమ్మిది కంటె ఎక్కువ కాదు. దాని వల్ల పెద్ద ఇబ్బంది ఏమీ ఉండదు. మొత్తం అందరూ మాట్లాడానికి అవకాశం వస్తుంది. తెలుగుదేశం నుండి ఒక్కరు కాకపోతే, మరో ఇద్దరు ముగ్గురికి అవకాశం ఇవ్వండి. ఇంత ప్రాముఖ్యత గల అంశం మీద పూర్తిగా చర్చించడానికి కొంత సమయం ఈ రోజు వెచ్చిద్దాం. ఇంకొక రోజు కూడ అడగటం లేదు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు : అధ్యక్షా బిగినింగ్ నుండి కూడ మా అందరికీ ఒక సమస్య ఉంది.....

శ్రీ డి. నాగేందర్ : మాకూ అదే సమస్య ఉంది.....

శ్రీ పి. అశోక్ గజపతిరాజు : మాకు, మీకు అందరికి ఉంది. మనతోబాటు ప్రజలకు కూడ ఉంది. ఇప్పుడు ఏమిటంటే, ఇష్యూస్‌ను క్లబ్ చేస్తే క్లారిటీ రాదు అనే ఉద్దేశ్యంతో ఎంత చెప్పినా వారు వినకుండా, క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్‌ని, ఇతర స్కామ్‌లను కలిపి ఒక కిచిడీలాగా తయారుచేసి మన ముందు పెట్టేశారు అధ్యక్షా. మేము చెప్పాం, అయ్యా, నాయన ఇటువంటి విషయంలో నోట్ కూడ ఇచ్చే అవకాశం ఉండదు అంటే, లేదూ మేము చెప్పినట్లే చేయండి, లేకపోతే, you have to face the music అని అన్నారు. దాంతో వారి బాధ పడలేక అగ్రీ అయ్యాం . ఒ.కే. ఫస్ట్ డే ఓవర్. ఎప్పుడైనా అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద నోటీసు ఇవ్వడం మనం ఎప్పుడైనా విన్నామా? పార్లమెంట్ చరిత్రలో అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు ఇంకొక అడ్జర్న్‌మెంటా? .........

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు): ఇప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద చర్చ జరుగుతున్నదా? అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను డిస్అలౌ చేశారు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: We are in the third day of discussion. ఈ మూడు రోజులు ఏమి చర్చ జరిగింది అధ్యక్షా? అన్ని ప్రతిపక్షాల వాళ్లు మాట్లాడారు. Only one Member from the Ruling Party has spoken till now. అది కూడ తప్పేనా? ఇక ప్రభుత్వానికి ఏమి పని ఉండదా? They talk some frivilous things. Is it called Democracy? Is it the way? It is none other than the Leader of the Opposition who talks like this. We can't tolerate. There should be some limits. Please understand. This is what I want to make an appeal through you.

మ.1.00

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, మీ ముందే హౌసుని రెవెన్యూ మినిస్టరు గారు ఏ విధంగా మిస్‌లీడ్ చేస్తున్నారో చూడండి. అసలు మనం ఇప్పుడు అడ్జర్నుమెంటు మోషనును డిస్కస్ చేస్తున్నామా? Are we discussing the Adjournment Motion? మీరు అడ్జర్నుమెంటు మోషనుగా ఈ సమస్యను ఎడ్మిట్ చేశారా? అడ్మిట్ చేసి ఉంటే ఈ రోజు క్వశ్చనవరు ఎందుకు ఉంటుంది? అడ్జర్నుమెంటు మోషను అంటే, it has to be admitted. అటువంటిది కానపుడు, అడ్జర్నుమెంటు మోషను అడ్మిట్ కానపుడు నిన్న, ఈవేళ, అడ్జర్నుమెంటు మోషనును మేమిస్తే ఏదో అపరాధం చేసినట్లు మాట్లాడుతున్నారు. మీ ఇష్టం వచ్చినట్లు రూల్సు మిస్‌లీడ్ చేసి, సమస్యను డైల్యూట్ చేసి, రకరకాలుగా మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారికి రెండున్నర గంటల నుంచి నాలుగున్నర వరకూ సమావేశం ఉందంటున్నారు. ఇతర రాష్ట్రాల వారు వచ్చారని అంటున్నారు. మాకేం అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రి గారిని సాయంత్రం నాలుగున్నర గంటల తర్వాత రమ్మనండి. అప్పటి వరకూ మా సభ్యులు మాట్లాడతారు. మీరిద్దరు మాట్లాడండి. తర్వాత పూర్తి చేద్దాం. మీ సభ్యులతో కూడా మాట్లాడించుకోండి. ఇదెక్కడి న్యాయం?

అధ్యక్షా, ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. సభలో ఇంతమంది ఉండగా రెవెన్యూ మినిస్టరు గారు ఇంత అన్యాయంగా మిస్‌లీడ్ చేయడం ఏమీ బాగా లేదు. ఇది అడ్జర్నుమెంటు మోషనుగా తీసుకోలేదు. This has been taken as a regular discussion. అడ్జర్నుమెంటు మోషను అయితే మొన్న, నిన్న, ఈవేళ క్వశ్చనవరు ఉండే సమస్యే లేదు. కాబట్టి, టెక్నికాలిటీస్ లోకి పోకుండా దయచేసి ఒప్పుకోండి. నాలుగున్నర గంటల తర్వాత ముఖ్యమంత్రి గారిని వచ్చి, సమాధానం చెప్పమనండి. రాత్రి 8 – 9 గంటలకు ముగించుకుందాం. ఈ ఒక్క రోజూ కూర్చుంటే అడ్మినిస్ట్రేషను పేరలైజ్ అయిపోతుందా? ఆకాశం విరిగి మీద

పడుతుందా? ఈ ఒక్క రోజూ ఒక్క పూట కూర్చోండి. మొత్తం పూర్తి చేద్దాం. సాయంత్రం నాలుగున్నర గంటల తర్వాత ముఖ్యమంత్రి గారు మాట్లాడితే ఎంతసేపైనా వింటాం. క్లారిఫికేషన్స్ అడుగుతాం. వారిని జవాబు చెప్పమనండి. దయచేసి ఒప్పుకోండి. ఇది 'హాఫ్‌హార్టెడ్ డిస్కషన్' గా చరిత్రలోకి ఎక్కకూడదు.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, how sincere Rajasekhar Reddy garu అనేది ఆయన క్లారిఫికేషనులో అర్థమైంది. 'ఈ క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ ' చాలా అత్యవసరమైనదని, డిస్కషన్ ముందు పెట్టాం. But it is not in the form of Adjournment Motion, but it is in the form of short discussion అని అందరూ అంగీకరిస్తున్నారు. దీని పైన అత్యవసరమైన కృష్ణా వాటర్స్ రైతులకు సంబంధించిన సమస్య అని, మళ్లీ అడ్జర్నుమెంటు మోషను ఇచ్చారంటే, వారి ఉద్దేశం ఏమిటి? అడ్జర్నుమెంటు మోషను అంటే బిజినెస్ పక్కన పెట్టి, చర్చించమని. నిన్న కూడా ఇచ్చారు. మరి రాజశేఖర రెడ్డి గారి దృష్టిలో ఏది ముఖ్యం? అడ్జర్నుమెంటు మోషను టెక్నికాలిటీ గురించి పది నిముషాల సేపు మాట్లాడారు. మీరు క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అతి కీలకమైనదని చెప్పి, మళ్లీ అడ్జర్నుమెంటు మోషను తెచ్చి, దానిని పక్కన పెట్టి రైతులకు కృష్ణా వాటర్సు గురించి చర్చించమన్నారు. ఇది సమంజసంగా ఉందా? ఇది కేవలం ప్రజల ముందు నాటకం. ఆ మూడు ప్రాంతాలలో కృష్ణా వాటర్సు మీద మీ పార్టీ 3 స్టాండ్సు, మీ బండారం బయటపడుతుందని, అందువల్ల అది చర్చించకూడదని ఈ విధంగా చేస్తున్నారు. ఇప్పటికైనా సమాధానం కానివ్వండి. రేపు కృష్ణా వాటర్సు తీసుకుందాం.

( కాంగ్రెసు పక్షం నుంచి అభ్యంతరాలు.)

ఇది మాత్రం చేతనవును మీకు. అది కీలకమైన విషయం. త్రాగునీరు, వ్యవసాయానికి సేద్యపు నీరు అవసరం కాబట్టి రైతుకు అవసరం కాబట్టి రేపు చర్చిద్దాం. దయచేసి, ఇది పూర్తి చేయడానికి అవకాశం ఇవ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ఈవేళ పూర్తి చేద్దామనే మేమూ అంటున్నాము. విద్యాధరరావు గారికి వినబడక పోతే ఏం చేయాలి? ఈవేళ డిస్కషన్ పూర్తి చేద్దాము. అడ్జర్నుమెంటు మోషనుగా ఇది డిస్కస్ చేస్తున్నామా? చెప్పండి. ఇది అడ్జర్నుమెంటు మోషను కాదు. కానపుడు, ఈవేళ క్వశ్చనవరు ఉన్నపుడు ఉదయం 8.30 గంటలకు ముందు అడ్జర్నుమెంటు మోషను ఇవ్వడానికి అభ్యంతరం ఏదైనా ఉందా? మా హక్కును వినియోగించుకుంటే ఇంతింత మాటలు, ఇన్ని అపార్థాలు, ఇష్టం వచ్చినట్లు మట్లాడటం భావ్యం కాదు. మాకు సంబంధించి ఏ విధమైన ఇబ్బందీ లేదు. తప్పనిసరిగా పూర్తి చేద్దాము. వెంటనే పూర్తి చేయాలంటున్నారు మీరు. గంటా రెండు గంటలు ఆలస్యంగా పూర్తి చేద్దాం, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. ముఖ్యమంత్రి గారు ఇప్పుడు వచ్చారు. బేసిక్‌గా we don't want to come in the way of the Chief Minister if he has got some Inter-State Conference. మాకే విధమైన అభ్యంతరం లేదు. వారిని రెండు నుంచి నాలుగున్నర వరకూ పోయి రమ్మనండి. ఇప్పుడు మాట్లాడినా ఎలాగూ రెండున్నర గంటలు అవుతుంది. క్లారిఫికేషన్సు కావాలి కదా? ముగ్గురు మాట్లాడాలి. క్లారిఫికేషన్సు కావాలి. కాబట్టి రెండున్నర గంటలకు ఏదో విధంగా ఎట్రప్టుగా అడ్జర్ను చేసుకుని, మాకు ప్రొటెస్టు చేయడానికి కూడా లేకుండా చేయాలని చూస్తున్నారు. It is their game plan. ప్రజాస్వామ్యంలో మాకున్న హక్కును వాడుకునేలా చూడండి. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మేము చెప్పేది కూడా వినాలి. దానికి జవాబు చెప్పాలి. అవకాశం ఉన్నపుడు ఆ విధంగా ప్రొటెస్టు చేయడానికి అవకాశం ఇవ్వాలి. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి. సభ రెండున్నర గంటలకు కాకపోతే ఆకాశం విరిగి కింద పడుతుందా? ముఖ్యమంత్రి గారిని మేగ్నానిమస్‌గా నాలుగున్నర గంటల తర్వాత జవాబు చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఉదయం హౌస్ ప్రారంభమైనపుడే చెప్పడం జరిగింది, ఈ రోజు నేషనల్ లెవెల్ టాస్క్‌ఫోర్సు మీటింగు డ్రిప్ ఇరిగేషన్ మీద పెట్టాము. ఐదారుగురు మంత్రులు, అధికారులు వచ్చారు. ఉదయం 8.30

గంటలప్పుడు కూడా చెప్పాం. సబ్జెక్టు కంప్లీట్ చేయాలనుకుని మళ్లీ ఒక గంట పోస్ట్‌పోన్ చేసుకోమని వారికి చెప్పాం. మూడున్నర లేక నాలుగు గంటలకు పోవచ్చునని, అందరూ మాట్లాడి అభిప్రాయాలు చెప్పాలని, అందుకు 4 గంటలు పడుతుందనే ఉద్దేశంతో ఇక్కడ కన్వీనియెంట్‌గా ఉండాలని 11.30 గంటలకు కంప్లీట్ చేస్తే, రిప్లయి ఇస్తామని అన్నాం. ఇది నాల్గవ రోజు.

ప్రజాస్వామ్యంలో మనం ఆలోచించుకోవాలి. ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం, మాట్లాడటం ఎంత ముఖ్యమో ముఖ్యమంత్రి గాని, మంత్రులు గాని సమాధానం చెప్పడం కూడా అంత ముఖ్యం. ' రాత్రి 12 గంటల వరకూ మాట్లాడదాం, రిప్లయి ఇవ్వండి ' అనడం కరెక్టు కాదు. మీరు ప్రశ్నలు అడిగితే మేము ఆన్సర్ చేస్తాము. రాత్రి వరకూ కూర్చుందామంటే, రేపు ఉదయం రిప్లయి ఇస్తాము. ఇప్పటికే వారితో మీటింగు మూడున్నర వరకూ పోస్టుపోన్ చేశాం. రెండు సార్లు పోస్టుపోన్ చేస్తే అది కరెక్టు కాదు. ఇప్పుడు చెప్పడం కాదు, ఉదయం నుంచి చెబుతున్నాం. ఈ రోజు డిస్కస్ చేద్దాం. సాయంత్రం 5-6 గంటల వరకూ డిస్కస్ చేయండి. రేపు ఉదయం కూర్చుందామంటే నాకు అభ్యంతరం లేదు.
మ. 1 . 10

నా రిప్లయి మాత్రం ఏ టైంలో ఉండాలో మీరు డిసైడ్ చేయండి . అందరినీ మాట్లాడమనండి . మంత్రులు ఇద్దరు, నేను రేపు ఉదయం రిప్లయి ఇస్తాము . ఆ తరువాత క్వశ్చన్స్, ఆ పై తరువాత బిజినెస్‌కు పోదాము .

SRI Y.RAMAKRISHNUDU: If the Hon'ble Speaker decides that we should start reply, we are ready.

ఛైర్మన్ ః ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయం, ఒకవేళ వాళ్లకు ఏమన్నా ఛాన్స్ ఇవ్వడానికి .....

SRI Y.RAMAKRISHNUDU: They have to mention it. From our side, the Hon'ble Chief Minister has mentioned. They have to respond.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు అరగంట ముందు ఈ హౌస్‌లో ఉండి, ఈ మాట చెప్పి ఉంటే, మైసూరా రెడ్డిగారు మాట్లాడడం పూర్తి అయ్యేది కదా . టెక్నికాలిటీ వంటి వాటితో హౌస్ సమయం పూర్తిగా వృధా చేస్తున్నారని అర్థం అవుతోంది . నాకు అభ్యంతరం లేదు . ఒక పనిచేద్దాము . ముఖ్యమంత్రిగారూ, మైసూరా రెడ్డిగారిని మాట్లాడమనండి, ముఖ్యమంత్రిగారు మూడున్నరకు పోవలసి వస్తే ఆయనను ముందు మాట్లాడమనండి . తరువాత మంత్రులు మాట్లాడుతారు, తరువాత క్లారిఫికేషన్ ఇస్తారు . మేము కాదని అనడం లేదు . ఇది కంబైన్డ్ రెస్పాన్సిబిలిటీ . ఆ తరువాత రెండున్నర నుండి మూడున్నర వరకు మీరు మాట్లాడండి . మాకు అభ్యంతరం లేదు .

శ్రీ వై రామకృష్ణుడు ః అధ్యక్షా, రూలింగ్ పార్టీ పరంగా ట్రెజరీ బెంచెస్ తరఫున , మా తరఫున ముఖ్యమంత్రిగారు చెప్పారు . వాళ్ల తరఫున వాళ్లు చెప్పాలి గానీ మా తరఫున కూడా చెబితే ఎట్లా ? మేము ఏమి ఆన్సర్ చేస్తామో ఆయనకు ముందే తెలిసినట్లు చివరలో ప్రొటెస్ట్ చేయాలని ప్రీ డిటర్‌మైన్‌డ్ మైండ్‌తో వస్తే ప్రజాస్వామ్యం ఎట్లా గండీ ? గవర్నమెంట్ ఆన్సర్ చెప్పిన తరువాత అప్పుడు ఏమ చేయాలనేది నిర్ణయించుకోవాలి . గవర్నమెంట్ క్యాటగరికల్‌గా సమాధానం చెప్పడానికి వస్తే, అంతకుముందే ప్రొటెస్ట్ చేయాలని నిర్ణయించుకోవడం It seems they have come with predetermined mind. Is it a fun of Democracy? This is not correct. It is left to you. వారు చెప్పినట్లుగా మిగతా వారు మాట్లాడాలి అంటే ఎలా ? ఒక సొల్యూషన్‌కు వచ్చాము . వారు డిస్కస్ చేయాలంటే 4, 5 గంటల వరకు చేయమనండి, గవర్నమెంట్ రిప్లయి తరువాత ఇస్తారు . లేదంటే నేరుగా రిప్లయి ఇవ్వండి అంటే తరువాత మీకు కావలసిన క్లారిఫికేషన్లు అడగడానికి అవకాశం ఉంటుంది . ఆ తరువాత మీరు ఏ విధంగా ప్రొటెస్ట్ చేస్తారో మీకే వదిలివేస్తున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మాకు లేని ఆలోచనలు, మా తలలో కూడా లేని ఆలోచనలు, మేము మాట్లాడని మాటలు మా నోట్లో పెట్టాలని, మీరు రెండున్నర గంటలకు అని మాటి మాటికి అంటున్నారు అంటే మాకు అర్థం అవుతున్నది, మధ్యాహ్నం రెండున్నర గంటలకు అబ్‌రప్ట్‌గా హౌస్‌ను ఎడ్జర్న్ చేసే కార్యక్రమం ఇంతకుముందు ఇటువంటి పరిస్థితి మేము చూశాము . అబ్‌రప్ట్‌గా ఎడ్జర్న్ చేసి కనీసం ప్రొటెస్ట్ చెప్పడానికి అవకాశం లేని పరిస్థితి మీరు చేశారు కాబట్టి కనీసం అటువంటి పరిస్థితి మాకు రావద్దనే కోరిక తప్ప మరొకటి కాదు .

CHAIRMAN: Your protest is continuous. It is never absent. You are always protesting the way you want to protest.

శ్రీ వై రామకృష్ణుడు : అధ్యక్షా, గవర్నమెంట్ రిప్లయి అయిన తరువాత రాజశేఖర రెడ్డిగారు ప్రొటెస్ట్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు . ఏ విధంగా చేసుకుంటారో చేసుకోమనండి . మనం ఒక సిస్టం ఫాలో కావాలి . మాకు టైం కావాలి ప్రొటెస్ట్ చేస్తాము అంటే, హోం మినిస్టరుగారు రిప్లయి ఇచ్చిన తరువాత , క్లారిఫికేషన్ అడిగిన తరువాత వారు సాటిస్‌ఫై అవుతారో లేదో వారు నిర్ణయించుకోవాలి . కాలేదు అంటే People will decide as to what is correct.

డా. కె హరిబాబు : అధ్యక్షా, నేను ఈ సభలో ప్రవేశించిన నాటినుండి చూస్తున్నాను . ప్రపంచంలో నేను ఏ సభలో కూడా చూడలేదు . భోజనవిరామానికి సమయం లేకుండా ఎక్కడయినా, ఏ సమావేశమయినా జరిగిందా ? ఏ ఇంటర్నేషనల్ సెమినార్‌లో కూడా లంచ్ బ్రేక్ అనేది తప్పకుండా ఉంటుంది . లంచ్ బ్రేక్ లేకపోవడం చాలా హాస్యాస్పదం . సభను నడుపుతూ, మీరు బయటకు వెళ్లి భోజనం చేసి రండి, హౌస్‌లో మీరు లేకపోయినా ఫరవాలేదు అని పరోక్షంగా చెబుతున్నారు . చర్చను పొడిగించదలచుకుంటే మధ్యాహ్నం 1 . 30 కి లంచ్ బ్రేక్ ఇవ్వండి . సాయంత్రం వరకు చర్చిద్దాము, కావాలంటే అర్థరాత్రి వరకు చర్చిద్దాము .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ చర్చ రేపటివరకు పోవడానికి వీలులేదు . ఈ రోజే ముగించాల్సిన అవసరం ఉంది . దీనికి చాలా ప్రాముఖ్యత ఉంది కాబట్టి 1 . 30 కి సభను ముగించి, సాయంత్రం 4 . 30 కి ప్రారంభించండి . రాత్రి 10 వరకూ, లేకపోతే అర్థరాత్రి వరకు కూర్చుని ఈ సబ్జక్టు పూర్తి చేద్దాము . ఈ రోజే ముగించడానికి, ఏ రకంగా వీలుంటే ఆ రకంగా చేయాలి . దీనికి అందరం కోపరేట్ చేద్దాము .

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, బిఏసిలో అనుకున్న ప్రకారం కృష్ణావాటర్ తప్పకుండా రేపయినా చర్చకు రావాలి . హరిబాబు గారు చేసిన సూచన బాగుంది . దీనిపై సభ్యులను పనిష్ చేయడం కరక్టు కాదు . 1 . 30 కి ముగించండి . తరువాత సాయంత్రం 4 . 30 లకు ప్రారంభించండి . అర్థరాత్రయినా కంప్లీట్ చేద్దాము .

శ్రీ ఎన్ చంద్రాబాబు నాయుడు : అధ్యక్షా, ఇందులో రెండు మూడు విషయాలు ఉన్నాయి . సమస్య పరంగా కానీ , దీనిపై గవర్నమెంట్ ఏమి చేశామనేది ప్రజలకు తెలియాలి . మనం మాట్లాడుకునే 300 మందికే కాదు . ఆంధ్రరాష్ట్ర ప్రజానీకానికి తెలియాలి . ఎవరు ఏ విధంగా మాట్లాడుతున్నారు, ఏ విధంగా మాట్లాడడంలేదు అనేది సభాసంప్రదాయాల ప్రకారం చెబుతున్నాను . గత మూడు రోజుల నుండి చర్చ చేసిన తరువాత గవర్నమెంట్‌ను రాత్రి 12 గంటలకు స్టేట్‌మెంట్ ఇవ్వండి, అని చెప్పడం కరక్టు కాదు . కావాలంటే మధ్యాహ్నం 3 . 30 వరకు కంటిన్యూ చేసి, రేపు ఉదయం రిప్లయి ఇస్తాము . దానితో క్లోజ్ చేసుకుని ముందుకు పోదాము . ఈ హౌస్‌లో చూస్తే మేము చెప్పిందే జరగాలి అనేది కాదు . డెమొక్రసీ లో అందరం కలిసి నిర్ణయించాలి గానీ నేను చెప్పిందే జరగాలి ఇట్లాగే మీరు చేయాలనేది మంచిది కాదు .

డా. వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇంత మొండిగా మాట్లాడడం చూస్తే, ఎన్నిసార్లు ఈ హౌస్‌లో రాత్రి 9, 10 గంటలకు గవర్నమెంట్ రిప్లయి ఇచ్చిన సందర్భాలు ....ఎందుకు అరుస్తారు ......ఏమిటి ఇది .ఇదెక్కడి న్యాయమండీ ?

మిస్టర్ ఛైర్మన్ : ఈ రోజు 1 . 30 కి ముగించుదాము . మైసూరా రెడ్డిగారు ఎంత సమయం తీసుకుంటారో తెలియదు . At 1.30 p.m., we shall adjourn. We will come back at 4.00 p.m. and we will allot as much time as you need and as you demand. రేపు మినిస్టర్లు, చీఫ్ మినిస్టరుగారు రిప్లయి ఇస్తారు .

డా. కె హరిబాబు : అధ్యక్షా, సాయంత్రం సమావేశంలో సభ్యులు ఎవరెవరు మాట్లాడదలచుకున్నారో వారికి అవకాశం ఇవ్వండి . గవర్నమెంట్ రిప్లయి రేపు ఇస్తే అభ్యంతరం లేదు .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, I got a small suggestion. All said and done, we have struck a via media. Some sort of consensus is arrived. మాకు అభ్యంతరం లేదు . 1 . 30 కి ఎడ్జర్న్ చేసి 4.00 గంటలకు ప్రారంభించి, అప్పటి నుండి మైసూరా రెడ్డి ఇంకా ఇద్దరు ముగ్గురు మాట్లాడిన తరువాత ముఖ్య మంత్రిగారికి రిప్లయి ఇవ్వడానికి ఈ రోజు ఇబ్బంది ఉంటుంది కాబట్టి మిగిలిన ఇద్దరు మంత్రుల రిప్లయి ఈ రోజు చెప్పమనండి .

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, రేపు ఉదయం 8 . 30 లకు క్వశ్చనవర్ తీసివేద్దాము . అది లేకుండా ముఖ్య మంత్రిగారిని జవాబు చెప్పమని చెప్పండి . 9 . 30 వరకు పూర్తిచేసుకుని రెగ్యులర్‌గా క్వశ్చనవర్‌కు వెళ్లవచ్చు . ఇది బాగా ఉంటుంది, ముఖ్యమంత్రిగారికి ఏ విధమైన ఇబ్బంది లేకుండా ...... పూర్తి చేయకుండా ఎట్లా ....ఇదేమి పద్ధతి ? We will not come in the way of the Chief Minister.

మ.1.20

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఇదేమి పద్ధతండీ, మంత్రిగారికి కొంచం కూడా పద్ధతులు తెలియకుండా పోతున్నాయి. నిలబడి నిలబడి ఎంత అరిచినా మీరు మైకు ఇవ్వరు. మైకు ఇచ్చినా వారు చెప్పేది వినరు. అధ్యక్షా, we will not come in the way of the Chief Minister attending to Inter State Meeting. మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. ఆయనను ఎప్పుడు కావాలంటే అప్పుడు వెళ్లి రమ్మని చెప్పండి. ఇప్పుడే వెళ్లమని చెప్పండి. మేము కోరేదేమిటంటే, రేపు ఉదయం 9.30 కి కాని, లేక కనీసం 10.00 గంటలకైనా కాని కృష్ణా వాటర్స్ డిస్ట్రిబ్యూషన్ మీద డిస్కస్ చేయడానికి అవకాశం వుండేలా నిర్ణయం తీసుకోమని కోరుతున్నాను.

Mr. CHAIRMAN: Question hour cannot be dispensed with. Tomorrow we will have question hour. Today, at 1.30 p.m. we shall adjourn. Meanwhile, Dr.Mysura Reddy will take the mike and afternoon at 4.00 p.m., we will come back and complete the discussion. If time permits, Ministers will reply. Tomorrow, the Chief Minister will reply.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చెప్పినట్టల్లా ఆడడానికి మేము ఇక్కడ లేము. We have got a specific ideology. We want to reply to the people through this House. The reply should be in an

absolute manner. అందుచేత మేము ఏమంటున్నామంటే, reply by the Government. Not by one Minister, two Ministers or three Ministers. Reply by the Government and the reply would be given only tomorrow. If that is agreed to, we have no objection.

( అంతరాయం )

రేపు గవర్నమెంట్ రిప్లయ్ అయిన తరువాత కృష్ణా వాటర్స్ గురించి డిస్కస్ చేయడానికి మాకు అభ్యంతరం లేదు.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి : సర్, తెలివి అనేది ఒక్కరి సొత్తే కాదు, అందరి సొత్తూ కూడా. కేవలం ప్రచార సాధనాల కోసం పగలే కావాలని కోరుకోవడం అనేది కరెక్ట్ కాదు. మనమందరం ప్రజాప్రతినిధులం, ఇక్కడ శాసన సభలో చర్చించడానికే వున్నామా లేక పత్రికల గురించి వున్నామా అనేది అర్థం కావడం లేదు, వారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి.సీతారామ్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరా రెడ్డి గారు ఒక మాట అన్నారు, ప్రచారం కోసం చేస్తున్నారు అని. దయచేసి ఆ వర్డ్ సరియైంది కాదు.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

Please allow me to speak. Allow me to speak. ఈసమస్య తీవ్రాతి తీవ్రమైన సమస్య. ప్రజలు ఆందోళనకు గురవుతున్న సమస్య. ప్రజలకు వున్న అనేక అనుమానాలతో కూడుకున్న సమస్య. కాబట్టి ఈ సమస్యను సుదీర్ఘంగా చర్చించాలన్నది గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచన, సభ యొక్క ఆలోచన కూడా. కాబట్టి ప్రజలకు స్పష్టమైన సంకేతాలూ, స్పష్టమైన సమాధానం, సమాచారం చేరాలన్నదే ప్రభుత్వం యొక్క అభిప్రాయం. అంతే కాని ఇక్కడ ఏదో దాచుకొని, దాపరికంతో, దాగుడు మూతలతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం ఏ కోశానా అనుకోవడం లేదు. దయచేసి ఇది ప్రచారం కాదు, స్పష్టమైన సమాధానం, సమాచారం ప్రజలకు ఇవ్వాలన్నదే ప్రభుత్వం యొక్క అభిప్రాయమని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి): సర్, నాది ఒకటే విజ్ఞప్తి. ఈ సెషన్‌ను 30వ తారీఖుతో ముగించాలని బి.ఎ.సి.లో తమరు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో మనం వున్నాము. అన్ని సమస్యల మీద మనం చర్చించవలసిన అవసరం వుంది, మేము కూడా బాగా ప్రిపేర్ అయి వున్నాము, మాట్లాడాలి. మీరు కూడా చాలా ఎలాబొరేటెడ్‌గా సబ్జక్ట్ తీసుకున్నారు. అసలు విషయం స్టాంపుల గురించి కావచ్చు, కృష్ణ యాదవ్ పాత్ర కావచ్చు, లేక నేరపూరిత రాజకీయాల గురించి కావచ్చు. విడివిడిగా ఎలాబొరేటెడ్‌గా డిస్కస్ చేస్తే బాగానే వుంటుంది కాని టైమ్ ప్రాబ్లమ్. ఈ 30వ తేదీ లోపల అన్నీ డిస్కస్ చేయగలమా ? ప్రతిపక్షాలు అన్నీ మాట్లాడాయి. మా పార్టీ తరపున ఒకరే మాట్లాడారు. సంఖ్యాపరంగా ఇంకా ఒకరిద్దరు మా వైపునుంచి మాట్లాడవలసిన అవసరం వుంది.

మీరు సాయంత్రం మాట్లాడమని అంటున్నారు. ప్రతిపక్ష నాయకులు ఎంత వివరంగా వెళ్లారో, మేమూ అంతే వివరంగా వెళ్లవలసిన అవసరం వుంది. ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లకుండా ప్రభుత్వం మీద, మా పార్టీ మీదా చేస్తున్న ఆరోపణలకు సరియైన సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ఎందుకంటే ప్రజలు మా పార్టీ గురించి తప్పుగా ఆలోచించుకునే పరిస్థితి వస్తోంది. ఎందుకంటే, ఆరోపణలు చేసే వారు ఆరోపణలు చేయడం మా వంతు, నిరూపించుకోవడం మీ వంతు అంటున్నారు. అటువంటప్పుడు మేము కూడా వివరంగా మాట్లాడాలి. ఇక్కడ చాలా అనుభవజ్ఞులైన వారున్నారు. ప్రభుత్వం తరపున కూడా చెప్పాలి కదా. సరియైన టైమ్‌లో చెబితేనే ప్రజలకు అది వెళుతుంది. దానికే ఉలికిపాటు ఎందుకు ? ఈ పూట కంప్లీట్ చేస్తే

చేసెయ్యండి. లేకపోతే సాయంత్రం డిస్కషన్ పెట్టి రేపు అప్రాప్రియేట్ టైమ్‌లో ఆన్సర్ వచ్చేలా చెయ్యండి. ఎజెండా ప్రకారం అది జరుగుతుందా లేదా అనేది ఆలోచించండి. ప్రజా సమస్యలను చర్చిస్తారా లేదా అనేది ఆలోచించండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చేదేమంటే, రాత్రి దాకా చర్చ చేస్తే, అది ప్రజల్లోకి వెళ్లదు అంటే ఈ సభను విశ్వాసం లోకి తీసుకోనట్లే కదా. సభలో అన్ని విషయాలనూ మాట్లాడుతున్నాము, సభ ద్వారా అన్నిటినీ ప్రజలకు తెలియజేస్తున్నాము. We are the public representatives. అది సరిపోదా ? ఇంక వేరే ఏముంటుంది ? మీరు ఒక రోజు మాట్లాడారు, మేము ఒక రోజు మాట్లాడతాము అంటే ఎట్లా ?

క్రిమినలైజేషన్, నకిలీ స్టాంపులు సబ్జక్ట్‌లను వేరు చేస్తే, ఈ 7 రోజులూ దాని మీదే మాట్లాడతారనే ఈ రెండింటినీ కలపడం జరిగింది. మాకు అడ్వర్‌టైజ్‌మెంట్ కావాలనే పద్ధతిలో ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. దానిని విత్‌డ్రా చేసుకోమని చెప్పడం ఏమిటి? సభను విశ్వాశంలోకి తీసుకుని, అనంతపురం జిల్లాలో కృష్ణా వాటర్స్ గురించి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు కాబట్టి ఆ సమస్యను రేపు టేకప్ చేయండి. ఆ విధంగా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదు. ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. అసెంబ్లీని రెండు రోజులు ముందే స్టార్ట్ చేయమంటే ముఖ్యమంత్రి గారు రేస్ కార్ల ప్రాజక్ట్‌కు వెళ్లిపోయారు, రెండు రోజులు పొడిగించమంటే, గాంధీ జయంతి వచ్చింది. సభను విశ్వాసం లోకి తీసుకోకుండా సభను నిర్వహిసున్నారు. ఇది చాలా అన్యాయమండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు ప్రజా సమస్యల గురించి చర్చించడానికే మనం ఇక్కడకు వచ్చాము. 3 రోజుల పాటు సబ్జక్ట్ ఏ విధంగా కంటిన్యూ అయిందో, ఇప్పుడు ఏ విధంగా టైమ్ వేస్ట్ అవుతోందో మీరే చూస్తున్నారు. మెంబర్స్‌ను ఈ రోజు డిస్కస్ చేయమని చెప్పండి, రేపు అవసరమైతే క్వశ్చన్ అవర్ కూడా క్యాన్సిల్ చేసి వస్తూనే రిప్లయ్ ఇద్దాము. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని, కృష్ణా వాటర్స్ గురించి డిస్కస్ చేద్దాము. ఆ విధంగా చేయడానికి సిద్ధంగా వున్నామని మేము ఫస్ట్ నుంచీ చాలా స్పష్టంగా చెబుతున్నాము.

ప్రజా సమస్యల గురించి చర్చించేందుకై మీరందరూ కలసి మాకు సహకరించవలసింది పోయి, "మేము గంటల తరబడి టైమ్ వేస్ట్ చేస్తాము, మీరు మాత్రం రిప్లయ్ చెప్పడం కరెక్ట్ కాదని "అనడం కరెక్ట్ కాదు.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి : ఏమి మాట్లాడమంటారు సార్, టైమ్ ఇప్పుడే 1.30 అవుతోంది.

Mr.CHAIRMAN: You start. 5 నిమిషాలు మాట్లాడండి, సాయంత్రం 4.30 కి మళ్లీ మొదలు పెడదాం.

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, సభా నాయకుడు ఒక ప్రతిపాదన చేసారు. దాని గురించి ఏదో ఒకటి తేల్చాలి కదా. వారి ప్రతిపాదనను మేము ఒప్పుకుంటున్నాము. రేపు క్వశ్చన్ అవర్ అక్కర లేదు. రేపు వారి రిప్లయ్ వస్తుంది, కృష్ణా వాటర్స్ మీద డిస్కషన్ కూడా వస్తుంది. As the Leader of the House proposed, it is all agreeable to us.

మిస్టర్ చైర్మన్ : ముఖ్యమంత్రిగారి సజెషన్‌ను యాక్సెప్ట్ చేస్తున్నాము.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ట్రెజరీ బెంచెస్ తరపున లీడర్ ఆఫ్ ది హౌజ్ చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. రేపు కృష్ణా వాటర్స్ కూడా ముఖ్యం కాబట్టి అవసరమైతే క్వశ్చన్ అవర్ లేకుండా రిప్లయ్ ఇస్తాము, తరువాత కృష్ణా వాటర్స్ గురించి డిస్కస్ చేయవచ్చు. నలుగురి లీడర్స్ ఒపీనియన్‌నూ తీసుకుని మీరు డిసైడ్ చేయవచ్చు.

మిస్టర్ చైర్మన్ : ముఖ్యమంత్రిగారి సజెషన్‌ని వారు యాక్సెప్ట్ చేస్తున్నారు.

మ.1.30

డా. కె. హరిబాబు: క్వశ్చన్ అవర్ ద్వారా దాదాపు 10,12 ప్రజా సమస్యలు సభ్యులు చర్చించే అవకాశం వస్తుంది. అటువంటి అవకాశాన్ని రద్దుపరచే సాంప్రదాయం ఈ సభలో ప్రవేశపెట్టవద్దనేది నా కోరిక.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇది నిజమయిన ప్రజాస్వామ్యం. ఇప్పుడే చూస్తున్నారు. ప్రతిపక్షాలు ఒక కన్‌సెన్సెస్‌కి రాలేకపోతున్నారు. డిసీషన్ తీసుకోవడంతప్ప ప్రజాస్వామ్యంలో ఒక అభిప్రాయం ఉండదు. కానీ కన్‌సెన్సెస్‌కి పోవాలి. మెజారిటీ ఒపీనియన్ తీసుకొని మీరు డిసైడ్ చేయండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ముఖ్యమంత్రిగారు ఒక విషయం మర్చిపోయినట్లుంది. కన్‌సెన్సెస్‌కి రానిది మేమేం కాదు. వారి మిత్రపక్షమే. వారిని వారిని మాట్లాడుకోమనండి. మాకు ఏ విధమయిన అభ్యంతరం లేదు. డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ కృష్ణావాటర్ చాలా ముఖ్యమయిన ఇష్యూ. దాని గురించి మాట్లాడడం కోసమే. క్వశ్చన్ అవర్‌లో మాట్లాడుకోవడానికి మాకు ఏ విధమయిన అభ్యంతరం లేదు.

డా. కె. హరిబాబు: రేపు క్వశ్చన్ అవర్ కూడా క్యాన్సిల్ చేసి మాట్లాడాలనే ప్రపోజల్ వచ్చింది. ఇది రాబోయే రోజులలో మంచి సాంప్రదాయంగా ఉండదు. రేపు ఉదయం ప్రతిపక్షాలో, ఇంకొకరో క్వశ్చన్ అవర్ క్యాన్సిల్ చేయండి, మాకు ఇష్టం వచ్చినట్లు చర్చించమంటే ఇదే ప్రిసిడెంట్ అవుతుంది. కాబట్టి దయచేసి దానిని అర్థం చేసుకోమని అంటున్నాను. It is the property of the House. హౌజ్ ప్రాపర్టీని తమరు కాపాడాలి. రేపు పొద్దున మూడ్ ఆఫ్‌ది హౌజ్ పేరుతో ఎవరు క్వశ్చన్ అవర్ క్యాన్సిల్ చేయమంటే క్యాన్సిల్ చేసే దుస్సాహసం ప్రవేశపెట్టవద్దనీ, అలా చేయవద్దని మనఃస్ఫూర్తిగా కోరుతున్నాను.

మేడం స్పీకర్: హరిబాబుగారూ, కొన్ని సాంప్రదాయాలు మంచివి కాకపోయినా, అప్పుడప్పుడూ ఇలా చేస్తూనే ఉన్నాము. మంచి పద్ధతి కాదని అందరికీ తెలుసు. ఏది ఏమయినప్పటికీ ఈ రోజు ఉన్నటువంటి పరిణామాలను దృష్టిలో పెట్టుకొని రేపు ముఖ్యమయిన ఇష్యూ ఉంది కాబట్టి అలా చేస్తున్నాము. అన్ని పార్టీల సభ్యులందరినీ దీనిని ప్రిసిడెంట్‌గా తీసుకోవద్దని చెబుతున్నాను. రేపు ఉ.8.30 ని.లకు ప్రభుత్వ తరపున రిప్లయి ఉంటుంది.

DR.K.HARI BABU: This will be quoted everyday in the next session.

(At that stage, Dr.G.Chinna Reddy went to the podium and requested the Hon'ble Speaker to give him a chance to raise the issue with regard to freedom fighter.)

MADAM SPEAKER: Chinna Reddy Garu, please resume your seat.

DR.G.CHINNA REDDY: Madam Speaker, please give me a chance to raise the issue.

మేడం స్పీకర్ః అది వద్దని చెబుతున్నారు. రేపు ప్రభుత్వ రిప్లయి అయిన తరువాత కృష్ణావాటర్ పైన డిస్‌కషన్‌కి నేను అలౌ చేస్తాను.

( అంతరాయం )

చిన్నారెడ్డిగారూ, మీరు వచ్చి నాతో మాట్లాడారు. మనకు కొన్ని సాంప్రదాయాలు ఉన్నాయి. అసెంబ్లీకి వచ్చిన తరువాత ఎక్స్ యం.ఎల్.ఏలకు లోపలికి అలౌ చేయాలి. అలౌ చేయకపోతే మమ్ములను అలౌ చేయడం లేదనీ, మా పార్టీ ఆఫీస్‌వరకూ కూడా అలౌ చేయడం లేదని అలౌ చేయమంటారు. తీరా వారిని చెక్ చేస్తే ఎందుకు అంటారు? చెకప్ చేయకుండా లోపలికి పంపితే ఏదయినా అవాంఛనీయ సంఘటన జరిగిన తరువాత బాధ్యత వహించమంటే అది చాలా డిఫికల్ట్. మళ్లీ మేము మెన్షన్ చేస్తామంటారు. ఇది ఎంతవరకూ అడ్జెజబులో మీరే చెప్పండి. మీరు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. రేపటి నుండి ఎవరయినా వచ్చినప్పుడు, తప్పకుండా అందరిని చెక్ చేయడం జరుగుతుంది. ఈ విధంగా ఉంటే ఇది మంచిది కాదు. ఏదో తీసుకొనివచ్చి ఒక ఇంజ్యూరి చేసుకుంటే ఎలా? ఇది మంచి పద్ధతి అంటారా?

( కాంగ్రెస్ పార్టీ గౌరవ శాసనసభ్యులు శ్రీ జి. చిన్నారెడ్డి, శ్రీ టి.జీవన్‌రెడ్డి మొదలైనవారు తమ తమ స్థానాలలో నిలబడి వారు స్వాతంత్ర్య సమరయోధులనీ, అవహాస్యం చేశారనీ మాట్లాడసాగారు )

అవహాస్యంఅని ఎందుకు అంటారు. అసెంబ్లీలోకి వచ్చి ఆ పని చేస్తే ఎలా? ఏ ఇష్యూ మాట్లాడాలో తెలియదు, టైమ్ అడ్జస్ట్ తెలియదు, ఎక్కడి నుండి ఎక్కడ వెళుతున్నామో తెలియదు. ఒకొక్కరూ ఒక్కో పంథాలో వెళితే ఎలా?

( గౌరవ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు కొందరు నీళ్లు లేవు, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిఅని మాట్లాడసాగారు )

ఈ పద్ధతి ఏమిటి? ఒక దాని గురించి డిస్‌కస్ చేస్తాము. ఇంకోటి మెన్షన్ చేస్తాము. ఇది ఏమిటి?

( అంతరాయం )

రేపు ఉదయం దీనిని అలౌ చేస్తాను. ఇప్పుడే డిసైడ్ చేశాను. మీరు మళ్లీ లేచారు. ఏమో మెన్షన్ చేస్తారు, ఎప్పుడు పడితే అప్పుడే చేస్తారు. ఒక ఇష్యూని ఇంకా డిసైడ్ చేశామో లేదో మళ్లీ మొదలు పెట్టారు, ఇది ఏమిటి? The House is adjourned to meet again at 4.30 p.m. today.

(The House then adjourned at 1.36 p.m. to meet again at 4.30 p.m. in the evening.)

(సభ సాయంత్రం 4.30ని.లకు తిరిగి సమావేశమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం) :- అధ్యక్షా, జనగాం నియోజక వర్గానికి 1978 నుండి 1983వరకు ప్రాతినిధ్యం వహించిన శాసనసభ్యులు, కోడూరి వరదారెడ్డి గారు శ్రీరామ్ సాగర్ ఎత్తిపోతల పథకం, వరదకాలువ ప్రాజక్టు విషయంలో జరుగుతున్న జాప్యం గురించి, ఈ రోజు ఉదయం శాసనసభ అవరణలో తన చేతి వేలుని కోసుకొని రక్త తర్పణం చేశారు. ఇది విచారకరమైన అంశం.

మేడమ్ స్పీకర్ :- రేపు కృష్ణా జలాలపై డిస్కషన్ ఉంది. అప్పుడ
ు డిస్కస్ చేయండి. I will allow.

SRI P. LAKSHMAIAH: I am not going into merits or demerits of the case. The facts of the case I narrate just in one minute.

మేడమ్ స్పీకర్ :- మీరు మరో ఫామ్‌లో రండి.

శ్రీ పి. లక్ష్మయ్య :- 72 సంవత్సరాల వయస్సు ఉన్న మాజీ శాసనసభ్యుడు ఈ ప్రాంగణంలో రక్త తర్పణం చిందించే పరిస్థితి వస్తే సభకి తెలియజేయాల్సిన అవసరం లేదంటే ఎట్లా ? రెండు నిమిషాల్లో పూర్తి చేస్తాను.

మేడమ్ స్పీకర్ :- విషయాన్ని ప్రస్తావించారు కదా.

శ్రీ పి. లక్ష్మయ్య :-వారు ఆ విధంగా ఎందుకు చేశారో చెప్పాలి కదా. గత 11 సంవత్సరాల నుండి ఈ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయమై పైసా ఖర్చు చేయలేదు.

మేడమ్ స్పీకర్ :- మీరు మెన్షన్ చేశారు. కూర్చోండి. I called Mysoora Reddy.

## నేరమయ రాజకీయాలు – వివిధ కుంభకోణాలపై చర్చ (కొనసాగింపు)

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- మేడమ్ స్పీకర్, **' అవినీతి పరులకు, నేరస్థులకు ప్రభుత్వంలో స్థానం లేదు' ' విలువలకు పెద్ద పీట'** ఇది ఈ ప్రభుత్వ సిద్ధాంతమని అనుకొంటాను. ఈ రోజు ఉదయం శ్రీ దాడి వీరభద్రరావు గారి ప్రసంగం వింటే, ఆయన 'దాడి'ని చూస్తే, తన కంట్లో దూలం చూసుకోకుండా ఎదుటి వాడి కంట్లో నలుసు తీయడానికి పోయినట్లు గా ఉంది. శాసన సభ కుస్తీ పట్టే గోదాం కాదు. వకృత్వపు పోటీకి సంబంధించిన వేదిక కాదు. రెండు రాజకీయ పార్టీలు వ్యూహ ప్రతి వ్యూహాల వేదిక కాదు. ఇక్కడ ప్రభుత్వం తాను చేసిన పనులను శాసనసభ్యులకు సవివరంగా, సోదాహరణంగా వివరించాలి. అది ప్రభుత్వం యొక్క బాధ్యత. ఇప్పుడు స్కామ్‌ల గురించి, క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ గురించి చర్చించడానికి తీసుకున్నారు. స్టాంపుల కుంభకోణం దేశం మొత్తాన్ని ఒక్క కుదుపు కుదిపింది.

( అధికార పక్షం నుండి బోఫోర్స్ ..... బోఫోర్స్ కుంభకోణం అని నినాదాలు )

బోఫోర్స్ కంటే కూడా పెద్ద స్కామ్ ఇది. బోఫోర్స్ 60 కోట్ల రూపాయలకు సంబంధించింది. దీని విషయమై కమీషన్ వేశారు. ఇంత వరకు తేలలేదు. నేటికి 20 సంవత్సారాలైంది. దీని పైన రూ.120 కోట్లు ఖర్చు చేసి ఉండవచ్చు. కానీ ఇంత వరకు ఏమీ తేల్చలేదు. ఇది 30వేల కోట్ల రూపాయలకు సంబంధించిన స్కామ్. రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసి ఉన్న స్కామ్. దీనికి చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. ఈ స్కామ్ దేశ ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసింది. ఇటువంటి స్కామ్ వివరాల నిమిత్తం ప్రజలు ఎదురు చూస్తున్నారు. పత్రికల్లో చాలా వార్తలు వాచ్చాయి. పత్రికలు ఎంతో చొరవ తీసుకొని, అధికార యంత్రాంగంకి సంబంధించిన విషయాలను, ప్రభుత్వానికి సంబంధించిన ఎన్నో విషయాలను చాలావరకు బయట పెట్టాయి. వీటి విషయంలో ప్రజలకు చాలా సందేహాలు ఉన్నాయి. కప్ప దాటు సమాధానాలు ప్రభుత్వం చెప్పకుండా, వాగ్వివాదాలకు తావు లేకుండా ప్రభుత్వం సూటిగా సమాధానాలు చెప్పాలి. ఆ రాష్ట్రంలో ఆ విధంగా జరిగింది, ఈ రాష్ట్రంలో ఈ విధంగా జరిగింది అని కాకుండా ఈ స్కామ్‌కి సంబంధించి మీరేమి చేశారో దానిని ప్రజలకు వివరిస్తే బాగుంటుంది. కేవలం ప్రచారం గురించి మాట్లాడం కాదు. మీకు చాలా డబ్బు ఉంది. మీడియా ఉంది. ఏదైనా ప్రచారం చేసుకోగలరు. శాసనసభని వేదికగా ఉపయోగించుకోవాలని గుర్తించుకొన్నారు. మనం బాగా మాట్లాడితే వారే ప్రచారం చేస్తారు. నేను ఒకటి అనుకొంటున్నాను, బురద వేశారు. అది ప్రతిపక్షంగా మేము వేసింది కాదు. ఏవైతే పత్రికలను మీరు నెత్తిన వేసుకొన్నారో అవే పత్రికలు మీపైన

బురద వేశాయి. ఆ బురదను కడుక్కోవాల్సిన బాధ్యత మీపై ఉంది. కప్పి దాటుడు సమాధానాలు చెపితే ఆ మొత్తం మీకే అంటుంతుంది కానీ, మాకు కాదు. మిత్రులు ఒక కథ చెప్పారు. కరీంనగర్ జిల్లాలో దొంగతనం జరిగితే ఒక ఇంటి అతను పోలీసు స్టేషన్‌కి వెళ్లి కంప్లయింట్ చేశాడు. అక్కడ ఉన్న ఎస్. ఐ. మాట్లాడుతూ, ఇక్కడ 20వేల జనాభా ఉంటే, అందు నాలుగు వేల ఇళ్లు ఉంటే, కేవలం మీ ఇంటిలోనే దొంగతనం జరిగిందంటే, మీరు దొంగతో మిలాకత్ అయినట్లు కనిపిస్తోంది, మిమ్మల్ని అరెస్ట్ చేస్తామని అన్న చందంగా ఉంది. హోం సెక్రెటరీ గారు ఈ రాష్ట్రంలోనే కాదు దేశం మొత్తం మీద దాదాపు 32వేల కోట్ల రూపాయల పైగా స్కామ్ జరిగిందని చెప్పారు.

(అంతరాయం )

అదేదో, ఆ 32వేల కోట్ల రూపాయలు మీరు ఎత్తుకు పోయినట్లుగా ఉలిక్కి పడతారెందుకు. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు. ఈ విషయమై ఓపిక వహించండి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :- మీరు కన్‌ఫ్యూజ్ చేద్దామని అనుకొంటున్నారు.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :- మీరు ఎప్పుడూ కన్‌ఫ్యూజ్ అవుతూ ఉంటారు. దేశం మొత్తం మీద అని చెప్పాను. మంత్రిగారు ఇక్కడ తీసుకొన్న చర్యల గురించి చెప్పమనండి. కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాల విషయాలు మీరెందుకు చెపుతారు. అక్కడ శాసనసభలు ఉన్నాయి. ప్రతిపక్ష పార్టీల ఉన్నాయి. అక్కడి ప్రతిపక్షాల వైఫల్యం ఏమైనా ఉంటే అక్కడ వారు నిలదీస్తారు. వారు సమాధానం చెప్పుకొంటారు. వారి ప్రజలే సరైన సమాధానం చెపుతారు. కానీ, ఇక్కడ, కర్నాటక, మహారాష్ట్రలలో ' సిట్' ని ఏర్పాటు చేశారు. ఇన్‌వెస్టిగేషన్స్ జరుగుతున్నాయి. వారి వల్ల కేసులు బయటకు వచ్చాయి.
సా. 4.40

ఎందుకంటే మన రాష్ట్రంలో కూడా 1995 సంవత్సరం నుంచి మొదలు పెట్టారు. వెలుగులోకి వచ్చింది అంటున్నారు. అక్కడ కూడా 1997 సంవత్సరంలో రూ. 3 లక్షలు దొరికాయి. 1999 సంవత్సరంలో రూ. 30 లక్షలు దొరికాయని అన్నారు. 2002 సంవత్సరంలో ఈ 'స్కామ్' బయటపడింది. కర్ణాటకలో కూడా బయటపడింది. మహారాష్ట్రలో అదే సమయంలో బయటపడింది. అప్పుడు ఏ ప్రభుత్వాలు ఉన్నాయి? ప్రభుత్వంలో ఎవరు ఉన్నారో ఒకసారి ఆలోచించవలసిందిగా అడుగుతున్నాను. ఎందుకంటే కర్ణాటకలో ' సిట్ ' ఏర్పాటు చేశారు. కేసెస్ చార్జ్ చేశారు. ఫస్ట్ టైమ్ అతనిని ఈ వ్యవస్థీకృత నేరాల చట్టం కింద అరెస్ట్ చేశారు.

ఎందుకంటే ఏదో ఆరోపణ చేశారు అన్నారు. పార్టీ మీద ఆరోపణలు చేశారు అన్నారు. కాబట్టి పార్టీ తరఫున నేను కొంత వివరించవలసి ఉంది . నేను కర్ణాటక ప్రభుత్వం తరఫున వకాల్తా పుచ్చుకోలేదు. ఈ తెల్గీ బ్రదర్ ఒక చిన్న పంచాయత్‌లో వైస్ ప్రెసిడెంట్ . అప్పటి నుంచి అతను ఏదో చిన్న మైనారటీ మోర్చాలో సభ్యుడు. దాని నుంచి అతనిని తొలగించారని నేను వార్తలలో విన్నాను. చూసాను. అక్కడ హోం మినిష్టరు గారు, చీఫ్ మినిష్టరు గారు......

(అంతరాయం)

(ట్రెజరీ బెంచ్‌ల నుంచి ధన్యవాదాలు అంటారజీ వినిపించింది )

ధన్యవాదాలెందుకయ్యా ? ఇంకా చాలా ఉన్నాయి. ఇంకా వస్తాయి. ఎక్కడికీ పోలేదు. ఫైనాన్స్ మినిష్టర్ ఒక లెటర్ రాశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ఉండే ... పులి రాజా, బిగ్ బాస్ అన్నీ వస్తాయి. యూనియన్ మినిష్టర్ ఒక లెటర్ రాశారు. ' నాసిక్ ప్రింటింగ్ ప్రెస్ ' లో ఉన్న మెషిన్ ఏ విధంగా పోయింది? దాని గురించి విచారణ చేయండి, ఇన్వెస్టిగేషన్ చేయించండని ఆయన లెటర్ రాశారని నాకు తెలిసింది. తర్వాత మళ్లీ ' పూనే ' లో పోలీసులు పట్టుకున్నారు అంటున్నారు. పూనేలో ఉండే పోలీసులు తెలుగుదేశం పోలీసులు కాదు. అక్కడ తెల్గీ పోలీసులు కాదు. వాళ్లు కూడా మహారాష్ట్ర ప్రభుత్వం పోలీసులు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇంకా చాలా విషయాలు ఉన్నాయి. నేనేమీ ఆరోపణలు చేయడం లేదు.

ఈ తెల్గీ చేసిన వ్యవహారాలు దేశం మొత్తం మీద అత్యంత పెద్ద నాయకులకు కూడా కళంకం తెచ్చే విధంగా ఉన్నాయి. అయితే వాళ్లంతా స్కామ్‌లో ఉన్నారని నేను చెప్పడం లేదు. కాని కర్ణాటక పోలీసుల వద్ద పాపం మన జెటీమలానీ ఆయనతో దిగిన ఫొటో కూడా ఉంది. తర్వాత పెద్ద వారు జార్జ్ ఫెర్నాండెజ్ గారు వారితో దిగిన ఫొటో కూడా ఉంది.

స్పీకర్ స్థానం అంటే నాకు చాలా గౌరవం . దేశంలో ఉన్న అత్యున్నత స్థానమైన స్పీకర్ అంటే ఇంక ఎంత గౌరవం ఉంటుందో మీరు అర్థం చేసుకోండి. నేను ఆరోపణలు చేయడం లేదు. స్పీకర్ స్థానంలో ఉన్న మురళీ మనోహర్ జోషీ గారు కూడా ఆయనతో బాటు ఫొటో దిగారట. ' తెల్గీ ' 'కరీం లాలా ' అలియాస్ 'కరీం తెల్గీ '. ఆయన బెంగుళూరులో తెల్గీ అనే ఊరికి సంబంధించిన వారట. అక్కడే కాదు మన ఆంధ్రలో కూడా చిత్తూరు జిల్లాలో ఒక తెల్గీ అనే గ్రామం ఉన్నదని నేను విన్నాను.

రూ. 5 లక్షలు డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు కూడా అకౌంట్స్ దొరికాయి. ఇవన్నీ కర్ణాటక ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ వద్ద సీజ్ చేశారు. కావాలంటే మిత్రులు ఎవరైనా వెళ్లి చూసుకోవచ్చు. ఎందుకంటే వారి వద్ద ఉంటాయి. నేను ఈ శాసన సభలో ప్రొడ్యూస్ చేయలేను. తర్వాత సిబిఐ కి మన పూనే పోలీసులకు హ్యాండోవర్ చేయకుండా ప్రతేక చట్టం చేశారు. సిఆర్‌పిసి ప్రకారం పర్మిషన్ తీసుకుని తీసుకుపోవాలని ఉంది. ఇప్పటికే ఆ పర్మిషన్ తీసుకుపోయి విచారించారు. కాబట్టి పెద్ద బార్ ఏమీ లేదు. సిబిఐ విచారించాలి. బెంగుళూరులో, ఢిల్లీలో చాలా చోట్ల ఇవి జరిగాయి. కేసులు ఉన్నాయి. ఏ రాష్ట్రంలో అయినా ఢిల్లీ పోలీస్ యాక్ట్ ప్రకారం కేస్ తీసుకుని విచారణ చేయవచ్చు. ఇవన్నీ ఫర్దర్ స్టేజెస్ దాటిపోయి ఉన్నాయి. ' సిట్ ' లను దాటి పోయి ఉన్నాయి. అందువల్ల పెద్దలు దీనిని గుర్తించ వలసిందిగా మనవి చేస్తున్నాను.

ఈ రాష్ట్రంలోని పరిస్థితులను గురించి ఆలోచన చేయాలి. మన రాష్ట్రానికి సంబంధించిన ఈ కేసు ఇక్కడ ఒక వైశ్యా బ్యాంక్ మేనేజర్ అనుమానం వల్ల ఆయన రిపోర్టు ఇస్తే , కేసు పెడితే , ' తీగె లాగితే డొంకంతా కదలినట్లు ' ఈ స్కామ్ బయట పడింది . తేదీ 25.1.96 లో ' సదాశివ ' స్టాంప్ వెండర్. ఆయనకు లైసెన్సు ఇచ్చారు. దానిని మీకు పంపిస్తున్నాను. మీరు దీనిని మంత్రి గారికి పంపించండి . 1995 వ సంవత్సరంలో కొంత గొడవ జరిగింది. ఈ విషయం సోదర శాసన సభ్యులు సభలో లేవదీసినపుడు మేము చాలా ఫీల్ అయ్యాము, చాలా బాధ పడ్డాము అంటున్నారు. సదాశివ కు 1995 లో ఈ స్టాంప్ వెండింగ్ లైసెన్స్ ఇచ్చారు. మీ వద్దకు ఈ అధికార పత్రం పంపిస్తున్నాను. _శ్యాంసుందర్ , వెంకయ్య ఈ ఇద్దరూ తెల్గీ సదాశివ స్టాంప్ వెండర్ ద్వారా బిజినెస్ నడుపుతున్నపుడు ఆయనను బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు సంపాదించి ట్రెస్‌పాస్ చేశారు. ఇది 1998 సంవత్సరంలో జరిగింది. మళ్లీ వాళ్లు పెట్టే బాధలకు తట్టుకోలేక 1998 సంవత్సరంలో అతను ఆ బిజినెస్‌ను మానుకోవడం జరిగింది. బిజినెస్ మానిన తర్వాత సెల్ఫ్ కన్ఫెషన్ ఉంది. అది నేను చెప్పేది కాదు. ఫలానా అని చెపితే నీకు ఏమి సంబంధం ఉంది అంటారు. పాపం సెల్ఫ్ కన్ఫెషన్ కూడా తెప్పించి చూశాను. విసిగి వేసారి పోయి, చాల్చాలైపోయాను, డబ్బు ఇవ్వండి అంటే విసిగి వేసారి పోయాను, వ్యాపారం అంటే మంచి బిజినెస్ అనుకున్నాను, దీనితో విసిగి వేసారి పోయాను,

నాకు చాల్ చాలైపోయింది, అందువల్ల ఈ బిజినెస్‌ను నిలిపి వేశాను – అన్నారు. తర్వాత నుంచి మళ్లీ ఓ పెద్ద మనిషి జోక్యం చేసుకున్నారు. అప్పటి వాళ్ల సహచర మిత్రులు జోక్యం చేసుకుని ఒక అండర్ స్టాండింగ్ రీచ్ అయి , వాళ్లకు చిన్న శిష్యులకు కొంత ఏర్పాటు చేసి, ఈయన కొంత ఏర్పాటు చేసుకొని, 1999 నుంచి బిజినెస్ మొదలు పెట్టారు. ఆ నాటి నుంచి అది మూడు పూవులు, ఆరు కాయలుగా ఆంధ్ర ప్రదేశ్‌లో బాగా అభివృద్ధి చెందింది. వారి సహాయంతో ఇది జరిగింది. వారికి ఈ పాపంతో సంబంధం ఉందని తెలిసింది. ఎప్పుడు ఈ సదాశివ స్టాంప్ వెండర్ తన బిజినెస్ క్యాన్సిల్ చేసుకున్నారు. మళ్లీ ఈ స్టాంప్ వెండర్ సదాశివ, సుబ్రహ్మణ్యం ఇద్దరూ కూడా చిత్తూరు జిల్లా వారే.......ఈ విధంగా మూడు పూవులు ఆరు కాయలుగా ఈ వ్యాపారం రాష్ట్రంలో విస్తరించారు. ఎప్పుడయితే వైశ్యా బ్యాంకు మేనేజర్ ఈ విషయమై కేసు పెట్టడం, ఫిర్యాదు చేయడం జరిగిందో అప్పుడు చిన్న అధికారులు వారు తమ శక్తి వంచన లేకుండా కృషి చేసి చిన్న గ్యాంగును పట్టుకున్నారు. దాని ఆధారంగా కరీంలాలా గ్యాంగును పట్టుకున్నారు. దాని ఆధారంగా కరీంలాలాను ఎక్కడ ఉన్నా ట్రేస్ చేసి, ఎక్కడ ఉన్నారో ఫోన్ చేసి ఆయనను పట్టుకు వచ్చారు. అతనిని విచారించడంతో అసలు విషయాలు బయటకు వచ్చాయి. శిష్యుల పేర్లను చెప్పారు. ఆ శిష్యులందరినీ అరెస్టు చేశారు. వీరు కృష్ణ యాదవ్ పేరు ఉందని ఒప్పుకున్నారు. ఇక ఇక్కడ నుంచి సమస్య వచ్చింది. ఇది 8 , 9 వ తేదీల వరకు బాగానే జరిగింది. తర్వాత ఇప్పుడు ఉన్న డిజిపి ' సుకుమారఅప్పుడు కమిషనర్‌గా ఉన్నారు. గోషామహల్ వద్ద గల ఎసిపి ఆఫీసులో రెండు రోజులు ఇంటరాగేట్ చేశారు. అది నీకు ఎలా తెలుసు అని మీరు అనవచ్చు. ' దక్కన్ క్రానికల్ ' ఎలక్ట్రానిక్ మీడియా ముందు, ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. మళ్లీ పేపర్లో అంటే మీరు ' డినై' చేస్తారని నేను వెరిఫై చేశాను. ఎలక్ట్రానిక్ మీడియా ఉంది. సెప్టెంబర్ , 9 వ తేదీ, గురు వారం , 1999 సంవత్సరంలో ఇది జరిగింది. "When I was City Police Commissioner I and Gautham Sawan, then West Zone DCP questioned Telgi and he did not reveal the name of Krishna Yadav." దీనిని మీకు పంపిస్తున్నాను. గోషా మహల్ ఎసిపి ఆఫీసులో, రెండు రోజులు సీనియర్ ఆఫీసర్ చేత ఇంటరాగేట్ చేసిన కాగితం నీకు ఎలా దొరికిందని మీరు అనవచ్చు. అది కన్ఫెషనర్ ఇచ్చినది. నేను చెప్పడం కాదు. పేపర్లలో కూడా ఇది వచ్చింది. ఆయన ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అది ఇన్వర్టెడ్ కామాలలో ఉంది. ఎలక్ట్రానిక్ మీడియా అన్నారు. అంటే అప్పుడు ప్రశ్నించినపుడు ఇన్వెస్టిగేషన్ చేసినట్లయితే అప్పుడు కృష్ణయాదవ్ లేరని చెప్పారు. మరి ఈ రోజు కృష్ణ యాదవ్ ఎందుకు వెళ్లారు? ఇప్పుడు ఆయన పేరు పూనే పోలీసులకు ఎలా తెలిసింది. అంటే మీ ఇన్వెస్టిగేషన్ ఫాల్ట్ కాదా?

సా.4 50

అధ్యక్షా, ఒక సీనియర్ అధికారి 3 కోట్ల రూపాయలు విలువగల స్టాంప్పు సీజ్ చేసిన తరువాత, వారిని క్వొశ్చన్ చేసిన తరువాత కృష్ణయాదవ్ పేరు రాలేదంటే నమ్ముతామా? Let the Government explain. క్రైమ్‌చేసిన తెల్గీని క్వొశ్చన్ చేసిన తరువాత కృష్ణయాదవ్ పేరు రాలేదంటే నన్ను నమ్మమంటారా? 13వ తేదీన సడన్‌గా అరెస్ట్ చూపించారు. మేము గ్యాంగ్‌ను పట్టుకున్నామని ఆగస్టు 14, 199వ తేదీ నాడు పత్రికల్లో వచ్చింది. నేను చెప్పే హిస్టరీ అంతా ఇప్పటిది కాదు, 1999 నాటి హిస్టరి గురించి చెబుతున్నాను. మీరు ఏమి ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారు? బాధ్యత కల్గిన సీనియర్ అధికారి వెళ్లి ఒక నేరస్థుడిని విచారణ చేసిన తరువాత మీరు ఏమి ఇన్‌స్ట్రక్షన్సు ఇచ్చారు? సీనియర్ అధికారి వెళ్లి ఎసిపి వారు వచ్చి వుంటారంటే ఎవరు నమ్ముతారు? ఎవరి ఒత్తిడి వచ్చింది? ఇప్పుడు డిజిపిగా ఉన్న సుకుమార్‌గారు అప్పుడు కమీషనర్‌గా ఉన్నారు. 13వ తేదీ అరెస్టు చూపించడం, పత్రికా కాన్ఫరెన్సు ఏర్పాటు చేయమని అన్నప్పుడు ఆయన మీద రాజకీయ ఒత్తిడి వచ్చిందా? ఇతర సోదర అధికారుల ఒత్తిడి వచ్చిందా? లేక తానే స్వయం నిర్ణయం తీసుకున్నారా? ఈ దినం కృష్ణయాదవ్ పూనా పోలీసులకు దొరికినారంటే మీరు ప్రాపర్‌గా ఇన్‌వెస్టిగేషన్ చేయలేకపోయినట్లే కదా? సీనియర్ అధికారులను నేను నమ్ముతాను. కాని ఒక కమీషనర్‌గా వుండి, క్రిమినల్స్‌ను ఇన్‌వెస్టిగేట్ చేసి, క్వొశ్చన్ చేసిన తరువాత ప్రాపర్ గైడెన్సు ఇవ్వకపోతే సీనియర్ అధికారులు ఎందుకు? ప్రభుత్వం సీనియర్ అధికారులు మీద ఒత్తిడి తీసుకొని వస్తుందా? జూనియర్ అధికారులను సస్పెండ్ చేశారు కదా? సీనియర్ అధికారులు ఒత్తిడి తీసుకువచ్చివుంటే, తప్పు చేసి వుంటే వారి మీద యాక్షన్ తీసుకోవాలి. ప్రభుత్వం ఒత్తిడి

తీసుకొనివచ్చివుంటే కనుక తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకొనడానికి వారి మీద యాక్షన్ తీసుకోని నిస్సహాయ పరిస్థితిలో ఉన్నదని అందరికి అనుమానాలు ఉన్నాయి, ప్రజలకు అనుమానాలు ఉన్నాయి. వీటిని నివృత్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వ భుజస్కందాల మీద వుందని చెప్పి నేను మనవిచేస్తున్నాను. తెల్గీని 29వ ముద్దాయి చేశారు. ప్రభుత్వం మైత్రి సంఘాలగురించి గొప్పగా చెప్పుకుంటుంది. మీ మైత్రి సంఘాల గురించి మాకు తెలుసు. పోలీస్ స్టేషన్ల చుట్టూ వుండే క్రిమినల్సే మీ మైత్రి సంఘాల సభ్యులని నేను శాసన సభలో కూడా చెప్పాను. ఆ మైత్రీసంఘ సభ్యుడే తెల్గీ, 29వ ముద్దాయి. సీనియర్ అధికారి అయిన కమీషనర్‌గారి దృష్టికి పోయిన తరువాత ఏ ధైర్యం ఉండి ఒక ఇన్‌వెస్టిగేషన్ ఆఫీసర్ అయిన సి.ఐ. 29వ ముద్దాయిగా చేర్చారు?

ఈ క్రింది రెండు ఎక్స్‌ప్లయిన్ చేయమనండి. ప్రభుత్వం ఒత్తిడి వల్ల సుకుమార్, కమీషనర్‌గా ఈ నిర్ణయం తీసుకున్నారా? తాను నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకోకుండా వుంది? ఈ కారణాలు ఎక్స్‌ప్లయిన్ చేయమనండి. ముఖ్యమంత్రిగారికి, హోం మంత్రిగారికి తెలియదా అని అడుగుతున్నాను. 3 కోట్ల రూపాయల స్టాంప్ పేపర్లు సీజ్ చేశారు. సీజ్ చేసి వుంటే ఎందుకు చెప్పలేదు? అది కమీషనర్ తప్పా లేక ఇంటలిజెన్స్ ఐ.జి. తప్పా లేక తెలిసి కూడా మాకు తెలియదని అంటున్నారా? ఈ విషయాలు ఆ నలుగురూ తెలుసుకోవాలి. తెల్పాల్సింది మేము కాదు. తెల్పుకోని వారిది తప్పా, కాదా? వారు తప్పు చేసివుంటే, ముఖ్యమంత్రిగారికి, హోం మంత్రిగారికి ఇన్‌ఫార్మ్ చేయకపోతే ఆనాడు ఉన్న అధికారుల మీద చర్యలు తీసుకుంటారా? మిన్నకున్నారు, ఊరుకున్నారు అంటే మీకు తెలిసే ఊరుకున్నారా అని అంటున్నాము. వాళ్ల మీద మీరు యాక్షన్ తీసుకోలేదు. వాళ్ల నిర్లక్ష్యంపైన, వాళ్ల ఇంటర్‌యాక్షన్‌పైన మీరు యాక్షన్ తీసుకోలేదంటే మీకు తెలిసే తీసుకోలేదు. మీరు సత్యదూరమైన మాట చెబుతున్నారు. మీకు తెలియచెప్పకుండా వుంటే మీరు వారి మీద యాక్షన్ తీసుకోవాలి.

డిఎస్ఆర్‌లు రోజుకు 2,3, సార్లు పంపిస్తావుంటారు. డిఎస్ఆర్‌లో ముఖ్యమంత్రికి కాని, హోం మంత్రికి కాని చెప్పలేదంటే ఆ బాధ్యతలు ఉన్న అధికారుల మీద మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇది మీ ఇష్టం. మరి దీనికి జవాబు చెప్పవలసిన బాధ్యత, శాసనసభకు, ప్రజలకు జవాబు చెప్పవలసిన బాధ్యత అధికారులపైన లేదు, మీకు మాత్రం వుందని నేను మనవిచేస్తున్నాను. ఈ సభకు తెలియచెప్పవలసిన అవసరం వుందని మీకు మనవిచేస్తున్నాను. 16.8.1999 నాడు సిఐడికి ఈ కేసును హేండోవర్ చేశారు. ఎసిపి ఒక ఫీల్డ్ ఆఫీసర్ రిపోర్టు పంపించారు. The report discloses that this business is spread all over India particularly in the share market. He stated that the fake stamps are printed by different people in Kolkata and supplied by them to the persons engaged in this business all over India. This case may be transferred to any specialised Investigating Agency such as CBI or CBCID in the larger interest. రిపోర్టు రాశారు. ఈ రిపోర్టును బేస్ చేసుకొని డిజిపిగారు సిఐడికి ట్రాన్స్‌ఫర్ చేస్తూ 28.8.1999 ఉత్తర్వు ఇచ్చారు. అప్పుడు కమీషనర్‌గారే ఫీల్డు ఆఫీసర్‌ను ఇన్‌వెస్టిగేషన్ ఆఫీసర్‌కు ఈ ఫైల్ హ్యాండ్‌ఓవర్ చేయమని 10.9.1999న పంపించారు. కాని ఫైలు తీసుకొని పోతే సిఐడి తీసుకోలేదని లెటరు వ్రాశారు. 9.11.1999 డిజిపి మళ్లీ ఉత్తర్వులతో ఈఫైలు హేండోవర్ చేసుకోవడం జరిగింది. సిఐడికి మార్చాలంటే హోం మంత్రిగారికి కాని ముఖ్యమంత్రిగారి కాని డిజిపి కాని బాగా తెలిసి వుంటుంది. సిఐడికి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే నిర్ణయం తీసుకోవలసింది ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు, డిజిపిగారు. వారికి అధికారాలు ఉన్నాయి. ఎ.పి. పోలీస్ మాన్యువల్‌లో క్లియర్‌గా వుంది. ఒక ఫీల్డ్ ఆఫీసర్ ఇన్‌వెస్టిగేట్ చేయాలి. కాని నా వల్ల కాదు బాబూ, సిబిఐకో లేక సిఐడికో ఇస్తామంటే అది చెల్లుతుందా? నేను ఎందుకు అంటున్నాను అంటే ఇంత క్లియర్‌గా ఇన్‌సిస్ట్ చేయవలసివస్తుంది అంటే సుకుమార్ ఎసిపికి చెప్పి ఈ మాదిరి రిపోర్టు వ్రాయి అని చెప్పారా అనే సందేహం మాకు వుంది. కృష్ణయాదవ్ పేరు వచ్చిన తరువాత ఇతర పోలీస్ అధికారుల మీద ఏమైనా ఒత్తిడి వచ్చిందా? వారందరూ వచ్చిన తరువాత ఈ భాగవతం ఎందుకని చెప్పి సిఐడికి ఎవరో మార్పు చేయాలన్నప్పుడు కమీషనర్ అనుకొని ఈయన్ని ఈ ఉత్తరం రాయమన్నాడా లేక కమీషనర్‌గారి మీద ఒత్తిడి వచ్చి కమీషనర్ ఈయనకు చెప్పినారా? లేక డిజిపి తన సొంత నిర్ణయం తీసుకుంటే ఇబ్బందికరం అని ఫీల్డ్ ఆఫీసర్‌ని రాయమన్నాడా? లేక కమీషనర్‌గారు ఏమైన నిర్ణయం తీసుకుంటే ఇబ్బందికరం అని

చెప్పి ఇతన్ని రాయమన్నాడా? కమీషనరే నేను ఇంటరాగేట్ చేశానని ఒప్పుకున్నారు. తరువాత ఈ సమస్యలు తేలాలి కదా? ఇంటర్‌స్టేట్ స్కామ్ వుంది. అంత పెద్ద ఉన్నతాధికారిగా పనిచేసిన వ్యక్తికి తరువాత సిబిఐకి పోవాలని, సిఐడికి పోవాలనే విషయాలు తప్పకుండా తెలిసివుండాలి. ఎస్.ఐ.కి, ఇన్‌స్పెక్టర్‌కి తెలుసునో, తెలియదో, ఇంకా ఏమైనా మతలబ్ జరిగింది అంటే నేను అర్థం చేసుకోగలను. ఇంత సీనియర్ అధికారిగా చేసిన తరువాత ఈ విషయాలు బయటకు పొక్కకుండా ఉండవు.

(అంతరాయం)

పేర్లు ఎందుకు? వాళ్లందరూ నాకు తెలిసిన వాళ్లు. వాళ్ల మీద నాకు వ్యతిరేకభావం లేదు. డిజిపి నిర్ణయం తీసుకొని లోయర్ ఆఫీసర్‌తో ఇంప్లిమెంటు చేయమని ఒత్తిడి చేశారా? కమీషనర్‌గారు చేశారా? ఎసిపి వాళ్లు ఏదో క్రింది స్థాయిలో ఇన్‌వెస్టిగేట్ చేసి వదిలిపెట్టే వాళ్లు. ఇవన్నీ రికార్డుల్లో వున్నాయి. ఈ రికార్డు మీ దగ్గరకు పంపిస్తున్నాను. డిజిపి మీద కాని, కమీషనర్ మీద కాని, డిసిపి వెస్టుజోన్ వాళ్ల మీదకాని ప్రభుత్వం నుంచి ఒత్తిడి రాకపోతే యాక్షన్ తీసుకుంటారా?

సా 5 00

ఎందుకు నిర్ణయం తీసుకోవలసివచ్చిందో ఎక్స్‌ప్లెయిన్ చేయండి. ప్రభుత్వానికి సంబంధం లేదనుకుంటే వారి మీద యాక్షన్ తీసుకోండి. లేకపోతే మిన్నకుండండి. మిన్నకుంటే మీకు సంబంధం లేనట్లే నా లెక్కలో.

( బెల్ )

లెటర్ డేటెడ్ 26.10.99 ప్రకారం సిఐడి ఎందుకు వద్దన్నారు? ఆ పరిస్థితుల్లో ఎందుకు వద్దన్నారో ఎక్స్‌ప్లెయిన్ చేయాలి. సిఐడిలో నాలుగు సంవత్సరాలు ఈ కేసు మీద పురోగతి లేదు. సిఐడి ఆఫీసర్స్ మీద ప్రభుత్వ ఒత్తిడి వుందా? సిఐడి వారికి వారే నిర్ణయం తీసుకున్నారా? ఒత్తిడి మీద నిర్ణయం తీసుకున్నారా? ఇతర కారణాలు ఏమి వున్నాయి? నాలుగు సంవత్సరాలు కేసు పురోగతి లేకుండా వుంటే తెలియదని అనుకోవడం పొరబాటు. రెవ్యూ మీటింగ్స్ జరుగుతాయి కదా. పై అధికారులు ఏమేమి ఆదేశాలు యిచ్చారు? ఎందుకు అమలుజరగలేదు? బయటపడేవరకు నిద్రపోతున్నారా? నిద్రలేచి దుమ్ము దులుపుకోలేదంటే ఎలా? అందుకు కారణాలు వుండాలి కదా. కృష్ణయాదవ్ కుంభకోణం బయటపడిన తరువాత హోం మినిష్టర్‌గారు చెప్పారు విచారణలో జాప్యానికి సిఐడి నిర్లక్ష్యవైఖరి కారణం అనడం సరి కాదని. ' ఆంధ్రజ్యోతి' యితర పేపర్లలో కూడా ఈ విషయం వచ్చింది. ఎందుకు ఈ పేపరే సెలెక్ట్ చేశానంటే అదే రోజు డిజిపి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టారు. యస్. సుకుమార, రాష్ట్ర డిజిపి విలేఖరులతో మాట్లాడుతూ సిఐడి పోలీసులు అనవసర జాప్యం చేసినట్లుగా అంగీకరించారు. పోలీసులదే తప్పని ఆయన ఒప్పుకున్నారు. ఒకే రోజు 'ఆంధ్రజ్యోతి' పత్రిక రెండు రకాల వివరాలను ప్రచురించింది. ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి ఒకపక్క హోం మినిష్టర్ గారు సిఐడి మంచివారని సర్టిఫికేట్ యిచ్చారు. మరొకవైపు డిజిపి ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి వీళ్లవల్లే తప్పు జరిగిందని, వీరి జాప్యంవల్లనే ఈ దురదృష్టకరమైన పరిస్థితి ఏర్పడిందని ' సిఐడి వైఫల్యాన్ని అంగీకరించిన డిజిపి' అని పత్రికలో వచ్చింది. దీనికి సంబంధించి యిద్దరు ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిన అవసరం వుంది. ఒక వ్యక్తి హోం మినిష్టర్‌గా వున్నప్పుడు ఆయన క్రింద వున్న అధికార యంత్రాంగం, వ్యవస్థ మధ్య కోఆర్డినేషన్ వుండాలి. మంత్రిగారు ఒకటి చెబితే డిజిపి మరొకటి చెబితే యిద్దరికీ మధ్య కోఆర్డినేషన్ వున్నట్లా? మంత్రిగారి అదుపులో పోలీస్ శాఖ వుందా, లేదా? మంత్రిగారికి అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ లేదా? లేక మంత్రిగారు సిఐడిని పక్షపాత ధోరణితో సపోర్ట్ చేశారా? లేక డిఐజి తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి సిఐడి మీద తోసివేశారా? ఏయే తప్పొప్పులు జరిగాయో మంత్రిగారు చెప్పాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, పాపం దేశమంతా తిరిగారు సిఐడి అధికారులు. వంట ఇంట్లో కుందేలు వుంటే , నాలుగు సముద్రాలు దాటిపోయి వెదికిన చందాన, ఇక్కడి నుండి అటెటో పోయి, మహరాష్ట్రకు, పూనేకి ఒక యస్‌పి స్థాయి అధికారి పోయారట. బెంగుళూరుకు డిఐజి పోయారట. 13.6.2003

తరువాత , కృష్ణయాదవ్ అరెస్ట్ తరువాత , 17.7.03 తేదీన యిన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ రిపోర్టును సబ్‌మిట్ చేశారు. దీన్ని బట్టి ఏమి అర్థం చేసుకోవాలి అధ్యక్షా? ఎవరో వచ్చి వీరిని అరెస్ట్ చేసిన తరువాత, టేప్స్ దొరికిన తరువాత, యఫ్‌యస్‌యల్ రిపోర్ట్ వచ్చిన తరువాత, యిన్వెస్టిగేటింగ్ ఆఫీసర్స్ యిన్వెస్టిగేషన్ రిపోర్ట్ సబ్‌మిట్ చేశారు. అంతకుముసుపే, అంటే టేప్స్ బయటపడకముందు , 26.11.02 నాడు ఒక సీనియర్ ఆఫీసర్ ఇందులో తప్పులు వున్నాయని, రెక్టిఫై చేసి పంపించండని అంటే, దాదాపు 8 మాసాల తరువాత , కృష్ణయాదవ్ అరెస్ట్ తరువాత 17.7.03 తేదీనాడు యిన్వెస్టిగేషన్ రిపోర్టును పంపించారు. అంతకుముందు 28.4.2000 నాడు ప్రింటింగ్ ప్రెస్‌కు సంబంధించిన ఆషిష్‌కుమార్ సరెండర్ అయినారు. వైజాగ్‌లో అదే సమయంలో రు. 5 కోట్ల విలువగల నకిలీ స్టాంపులు దొరికాయి. ఇతను సరెండర్ అయి బెయిల్‌పై రిలీజ్ అయినారు. ఇతనిని పోలీసులు కస్టడీలోకి తీసుకొని తప్పుచేయలేదని అన్నారు. తెల్గీ ఫలానా దగ్గర సప్లయ్ చేసేవాడని యితను చెప్పాడు. సిఐడికి సరండర్ చేసిన తరువాత తెల్గీ దగ్గరకు యితనిని తీసుకువెళ్లి విచారించడం మొదలైనవి చేయకుండా , ఇతను ఏమీ చేయలేదని బెయిల్ మీద విడిచిపెట్టారు అధ్యక్షా. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చడానికి, కృష్ణయాదవ్ అరెస్ట్ అయిన తరువాత కమల్‌కుమార్ అనే పేరుగల డిజిపిని ఈ వైఫల్యాలకు గల కారణాలను కనుక్కోవడానికి భూతద్దాలు వేసి వెతకమని, 30 రోజుల్లో రిపోర్టు యివ్వమని అన్నారు. ఏమి ప్రయోజనం ? 'దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు' నాలుగు సంవత్సరాలు ప్రభుత్వం మెదలకుండా ఊరుకొని, వైఫల్యం చెంది, ఎవరోవచ్చి పట్టుకుపోయిన తరువాత, అడిషనల్ డిజిపిని వేసి ఎంక్వయిరీ చేయమంటే ఏమని అర్థం చేసుకోవాలి? ప్రభుత్వ వైఫల్యం అనుకోవాలా? అధికారయంత్రాంగం కుమ్మక్కయిందని అనుకోవాలా? ప్రభుత్వం అధికార యంత్రాంగం మీద ఒత్తిడి తెచ్చిందని అనుకోవాలా? ఏమి అనుకోవాలి? ప్రభుత్వం సభకు చెప్పవలసిన అవసరం వుందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. సిఐడిలో ఫైల్ పెట్టుకుంటే, ఆయన యధేచ్ఛగా వ్యాపారం జరుపుకుంటూ పోయారట. 54 రోజుల కస్టడీ నుండి విడుదల అయినాక వ్యాపారం కొనసాగుతూ పోయింది. వైజాగ్‌లో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారి ఫిర్యాదు మేరకు రు. 5 కోట్ల స్టాంపులు సీజ్ చేశారు , బహుశా 2000 సంవత్సరం మార్చ్ లేదా ఏప్రిల్ నెలలో. నాకు నెల సరిగా జ్ఞాపకం లేదు. ఆరోజు ఆ కేసుకు సంబంధించి కరీం మొదలగు ఆరు మందిని అరెస్ట్ చేశారు కాని తెల్గీని మాత్రం అరెస్ట్ చేయలేదు. ఈనాటికి ఛార్జ్‌షీట్ చేయలేదు. నాకు పత్రికల ద్వారా తెలిసింది సీజ్ చేసిన స్టాంపులను నాసిక్ లోని ప్రింటింగ్ ప్రెస్‌కు పంపించారట, నకిలీవో, మంచివో పరిశోధన చేసి తమకు రిపోర్టు యివ్వండని. ఇంతమంది సిఐడిలు, అడిషనల్‌డిజిపి, కమిషనర్ ఆఫ్ పోలీస్ దృష్టికి పోయిన తరువాత ఈ కేసులో ప్రొవిజనల్ ఛార్జ్‌షీట్ వేయాలన్న విషయం వారికి ద్యోతకం కాలేదంటే ఏమనుకోవాలి? తెలిసి చేశారనుకోవాలా? తెలియక చేశారనుకోవాలా? ప్రొవిజనల్ ఛార్జ్ షీట్ వీళ్ల అడిషనల్ డిజిపి రిపోర్టు యిచ్చిన తరువాత యిచ్చారు. **సీనియర్ అధికారులకు యిది తెలియదా? వారికి వారే వేరే కారణాల వల్ల , బలమైన కారణాల వల్ల , ప్రభుత్వ ఉత్తర్వుల వల్ల ఛార్జ్‌షీట్ వేయ**కుండా ఈరోజుకు వుందంటే అర్థం చేసుకోవాలి. పై కేసుకు సంబంధించి అవే అనుమానాలున్నాయి. కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. సిఐడికి సంబంధించి భరత్‌చంద్ర, ఇప్పుడున్న డిజిపి అప్పటి అడిషనల్ కమిషనర్,వైజాగ్‌లో దుర్గాప్రసాద్, అందరూ వున్నారు. వారందరూ నాకు తెలిసిన వ్యక్తులే. మంచివారనో, తప్పుడు వారనో సర్టిఫికేట్ యివ్వమంటారా? అందుకు నేను అర్హుడిని కాను. వారు అర్హులో, అనర్హులో ప్రభుత్వమే చెప్పాలి. అధికారుల వైఫల్యం వుంటే వారిపై చర్యలు తీసుకోవాలి. లేనట్లయితే ప్రభుత్వ వైఫల్యంగా అనుకోవలసివస్తుంది.

( బెల్ )

నేను ముందే వన్ అవర్ తీసుకుంటానని చెప్పాను. దానికి డీవియేట్ అవను. ఇద్దరు మంత్రులు, ముఖ్యమంత్రిగారు రేపు దబాయించి పట్టుకుంటారు. నేను మెదడుకు మేత వేయకపోతే ఎట్లా? చిన్న అధికారులను కూడా సస్పెండ్ చేయవలసిందే. నేను సపోర్ట్ చేయడం లేదు. వారు ఏమి తప్పు చేశారో నాకు తెలియదు. ఇదే యాక్షన్ వైజాగ్‌లో ఏందుకు తీసుకోలేదు?
సా. 5.10

అక్కడ ఛార్జ్‌షీట్ వెయ్యలేదు. అక్కడ కరీం తెల్గీని అరెస్ట్ చెయ్యలేదు. ఎవరినీ పట్టుకోలేదు. చోటా గ్యాంగ్‌ను పట్టుకున్నారు. అరెస్ట్ చేశారు. వారు బెయిల్ మీద వెళ్లిపోయారు. తప్పుడు సెక్షన్స్ వేశారు. ఏవో కార్యక్రమాలు నిర్వహించారు. ఎందుకు అరెస్ట్ చెయ్యలేదు? ప్రభాకర రావు అనే ఇన్స్‌పెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ఉన్నారట. ఈయన ప్రముఖ రాజకీయ నాయకుడు, ప్రస్తుతం ఎం.పిగా ఢిల్లీలో వెలగబెడుతున్నారు, ఆ పర్టిక్యులర్ ఎం.పికి తమ్ముడు కనుక, దుర్గాప్రసాద్‌కు, అధికార యంత్రాంగానికి దగ్గర కనుక అక్కడ ఏ యాక్షనూ తీసుకోలేదనే అపవాదు వస్తోంది. అది కూడా హోం మినిస్టర్ గారు తేల్చుకోవలసి ఉంది. నాకు తెలీదు. ఆయనను సస్పెండ్ చేసే ధైర్యం, హక్కు ఉందేమో చూడాలి. ఆయన మీద చెయ్యి వేస్తే, వేసిన వారికి ఉద్యోగం పోవడమో, ట్రాన్స్‌ఫరో అవుతుంది. మంత్రిగారు పెడితే ఈయన బదిలీ అవుతారేమో నాకు తెలీదు. ఈ స్టాంప్స్ సీజ్ అయిన తరువాత, ఐ.జి రిజిస్ట్రేషన్‌ను అప్పుడు పిలిచారు. అప్పటికే ఆయన కంప్యూటర్‌లో హైటెక్నాలజీ మనిషి, క్యాట్ కార్డ్ అక్కడ పెట్టారు. ఇక్కడ గవర్నమెంట్‌లో కంప్యూటర్స్ అన్నీ పెట్టింది ఆయనే. అప్పుడు రిజిస్ట్రేషన్ శాఖలోఉన్నారు. ఆయనను పిలిపించారు. హోం శాఖా మంత్రిగారు అప్పుడు రెవెన్యూ శాఖ మంత్రి కావచ్చు. ఆయనకి చెప్పారు. స్టాంపులు చూపారు. మీ స్టాంపులేనా అన్నారట. పాపం చూసి మా స్టాంపుల మాదిరిగానే ఉన్నట్లున్నాయి అన్నారట. పోవయ్యా మీ స్టాంపులే కదా అంటే మా స్టాంపులే అన్నారట నకిలీ స్టాంపులను పట్టుకుని. బాగానే ఉంది. ఆ భాగోతం అంతా అప్పుడు 1999లో జరిగింది. దాని కోసం రేపు రెవెన్యూ మంత్రిగారు మమ్మల్ని దంచేస్తారు 15 నిమిషాల్లో, 20 నిమిషాల్లో. చాలా సీరియెస్ మెజర్స్ తీసుకున్నారు, స్టాంప్స్ వెండార్స్ మీఞ. కానీ ఫ్రాంకింగ్ భూతాలు – భూతాలు కాదు మెషీన్స్ పెడితే, అవి పెట్టినప్పుడే నేను అన్నాను, దానిలో కూడా నకిలీలు పడతాయని, నకిలీ స్టాంపులు వస్తాయని ఆ రోజే చెప్పాను. నవంబర్, 21, 2002లో అనుకుంటాను. ఆ రోజు నేను చెబితే పాపం ఆయన నన్ను వెర్రి వెంగళప్పను చూసినట్లు చూశారు. ఛైర్‌లో మీరే ఉన్నారనుకుంటాను. మీ స్పీకర్ స్థానానికి అప్రతిష్ట రాకూడదని మీ దృష్టికి తెస్తున్నాను అని అన్నాను. ఆ రోజు మీరు కూడా రూలింగ్ ఇవ్వలేకపోయారు. కానీ 2002లో చర్చ జరిగే నాటికే కర్నాటకలో తెల్గీ వద్ద ఫ్రాంకింగ్ మెషీన్స్‌ను, స్టాంపులను తీసుకున్నారు. అరెస్ట్ చేశారు. That is the intelligenceüof the Andhra Pradesh Government. That is the way Revenue department is working. వారు భ్రష్టు పడితే పట్టారు కానీ మీ స్థానానికి అపఖ్యాతి తెచ్చారు. మీ స్థానానికి అపఖ్యాతి వస్తుందని ఆ రోజే చెప్పాను. కానీ నన్ను నమ్మలేదు. ఏదో వాగుతూ ఉంటాడు, పిచ్చివాడు, అరగంట ఉపన్యాసం చెప్పకపోతే పొద్దుపోదు అనుకున్నారు. 19 ఆగస్ట్ 2000న ఈ ఫ్రాంక్లిన్ మెషీన్స్, ఁరుఘౌటఱఛీ ఛౌఇజ్ఛీట కర్నాటక సిట్ పోలీసులు కరీం తెల్గీ నుంచి సీజ్ చేశారు. కృష్ణా యాదవ్ పాపం మిత్రులు, ఏదో లాబీలో కనిపించడం, కాఫీలు తాగేవారం, స్టాంపుల జోలికి పోలేదు. పాపం చూస్తుంటే నాకు బాధాకరంగా ఉంది. మంత్రిగా ఉండే వారు. వారిని క్రిందకు దించేశారు. శాసన సభ్యుడయ్యారు. తరువాత ఏమవుతారో నాకు తెలీదు. పోయి అక్కడ కూర్చున్నారు. ఆయన ఇప్పుడు అంటున్నారు. ఏమనుకుంటున్నారో, అందరి సంగతీ నేను తేలుస్తాను అంటున్నారు. నాకు అందరి కథలు తెలుసు, నేను ఊరుకోను, బెయిలు రాగానే బయటకు వచ్చి అధికారికంగా ఈ కేసులలో నిందితులు ఎవరో చెబుతాను. నన్ను ఒక్కడినే పార్టీ అధ్యక్షులు బలి చేస్తే, ఆయనకే నష్టం. ఓయమ్మో, ఓయమ్మో.......

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధర రావుః మోనో యాక్షన్ ....

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః మోనోయాక్షన్ చెయ్యడం లేదు. రేపు మోనో యాక్షన్ మీకే అవుతుంది, నాకు కాదు. మిత్రుడా నీవు కూడా జాగ్రత్తగా ఉండు, ఎందుకయినా మంచిది. రోజులు బాగా లేవు. ఏ సిట్ పోలీసులు వస్తారో, సిబిఐ పోలీసులు వస్తారో? '' ఇది సిట్ పోలీసులు చెప్పింది. ఈ కేసులో మాకు తెలిసిన సమాచారం ప్రకారం దేశం ఎం.ఎల్.ఎలున్నారని ప్రచారం జరిగింది. ఏ ఎం.ఎల్.ఎలున్నారో సిట్ పోలీసు అధికారులు చెబుతారు. వారు అడిగిన పేర్ల మీద విచారణ జరపడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తాజాగా అనుమతి ఇవ్వడం లేదని తెలిసింది.'' కృష్ణాయాదవ్ అంటున్నారు. ఎవరినయితే సిట్ అధికారులు కోరుతున్నారో, వారిని

కూడా తీసుకు వచ్చి విచారించాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించాలి. అంటే ఇక్కడ కిరికిరి ఉన్నట్లే కదా? నేను అడుగుతున్నాను. సిట్ కోరిన వ్యక్తులను, వారు ఎవరెవరిని కోరారో, వారిని ఎందుకు అనుమతించడం లేదు? ఇంత పెద్ద ఆరోపణ చేశారు. ఆయన ఒకప్పుడు మీ సహచర మంత్రి. ఆ కాలంలో కుంభకోణం జరిగింది. ప్రస్తుతం శాసన సభ్యుడు.. గౌరవనీయులైన శాసన సభ్యుడు. ఒక వేళ నేరంలో ఇరుక్కుని ఉండవచ్చు. ప్రస్తుతం గౌరవ సభ్యుడు. అంతటి వ్యక్తి ఆరోపణ చేస్తున్నారు. ఇన్ని రోజులు టి.డి.పికి సేవ చేసి, జంట నగరాలలో పార్టీని నా భుజస్కంధాల మీద పెంచి, పోషించాను అన్న వ్యక్తి, ఈ రోజు ఇటువంటి ఆరోపణ చేస్తున్నారు. ఈ ఆరోపణకు అధికారంలో గల వారికి జవాబు చెప్పవలసిన బాధ్యత ఉంది. ఎవరు వారు? ఎవరిని కోరారు? మహారాష్ట్ర పోలీసులు ఎవరిని కోరారు? వారికి ఎందుకు అనుమతి ఇవ్వలేదు? జవాబు చెప్పే బాధ్యత ఉంది. కృష్ణా యాదవ్ అంటున్నారు. ఇతరులను రక్షించి, నన్ను రక్షించక పోవడంలో అర్థమేమిటి అంటున్నారు. ఇంత పెద్ద కుంభకోణం చేశారు, వారికి దండన ఎందుకు విధించడం లేదు? నా ఒక్కడినే బలిపశువును చేస్తున్నారు అంటున్నారు. ఆ శాసన సభ్యులెవరు? వారి పేర్లు ఏమిటి? మీరు పర్మిషన్ ఇవ్వలేదా? చెప్పవలసిన అవసరం ఉంది. ఈ రోజు కాకున్నా, రేపయినా బయట పెట్టే శక్తిసామర్థ్యాలు నాకున్నాయి. బయట పెడతాను. జాగ్రత్త. మంత్రులున్నారా, శాసన సభ్యులున్నారా? ఆ వ్యక్తులను కోరి ఉంటే, ఎం దుకు అభ్యంతరాలు వస్తున్నాయి? వారిని ఎందుకు సిట్ అధికారులకు అప్పగించడం లేదు? ఇవన్నీ చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది.'' నన్ను రక్షించలేదు'' అని అంటే అర్థమేమిటి? తప్పుడు పనులు చేస్తే, రక్షించాలి అని కోరడం కాదా? ప్రభుత్వంలో నిజంగా ఏదో కార్యక్రమం జరిగినట్లే కాదా? అందుకే నేను ఈ ప్రభుత్వాన్ని ఒక దోషిగా నిలబెడుతూ వచ్చాను. రక్షించమంటే, ప్రతి చోట ఎక్కడో అక్కడ రక్షించబడి ఉండాలి. బంధువులు చెబుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ముగించండి. 45 నిమిషాలు అయింది. చాలా మంది ఉన్నారు.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః గంట అడిగాను. ముఖ్యమంత్రిగారికి ఎప్పటికప్పుడు అన్ని విషయాలు చెబుతున్నాము అని బంధువులు అంటున్నారు. ఏమిటో మరి? ఆ మాయ ఏమిటో, మర్మమేమిటో? ఇంతవరకూ ప్రజలకు కానీ, ప్రతిపక్ష పార్టీలకు కానీ మా ముఖ్యమంత్రి గారు కృష్ణ లీలలు చూపారు కానీ ఈ కృష్ణలీలలు ఏమవుతాయో అర్థం కాక బాధపడుతున్నాము. కృష్ణాయాదవ్ గారు ఎందుకు బ్లాక్ మెయిల్ చేస్తున్నారు? ఒక్క పత్రికలో కాదు, అన్ని పత్రికలలో ఇచ్చారు. ఆ రకంగా బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటే, సిగ్గుతో తలవంచుకోవాలి. జవాబు చెప్పే బాధ్యత వారిది కానీ మరొకరిది కాదు. ప్రజలలో సందేహాలున్నాయి. ఏమిటి, ఈ వ్యక్తి ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు, ప్రపంచంలో మేటి మగాడు అనిపించుకున్న వ్యక్తినే బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటే ఏమిటి? వాస్తవాలు చెబుతున్నారా, అగ్గి మాదిరి తయారయినారా ఆలోచించాలి. నాయకులెవరికీ సంబంధం లేదట. పాపం హోం మంత్రిగారు కూడా చెప్పారు. సి.ఎం గారు కూడా చెప్పారు. కోట్లాది రూపాయల నకిలీ స్టాంపుల కుంభకోణంలో కృష్ణాయాదవ్‌కు తప్ప ఇతర నాయకులెవరికీ సంబంధం లేదని మహారాష్ట్ర డి.జి.పి వెల్లడించినట్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు చెప్పారు. ఇంకా ఎవరయినా వివరాలు అడిగినా, ఇతరులకు ఎవరికీ సంబంధం లేదని మహారాష్ట్ర డి.జి.పి చెప్పారని సి.ఎంకు, హోం మంత్రిగారికీ , ప్రస్తుత డి.జి.పికి మహారాష్ట్ర డి.జి.పి పవర్ ఆఫ్ అటార్నీ రాయించారు. ఎవరికీ సంబంధం లేదని రాయించారు. ఈ ప్రశ్నలున్నాయి. మం గళవారం నాడు ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో జరిగిన పార్టీ పరిశీలకుల శిక్షణా శిబిరంలో ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు. విచారణ పూర్తి కాక ముందే, చంద్రబాబు నాయుడుగారు విలేఖరుల ప్రశ్నలకు స్పందిస్తూ ఈ విధంగా చెప్పారు. విచారణ పూర్తి కాక ముందే సి.ఎం గారు, హోం శాఖ మంత్రిగారు, డిజిపి సుకుమార్ గారు ఇతర నాయకులెవరికీ సంబంధం లేదని ఎట్లా చెబుతారు అన్న ప్రశ్నకు మహారాష్ట్ర అధికారుల నుంచి అందిన వివరణ ప్రకారం స్పందించాము అన్నారు. కానీ మళ్లీ మరొక పత్రికలో మరొక రకంగా వచ్చింది. ''ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు పోలీసు అధికారులు ఇక్కడ దర్యాప్తు పైన కన్ను వేసి ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది, కేసులో ఎవరి పేర్లు ఉన్నాయి, ఫలానా వారి పేరు ఉందా అని సిట్ అధికారులకు ఫోన్ చేసి మరీ అడుగుతున్నారు. ఆసక్తితో అడుగుతున్నారా లేక తమ

పేరుందేమోనని అడుగుతున్నారా, లేక తమకు ఇష్టం లేని వారి పేరు ప్రచారం చేసేందుకు అడుగుతున్నారా అనే సందేహాలు అధికారులకు కలుగుతున్నాయి'' అని వచ్చింది.

సా. 5.20

మహారాష్ట్ర పోలీస్ అధికారితో ప్రభాత వార్త ప్రతినిధి మాట్లాడుతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ నుండి ఒక పోలీస్ అధికారి ఫోన్ చేసి ఈ విషయాలన్నీ అడగడంతో ముక్తసరి జవాబే ఆయనకు లభించింది. ఇక్కడికంటే అక్కడే గ్రూపులు ఎక్కువగా ఉన్నట్లున్నాయే అని ఆయన నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఏ పరిస్థితులలోను తెల్గీ కంప్యూటర్‌లోని పేర్లు బయట పెట్టడానికి ఆ అధికారి నిరాకరించారు. సరైన ఆధారాలు లభించిన తరువాతనే ఆ పేర్లు బయటపెడతామని ఆ అధికారి అన్నారు. మీరు ఈ కుంభకోణానికి సంబంధించి విషయ సేకరణ పేరుతో మహారాష్ట్ర డి.జి.పితో ఏమి మాట్లాడారు? ఎన్నిసార్లు మాట్లాడారు? ఎన్ని విషయాలు సేకరించారు? విషయ సేకరణ పేరుతో మహారాష్ట్ర పోలీసు వారి పై ఎంత ఒత్తిడి చేశారు? మీరు ఒత్తిడి చేయకుండా కేవలం విషయాలు సేకరించామంటే ఎవరు నమ్ముతారు? ఈ కేసులో ఫలనా, ఫలానావారి పేర్లుఉన్నాయా? ఫలానా పేర్లు ఉంటే, ఆ పేర్లను తీసివేయమని మీరు మహారాష్ట్ర పోలీసు అధికారులను కాని, డి.జి.పి.ని కాని ఒత్తిడి చెయ్యకుండా వుంటారా? ఫలానా వారి పేర్లను ఈ కేసులో నుండి తీసివేయండని మీరు ఒత్తిడి చేయకుండా ఉంటారంటే మేము నమ్మడానికి సిద్ధంగా లేము. లేదూ మేము కేవలం విషయ సేకరణ మాత్రమే చేశామంటే దానికి ఆధారాలు చూపండి. ఎందుకంటే ఇవన్నీ పత్రికలలో కూడా వచ్చాయి. ఎడిషినల్ డి.జి.పి సి.ఐ.డి, ఎడిషనల్ డి.జి.పి ఇంటలిజెన్స్ మరియు ఇతర సి.ఐ.డి అధికారులు కాని పోలీసు అధికారులు కాని మిగతా వారందరూ విషయ సేకరణ పేరుతో చేసిన వేలాది టెలిఫోన్ కాల్స్‌కు సంబంధించిన ఆబ్‌స్ట్రాక్ట్‌లను సభ ముందు పెడతారా? చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని చెప్పి ఈ విధంగా విషయ సేకరణ పేరుతో మహారాష్ట్ర పోలీసు అధికారులపై ఒత్తిడి చేశారే? ఇది అధికార దుర్వినియోగానికి పాల్పడడం కాదా? ఈ విధంగా ఫోన్లు చేసి ప్రజా ధనం దుర్వినియోగానికి, అధికార దుర్వినియోగానికి పాల్పడలేదా? మీరు ఒత్తిడి చేయకుండా కేవలం విషయాలు సేకరించామని అంటే నేను దానిని రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఎవరి ఫోన్స్ ఎక్కడికి వెళ్లాయి, ఎవరికి ఎవరి దగ్గర నుండి ఫోన్స్ వచ్చాయి, ఇవన్నీ మాకు తెలుసు. ఎందుకంటే రాష్ట్రాలలో అధికారిక గవర్నమెంట్లు ఏ పార్టీల వారున్నా పోలీస్ అధికారులు తమ బ్యాచ్‌కు సంబంధించిన అధికారులతో ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు మాట్లాడుతూ విషయాలను సేకరిస్తూ ఒత్తిడులు చేయలేదా? ఇదంతా ప్రజాధనం దుర్వినియోగం కాదా? డి.ఐ.జి. ఉమేష్ షరాఫ్, మరియు ఎస్.పి.రామ్మోహన్ రావ్‌లు సి.ఐ.డికి సంబంధించిన వారు కాకపోయినా పుణె, బెంగుళూరు ఎందుకు వెళ్లారు? వెళ్లి వాళ్లు సేకరించుకొచ్చినది ఏమిటి? ఒట్టి చెత్త సమాచారమే కదా. ఆ చెత్త సమాచారం సేకరించి ప్రభుత్వానికి ఇవ్వడానికే అంత దూరం వెళ్లారా? ఎప్పుడో నాలుగేళ్ల క్రితం జరిగిన ఈ కుంభకోణాన్ని ఉద్దేశపూర్వకంగా తొక్కిపట్టి ఇప్పుడు నాలుగేళ్ల తరువాత వారు అక్కడికి వెళ్లి సేకరించుకు వచ్చే సమాచారం ఏమి ఉంటుంది? కేవలం ప్రజాధనం దుర్వినియోగం తప్ప. ఈ నాలుగేళ్లు కుంభకర్ణుని నిద్ర నటించిన పోలీసు యంత్రాంగం ఇప్పుడు తమ రాజకీయ లబ్ది కోసం, తమ పదవుల కోసం ప్రభుత్వానికి తప్పుడు సమాచారం సేకరించి ఇవ్వడం ఎంతవరకు సమంజసం? ఇది ప్రభుత్వాన్ని, ప్రజల్ని తప్పుదారి పట్టించడం కాదా? వారు సేకరించిన సమాచారం ఎంతవరకు నిజమో లేక అబద్ధమో ఎవరికీ తెలియదు. ఆ సమాచారం కాపీ నాకు కూడా చేరిందిలే అధ్యక్షా.

**(అంతరాయం)**

అసలు నాకు ఒక విషయం అర్థం కావడం లేదు అధ్యక్షా, తెల్గీ హార్డ్ డిస్క్‌లో ఉన్న పేర్లను కాని, సమాచారాన్ని కాని మీ పోలీసు అధికారులు తెలుసుకోగలిగారా? వాటిని తెలుసుకుని ఆ వివరాలను డి.జి.పికి ఇచ్చారా? నాకు తెలిసినంతవరకు అక్కడికి వెళ్లిన డి.ఐ.జి,ఎస్.పి.లు ఆ హార్డ్ డిస్క్‌ను కాని అందులోని సమాచారాన్ని కాని సేకరించలేకపోయారు. అసలు వారు అధికారికంగా అక్కడికి వెళ్లారా లేక అనధికారికంగా వెళ్లారా?వారు అధికారికంగా వెళ్లి ఉంటే, అందులో ఏయే పేర్లు ఉన్నాయో మీకు రిపోర్ట్

ఇచ్చారా? అన్నీ జరిగాక ఇప్పుడు కృష్ణయాదవ్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేశామంటున్నారు. ఎక్స్‌పెల్ చేశామంటున్నారు. మరి సభ నుండి కూడా ఎక్స్‌పెల్ చేస్తారా? ఎం.ఎల్.ఏ పదవి నుండి కూడా ఎక్స్‌పెల్ చేస్తారా? కాని మీరు చేయలేరు. ఎందుకంటే అతనిని శాసనసభ్యత్వం నుండి తొలగించినట్లయితే ఎక్కడ మీ బండారం బయట పెడతాడో అని మీ భయం. ఆ విధంగా ఎక్స్‌పెల్ చేయడానికి హక్కు లేదని మీరు అంటున్నారు. కాని, మహరాష్ట్ర, మధ్యప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలలో ఆ విధంగా ఎక్స్‌పెల్ చేశారు. కాబట్టి మీరు కూడా చేయండి. నేను హోం మినిస్టర్ గారికి ఒకే ఒక విషయం అడుగుతున్నాను. దానికి ఒక్క సెకెండ్‌లో జవాబు చెప్పమనండి. ఈ స్టాంపుల కుంభకోణానికి సంబంధించి సి.బి.ఐ ఎంక్వయిరీ కోసం ఆదేశిస్తూ నోటిఫై చేసిన జి.ఒ.యం.ఎస్.నెం. 195ను ఏ తేదీన జారీ చేశారో చెప్పమనండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మైసూరా రెడ్డి గారూ, మీరు ఇక కంక్లూడ్ చేయండి.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారు నేనడిగిన ఇన్‌ఫర్మేషన్ తెలియజేస్తేనే ఫర్దర్ డిస్కషన్ సాధ్యమవుతుంది. అందుకే నేనడిగిన తేదీని వెంటనే చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మైసూరా రెడ్డి గారూ, మీరు ఇంత అవస్థ పడనవసరం లేదు. ఈ కేసుకు సంబంధించి సి.ఐ.డిలో జరుగుతున్న ఇన్‌వెస్టిగేటింగ్ ప్రాసెస్‌ను మీ చాతుర్యం ఉపయోగించి సమాచారం సేకరించి అవన్నీ డేట్లతో సహా చెబుతున్నారు You are explaining here the information by knowing the same from our CID investigating agency. ఆ ఇన్‌వెస్టిగేషన్‌లో ఎప్పటికప్పుడు జరుగుతున్న పరిణామాలను మీరు తెలుసుకొని వాటిని ఇక్కడ చెబుతున్నారే తప్ప ఇందులో పెద్ద విశేషం ఏమి లేదు. మీరుఅడిగిన వాటికి సంబంధించిన సమాచారం అంతా మా దగ్గర ఉంది అవన్నీ మీకు చెప్పడానికి నేను ఆ వివరాల కోసం కాస్త వెతకాలి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : మైసూరా రెడ్డి గారూ, వన్ అవర్ అవుతుంది.కంక్లూడ్ చేయండి. మీరు అడిగిన విషయానికి సంబంధించిన డేట్‌ను మంత్రి గారు పరిశీలించి చెబుతారు.

డా.యం.వి. మైసూరా రెడ్డి : అధ్యక్షా, అన్ని వివరాలు అన్ని పేపర్లలలో వచ్చాయి. ఇందులో పెద్ద సీక్రెట్ ఏమీ లేదు లేండి. ఇక్కడ ఒక టెక్నికల్ పాయింట్ ఉంది. నేను ఎందుకు అడుగుతున్నానంటే మంత్రి గారు రేపు రిప్లై ఇచ్చేటప్పుడు ఆ తేదీని తారుమారు చేయకుండా ఉంటారన్న ఉద్దేశ్యంతో అడుగుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: మైసూరా రెడ్డి గారూ, మీరడిగిన జీ.ఓ. జారీ చేసిన డేట్ చెబుతాను నోట్ చేసుకోండి. ఈ కేసును సి.బి.ఐ ఎంక్వయిరీకి రెఫర్ చేస్తూ నోటిఫై చేసిన ఈ జి.ఒ.ఎం.ఎస్.నెం. 195ను జూలై 15, 2003వ సంవత్సరంలో ఇవ్వడం జరిగింది.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి: అధ్యక్షా, మంత్రి గారికి థ్యాంక్స్. ఎందుకంటే నా దగ్గర సమాచారమంతా వుంది కాని ఆ జీ.ఓ. ఇష్యూ అయిన డేట్ ఒక్కటే లేదు.
సా 5.30

ఈ ప్రభుత్వం గురించి, జి.ఒ.ల గురించి నాకు తెలుసులేండి.

శ్రీ కె.విజయ రామారావుః ఒక మాట చెబుతాను. డిబేట్ మీనింగ్‌ఫుల్‌గా ఉంటుందని చెబుతాను. It will help you and help us also. వారు హోమ్ మంత్రిగా ఉన్నారు. నేను హోమ్ సెక్రటరిగా ఉన్నాను. I have great respect for his knowledge.

రెండు విషయాలు చెబుతాను. చెపితే కరెక్టు పర్స్‌పెక్టివ్‌గా ఉంటుంది. తరువాత కొత్త విషయాలు మీరు చెప్పవచ్చు. The C.I.D., has all powers to take any case. It does not need any body's orders. అది, ఎవరు వ్రాసినా, వ్రాయకపోయినా, పోర్జరీలాటి కేసులు టేకప్ చేయవచ్చు. ఫాక్ట్ 162 స్టేట్‌మెంట్స్ పోలీస్ రికార్డ్ చేసిన స్టేట్‌మెంట్సుకు పెద్దగా వాల్యూ ఉండదు. అందులో నిందితుడి స్టేట్‌మెంట్‌కు అసలు ఉండదు. అయినా తెల్గీని ఇంటరాగేట్ చేసిన కర్నాటక పోలీసులకు కాని, మహారాష్ట్ర పోలీసులకు కాని ఈ విషయంతో గౌరవ సభ్యులు కృష్ణయాదవ్‌కు సంబంధం ఉందని చెప్పనే లేదు సార్. ఆఖరుకు ఏప్రిల్‌లో ఏదయితే టేప్ దొరికిందో దాని నుండి తెలుసుకున్నారు. అప్పుడు సుకుమార్‌గారు గాని, మిగతా ఆఫీసర్స్ కాని బాగా ఇన్వెస్టిగేట్ చేశారు. సిఐడిలో ఎందుకు డిలే అయింది? ఇన్వెస్టిగేషన్‌కు నాలుగేళ్లు ఎందుకు అయింది అనే దానికి హోమ్ మినిస్టర్‌గారు సమాధానం చెబుతారు. ఈ రెండు పాయింట్స్ ఐ వాంట్ టు క్లారిఫై.

SRI T. DEVENDER GOUD: I am telling very seriously to him. ఎప్పుడెప్పుడు ఇన్సిడెంట్స్ ఎలా జరిగాయనే ఎంటైర్ థింగ్ క్రొనలాజికల్‌గా ఉంది. నోట్ ఉండి ఉంటే అవన్నీ నోట్‌లో ఇచ్చి ఉండేవాడిని. ఇప్పుడు ఇస్తాను. Tomorrow, you can ask lot of clarifications so that -- క్లారిఫికేషన్ జనానికి దొరుకుతుంది. అనుమానాలు కలిగితే అనుమానాలు నివృత్తి చేయడానికి ఉంటుంది. ఇందులో ఇంకా ఏదైన మీరు యాడ్ చేయగలిగితే మాకు సహకరించిన వారౌతారు. ప్రభుత్వానికి, ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీస్‌కు, ఇప్పుడేసిన ఏజన్సీస్‌కు మీరు సహకరించిన వారౌతారు. Kindly furnish whatever information you are having. It is my request to you and whatever information I am having with me I will definitely share with you. సిఐడి ఇన్వెస్టిగేషన్ నోటిఫికేషన్ రెండు సార్లు ఇచ్చారు. ఒక డేటే చెప్పాను. ఇంకొక డేట్ కూడా ఉంది. 2001 లో జి.ఒ. నెం .192, దటీజ్ సిబిఐకి ఇవ్వమని చెప్పి, మళ్లీ 2003 లో జి.ఒ. నెం .195 . ఆ విధంగా రెండు సార్లు చేయడం జరిగింది.

డా.ఎం .వి.మైసూరా రెడ్డిః 19-5-03న సిబిఐ డైరెక్టర్‌గారు డిజిపికి వ్రాశారు. ఇది వాళ్ల రికార్డ్. నాది కాదు. 28-5-03న హోమ్ డిపార్ట్‌మెంట్ లెటర్ నంబర్ 614, ఎస్.సి.-ఏ -1, 2003-2 ద్వారా 6-3-2003న సిఐడి వాళ్లు సిబిఐకి రిప్లయ్ పంపారు. 15-7-03న ఆయన జిఒ ఇచ్చారని అన్నారు. సిబిఐకి ఇచ్చారని అంటున్నారు కదా. నేను ఇక్కడే మీకు ఒకటి చెపుతాను. ఇవన్నీ దాదాపు ఎఫ్ఎస్ఎల్ టేప్ వచ్చిన తరువాత, ఎఫ్ఎస్ఎల్‌లో రికార్డ్ అయిన తరువాత, ఆయన్ని అరెస్టు చేశాక ఈ డేట్స్ అన్నీ వస్తాయి. పూనె పోలీసులకు దొరికిన తరువాతనే ఈ కార్యక్రమాలన్నీ చేశారు. ఇవన్నీ మీరు ఎంత సమర్థవంతంగా పనిచేశారో చెప్పడానికి ఈ డేట్స్‌ను క్రొనలాజికల్‌గా నేను చెప్పవలసి వస్తున్నది. కొత్తగా ఏమి లేదు. ఆయన నాకు ఇచ్చిన కాగితాలు, మిగతా చాలా మందికి ఇచ్చినా వారంతా చదువుకుంటారు. టెల్గీ దగ్గర కృష్ణాయాదవ్ టేప్ 11-1-2003న దొరికింది. వాయిస్ శాంపుల్ 29-4-2003న తీసుకున్నారు. సిఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ 13-6-03న వచ్చింది. అంటే వీళ్లకు తెలిసిన తరువాతే, సిబిఐ వ్యవహారం, ఇవన్నీ జరిగాయి. నేను కాదనడం లేదు. మీ రికార్డులో ఉన్న అంకెలే. నేను కొత్తవి కన్గొనలేదు. మీరు ఇప్పుడు చర్యలు తీసుకున్నామని చెప్పవలసిన అవసరమేమిటి? కేవలం యాక్షన్ తీసుకుంటున్నామని కన్సాలిడేట్ చేయడానికి, సబ్‌స్టాన్షియేట్ చేయడానికి మాత్రం సరిపోతుంది తప్ప మరొకటి కాదు. సిట్‌ను ఏర్పాటు చేశారు. 11-9-03న కృష్ణంరాజుగారిని అపాయింట్ చేశారు. 17-9-03న నోటిఫికేషన్ జారీ చేశారు, 10-9-03న కమల్‌కుమార్‌తో కమిటీ వేశారు సిఐడి వైఫల్యం చెందిందని. తరువాత 10-9-03 న సిఐడిలో కదలిక వచ్చింది. అంటే అది ఆఫ్టర్ థాటే కదా అని ప్రశ్నించడానికి నేను ఈ డిటేల్స్ అన్నీ చెపుతున్నాను. నేనేమి కష్టపడటం లేదు. వాళ్ల రిపోర్టులోనిదే.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ముగించండి రెండు నిమిషాల్లో ....

(అంతరాయం)

డా.ఎం .వి.మైసూరా రెడ్డిః పది నిమిషాల్లో ముగిస్తాన్లేండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : లేదండీ ఇంకా మాట్లాడవలసిన వాళ్లు ఉన్నారు.

డా. ఎం.వి. మైసూరా రెడ్డి : ఎవరైనా మాట్లాడితే మేము కూడా అప్పటి వరకు ఉంటాంలేండి. మా వాళ్లంతా కూడా కూర్చుంటారు. రేపు ప్రొద్దున వారు మాట్లాడతారు. నాకు ఈ రోజే తెలిసింది. 10-9-03న ముఖ్యమంత్రిగారి స్టేట్మెంట్ సార్ ఇది. 10-9-03న ఇంటెలిజెన్స్ వైఫల్యం అని ఇచ్చారు. The Chief Minister, Sri N. Chandrababu Naidu on Tuesday admitted intelligence failure in the multi crore fake stamp and stamp paper racket అని ఆయన అన్నారు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః ఎక్కడ అన్నారు సార్? ప్రెస్‌లో వచ్చే వాళ్ల అభిప్రాయాలన్నీ ఎవరో అన్నట్లుగా అవుతుందా? అథెంటిక్‌గా వారు ఎక్కడన్నారండీ? వారంతా అభిజ్ఞ వర్గాలు అని చెప్పి వ్రాస్తారు. వారు ఊహించుకొని కొన్ని వ్రాస్తుంటారు. వారా అభిజ్ఞ వర్గాలు? Is it authentic statement given by any responsible man, officer or any minister?

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః సర్, పొద్దున మీరే ఈ శాసన సభలో విన్నారు. ముఖ్యమంత్రిగారు రేపు సమాధానం చెపుతానంటున్నారు. నాకు రాత్రి అయితే నేను కూడా ప్రజలకు చెప్పాలి కదా. నేనూ పత్రికల ద్వారానే కదా చెప్పాలి. పత్రికలలో వీళ్లకు వ్యతిరేకంగా వస్తే రుచికరంగా ఉండదు. వీళ్లకు ప్రొ గా వ్రాస్తే రుచికరంగా ఉంటాయా? అధ్యక్షా? ఈ రోజే తెలిసింది. అన్ని పత్రికలలో డిటేల్డ్‌గా వచ్చింది, ప్రజలందరూ అంటున్నారు. నేనసేది సిబిఐకి హ్యాండోవర్ చేయాలంటే కేసు సి.ఎం . లెవెల్‌లో రెవ్యూ జరిగి ఉంటుంది కదా. మీరు అంటెండై ఉంటారు. డిజిపి, సిఐడి, అడిషనల్ డిజిపి ఇంటెలిజెన్స్, పొలిటికల్ సెక్రటరి, జిఎడి వీళ్లంతా రెవ్యూకి వెళ్లి ఉంటారు కదా. రెవ్యూ జరిగినప్పుడు మెరిట్స్, డీ మెరిట్స్ ఆఫ్ ది కేస్ కాని సిఐడి వైఫల్యం కాని, ramifications of this case కాని అవన్నీ చర్చించుకొని సిబిఐకి పంపించామని చెప్పినప్పుడు , ఈ రోజు అరెస్ట్ అయినట్లు నాకు తెలిసింది, ఇప్పుడే నాకు సిఐడి వారు చెప్పారు. సిబిఐ వారు చెప్పారు. నేను గుంటూరుకు, విజయవాడకు వెళుతూ ఉంటే అక్కడ చెప్పారు అని ముఖ్యమంత్రిగారంటున్నారు. ఐజి ఇంటెలిజెన్స్ ఫోన్ చేసి అది అందరి వైఫల్యం అంటే ఇది మాకు తెలియదని మీరు అంటున్నారు. మీకు ఆ కేసు గురించి చెప్పలేదా? చెప్పక పోతే వైఫల్యం క్రిందనే లెక్క కదా. వైఫల్యం ఉంటే ఏమి యాక్షన్ తీసుకుంటారు? నేనేమి చెప్పడం లేదు. మీతో ఎట్లా ఉందంటే, మీతో మాట్లాడటమే మాకు సమస్య . ఎందుకంటే మెలకువతో ఉన్న వారితో మాట్లాడవచ్చు. నిద్రపోయే వారైతే, వారిని నిద్ర లేపి మాట్లాడవచ్చు. కాని నిద్ర నటించే వారితో మాట్లాడడం చాలా కష్టం . ఇంకొక క్రిమినల్ గురించి ఐదు నిమిషాలు చెప్పి వదిలేస్తాను.

సా 5.40

డా. ఎం.వి. మైసూరారెడ్డి ః సార్, నాకు అయితే రామసుబ్బారెడ్డి గారు ఇంజనీరు, అభిమానం వుంది. పైకిరావలసిన వాడు. ఆయనను ఆ బాధనుండి విముక్తి చేయండని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ను. ఆయన మీద కంప్లెయింట్స్‌గాని,

ఆరోపణలుగాని చేయడం లేదు. నక్వీ జడ్జిమెంటు వచ్చింది. దాని గురించి మీకు తెలుసు, అందరికీ తెలుసు. O.k., I will not read it. ఇది నైతిక విలువలకు సంబంధించినది. ఎందుకంటే పాపం కేసు పెడుతూనే సుద్దాల దేవయ్య పోయాడు. పత్రికలలో వస్తూనే మూడు రోజులలో శ్రీనివాసుల రెడ్డి పోయాడు, ఇంకొక మంత్రి పుష్పలీలగారు పోయారు. This Session's case numbered in the year 1993. The Telugudesam Government came into power in the year 1994. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ముఖ్యమంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎప్పుడో 12 సంవత్సరముల క్రితం కేసులో అధికార దుర్వినియోగం చేశారని ఇప్పుడు అనడం ఆయనకు అలవాటు. కనీసం ఎం .ఎల్.ఏ., కాదు, మంత్రిగారు కాదు, ఈ కేసులో ఇరికించారని చెప్పడం ఏమిటండీ? ఇది నైతిక విలువలకు సంబంధించిన కేసు. కోర్టు తీర్పు ఇవ్వలేదంటే నేను ఏమి చేస్తాను. నేతిబీరకాయలో నెయ్యి ఎంత వుందో, మీ ప్రభుత్వంలో నైతిక విలువలు కూడా అంతే వున్నాయని మనవి చేస్తున్నా ను. ఈ కేసు 1993లో వచ్చింది, 1994లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఒక జీ.ఓ.ను ఇష్యూ చేశారు. The State Government issued G.O.1442, DT. 20-06-996 withdrawing prosecution. Then the Public Prosecutor filed Crl. M.P.786/96 to record the withdrawal of prosecution against Mr.Ramasubba Reddy. The Learned Addl. Sessions Judge by his order dated 25-071996 allowed the said petion. One D. Subba Rao filed W.P. 15765/96 challenging withdrawal of the case against Ramasubba Reddy. The Hon'ble Justice V.V.S. Rao of High Court of A.P. by order dated 22-09-2000 set aside the orders of the Learned Addl. Sessions Judge, opposed the Crl. M.P. No.786/96 but did not set aside the G.O.Rt.1442, dt. 21-6-96 but gave an opportunity to the Public Prosecutor to file a separate application in accordance with the law.

Thereafter, Ramasubba Reddy filed Crl. M.P.1342 of 2000 seeking discharge and Public Prosecutor also filed Crl. M.P.No.1453 of 2000 seeking permission to withdraw the case against Ramasubba Reddy. Both the petitions were dismissed by Learned Addl. Sessions Judge. Ramasubba Reddy filed Crl. R.C.No.1230/00 on the file of the High Court of A.P., and obtained stay.

The State Government filed Crl. R.C. No.1280/00 on the file of the High Court questioning the orders of dismissal by the Learned Addl. Sessions Judge and obtained stay. D ¯éÅÄæý$ÔéQMæü$ Ðèþ$…{†V>Ææÿ$ E¯é²Æø, Ìôý§ø? {ç³¿æý$™èþÓ… MøÆæÿ$tMæü$ ÐõþâæýÏyæþ… Ñ_{™èþ…. Both the revision cases were dismissed by Sri Justice T.Ch. Surya Rao by a common order dated 13-02-01.

Mr. Ramasubba Reddy and also State Government preferred S.L.P. (Criminal) No.1469/01 and S.L.P. 2980 and 2981 of 2001 questioning the common order passed by the High Court. Both the S.L.Ps., were dismissed on 08-05-2001 and 27-08-2001 respectively by the Supreme Court. పోతే రివిజన్ కేసులు ఇచ్చారని పోవడం, ఆయన ఆ కేసును విత్‌డ్రా చేసినారని కోర్టుకు వెళ్లి ఇన్ని రోజులు డిలే చేసిన తరువాత ప్రాసిక్యూషన్ ట్రయల్‌కి వచ్చింది. When a complaint under Section 198 of Indian Penal Code has been transferred to the court of session, the court of session shall hold trial in accordance with the Chapter XVIII of the court meaning thereby that the public prosecutor alone can conduct prosecution not the advocate engaged by the complainant. ఒక ప్రాసిక్యూటర్ లేనప్పుడు కేసు నడవదు. ఈ ప్రాసిక్యూషన్ నడిపించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. మరి ఎలా కోర్టులో ఇరికించారు, కేసులో ఇరికించారని ముఖ్యమంత్రిగారు అంటే అది ఎలా వుంటుంది? ఇది కోర్టులో కేసును ప్రొవోక్ చేసినట్లు వుంటుంది. పచ్చకామెర్లు వచ్చినవానికి లోకమంతా పచ్చగా వుంటుంది కాబట్టి వారికి కేసులో ఇతరులను ఇరికించే అలవాటు వుంది కాబట్టి ఆ మాదిరి మాట్లాడుతున్నారేమో అని నాకు అనిపిస్తుంది. 12 సంవత్సరములు కేసు నడిచింది అంటే సిగ్గు ప్రభుత్వం సిగ్గుపడాలి. కేసులు ఏమైనా అపరిష్కృతంగా వుంటే తొందరగా పరిష్కారం కావాలని స్పీడీ ఎగ్జిక్యూషన్ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని నేను మనవి చేస్తున్నాను. పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను అపాయింట్ చేయడంలో రెండుసార్లు కూడా పుల్లయ్య అనే వ్యక్తి ఆఫీసులో అసిస్టెంట్‌గా పనిచేసిన వాళ్లను అపాయింట్ చేశారు. ఆయన నేను చెయ్యను అంటే మరలా వాళ్లే 1998లో సి.ఐ.డి. వారికి లెటర్ వ్రాశారు. మీరు ఎవరిచేతనైనా చేయించుకోండి అని మరలా వాళ్లు రిప్లయ్ ఇచ్చారు. మరలా లక్ష్మారెడ్డి అనే వ్యక్తిని అపాయింట్ చేశారు. అతను రావుల చంద్రశేఖరరెడ్డి, ఎం .పి.,గారి బావమరిది. మరి ఇక్కడ న్యాయం జరుగుతుందా సార్? ఈ విధంగా వుండగానే

కేసు ట్రాన్స్‌ఫర్ పెట్టుకున్నారు. ప్రాసిక్యూషన్ వేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. ఎవరికి లేదు? నైతిక విలువలకు సంబంధించిన పరిపాలన ఇది. ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలి. పరిపాలన కేంద్ర బంధువు. సెక్రటేరియట్‌లో మంత్రులు, అధికారులు వుంటారు. ఇక్కడ వున్న మంత్రిగారు తలసాని శ్రీనివాస యాదవ్ తమ్ముడు కేబుల్ ఆపరేటర్‌ను పట్టుకొని పోయి సెక్రటేరియట్‌లో తన్నారని పేపర్లో రావడం జరిగింది. ఆయన జవాబు చెప్పవలసిన అవసరమున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మైసూరా రెడ్డి గారు ఒకటిన్నర గంట నుండి మాట్లాడుతున్నారు, క్లోజ్ చేయండి.

డా.ఎం.వి. మైసూరా రెడ్డి ః సార్ డి.యఫ్.ఐ.డి.వారు జేమ్స్ మేనర్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ డెవలప్‌మెంటల్ స్టడీస్ రిపోర్టు ఇచ్చారు. వారు ఎవరికి ఇచ్చారు. అందులో కరప్షన్స్ గురించి చెప్పాలి. I am going to conclude. ఒకే ఒక నిమిషం జస్టిస్ మీద చెబుతాను.

Mr. James Maner of Institute of Developmental Studies gave a report. " In all the apex systems, major kick backs are received for the award of government contract. This has occurred in recent years in hundred cases of project work in excess of one million dollars. At the middle level pocketing is permitted by higher authorities upto a point. The legislators have been permitted to divert 1/3 of the fraud for some government programmes. Many also take bribes for favours and collaborate in extortions of criminal gangs. The number involved with the gangs is smaller in Utter Pradesh. But it greatly exceeds the average figure in most states. At Sub District Level Offices, poor citizens have to pay substantial bribes for essential permits, documents and good services. This affects heavily on the poor people.

The judiciary in India is genuinely autonomous from the executive but a 'adroit' -- Chief Minister can some times acquire substantial leverage with Justices. Several leading lawyers and retired judges have stressed in interviews that this has happened, as a result of Mr. Naidu's clever handling of the High Court of Andhra Pradesh. He has made very intelligent use of a reliable Advocate General who sets the tone for formal institutional relations with the court and who has won respect and cordiality from justices. He has also carefully cultivated warm ties with justices.

To say this is not to claim that any thing illegal has occurred or that Mr. Naidu controls the High Court -- He does not. But he has substantial influence there. This never manifested itself in day to day matters - about which the Chief Minister cares little. But when the vital interests of the state government are affected by a case before the court, it usually receives support. Mr. Naidu's influence has also grown lately because he was able to use his warm links to the Chief Justice to ensure that two lawyers who were his close allies - some say cronies -- were given seats on the High Court. One of the two was seen as an embarrassing lightweight and both were highly partisan. "

సా . 5 . 50

సార్, నేను ఒక ప్రకటన చూశాను . మీరు ఇచ్చిన సమయంలో ఇంకా మూడు నిముషాలు ఉంది . పులిరాజా వారికి ఎయిడ్స్ వస్తుందా అని, పులిరాజా ఎవరో నాకు అర్థం కావడంలేదు . రోజు ఎడ్వర్టైజ్‌మెంట్ చూస్తాను . మన హోప్స్‌వెల్ అనే కంపెనీ ఉంది . ఆ కంపెనీ దగ్గర అందులో ఇంజనీరింగ్ పవర్ సిస్టం VBC purchased the project from this Engineering Power Systems now Energy Power Systems (EPS) of Canada, who had themslves purchased it from Oakwell in 1997. VBC agreed to pay Rs.6.00 crores in cash and 4% sweat equity to EPS. But there was an oral agreement to pay another Rs.3.00 crores to some parties in Hyderabad. This was confirmed by Mr. M.S.P.Rama Rao, Managing Director of Konaseema EPS Oakwel Power Project and son of Mr. M.V.V.S.Murthy, TDP, MP in his letter dated 25.07.1999 addressed to Mr. James Cassina of EPS Canada. This has been confirmed clearly by Mr. James Cassina of EPS Canada in his affidavit filed in the High Court of Singapore. An extract of the affidavit is attached. This letter will show that the above payment was an underhand payment made to the Big Boss.

Big Boss. Who is this Big Boss Sir? I am sending the letter which was written by M.S.P. Rama Rao, Managing Director which says, 'I am glad to inform that we have completely fulfilled the whole commitment of 30 Million to Big Boss through Mr. T.K.Prasad. I have requested him to confirm the same to the both. Please follow up with Mr. R.K.Murla and T.K.Prasad for getting ECPL amendment approved from the Government of Andhra Pradesh on or before 30th September which is very crucial for this project. The new State Government will come into power thereafter.

ఇంతకీ ఈ బిగ్‌బాస్ ఎవరో తెలిస్తే బాగుటుంది . ఎయిడ్స్ పులిరాజాకి వస్తుందా అని చిన్న కథ చెబుతాను సార్ . ఒక రాజుగారు ఉన్నారు . ఆ రాజుకు బయట గేటు దగ్గర ఒక సైనికుడు ఉన్నాడు. వాడు గల్లా పెట్టె ఒకటి పెట్టుకుని వచ్చేవారి దగ్గర లోపలకు వెళ్లడానికి ముద్ర గుద్ది రూపాయి వసూలు చేసేవాడు కొన్ని రోజులకు రెండు రూపాయలు చేశాడు . అందులో జవానుకు పావలా, అర్థరూపాయి ఖజానా లో వేస్తేవాడు, ఒకరోజు రాజుగారి బంధువులు వస్తే వారిని కూడా రూపాయి అడిగితే, వారు కంప్లయింట్ ఇస్తే రాజుగారు పిలిచి అడిగితే, అతను నిరుద్యోగిని కాబట్టి వసూలు చేస్తున్నాను, చేసిన దాంట్లో ఇంత ఖజానాలో వేస్తున్నాను అని చెప్పాడు . అప్పుడు రాజుగారు నీకు ముద్ర వేసుకోడానికి లైసెన్సు ఇచ్చాను పో నాయనా అని చెప్పారు . ఈ ప్రభుత్వంలో కరప్షన్ లీగలైజ్ అయింది . ఏదైనా డిపార్ట్‌మెంట్ లో కరప్షన్ లేదని అంటే మాకు వారం సమయం ఇచ్చి అసెంబ్లీలో చర్చ చేస్తే నిజంగా అటువంటి డిపార్ట్‌మెంట్ ఉంటే మేము రాజకీయాల నుండి సన్యాసం తీసుకుంటాము . ప్రభుత్వంలో మీరు పర్మినెంట్‌గా ఉండవచ్చు . ఏలేరు స్కాం, తుఫాను బియ్యం, నకిలీ నోట్లు, పనికి ఆహారం పథకం, స్కాలర్‌షిప్స్ స్కాం, కృషి బ్యాంకు, చార్మినార్ బ్యాంకు, వాసవి బ్యాంకు, మదర్ థెరెసా బ్యాంకు, కృషి బ్యాంకు ఇంతవరకు కూడా తేలలేదు .కాకినాడ పోర్టు స్కాం, స్టేషనరీ కొనుగోలు స్కాం, టైమర్ల స్కాం, నకిలీ స్టాంపుల స్కాం, సిఎం రిలీఫ్ ఫండ్ స్కాం , పశుగ్రాసం స్కాం, కిడ్నీ స్కాం, సేల్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ టు ఫారినర్స్, సేల్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ టు లోకల్ పీపుల్ , ఎల్ అండ్ టి సింక్లర్ స్కాం, సిమెంట్ ఫ్యాక్టరీలకు రాయితీల స్కాం, ఎస్‌సిలకు భూమి పంపిణీలో స్కాం, పవర్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రజలకు చార్జీల మోత, ఇంతకు ముందు స్పెక్ట్రం మీద మోయించి లీగలైజ్డు కరప్షన్ చేయించారు . ఈ కుంభకోణాల ముందు ఆ కుంభకోణాలు ఎంత ? దేశం మొత్తం ఏమున్నాయో గానీ ఆంధ్రప్రదేశ్‌లో పేదప్రజల ధనం, గోళ్లూడగొట్టి వసూలుచేసిన ధనంతో ఈ కుంభకోణాలు చేసుకుని బ్రతుకుతున్నారు . ఈ స్కాముల స్వాములకు దణ్ణం, బిగ్‌బాస్ మీరు కాకపోతే మరెవరు ? మీకు బిగ్‌బాస్ తెలియకపోతే తెలుసుకోండి, మాకు సంబంధం లేదు .

శ్రీ జి బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, గత మూడురోజులుగా శాసనసభలో ఒక ప్రధానమయిన విషయం మీద చర్చ జరగాలని చాలా విలువైన సమయం వెచ్చిస్తున్నాము . అయిత, మొత్తం రాష్ట్రంలోనే కాదు, దేశమంతా అట్టుడుకుతున్న స్టాంపు పేపర్ల మీద చర్చ జరగాలని ప్రత్యేకించి విస్తృత ప్రాతిపదిక మీద నేరపూరిత రాజకీయాల గురించి చర్చించాలని కాంగ్రెస్‌పార్టీ తీసుకున్న నిర్ణయం ప్రకారం మనం ఈ రోజు చర్చిస్తున్నాము . ఇది మూడు రకాలుగా చర్చించాల్సిన అవసరం ఉందనినేను భావిస్తున్నాను . ఈ స్టాంపు పేపర్ల కుంభకోణం వలన దేశంలోనూ, రాష్ట్రంలోను జరిగిన నష్టం ఎంత ? దీనిని ఏ విధంగా నివారించాలనే కారణాలు కనుక్కుంటూ ఇదే సందర్భంలో ఒక గౌరవ శాసనసభ్యుడు ఈ స్టాంపుల కుంభకోణంలో ఒక పాత్రధారిగా వచ్చి ఈ మధ్య మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేసిన తరువాత ఆయన ప్రమేయం లేకపోయినా తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి , మూడవది నేరపూరిత రాజకీయాలు ఏ విధంగా ఉన్నాయి దానివలన సమాజానికి జరుగుతున్న నష్టం ఏమిటి , ఇందులో పాత్రధారులు ఎవరు? అసలు కారణాలు చర్చించాలి . చర్చ సారాంశం చూస్తే నాకు అనిపిస్తుంది, కాంగ్రెస్‌పార్టీవారు పెద్ద కొండను త్రవ్వి చిన్న చిట్టెలుకను పట్టే కార్యక్రమం చేపట్టారు అనిపిస్తుంది . కాకపోతే ఒక మంచి జరిగింది . రాజశేఖర రెడ్డిగారు చాలా గౌరవంగా ఆయన గొంతు బాగాలేక, లేక ఏకారణం చేతనో కొంచెం పెద్దమనిషిగారి లాంటి సురేష్‌రెడ్డిగారికి అప్పగించారు . రేపు ఆయనకంటే మేధావి ఆయన శ్రీమతి గారికి ఆ పదవి అప్పగించవచ్చు గానీ , స్టాంపు పేపర్ల కుంభకోణం ఈ దేశంలో అనేక కుంభకోణాలు చూశాము. కుంభకోణం అని పేరే ఉంది . కాంగ్రెస్‌పార్టీ అధికారంలో

ఉన్నప్పుడు దొంగనోట్లు ముంద్రించి చెలామణి చేసిన కుంభకోణం ఆ రోజులలో జరిగింది . ఆ కుంభకోణంతోనే కాంగ్రెస్‌పార్టీ పతనం ప్రారంభమయింది . ఈ రాష్ట్రానికి సంబంధించి మనం స్టాంపు పేపర్ల ద్వారా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమం, స్టాంపులు అంటించే విధానాలు , ఈ మధ్య జరిగిన కార్యక్రమం, మనకున్న విలువైన సమాచారం ప్రకారం ఇదే సభలో ఇక్కడ గౌరవసభ్యులు చర్చించిన విషయం మనం మర్చిపోవద్దు . మైసూరా రెడ్డిగారు, సూర్య నారాయణ గారు, హరిబాబు గారు, ఇతరులు, మిగతా మంత్రులు స్టాంపుల కొరత వలన జరుగుతున్న అనర్థాల ను దృష్టిలో పెట్టుకుని కొన్ని నిర్ణయాలు తీసుకుని అమలుచేయాలని , రెవిన్యూ పోకుండా చూడాలని చర్చ చేశారు . తీవ్ర కొరత వలన నకిలీ స్టాంపులు అమలులోకి రావడం జరిగింది . దీనిని గురించి కేంద్రప్రభుత్వం ఆధీనంలో లోవున్న నాసిక్ ప్రెస్‌కు మరిన్ని స్టాంపులు సప్లయి చేయాలని కోరాము . నకిలీ స్టాంపులు లేకుండా చూడడం కోసం తగిన మార్పులు తీసుకుని రావాలని, ఇదీ సభలో గౌరవసభ్యులు చర్చించి రెవిన్యూ శాఖ ద్వారా అమలుచేయించిన విధానం మనం మర్చిపోవద్దు . మేము కూడా మా కాళ్లమీద నిలబడి జరుగుతున్న నష్టాన్ని తగ్గించడం కోసం, వారు చేస్తున్న ఆరోపణలు తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది . ఈ రోజు వరకు వారు చేసిన ఆరోపణలు, బేస్‌లెస్, ట్రాష్ అంతకంటే ఏమీ లేదు . మేము ఆరోపణలు చేస్తాము . మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతాము, ఆరోపణలు చేయడం మా లక్ష్యం, సమాధానం చెప్పడం మీ బాధ్యతగా భావిస్తున్నారు తప్ప ఆరోపణలు రుజువు చేస్తామని ఏనాడు కాంగ్రెస్‌పార్టీ సభ్యులు ముందుకు రాలేదు .

సా 6.00

దానికి దృష్టాంతం వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిగారు. నేను ఆయనను మూడు విషయాలు అడుగుతున్నాను. ఒకటి – సెక్రటేరియట్‌లో మంత్రిగా మీ సీట్లో మీరు కూర్చుంటే మీమీద తుపాకీ పేల్చి మీ ప్రక్కన వాళ్ల మరణానికి కారణమైన వ్యక్తి కోర్టు బోనులో నిలబడితే, మీరెళ్లి అతనికి శిక్షపడేలా ఎందుకు చేయలేకపోయారు? ప్రత్యక్ష సాక్షిగా ఉండి మీరెందుకు రుజువు చేయలేకపోయారని నేను అడుగుతున్నాను. రెండు – లెఫ్ట్ బ్యాంకు కెనాలు విషయంలో ఇటాచీ పంపుల కుంభకోణమని ఆయన పత్రిక లకెక్కారు. రామారావుగారు ముడుపులు తీసుకుని ఇటాచీ కంపెనీకి ఆర్డర్ ఇచ్చారని చెప్పారు. దానికి కమీషన్ వేస్తే ఆ కమీషన్ దగ్గరకు రుజువు చేయడానికి మీరెందుకు వెళ్లలేదు? ఆరోపణలు చేయడమే నావంతని అన్నారు. మూడు – ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రిగారి మీద హైకోర్టులో దావా వేశారు. ఆయన ఆస్తిపాస్తుల మీద ముందు పేపర్లకెక్కారు. ఆ తర్వాత చాలా ఆరోపణలతో కోర్టులో దావా వేశారు. కాని ఆయన అక్కడ నిలబడలేదు. అన్ని కేసులను విత్‌డ్రా చేసుకున్నారు. వాళ్ల పార్టీ వారే చెప్పారు, ఏదో ఆయన ఈయన కుమ్మక్కు అయిపోయారు, అందుకే కేసులను విత్‌డ్రా చేసుకున్నారని వాళ్ల పార్టీ వాళ్లే చెబుతూ ఆయన మీద నిందలు వేశారు. మేము చెప్పడం లేదు. మీరెందుకు నిలబడలేకపోతున్నారు? ఆరోపణలు చేయడమే మావంతని చెప్పుకుంటే ఎలా? ప్రతిపక్షం గనుక మా ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాం, చెప్పవలసిన వారు మీరు కాబట్టి చెప్పండని అంటూనే మీరు అధికార పక్షం వాళ్లు ఏమీ మాట్లాడకూడదనే విధంగా వ్యవహరిస్తున్నారు.

ఈరోజు కృష్ణ యాదవ్ గారిని మహారాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేసిన మాట యథార్థమే . ఆయన ఒక శాసనసభ్యునిగా ఉన్నారు గనుక, ఆయన మంత్రిగా కూడా పని చేశారు గనుక వారు చెప్పింది యథార్థమని రుజువైతే అది చాలా చాలా తీవ్రమైన నేరం అవుతుంది. ఎవ్వరూ అంగీకరించని విషయమది. వారేపార్టీకి చెందిన వారైనా, వారికి ఏ విలువలున్నా దాన్ని ఎవ్వరూ అంగీక రించరు. దాన్ని దేశద్రోహం క్రింద భావించవలసిన అవసరం ఉంది. మహారాష్ట్ర పోలీసులు ఒక్కటే చెప్పారు. మాకేదైతే కరీంలాలా తెల్గీ సమాచారం ఇచ్చాడో దాని ప్రకారం – ఈ యన డబ్బు డిమాండ్ చేశారు, రెండు పెద్దవి అడిగాడని చెప్పారు. పెద్దవి అంటే ఏమితో తెలియదు కాని ఈ మధ్యనే పత్రికలలో పుంఖాను పుంఖాలుగా వస్తున్న వార్తలు చూసిన తర్వాత, మహారాష్ట్ర నుంచి వస్తున్న వార్తలు చూసిన తర్వాత అర్థం అవుతున్నదేమంటే, వారు చేసే వ్యాపారం దగ్గర నుంచి దందాకి డబ్బులు అడిగా రని, యాభైలక్షల రూపాయలు వసూలు చేశారని , అది టేపులో ఉందని , అందువల్ల ఈయనను ముద్దాయిగా అరెస్ట్ చేశామని చెప్పిన దాన్ని మనం చూస్తున్నాం . అంటే ఆయన ఇక్కడ స్టాంపులు అమ్మారా లేక సప్లై చేశారన్నది ఎక్కడా కనిపించడం లేదు.

సరే, ఏమి చేసినా నేరం నేరమే, నేరం రుజువు కానంత కాలం మేము ఏమీ మాట్లాడలేము. కాని దాన్ని పార్టీకి, ప్రభుత్వానికి ఆపాదించడం భావ్యం కాదు. కాంగ్రెస్ నాయకులు నిన్న పెద్దపెద్ద పోస్టర్లు మెడలలో వేసుకుని వచ్చారు. వారి గత చరిత్ర అలాంటిది. ఒక వ్యక్తి ఏ పార్టీలోనైనా ఉండవచ్చు . ఆ వ్యక్తి చేసిన నేరాన్ని పార్టీ లేదా ఆ పార్టీ నాయకుడే మోయాలా? అని అడుగుతున్నాను. ఈరోజు నేను ఒక విషయం రాజశేఖర్ రెడ్డిగారిని అడుగుతున్నాను. మీ అనుంగు శిష్యులు నిన్న గాక మొన్న మర్డర్ కేసులో వారు ముద్దాయిగా ఎవిడెన్స్ ఇచ్చి తానే చేశానని ఒప్పుకున్న తర్వాత, కోర్టులోకి వెళ్లిన తర్వాత తాను కాదని చెప్పడం జరిగింది. ఆవిధంగా చెప్పడం సహజంగా జరుగుతోంది. అతన్ని పార్టీ నుంచి తొలగించండి, సస్పెండ్ చేయండని ఏఐసిసి నుంచి ఆదేశాలు వచ్చేంతవరకు మీరు తటపటాయించారు. ఏమి చేయాలో తెలియక దిక్కు దివాణం లేకుండా మీరున్నారు. అంటే మీ ప్రమేయంతోటే, మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తేనే ఆయన మర్డర్ చేశారా? అని అడుగుతున్నాను. మీ పార్టీకి, పార్టీ నాయకత్వానికి చెప్పే ఆయన హత్య చేశారా? అని అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పండి, ఆలోచించండి. కనుక ఇది దుర్నీతి. రూ. 32 వేల కోట్ల వరకు కుంభకోణం జరిగిందని పదేపదే అంటున్నారు, అసలు ఎవరు చెప్పారు మీకు ఈ లెక్కలు? హోం సెక్రటరీ గారు ఏమి చెప్పారో ఒకసారి చూసుకోండి. ఆయన చాలా క్లియర్‌గా చెప్పారు. ఇక్కడ ఫేక్ స్టాంపులున్నాయి, ఒర్జినల్ స్టాంపుల సప్లై సరిగా లేదు, తగిన చర్యలు తీసుకోమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు భారత ఉపప్రధానికి, కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తూ దీనిమీద సమగ్రమైన విచారణ చేయించండి, సమగ్రమైన మార్పులు తీసుకరండి , స్టాంపుల సప్లైలో గాని, వాటి మీద కోడ్ వేయడంలో గాని నిర్ణయాలు తీసుకోండని వారిని కోరడం జరిగింది. దాన్ని బేస్ చేసుకుని ఈ విషయంపై సిబిఐ ఎంక్వైరీ వేయమని మన రాష్ట్ర ప్రభుత్వం అడిగింది. కాని కొన్ని రాష్ట్రాలు ముందుకు రాలేదు. ఇదే సభలో అనేక సందర్భాలలో అనేక విషయాల మీద సిబిఐ ఎంక్వైరీ వేయమని డిమాండు చేసిన నాయకులు ఈరోజు ఎందుకు సిబిఐ ఎంక్వైరీ వేయమని వారి ప్రభుత్వాలకు చెప్పడం లేదు? కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, అదే విధంగా మహారాష్ట్రలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఈ అబ్దుల్ కరీం తెల్గీ కర్ణాటక వాసి. 1991 నుంచి అక్కడ కిరోసిన్ కుంభకోణంతో మొదలుపెట్టి అనేక విషయాలలో నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. అక్కడ ఉండే రోషన్‌లాల్ అనే మంత్రితో ఈయనగారికి దగ్గరి సంబంధం ఉంది. ఈయన తమ్ముడు రోషన్‌బేగ్ అక్కడ మున్సిపాలిటీ వైస్‌ఛైర్మన్‌గా, మైనారిటీ సెల్ ఛైర్మన్‌గా పని చేయడం జరిగింది. ఇది ఈ రాష్ట్ర కుంభకోణం కాదు, ఇది కాంగ్రెస్ కుంభకోణం . దేశంలో కాంగ్రెస్ కుంభకోణం జరిగింది, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో వేల కోట్ల కుంభకోణం జరిగింది. ఏదైనా వాటా అందింటే ఈ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి అందిందేమో గాని మా పార్టీకిగాని, తెలుగుదేశం ప్రభుత్వానికి గాని సంబంధం లేదని మనవి చేస్తున్నాను. ఇక్కడ ఆలస్యం జరిగిపోయిందని, నేరాన్ని తొక్కిపెట్టారనే రీతిలో వాదనలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దోషులను అరెస్ట్ చేసి కేసులు పెట్టింది. 1999 నుంచి నకిలీ స్టాంపులు ఆపడానికి తనదైన కార్యాచరణతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇది నేను చెప్పవలసింది కాదు, రేపు రెవెన్యూ మంత్రిగారు వివరాలు చెబుతారు. ఇది 32వేల కోట్ల కుంభకోణం అని అనడానికి బేస్ ఏమిటి? ఇది ఈ రాష్ట్రానిదా? ఈ ఒక్క రాష్ట్రంలోనే జరిగిందా? తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగిందా? ఇది దేశ వ్యాప్తంగా జరిగిందని ఒక ఆరోపణ. దొరికిన స్టాంపుల విలువ మహారాష్ట్రలో రూ. 2500 కోట్ల పైచిలుకు, కర్ణాటకలో రూ. 450కోట్ల పైచిలుకు – అక్కడే రూ. 3వేల కోట్ల స్టాంపులు దొరికాయి. మన దగ్గర దొరికింది తెల్గీకి సంబంధించి ఇతరత్రా రూ. 9కోట్లు అయితే, మహారాష్ట్ర పోలీసులు చెప్పిన మరో రూ. 9కోట్లు కలుపుకుంటే మొత్తం రూ. 18, 19 కోట్ల విలువైన స్టాంపులు దొరికాయన్నారు. అది కూడా సరైనది కాదు. అలాంటివి జరగకూడదని, అలాంటి రాకూడదని మా ఆలోచన కూడా . తెల్గీకి నేరపూరితమైన చరిత్ర ఉందని విస్తృతమైన ఆధారాలున్నాయి, చర్యలు తీసుకోమని కర్ణాటక ప్రభుత్వాన్ని నిలదీస్తే, ఒక మంత్రితో అతనికి దగ్గరి సంబంధాలున్నాయి, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటే వారు ఒక్కటే చెప్పారు . ఎలాంటి చర్యలు అక్కర్లేదని తేల్చి చెప్పారు. ఏమిటి, వాళ్లకు మీకున్న లాలూచీ? మీరు అక్కడ ప్రింట్ చేసి, అక్కడ తయారు చేసి ఈ రాష్ట్రంలో చలామణి చేస్తున్నారే, మీ పార్టీలు అధికారంలో ఉన్న చోట కళ్లు మూసుకపోయాయా? అని అడుగుతున్నాను. ఇక్కడ మా ప్రభుత్వం చర్యలు తీసుకుని నిరోధిస్తుంటే సంబంధం లేని ఆరోపణలు చేస్తున్నారు. ఎకౌంటెంట్ జనరల్ గారి రిపోర్టు ప్రకారం కూడా రియలైజేషన్ దృష్టిలో పెట్టుకుంటే అనుకున్న దానికంటె చక్కగా జరుగుతుంటే మీరెందుకు ఆరోపణలు చేస్తున్నారు? కేవలం తెలుగుదేశం ప్రభుత్వాన్ని, నాయకత్వాన్ని అభాసుపాలు చేసే కార్యక్ర

మాన్ని మీరు ఎన్నుకున్నారు.  అంతకు ముందు కర్ణాటకలో విచారణ చేశారు కదా, మహారాష్ట్రలో విచారణ చేశారు కదా అప్పుడు కృష్ణ యాదవ్ పేరు ఎందుకు రాలేదని అడుగుతున్నాను.  అక్కడ మీ పార్టీ అధికారంలో ఉంది,  ఆరోజు ఎందుకు ఆయన పేరు రాలేదు?  నాలుగవ నెలలో దొరికిన ఒక టేపు ఆధారంగా  వారిద్దరి సంభాషణ ఆధారంగా  ఆయన డబ్బు తీసుకున్నారని  వాద నలు వచ్చిన తర్వాత మాత్రమే కృష్ణయాదవ్ పేరు  బయటికి వచ్చింది కదా, అలాంటపుడు  ఈ తెలుగుదేశం పార్టీకి, ప్రభుత్వానికి ఎలా సంబంధం ఉంటుందని మాట్లాడుతున్నారో చెప్పాలని కోరుతున్నాను.   సెసిఫిక్‌గా difference is there.  Variation ఒక సారి చూడండి.  కేంద్ర సెక్రటరీ గోపాలస్వామి చెప్పిన దాని ప్రకారం  సుమారుగా  రూ. 7వేల కోట్ల నుంచి  రూ. 32 వేల కోట్ల వరకు  ఉండవచ్చని అన్నారు," **ఉండవచ్చని** "  మాత్రమే అన్నారు.

సా.6.10

కాని పాపం మరి కాంగ్రెస్ నాయకులు అర్జెంట్‌గా పాంప్‌లెట్స్, పోస్టర్స్  'ఇంటింటికి మా ఇంటికి' అని ప్రచారం మొదలు పెట్టారు.  రు. 32 వేల కోట్లు ఆంధ్రదేశంలో జరిగినట్లు దానికి చంద్రబాబు నాయుడు గారు కారణమైనట్లు, తెలుగుదేశం పార్టీ కారణమైనట్లు పాపం రాజశేఖర రెడ్డి గారి శిష్యులు ఇంటింటికి తిరిగారు. మేము 'నాయనా మీరు బాగున్నారా, లేదా, మీ సమస్యలు ఏమిటి, మీరు ఏమైనా ఇబ్బంది పడుతున్నారా' అన్న వివరాల కొరకు ఇంటింటికి తిరిగాము.  మా ఇంటికి రండి అని టివి లో ఒక కార్యక్రమం వస్తుంది.  పాపం దానిని వీరు కాపీ కొట్టారు.  ఇంటింటికి తిరిగి పాంప్‌లెట్స్ పంచారు.  ప్రజా సమస్యలను అడగలేదు.  ప్రజా సమస్యల గురించి పట్టించుకోలేదు.  ప్రజా సమస్యలను పట్టించుకునే ఆచారం వైపు వారు పోలేదు.  అది ఉండి ఉంటే వారు అటు వెళ్లి ఉండేవారు కాదు.  మేము ఇక్కడ ఉండేవారం కాదు.  మేము అదే చెబుతున్నాము.

(అంతరాయం)

కాజశేఖర రెడ్డి గారు పాద యాత్రలకు వెళ్లే ముందు కర్నాటక వెళ్లారేమో – అయ్యా ఆరోపణలు ఎలా ఉంటాయో చెబుతున్నాను. పాదయాత్రలకు కావలసిన మూటలు తెచ్చారని బహుశా ఈ కుంభకోణంలో నుంచి తెచ్చారని బయట కంజలు అనుకుంటున్నారు.  రాజశేఖర రెడ్డి గారు దానికి కూడా సమాధానం చెప్పాలి.  ఆరోజు ల్యాంకో రాజగోపాల్ గారిని చాలా కామెంట్స్ చేశారు.  పాపం ఆయన పక్కలోనే ఉన్నారు ఆ రోజున.  ఆయన ఎ.సి బస్‌లోనే ఈయన శయనం.  రాజగోపాల్ ఇప్పుడు చాలా నీతిమంతుడు.  గొప్పవాడు. ఆయనకు.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:–మీరు ఏమైనా మాట్లాడుకోండి.  మీరు ఏది మాట్లాడినా పెద్ద పట్టించుకోవలసిన పని లేదు. ఎందుకంటే దానిలో పట్టించుకోవలసింది ఏమీ ఉండదు.  కాని పాద యాత్రలలో ఏ.సి బస్‌లు అని మాత్రం మాట్లాడవద్దు. బాగుండదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– అయ్యా పత్రికల కట్టలు తెచ్చి మీకు ఇస్తాను.

శ్రీ ఎన్.దివాకర రావు:– నీకేమి తెలుసు?

(అంతరాయం)

ఎ.సి బస్‌లో వెళ్లారని రుజువు చేయండి.  మేము రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాము.  మీరు రాజకీయం చేయవద్దు.  ఏమి చెబుతున్నారు మీరు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు అవకాశం వచ్చినప్పుడు మీరు మాట్లాడుదురు. కూర్చోండి. ప్లీజ్.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– పాపం దివాకర రావు గారికి అంత ఆవేశం ఎందుకో తెలియడం లేదు. రాజగోపాల్ గారిని గురించి ఇదే సభలో రాజశేఖర రెడ్డి గారు అనేక కామెంట్స్ చేశారు. అదే రాజగోపాల్ గారు మీ చంకలోనే ఉన్నారు. మీ పక్కనే ఉన్నారు. మీ కోసం తెచ్చారో, ఆయన కోసం తెచ్చారో ఏ.సి బస్, వంటకాలు తెచ్చారో నాకు తెలియదు.

శ్రీ డి నాగేందర్:–పాయింటాఫ్ క్లారిఫికేషన్ సర్. బుచ్చయ్య చౌదరి గారు చాలా సీనియర్ మెంబర్. మీరు అర్థం చేసుకోవాలి. ల్యాంకో గాని, ఇతర పవర్ ప్రాజెక్టుల విషయంలో గాని మా నాయకుడు చాలా విషయాలు చెప్పారు. మీరు ఏదీ పరిగణనలోకి తీసుకోలేదు. బాధ్యతగల అపోజిషన్‌గా చాలా నెంబరాఫ్ కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇచ్చాము. They never took them into confidence. అది మీకు అవసరం లేదు. పాద యాత్రలో వారు చేసినటువంటి ప్రజా ప్రస్థానంలో ప్రజలు స్పాంటేనియస్‌గా ఎంతోమంది నడిచారు. అందులో రాజగోపాల్ గారు నడిచారు. It does not mean that ఆయన భుజాన ఎత్తుకుని తిరగ లేదు. రాజగోపాల్ గారు ప్రజా ప్రస్థానకు ఇంప్రెస్ అయ్యి జాయిన్ అయ్యారు. వారు కూడా పాద యాత్రలో వీరు ఎక్కడ పడుకుంటే అక్కడ పడుకున్నారు. ఎ.సి బస్ ఎక్కడా వాడలేదు. ఫర్ యువర్ కైండ్ ఇన్‌ఫర్మేషన్ చెబుతున్నాను. దయచేసి పాద యాత్రల గురించి మాట్లాడకండి. అది ప్రజలను ఎంతగా ఆకర్షించిందో ప్రజలు చెబుతారు అవసరం అయినప్పుడు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– అధ్యక్షా, నేను ఏమీ రాజశేఖర రెడ్డి గారు మండుటెండలో కష్టపడలేదు అనలేదు. కష్టపడ్డారనే నేను అన్నాను. ఎవరైనా తప్పదా. రాజకీయ భవిష్యత్తు కోసం, అవసరాల కోసమో, లేక ప్రజల కోసమో వెళ్లవలసిన అవసరం ఎవరికైనా ఉంది. ఎవరికైనా, ఏ పార్టీకైనా ఉంట ఉంటుంది. ఆనాడు రామారావు గారు కూడా వెళ్లారు. అలాగే ఈయనా వెళ్లి ఉండవచ్చు. నేను తప్పు పట్టడం లేదు. అందువల్ల మీరు అనవసరంగా రు.32 వేల కోట్లు ఈ రాష్ట్రంలో నష్టం జరిగింది అన్న తప్పుడు అవగాహన ప్రజలలో తీసుకువెళుతున్నారు, అది తప్పు అని చెప్పి చెప్పడమే నా ఉద్దేశ్యం. పత్రికలలో రోజూ వార్తలు వస్తున్నాయి. మీ గురించి, నా గురించి, మన అందరి గురించి వస్తూనే ఉన్నాయి. పత్రికలు ఇవ్వాళ సర్క్యులేషన్ రేస్‌లో ఉన్నాయి. సర్క్యులేషన్ రేస్ కోసం రకరకాలుగా కధనాలు వస్తున్నాయి. పత్రికలలో వచ్చిన వార్తలు అన్నీ తప్పు అని నేను అనను. అంతమాత్రాన అంతా కరక్టు అని చెప్పను. పత్రికలు వారు ఇవ్వాళ వార్తలు సృష్టిస్తే కాని సర్క్యులేషన్ పెరిగే పరిస్థితి కానరావడం లేదు. అందుకని ఒక పత్రికను మించి మరొక పత్రిక మసాలాలు దట్టిస్తుంటే అవే వాస్తవాలు, దాని ప్రకారంగా ఆన్సర్‌చెప్పమంటే ఏ ప్రభుత్వం చెప్పలేదు అని మీ అందరికీ మనవి చేస్తున్నాను. అధ్యక్షా, మేము చూశాము. రకరకాలుగా చీరాలలో స్వీట్స్ పంచారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఊరేగింపులు చేశారు కాంగ్రెస్ వారు. నేను అడుగుతున్నాను. ఏ ఆధారంగా ప్రచారం చేశారు? మా ముఖ్యమంత్రి గారికి చెప్పవలసిన అవసరం లేదు. పార్టీ ప్రమేయం లేకుండా, నాయకుల ప్రమేయం లేకుండా, రకరకాల కధనాలు వస్తున్నప్పుడు పార్టీ అధ్యక్షుడికి ప్రమేయం లేదని చెప్పవలసిన అవసరం పార్టీ అధ్యక్షుడికి, మంత్రికి ఉందా, లేదా మీ ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే, బ్యానర్స్ కడితే, పోస్టర్స్ వేస్తే, పాంప్‌లెట్స్ వేస్తే పత్రికలలో ఎంతో ప్రచారం చేస్తుంటే వాటిని తిప్పి కొట్టవలసిన అవసరం మాకు లేదా? అందుకే పార్టీ తరఫున, పార్టీ నేత స్పష్టంగా చెప్పారు. పేపర్లలో ఉన్న సమాచారం ప్రకారం ఎవరికీ సంబంధం లేదు. అతను కూడా స్టాంపులు ముద్రించాడా, అమ్మాడా అని సంబంధం లేదు. స్టాంపులు అమ్ముకోవడానికి అతను డిమాండ్ చేసినట్లుగా వస్తూ ఉంది. దానికి ఆయన కూడా శాసన సభ్యుడిగా ఉంటూ, తెలిసి కూడా చేయడం తప్పు కనుకనే పార్టీ చర్యలు తీసుకుంది. నేరు రుజువు అయ్యేదాకా అతనిని సస్పెండ్ చేసి, డిస్మిస్ చేసింది తెలుగు దేశం పార్టీ. కాంగ్రెస్ అలా చేయలేదు. హత్య చేసిన వారిని ప్రోత్సహించగలిగింది. హత్యలు చేసిన వారికి యావజ్జీవ శిక్ష పడినా సెంట్రల్ జైలుకు వెళ్లి కూర్చుని బాగా చూడండి. మాంసం పెట్టండి. సిగరెట్లు అందించండి అని చెప్పి వచ్చే నైజం మా తలుగు దేశం పార్టీకి లేదు. అనేక నేరారోపణలు కలిగిన వారిని వెంట పెట్టుకుని తిరగడం కాంగ్రెస్ పార్టీకి ఉంది కాని తెలుగుదేశం పార్టీకి లేదు.

అధ్యక్షా, వేశారు లిస్ట్. 20 మంది అన్నారు. నేను అడుగుతున్నాను. ఒక చోట ఒక అధికారి అవినీతికి పాల్పడి లబ్ధిదారులకు సహాయం అందించకపోతే నీవు ఎందుకు లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయడం లేదూ, ఎందుకు లంచం అడిగాను అన్నందుకు ఒక కేసు పెడితే నల్లమల్లి మూలా రెడ్డి ఒక రౌడీషీటర్ వీరు చెప్పే లెక్క. భాస్కర రామారావు, రౌడీషీటర్ మీరు వేసే లెక్కలలో లెక్కవేసి చెబుతున్నారు.

శ్రీ డి. నాగేందర్:– వుయ్ నెవర్ సెడ్.

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– పత్రికలలో వస్తున్నాయి. వచ్చిన దానికి నేను చెబుతున్నాను. మీరు అదే రుజువుగా చూపిస్తున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, వెరీ క్లియర్. ఈ రాష్ట్రానికి సంబంధించి ఈ కుంభకోణాలకు, ఈ స్కాములకు సంబంధం లేదు. ఎవరైనా దందాగిరి చేయడం పాపం నాగేందర్ గారికి బాగా తెలుసు. హైదరాబాదు చుట్టుపక్కల దందాలు ఎలా చేస్తారో పాపం ఆయనకు చాలా అనుభవం. రాష్ట్రంలో చాలా చోట్ల లేవు అని అనను. రాష్ట్రంలో అనేక చోట్ల ఉండవచ్చు. కాని రాష్ట్రంలో హైదరాబాద్‌లో ల్యాండ్ గ్రాబింగ్ ఎలా చేస్తారో, దందాలో డబ్బులు ఎలా వసూలు చేస్తారో వారికి అనుభవం కనుక నేను చెబుతున్నాను. అలాగే కృష్ణాయాదవ్ కూడా చేశాడేమో అని అనుకుంటున్నాను. విచారణలో ఎలాగూ వస్తుంది. వేచి చూద్దాము. ఇప్పుడు కూడా లై డిటెక్టర్ పెట్టారు. కాకపోతే పాపం మీరు కూడా ఏదో ఒక రకంగా తెలుగు దేశం వారు ఇంకా ఉండకపోతారా అని చూసుకుంటున్నారు. మహారాష్ట్ర, కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వాల నుంచి మీ ప్రయత్నాలు మీరు చేసుకుంటారు. సరైన పద్ధతిలో మేము ఉన్నాము. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఫేక్ నోట్స్ విషయంలో, ఫేక్ స్టాంప్స్ విషయంలో సరైన పంథాలో తీసుకుని అమలు చేస్తున్నారు. ఏదైతే బార్ కోడింగ్ మీరు చెబుతున్నారో కేంద్ర ప్రభుత్వాన్ని ఇన్‌సిస్ట్ చేసి ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఉంది. ఇది కాకుండా చాలా టెక్నాలజీ మారింది. ఎలక్ట్రిక్ టెక్నాజీ వచ్చింది. అలాగే ఫేక్ నోట్స్ విషయంలో సరైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఇందాకే చెప్పారు. మైసూరా రెడ్డి గారు లేరు. బయటకు వెళ్లినట్లున్నారు. ఆయన డాక్టరు. రాజశేఖర రెడ్డి గారి లాగానే మంచి ప్రాక్టీస్ చేస్తుండే వారు. కాని ఎందుకో ఆ సైడ్ మానేసి క్రిమినల్ లా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎందుకంటే ఆయన చుట్టూ వాతావరణం ఆ విధంగా ఉంది. అవసరం ఆ విధంగా ఉంది కనుక మాకైతే తెలియదు––

శ్రీ కడియం శ్రీహరి:– ఎన్విరాన్‌మెంటల్ ఇన్‌ఫ్లుయన్స్.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:– ఎన్విరాన్‌మెంటల్ ఇన్‌ఫ్లుయన్స్ అని మా మంత్రి గారు చెబుతున్నారు. బహుశా అదే కావచ్చు. ఈ విధంగా ఆయన చుట్టుపక్కల వాతావరణం నేరపూరిత రాజకీయం చుట్టూ ఉంది కనుక ఆయన తప్పనిసరిగా ఈ క్రిమినలైజేషన్‌లా మీద ప్రాక్టీస్ చేస్తున్నారు అనిపిస్తున్నది.
సా.6.20

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: కం. : ఆవిధంగా కడప జిల్లా రాజకీయాలలో ఆయనకు అవసరమైనది. అందుకనే రామసుబ్బారెడ్డిగారిని పట్టించారు. ఎక్కడా గొడవలుపడే మనిషి కాదు, సింపుల్‌గా ఉండే మనిషి . ఆయనమీద ఆరోపణలు వచ్చాయి. కేసు నడుస్తోంది. ఆయన చిన్నాయన శివారెడ్డిగారిని ............................

(అంతరాయం)

అధ్యక్షా, వారు గన్‌మెన్‌ను అడిగారు. ఇదే సభలో శివారెడ్డిగారి ప్రాణానికి ముప్పు ఉందని, ఆయనకు రక్షణ కల్పించండనిచెప్పి ఎన్.టి. రామారావుగారు ప్రతిపక్షనేతగా కోరారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉంది. రక్షణ కల్పించకపోయినప్పటికీ ఆయన పెళ్లికి వెళ్లారు. మా సూర్యనారాయణరాజుగారు కూడా ప్రక్కన ఉన్నారు. ఒక మిత్రుడు పెళ్లికి వెళ్లిన ఆయనను దారుణంగా బాంబులువేసి హైదరాబాదు నడిబొడ్డున చంపేశారు. కడప జిల్లాలో ఆయనను తప్పించితే తప్ప రాజకీయ మనుగడ ఉండదని భావించి ఆయన కుమారుడిని కూడా చంపివేశారు. రామసుబ్బారెడ్డిగారు ఆయన కుటుంబం తరపున వచ్చి ఈరోజు ఇక్కడ షైన్ అవుతున్నారు కాబట్టి ఆయనను కూడా తప్పిస్తే సరిపోతుందని చెప్పి బహుశా మా మిత్రులు రామసుబ్బారెడ్డిగారి మీద ధ్వజంఎత్తుతున్నారు. ఆయన నేరం చేశారో, లేదో, ఆయన వ్యాపకం ఏమిటో తెలిసి కూడా ఈ తప్పుడు ఆరోపణలు చేయటం సరైన విధానం కాదు. జరగనీయండి. మీరు నాన్చుతున్నారు. మీరు కోర్టుకు వెళ్లరు. కోర్టులు మార్చమంటారు, న్యాయమూర్తిని మార్చమంటారు, పి.పి.లను మార్చమంటారు. అన్నీ మీ ఇష్టం. మీకు అనుకూలమైన వారు వచ్చేదాకా ఆపారు. మీరు కోర్టు వాయిదాలు వేయించుకుంటే వెళ్లిపోతే 13 ఏళ్లుకాదు, 20 ఏళ్లు అయినా పట్టకుండా ఉంటుందా? వాయిదాలు వేయించేదీ వారే, మరలా మంత్రిగారిని తీయలేదని అడిగేదీ వారే. కనుక ఈ తప్పుడు విధానం సరైనది కాదు. మైసూరారెడ్డిగారూ, మంచివారిని దయచేసి బ్రతకనీయండి బాబో అని బ్రతిమిలాడుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: నేను ముందే చెప్పాను. రామసుబ్బారెడ్డి ఇంజనీరు, ప్రతిభావంతుడు. ఆయనకు ఆ కళంకం తొలగించండి బాబో అని నేను చెప్పాను. నిన్న కూడా ''వకీలు'' అని లా మినిష్టర్‌గారు చెప్పారు. ''వకీలు'' అంటే వక్రబుద్ధి మానుకోవయ్యా, న్యాయమంత్రిగా న్యాయమైన సలహా ఇవ్వు , మంచి సలహా ఇచ్చి ఆయనను గట్టున పడవెయ్యి అన్నాను. రామసుబ్బారెడ్డిగారు కూడా మరుసటిరోజునుండి సెక్యూరిటి అడుగుతున్నారు. ఆయన ఉన్న ఫలాన అడిగినప్పటికీ ముఖ్యమంత్రిగారిని సెక్యూరిటి ఇచ్చే విషయమై అడగాలి కదా? దివాకరరెడ్డిగారు సాక్ష్యం ఉన్నారు సార్. అంతకుముందు నాలుగు తుపాకులకు లైసెన్స్‌లు ఇవ్వమంటే ఇస్తానని కూడా చెప్పాను. నేను ఆయన మంచే కోరుకున్నానుగాని చెడు కోరుకోలేదు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: మీరు గతంలో చాలా ఆరోపణలు చేశారు. రాజశేఖరరెడ్డిగారు ఇష్టం వచ్చినట్లు రౌడీలకు, హంతకులకు తుపాకులు ఇప్పించారని ఆ రోజు ఆయనపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేశారు. ఆఖరకు పొరుగు రాష్ట్రం వారికి కూడా ఇప్పించారని మీరు ఆరోపణలు చేశారు. అప్పుడే మరచిపోతే ఎట్లా? మీ వైవిధ్యాలు లేక వాస్తవాలు మాకు అనవసరంగాని రాష్ట్రంలో రౌడీ రాజ్యం లేకుండా చేయవలసిన అవసరం ఉన్నది.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ..............

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: నన్ను మాట్లాడనీయండి సర్. మైసూరారెడ్డిగారూ, ఒక్క మాట మాట్లాడానా? నేను కరెక్ట్‌గానే పోతున్నాను. నన్ను సరిగా పోనీయండి, అంతే చాలు. అధ్యక్షా, ఈ స్కామ్‌లకు సంబంధించిన ప్రధానమైన నేరకేంద్రాలు మహారాష్ట్ర, కర్ణాటకలు. ప్రధానమైన ముద్దాయిలు అంతా అక్కడే ఉన్నారు. కర్ణాటకలో 1991 నుండి నేరప్రవృత్తిలో ఉన్న తెల్గీని చంకలోపెట్టుకున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు అక్కడ ఏ చర్యలూ తీసుకోలేదు. కోర్టులు ఏదో ఒక రోజు బెయిలు ఇస్తాయి. బెయిల్

ఇచ్చిన తరువాత నువ్వు ఎం దుకు బెయిల్ ఇచ్చావంటే ఎట్లా? ఈరోజు హత్య చేసినవారు బెయిల్ తీసుకుని బయటకు రావటంలేదా? కళ్ల ఎదుట పట్టపగలు రోడ్డు మీద పొడిచిన వారికి బెయిల్ వస్తుంది. వారు కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకోవటం లేదా? దానికి మీరు ఏదో చేశారని చెప్పటం న్యాయమా? నాకు క్రిమినల్ లా మీద, క్రిమినల్ యాక్ట్ మీద సరైన అవగాహన లేదు. సి.బి.సి.ఐ.డి. మాన్యువల్ ప్రకారం డైరెక్ట్‌గా వారు ఏ కేసైనా టేకప్ చేసే అధికారం ఉందా, లేదా? పోలీసు ఉన్నతాధికారులకు టేకప్ చేయమని చెప్పగలిగే అధికారం ఉన్నదా, లేదా? ప్రభుత్వమే రిఫర్ చేయగలిగే అధికారం ఉందా, లేదా? మీరు ఒక్కసారి తెలియచెప్పాలి, నాకు అవగాహన లేదు. బహుశా మీరు బాగా చదివి ఉంటారు కాబట్టి నాకు తెలియచెప్పాలి. నాకు తెలిసినంతవరకు ఏదైనా స్మగ్లింగ్ విషయంలోగాని, ఇలాంటి ఫేక్ నోట్స్ విషయంలోగాని, ఇలాంటి కేసుల విషయంలోగాని సి.బి.సి.ఐ.డి. వారికి డైరెక్ట్‌గా కేసు టేకప్ చేసే అధికారం ఉందనే విషయంలో నాకు స్పష్టమైన అవగాహన ఉన్నది. ఆ ప్రకారము సి.బి.సి.ఐ.డి. టేకప్ చేయటం జరిగింది. ఆ తరువాత కేసు డెప్త్ ప్రకారం నేరం ఇతర రాష్ట్రాలలో కూడా జరిగి ఉన్నందువల్ల కేంద్రప్రభుత్వ అధీనంలోని సి.బి.ఐ.ను ఎంక్వైరీ చేయమని రాష్ట్రప్రభుత్వం కోరింది.

మన రాష్ట్రంలో ఆలస్యం జరిగిందన్నారు. స్టాంప్స్ నకిలీవా, అసలైనవా అనే విషయం తెలియచెప్పాల్సిన బాధ్యత నాసిక్‌లో ఉన్న కార్యాలయంపై ఉన్నది. మనవద్ద ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌వలే నాసిక్‌లోని ప్రింటింగ్ ప్రెస్‌వారు దానిని వెరిఫై చేసి చెప్పాలి. అక్కడ జరిగిన ఆలస్యానికి కూడా మీదే బాధ్యత అని రాష్ట్ర ప్రభుత్వాన్ని అనటం సరైన విధానం కాదు. ఫేక్ నోట్స్‌కు సంబంధించిన కుంభకోణం మొత్తం ఈ రాష్ట్రంలోనే పెద్దయెత్తున జరిగిందనే వాదన కూడా సరైనది కాదు. రాష్ట్ర ప్రజలకు ఒక్క విషయం మనవిచేయదలచాను. వీరు చెప్పేది అంకెల గారడీ తప్ప మరొకటి కాదు. ఇదంతా ట్రాష్ అని నేను మొదటనే చెప్పటం జరిగింది. కృష్ణయాదవ్‌గారికి కూడా మేము క్లియర్‌గా చెబుతున్నాము. రేపు మహారాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీ చేస్తే , లేక కర్ణాటక ప్రభుత్వం ఎంక్వైరీ చేస్తే ఆ రిపోర్ట్ రానీయండి. మన రాష్ట్రానికి సంబంధించి ఈ విషయాన్ని సి.బి.ఐ.కు అప్పగిస్తున్నాము కాబట్టి వారి విచారణ కూడా రానీయండి. ఇందులో ఎవరు బాధ్యులో శిక్ష అనుభవించకతప్పదు.

రాజకీయాలలో నేరప్రవృత్తిగురించి మాట్లాడాలంటే చాలా డెప్త్‌కు వెళ్లవలసిన అవసరం ఉన్నది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ దేశంలో రాజకీయవ్యవస్థ భ్రష్టుపట్టి పోతోన్నదని, దీనిని సమూలంగా మార్చాలని ఆరోజు పెద్దలు సూచించారు. నిన్న హరిబాబుగారు కూడా చెప్పారు. మహాత్మాగాంధీగారు జాతీయ కాంగ్రెస్‌ను వైండప్ చేయమన్నారు. ఇది జాతీయ కాంగ్రెస్ అని పొరపాటున కూడా అనవద్దు. స్వాతంత్ర్య పోరాటంలో పోరాడిన మహామహులందరూ కాలగర్భంలో కలసిపోయారు. రామారావుగారు చెప్పేవారు, వీరంతా క్రొత్త కాంగ్రెస్‌వారు. నేను అనలేదు. ఆ కాంగ్రెస్ వేరు. ఈ కాంగ్రెస్‌లో స్వాతంత్ర్యం తరువాత అవకాశవాదం పెరిగిందని, కుట్రలు, కుతంత్రాలు, దోపిడీ వ్యవస్థ పెరిగిందని, కాంగ్రెస్‌ను రద్దుచేయాలని, ఎవరికి వారు వేరొక పార్టీల రూపంలో రండని గాంధీగారు చెబితే చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకోవాలన్న దుగ్ధతో ఆరోజు కాంగ్రెస్‌ను రద్దుచేయకుండా ఈ కాంగ్రెస్ నాయకులు కొనసాగించారు. ఎన్నో కాంగ్రెస్‌లు వచ్చాయి. రాజశేఖరరెడ్డిగారు ఆయన జీవితాన్ని కాంగ్రెస్ (ఆర్)లో స్టార్ట్ చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ (ఐ)లోకి వచ్చారు. కాంగ్రెస్ (ఐ), కాంగ్రెస్ (ఎస్), కాంగ్రెస్ (బి),కాంగ్రెస్ (ఎ), కాంగ్రెస్ (ఆర్), ఇంగ్లీష్‌లో ఎన్ని అక్షరాలు ఉన్నాయో అన్ని కాంగ్రెస్‌లు ఈ దేశంలో పుట్టుకువస్తున్నాయి, కాలగర్భంలో కలసిపోతున్నాయి. దానికి కారణం ఏమిటి?

శ్రీ టి. సీతారాం: గౌరవ శాసనసభ్యులు బుచ్చయ్యచౌదరిగారు.................

శ్రీ జె. రామ్మోహనరావు: బెల్ట్ షాప్‌లగురించి చెబుతున్నారా?

శ్రీ టి. సీతారాం: అది కూడా రేపు చర్చకు వస్తుంది, మాట్లాడదాం రామ్మోహనరావు. ఆ బెల్ట్ షాప్స్‌లో ఎవరెవరి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉన్నదో మనం మాట్లాడుకుందాం. అది కూడా రేపు చర్చకు వస్తుంది కదా మాట్లాడదాం. ఎందుకు తొందరపడుతున్నారు? I am ready. మేము రెడీగా ఉన్నాము. మీరు గాభరాపడవద్దు. రామ్మోహనరావు, తరువాత మాట్లాడుకుందాంలే. కాంగ్రెస్‌పార్టీగురించి చెప్పాలి. అది అనేక రూపాంతరాలు చెందింది. ఈ దేశ ంలో స్వాతంత్ర్యోద్యమ పోరాటాన్ని నడిపించిన భారతీయ జాతీయ కాంగ్రెస్‌పై ప్రతిఒక్కరికి హక్కు ఉన్నది. మేమెవరమూ కాదనటంలేదు. కాని నేను ఏమంటున్నానంటే భారతీయ జాతీయ కాంగ్రెస్‌కు మహాత్మాగాంధీ సారధ్యం వహించారు. తరువాత జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, సంజయ్‌గాంధీ, రాజీవ్‌గాంధీలు సారధ్యం వహించారు. నేనెందుకు అంటున్నానంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌నుండి ఇందిరాగాంధీ కాంగ్రెస్ వచ్చింది. అది ఈరోజు ఇటాలియన్ కాంగ్రెస్‌గా మారుతుందనే బాధ తప్ప అంతకంటే మరొకటి కాదు. కాంగ్రెస్ పార్టీకి పట్టిన పరిస్థితి ఇది అని చెప్పటానికి ప్రయత్నం చేస్తున్నాను తప్ప అంతకంటే మరొకటి కాదు.
సా.6.30

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : బుచ్చయ్య చౌదరిగారూ కన్‌క్లూడ్ చేయండి. నలభై నిమిషాలయిపోయింది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, నిన్న హరిబాబుగారు కూడ రిఫెర్ చేశారు. On 12th January, 1948, a few days before his assassination, Gandhiji at a prayer meeting at Sevagram Ashram, Wardha referred to a letter he had received from an age old friend from Andhra Pradesh, Sri Konda Venkatappaiah Pantulu. It was referred to by my friend Hari Babu Garu. Among other things, the letter mentioned that several of the Congress MLAs and MLCs. are following the policy of "Make hay while the sun shines". Making money by the use of influence or even to the extent of obstructing the administration of justice in the criminal courts presided over by the Magistrates. Even the District Collectors and other revenue officials do not feel free in the discharge of their duties on account of the frequent interference by the MLAs and MLCs. A strict and honest officer cannot hold his position for false reports that are carried against him to the Ministers who usually lend their ears to these unscrupulous self-seekers. అలా పద్ధతి అంతా మారిపోయి, కుంభకోణాల మయమైపోయి, ఈ దేశాన్ని సర్వ నాశనం చేసి, అధికారం నుండి తొలగి, పాపం ఇక్కడకు వచ్చారు. మళ్లీ అధికారంలోకి రావాలంటే ఈ దేశ నాయకులు పనికి రావడం లేదు. ఈ దేశంలో పౌరసత్వం పొంది, ఈ గడ్డ మీద పుట్టిన వాడు పనికి రారు కాబట్టి, అరువు తెచ్చుకునే ఖర్మ కాంగ్రెస్ పార్టీకి పట్టిందంటే అది ఈ దేశ దుర్గతి అని భావించాలా, లేక తిరిగి బ్రిటిష్ వాళ్ల రోజులు మళ్లీ దాపురించాయని భావించాలా అర్థం కావడం లేదు. అధ్యక్షా, కాంగ్రెస్ వాళ్లు కుంభకోణాల గురించి చెపుతున్నారు......

(శ్రీ జె.రామ్మోహనరావు, శ్రీ డి. నాగేందర్‌ల నుండి అంతరాయం )

ఈ రాష్ట్రం, ఈ దేశం అభివృద్ధి చెందకపోవడానికి కారణం ఏమిటి? మితిమీరిన నిరక్షరాస్యత, దారిద్ర్యం, నిరుద్యోగం, తీవ్రవాదం, అసంతృప్తి. వీటన్నింటికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా? పంజాబ్‌లో భింద్రన్‌వాలేను సృష్టించింది ఎవరు, దాని ఫలితం అనుభవించింది ఎవరు అని అడుగుతున్నాను. భింద్రన్‌వాలేను సృష్టించి, టెర్రరిజాన్ని పాదుకొల్పి, మరల వాళ్ల తుపాకీ గుళ్లకే పాపం వాళ్ల నాయకురాలు బలైపోయారు. ఈవేళ ఎల్‌టిటిఇను ప్రోత్సహించింది ఎవరు, ఎవరు దాని ఫలితాలు అనుభవించారు, ఎవరు నష్టపోయారు? ఇలాంటి తీవ్రవాదాన్ని సృష్టించింది వాళ్లే, పోషించింది వాళ్లే . దేశాన్ని నష్టపరిచింది వాళ్లే . వాళ్ల హయాంలో అక్షరాస్యత సాధించబడలేదు. ఎందుకంటే మనం వేసే విత్తనం సరిగా ఉండాలి. విత్తనాలు సరిగా వేయలేదు. అన్నీ పుచ్చు విత్తనాలే వేశారు వారి స్వార్థం కోసం . అందుకే ఈ దేశం అష్ట వంకర్లు పోయి, అష్టకష్టాలు పాలైపోతున్నది. ఎన్ని కుంభకోణాలు? కుంభకోణాల గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతుంటే, దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది తప్ప మరొకటి కాదు. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో it was started in 1957. షేర్ల కుంభకోణం, అందులో హర్షద్ మెహతా ఎవరండీ? ఎవరి

హయాంలో జరిగిదండీ? పాపం ఆనాడు ఆయన గురువు ముంద్రా అప్పటి ఆర్థిక మంత్రి టి.టి. దగ్గరకు పోయారు కాంగ్రెస్ పార్టీ తరఫున. ఆ రోజున ఫెరోజ్ గాంధీగారే చెప్పారు...........

(కాంగ్రెస్ పార్టీ గౌ.సభ్యుల నుండి అంతరాయం )

ఖేతాన్ పరేఖ్ ఎవరండీ? ఈ నగర్‌వాలా ఎవరండీ .......

(అంతరాయం )

మీరు నేరపూరిత రాజకీయాల గురించి కూడ చెప్పారు కదా ! వద్దా అది? నేరపూరిత రాజకీయాల గురించి మాట్లాడవద్దా?

శ్రీ ఎన్. దివాకర్‌రావు : రాష్ట్ర ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు మీరు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, హౌజ్‌ను కొంచెం ఆర్డర్‌లో ఉంచితే నా అభిప్రాయాన్ని స్వేచ్ఛగా, నిర్భీతిగా చెప్పడానికి అవకాశం ఉంటుంది. మీరు మాట్లాడుకొందాం రండీ రండీ అని ఆహ్వానించి, ఇప్పుడు మాట్లాడవద్దంటే ఎట్లా? అలా కాదంటే, ఆ టేపుల గురించి, కృష్ణాయాదవ్ గురించే మాట్లాడుకొని ఊరుకొనే వాళ్లం . అధ్యక్షా, మీరు కాని, నేను కాని బ్యాంకుకు వెళ్లితే, కనీసం చెక్‌బుక్ లేకుండా, అకౌంట్ లేకుండా ఒక్క రూపాయి కూడ ఇవ్వరు. మరి ఈ నగర్‌వాలా 1971లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీగారి పేరు చెప్పుకుంటే, అలా 60 లక్షల రూపాయలు ఇచ్చేశారు. అసలు అకౌంట్‌లో డబ్బు ఉందా లేదా, ఈ నగర్‌వాలా ఏమైపోయాడు? బహుశా అప్పుడే సరిపెట్టేసుంటారు. ఈ రోజు వరకు దాని సంగతి అతీగతీ లేదు. అలాగే ఎం .పి.ల సంతకాలు ఫోర్జరీ చేశారు. 1974లో ఇందిరా గాంధీ మంత్రివర్గంలోని లలిత్ నారాయణ మిత్రా ప్రోద్భలంతో కాంగ్రెస్ ఎం .పి. మోహన్‌రావు ఫోర్జరీ సంతకాలు చేసి, దిగుమతులు తారుమారు చేశారని ఉంది. ఇక అంతులే సంగతి. ఇందిరాగాంధీ ప్రతిభా ప్రతిష్టాన్ అని పెట్టారు. ఆ కుంభకోణం గురించి అందరికీ తెలిసిందే. ఇక బోఫోర్స్ కుంభకోణం గురించి చెప్పనే చెప్పనవసరం లేదు. ఇంతవరకు అది తేలలేదు. ఎందుకు తేలలేదు? ఆ శ్యామ్‌పిట్రోడా ఎక్కడ ఉండేవాడు. ఢిల్లీలో రాజీవ్‌గాంధిగారి ఇంట్లో ఉన్నారు. ఎట్లా ఉండగలిగాడు? ఎందుకంటే ఆయన భార్య కూడ ఇటాలియన్. అందుకే ఈ దేశ ప్రధాన మంత్రిగారి ఇంట్లో ఉండగలిగారు. ఆయన భార్యకు, సోనియాగాంధీకి పరిచయాలు ఉండటంవల్ల , ఆయనకు, ఈయనకు సంబంధాలు ఉన్నాయి కాబట్టి, ప్రధాన మంత్రి ఇంట్లో తిష్ట వేయగలిగారు. బోఫోర్స్ కుంభకోణానికి నాంది పలికారు. ......

(శ్రీ డి.నాగేందర్, శ్రీ జె.రామ్మోహన్‌రావుల నుండి అంతరాయం )

శ్రీ డి. నాగేందర్ : ఏమి మాట్లాడుతున్నావు? అంతా నాన్‌సెన్స్.

SRI G.BUTCHAIAH CHOWDARY: It has 100% sense.

శ్రీ డి. నాగేందర్ : వన్ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ సార్...

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : నాగేందర్ నీకెందుకు ఉలుకు? జరిగిన చరిత్ర చెపుతున్నాను.

శ్రీ డి. నాగేందర్ : ఆయనకు పిచ్చి పట్టింది. ఆయన సీనియర్ మంత్రిగా పనిచేశారు. సీనియర్ మెంబర్ కూడా. ఆయనేమి మాట్లాడుతున్నారో మాకేమి అర్థం కావడం లేదు సార్. దయచేసి ఆయనకు మతి స్థిమితం లేనట్లుగా ఉంది, మతి చలించినట్లుగా ఉంది, కాబట్టి వెళ్లి చెకప్ చేయించుకోమనండి. సభలో లేని వారి గురించి , ఇర్రెలవంట్‌గా మాట్లాడటం సబబు కాదు. మేము ఏదయితే ఇష్యూను రేయిజ్ చేశామో, దాని మీదే మాట్లాడమనండి. తప్పకుండా మేము సహకరిస్తాం . ఆయన మాట్లాడిన దాంట్లో మీనింగ్ ఉందో లేదో చూడండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : నా ఆరోగ్యం బాగానే ఉంది, నా మానసిక స్థితి బాగానే ఉంది. అధికారం లేక, అధికారంలోకి మళ్లీ రాలేక, వాళ్ల మానసిక స్థితి చెడిపోయింది. కాంగ్రెస్ వాళ్లు ఎర్రగడ్డకు వెళ్లి చూపించుకుంటే బాగుంటుంది. I am standing on my legs. I know what is happening in the country. As a citizen of this country, I have freedom to tell as to what is going on.

ఆ విధంగా ఏమి చూసినా కుంభకోణాలే. మా నర్సింహయ్యగారు మాట్లాడితే పుస్తకాలు తీస్తారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ అంతా కుంభకోణం అంటారు. ఆయన పార్టీ వాళ్లు పుస్తకాలు వేస్తూ ఉంటారు. పాపం కాంగ్రెస్ వాళ్లు కూడ వాళ్ల దగ్గర నుండి నేర్చుకుని పుస్తకాలు ఏవో వేద్దామనుకుంటున్నారు. మంచిదే. అయితే కాంగ్రెస్ వాళ్లు ఏమి చేసినా కుంభకోణాలే. 100 కోట్ల రూ.లు మంచినీటి గురించి ఖర్చు పెడితే, వంద కోట్లూ కుంభకోణమే. 20 కోట్ల రూ.లు రోడ్ల గురించి ఖర్చు పెడితే, ఇరవై కోట్లూ కుంభకోణమే. ఇక వాళ్ల బడ్జెట్ మొత్తం కుంభకోణమే. వాళ్ల మైండే కుంభకోణంలాగా వెళ్లిపోయింది. ఎందుకంటే కాలం మారుతున్నా, దేశాలు మారుతున్నా, వీళ్లు మాత్రం మారడం లేదు. మారవలసిన అవసరం ఉంది. రష్యా, చైనా దేశాలు మారినా, మా కమ్యూనిస్టు సోదరులు మారడం లేదు.

అధ్యక్షా, ఇక అసలు విషయానికి వద్దాం . నేరపూరిత రాజకీయాలను ఈ రాష్ట్రంలో ప్రోత్సహించింది కాంగ్రెస్ పార్టీయే. మీరు ప్రోత్సహించబట్టే ఈ దేశం, ఈ రాష్ట్రం ఇట్లా తగలబడపోయింది . ఇప్పుడైనా సరిదిద్దుకోవలసిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో ఫ్యాక్షనిజాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. తుపాకుల లైసెన్సులను తగ్గించివేసింది.
సా.6.40

అదే విధంగా మంచి ఆఫీసర్సుని వేసి ఎవరైతే ఫ్యాక్షన్సులో ఉన్నారో వారిని తగ్గించబట్టే ఫ్రీగా ఉన్నారు.

మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. నేరపూరిత రాజకీయ నాయకులను ప్రోత్సహించకండి. రాజశేఖరరెడ్డి గారు నిన్న చెప్పారు, మొన్న చెప్పారు. ఇదేమైనా అందరికీ సంబంధించిందా? మీరూ సిఎం గారూ కలిసి కాంగ్రెసు పార్టీలో ఉండి ఉండవచ్చు. మీరు రెడ్డి కాంగ్రెసులోనూ, ఆయన ఇందిరా కాంగ్రెసులో గెలిచిఉండవచ్చు. మేము కాదనడం లేదు. మీరిద్దరూ 5 ఏళ్లు కలిసి ఉండవచ్చు. ఆఖరులో బహుశా మంత్రులుగా ఉన్నారు. మేము కాదనడం లేదు. మాకు ఏమిటి? మీరు ఇప్పటికి 24 సార్లు ఇదే సభలో అరగంట అరగంటకీ మీ సంబంధాల గురించి రోజూ చెబుతున్నారు. మాకు అవసరమా? నిన్న కోట శ్రీనివాసరావు గారడిగేరు. మీవద్దకు వచ్చి మీ ఇంటికి వచ్చి మాట్లాడేరంటారు. మీ వాళ్లే మీ గురించి రకరకాలుగా కామెంట్ చేస్తారు. చంద్రబాబు నాయుడు గారు మీకు మిత్రులా? ఆయనకు మీరు ఏం సలహా చెప్పారో మాకు అనవసరం. ఆయన తెలుగుదేశం పార్టీలో చేరేక సెక్రటరీగా పని చేశారు. పార్టీలో వైరుధ్యాలు ఉన్నప్పటికీ కలువుకుని వచ్చారు. పని చేశారు. తర్వాత ఎమ్మెల్యే అయ్యారు. సిఎం అయ్యారు. ఇప్పుడు పని చేస్తున్నారు. అంతవరకే పరిమితం. మీ సాన్నిహిత్యం గురించి మాకు ఎందుకు? ''మీకు చెప్పాను, మీ మామకు చెప్పాను, అది వద్దన్నాను'' అంటూ చాలా చెప్పారు. మీరు రాష్ట్రంలో చాలా మందికి చెబుతారు.

రాష్ట్రంలో మా రామ్మోహనరావు గారి లాంటి శిష్యులు జిల్లాకు ఇద్దరు ముగ్గురు ఉంటారు. చిత్తూరులో సి.కె.బాబు గారు, అనంతపురంలో సూరీడు గారు వంటి వారు.

(కాం(గెసు పార్టీ నుంచి అంతరాయం)

ఆ సూరీడు కాదండీ. జైలులో ఉన్న సూరీడు. బాంబుల సూరీడు.

అధ్యక్షా, నేను రెండు ఉదాహరణలు చెబుతాను. ఏదైనా జరిగితే ప్రజల ఆస్తులను నాశనం చేయడం. మేమడుగుతున్నాం. విజయవాడలో రెండు గ్రూపులు, రెండు పార్టీలు చేరి ఉండవచ్చు. వాళ్ల మధ్య కక్షలూ, కార్పణ్యాలు జరుగుతున్న సందర్భంలో అటూ ఇటూ మర్డర్లు చేసుకున్నారు. కొన్ని వందల కోట్ల ప్రజల ఆస్తులను వాళ్లు నాశనం చేశారు. రాజీవ్ గాంధీ హత్యకు మీరే కారకులు. ఎల్‌టిటిఇ ని ప్రోత్సహించింది కాం(గెసు పార్టీయే. దానికి బలి అయింది కాం(గెసు పార్టీ నాయకుడు. దానికి ఎందుకు హైదరాబాదులో ఆస్తులు తగలబెట్టారు? అది కాం(గెసు నైజం. ప్రజల ఆస్తులనే కాదు, గాంధీ భవన్‌ని కూడా తగలబెట్టగలిగిన శక్తి కాం(గెసు పార్టీకి ఉంది. వాళ్ల ఇంటిని తగలబెట్టుకోగలిగిన శక్తి కూడా కాం(గెసు పార్టీకి ఉంది.

శ్రీ డి. నాగేందర్ : పీస్ కీపింగ్ ఫోర్సుని పంపించింది రాజీవ్ గాంధీ గారేనయ్యా.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : గాంధీ భవన్‌ని తగలబెట్టినపుడు ఏమయ్యావు? గాంధీ భవన్‌లో కొట్టుకున్న రోజులు మరిచిపోయారా? మీరు ప్రజల ఆస్తులే కాదు మీ ఇళ్లు కూడా తగలబెట్టుకోగలరు. ప్రజలు తగిన సమయంలో మీకు సమాధానం చెబుతారు.

అధ్యక్షా, నేను కాంట్రవర్సీలోకి పోదలచుకోలేదు. నేను ఏమీ అనలేదు. మైసూరారెడ్డి గారున్నారు. నిన్న దివాకర రెడ్డి గారు కూడా ఉన్నారు. మేమేం మాట్లాడలేదు. కాం(గెసు పార్టీ వారు వారి మీదనే ఇచ్చుకున్న పత్రికా ప్రకటనలు, ప్రెస్ మీట్స్ మీకు పంపుతాను. ఆ రోజు మైదుకూరు సారాయి గొడవలో ఒకళ్ల మీద ఒకళ్లు ఆరోపణలు చేసుకున్నారు. తిట్టుకున్నారు. ఆ భాషను ఉచ్చరించలేము. అలాంటి భాష . పామర భాష . మామూలు వీధిలో కొట్టుకునే వాళ్లు కూడా అలా మాట్లాడరు. మంత్రివర్గ తీర్మానం చేశారు రాజశేఖరరెడ్డి గారిని సస్పెండు చేయమని. ఆహాహా! రాష్ట్ర ప్రజల గురించి, వారి సమస్యల గురించి నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్‌లో పి.వి. నరసింహారావు గారికి విన్నపం చేశారు, అయ్యా, ఈయనను తీసివేయండి అని. గూండా అని, హత్యా రాజకీయాలు ప్రోత్సహిస్తున్నాడని. మీలో మీరనుకున్నవే. ఇవి మేమనడం లేదు. నాకు వారంటే గౌరవమే. కాకపోతే ఆయనను మీరే రానివ్వరు. రెండేళ్ల క్రితమే నేను చెప్పాను. ఒక అడుగు ముందుకు వెడతానంటే నాలుగడుగులు వెనక్కి లాగడానికి మీ వాళ్లే చాలా మంది ఉన్నారు. రాజశేఖరరెడ్డి గారూ మీకేం ఫరవా లేదు. మీరు అడుగు కూడా ముందుకు వేయలేరు. చిక్కుముళ్లు వేయడానికి మీవాళ్లు సిద్ధంగా ఉన్నారు. ఎందుకంటే మీకు ఎప్పుడూ అసంతృప్తి, అసమ్మతి. బ్రహ్మానందరెడ్డి గారిని వదలేశారు. కాం(గెసు(ఐ) లో చేరారు. రాజశేఖరరెడ్డి గారూ, జనార్దనరెడ్డి గారిని, చెన్నారెడ్డి గారిని, విజయభాస్కరరెడ్డి గారిని ఎవరినీ కంటిమీద కునుకు లేకుండా చేశారు మీరు. మిమ్మల్ని ఎలా ఉంచుతారు కునుకుతో? ఈ ప్రభుత్వాన్నీ సుఖంగా ఉండనివ్వరు, మీ పార్టీ నాయకులను సుఖంగా ఉండనివ్వరు. ప్రతిపక్ష పార్టీలను సుఖంగా ఉండనివ్వరు. మీ వాళ్ల మీద కంటే పది రెట్ల అబద్ధాలతో మా నాయకుల మీద అవాకులు చెవాకులు ప్రచారం చేస్తారు. మీ వాళ్ల మీద చేయగల శక్తి, దమ్ము ఉన్నపుడు మా మీద ఎందుకు చేయరు? మీరు చెప్పేవి అబద్ధాలు. దేనిమీదా నిలబడరని, కేవలం తప్పుడు ప్రచారం వల్ల లబ్ధి పొందాలని, అధికారంలోకి రావాలని అనుకుంటే అది సాగదు. ప్రజల కోసం పోరాడే పార్టీ మాది. ప్రజల కోసం పోరాడే నాయకుడు ఉన్నందు వల్ల మా తెలుగుదేశం ప్రభుత్వానికి నష్టం ఉండదని మనవి చేస్తూ, చివరగా రెండు విషయాలు.

అడ్మినిస్ట్రేటివ్‌గా చెప్పాలి. హోం మినిస్టర్ గారు ఇక్కడ లేరు. రెవెన్యూ మినిస్టరు గారున్నారు. బాధ్యత కలిగిన శాసనసభ్యుడిగా మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

మాకు వ్యతిరేకంగా వార్తలు రాస్తే చేతులు నరుకుతామని అన్న వాళ్లు వీళ్లకు మిత్రులు. 'సియాసత్' సంపాదకుడికి చెప్పి, కాళ్లు చేతులు నరికేస్తామని చెప్పిన వాళ్లు వీళ్లకి మిత్రులు. అక్బరుద్దీన్ ఒవైసీ ఎమ్మెల్యే గారు ఇక్కడ లేరు. ఆ మిత్రుల ప్రకటన ఇది. అసెంబ్లీకి ఎవరైనా దూసుకు వస్తే ఆపాల్సిన వాళ్లు పోలీసులు. గతంలో యూత్ కాంగ్రెసు వాళ్లు లోపలికి వచ్చేరు. వాళ్లను అరెస్టు చేస్తే అది తప్పు. నిన్న కాంగ్రెసు అధ్యక్షులు శ్రీనివాస్ గారు ఒక ప్రకటన ఇచ్చారు. ఆయన ఏమన్నారంటే, పోలీసులు ఆపేరట. అసెంబ్లీలోకి దూసుకు రాకుండా యూత్ కాంగ్రెసు నాయకులను ఆపడం నేరమట. 'మేము కర్రలు, రాళ్లు పుచ్చుకుంటాం, ప్రభుత్వం మీద దాడి చేస్తాం' అన్నారు. ముఖ్యమంత్రిని రానివ్వం అంటున్నారు. మొత్తం రాష్ట్రం అంతా వాళ్లతోనే ఉన్నట్టు. తెలుగుదేశానికి ఎవరూ లేనట్లు. అయ్యా, శ్రీనివాస్ గారూ, మమ్మల్ని బ్రతకనీయండి. మేము ఏ గొడవలోకీ రాము. మా జోలికి రావద్దు. మీ అధ్యక్షులకి మీరు చెప్పండి. ఈ రౌడీ రాజకీయాలకు కాలం చెల్లాల్సిన అవసరం ఉంది. అయ్యా, మీ ఎమ్మెల్యేలే దాడి చేయడానికి సిద్ధ పడిన వాళ్లు ముఖ్యమంత్రి గారికి ఎందుకు అడ్డుపడరు?

(గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

బాధ్యులైన శాసనసభ్యులం మనమే చేస్తే కార్యకర్తలు ఎందుకు చేయరు? మనమే నేర్పే విధంగా స్లోగన్సు ఇస్తే ఎందుకు చేయరు? కాంగ్రెసు పార్టీ విధానాలు సరైనవి కావు. అధికారంలోకి రావాలనుకుంటే ఇవి సరైనవి కావు. అందుకని మార్చుకోండి.

మా పార్టీతరపున కూడా ప్రభుత్వ యంత్రాంగానికి విజ్ఞప్తి చేసేది, ఎవరైనా సరే, టైంబౌండుతో కార్యాచరణ ఉండాలి. దోషుల విషయంలో ప్రభుత్వ అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా, ఏ పార్టీ అయినా, ప్రతిపక్షమైనా ఎవరైనా సరే టైంబౌండుగా శిక్ష పడాల్సిన అవసరం ఉంది.

సా. 6.50

అధ్యక్షా, అధికారులు అనేక విషయాలలో వారి క్రింద వారు చేసిన తప్పులను సమర్థించడం కాని వారిని తప్పించడం కాని చేసే ప్రయత్నాన్ని మనం గట్టిగా నిరోధించవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఎలక్ట్రానిక్ మీడియా మారుతూ ఉంది. అధునాతన టెక్నాలజీని ఆనందంగా చేసుకొని సత్వర కార్యాచరణకు వెళ్లాలి. కేంద్రప్రభుత్వం లేక ఇతర ప్రభుత్వాల ప్రమేయం మన పరిధిలో ఉన్నప్పుడు మనం చేయగల్గింది చేయాలి. తప్పులు జరగకుండా ఉండవలసిన బాధ్యత ప్రభుత్వం మీద .................

(శ్రీ డి. నాగేందర్ చే అంతరాయం)

అధ్యక్షా, ప్రభుత్వం మీద బాధ్యతలు కొన్ని ఉంటాయి. దయచేసి రెవెన్యూ మినిస్టర్ గారికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, ఏవైతే డబ్బు రూపేణా చెల్లించవచ్చని, డి.డి రూపేణా చెల్లించవచ్చని అనేది ఇచ్చారు కనుక స్టాంపుల మార్పుకు తీసుకురావలసిన అవసరం ఉంది. బార్ కోడింగ్‌ని ఇంప్లిమెంట్ చేయడం లేక అక్కడ నుండి తెచ్చిన వాటికి ఎక్కడైనా బార్ కోడింగ్ చేయడానికి అవకాశం ఉందేమో దానిని చూడండి. స్టాంప్ వెండర్స్ విషయంలో, లక్ష మందికి ఒక స్టాంప్ వెండర్‌ను అని లైసెన్సులు ఇస్తున్నారో వారి రికార్డును తెరిచి తనిఖీ చేయవలసిన అవసరం ఉంది. రిజిస్టర్డ్ గవర్నమెంట్ బాడీ దగ్గర నుండి కొనండి అని

చెప్పారు, చాలా సంతోషం. అక్కడ సప్లై పెంచవలసిన అవసరం ఉంది. సప్లయింగ్ ధారాళంగా అందేలా చూడవలసిన అవసరం ఉంది. చివరిగా తమ ద్వారా చెప్పేదేమిటంటే, ప్రజానీకానికి విజ్ఞప్తి చేసేదేమిటంటే కాంగ్రెస్ వారు చేసినవన్నీ తప్పుడు ఆరోపణలే. అధికారం కోసం ఎన్నికలు వస్తున్నాయని ఈ విధంగా చేస్తున్నారు. ఫిబ్రవరీలో వచ్చే ఎన్నికలకు ''సుఖదు:ఖాలు'' సినిమాలోని ''తొందర పడి కోయిల ముందే కూసింది'' అనే పాటలగా ఇప్పటినుండే ఆరోపణలు చేస్తున్నారు పాపం. కాళ్లు అరిగిపోయేలాగా పాద యాత్రలు చేస్తున్నారు, ఏమి చేస్తాము, కానివ్వండి. As per schedule అనేటప్పటికి, రథయాత్రలు చేస్తున్నారు. రథయాత్రలు చేయడం మంచిదే. పాదయాత్రలు చేస్తున్నారు, ఏమి చేసినా కాని మళ్లీ చివరకు వచ్చేసరికి మాత్రం అద్దాలు, గ్లాసులు పగులగొట్టుకునేట్లు చేసుకుంటారు. ఐక్యత సరిగ్గా లేకుండా ఉంది. స్టాంపుల కుంభకోణం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది. కాంగ్రెస్ పార్టీ వల్లే రాష్ట్రంలో జరుగుతుంది. ఈ స్టాంప్ పేపర్ల కుంభకోణంలో సమగ్ర విచారణ జరపవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారు పాపం చంద్రబాబు నాయుడి గారికి మంచి అడ్వొకసీ చేశారు. ఆయన మంత్రి అవుతారో అవ్వరో నాకు తెలియదు కాని వారు చేసిన పెద్ద పొరపాటు ఏమిటంటే, సి.పి.యం అన్ని కుంభకోణాలను బయట పెడుతుందని అన్నారు. దాని మైండ్, అది కుంభకోణం అయిందని మనవిచేస్తున్నాను. సి.పి.యం మాత్రం పదవుల కోసం, అధికారం కోసం ఏది పచ్చగా ఉంటే దాని మీద వాలదు. దానికి మంచి నిగ్రహమైన సూత్రం ఉంది. అందుకని నేను బుచ్చయ్య చౌదరి గారికి చెప్పేదేమిటంటే, ఇప్పుడు మీరు అన్న మాటను వాపసు తీసుకోండి. ఆకాశం మీద ఉమ్మి వేస్తే అది ఎక్కడ పడుతుందో అద్దంలో చూసుకోండి బయటకు వెళ్లాకా. ఆయనంటే నాకు చాలా గౌరవం కాబట్టి కమ్యూనిస్ట్ పార్టీ విషయంలో ఆ రకమైన కామెంట్ చేయడం తప్పని అంటున్నాను. మీరు అది వాపసు తీసుకుంటే బాగుంటుంది లేక పోతే మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను.

శ్రీ బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, నోముల నరసింహయ్య గారు బహుశ నేను చెప్పిన దాంట్లో అర్థం గమనించి ఉండరు. తప్పులు ఉన్న వాటిని స్పెసిఫిక్‌గా ఇది తప్పని చెప్పమనండి. కాకుల లెక్కల లాగ బడ్జెట్ అంతా కరప్షన్ లాగా మొత్తం బడ్జెట్ అంతా కుంభకోణం లాగ బుక్‌లెట్స్ వేయడం తప్పని నేను అంటున్నాను. ఏది బేసిక్‌గా తప్పు ఉందో, ఎస్ ఇది తప్పని చెప్పమనండి. తప్పు ఉన్న వారిని శిక్షించాలి. ఆఖరికి మా నియోజక వర్గంలో మొన్న ఖర్చు పెట్టారు, అంతమాత్రాన మొత్తం తినేసినట్లేనా, మీరే కదా పరిశీలిన చేస్తున్నారు. రాజశేఖర రెడ్డి గారు నియోజక వర్గంలో ఖర్చు పెట్టారు, అంటే ఆయన మొత్తం తినేసినట్లేనా. You know better than me what is happening in the State.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, ప్రజాశక్తి ప్రింట్ చేసిన దాని మీద నేను ప్రింట్ చేసానని చెప్పి తనపేరు ముద్రించుకుంటుంది. బుచ్చయ్య చౌదరి గారికి రాజ యంత్రం ఆయన క్రింద ఉంది. నీ దగ్గర శక్తి ఉంటే ప్రాసిక్యూట్ చేయడానికి ఎందుకండి? ఈజ్ ఇట్ బార్డ్ లేకపోతే వాళ్లు వద్దని చెప్పి మిమ్మల్ని బ్రతిమలాడాలా? అన్నీ కుంభకోణాలని చెప్పలేదు. ప్రజా శక్తి దిక్సూచి కాదంటావా! ఒక సెమినార్ పెట్టండి, ఎవరిని కావాలంటే వాళ్లని పిలుద్దాము. స్వచ్ఛంద సంస్థలను పిలుద్దాము. ప్రజాశక్తి దిక్సూచి కాదని అంటే నేను రాజకీయం నుండి తప్పుకుంటాను లేదంటే మీరు ఆ పని చేస్తారా! చెప్పమనండి.

డా.యం.వి. మైసూరా రెడ్డి : అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారు నాకు లా గురించి తెలియదు, సి.ఐ.డి వారు స్కామ్ అయిన కేసెస్ అన్నింటిని టేకప్ చేస్తున్నామని అన్నారు. ప్రత్యేకంగా ఈ కేసులు సి.ఐ.డి వాళ్లు మాకు వద్దని చెప్పారు. 26.10.1999 మాకు ఈ కేసులు వద్దని చెప్పి రాసారు. తీసుకుంటానంటే తీసుకోకూడదా! నేనేమైనా వద్దన్నానా. తప్పులు ఉన్నాయని చెప్పాను అంతే కదా.

శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు: అధ్యక్షా, బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ వాళ్ళు కొండను త్రవ్వి ఎలుకని పట్టారని అన్నారు. ఏనుగు ఏదో తీస్తుంది అన్నట్లు ఈయనేమో తుస్సుమనిపించాడు. రాజశేఖర రెడ్డి గారు పాదయాత్రను క్రిటిసైజ్ చేయడం చాలా తప్పు. పాదయాత్రలో రాజశేఖర రెడ్డి గారికి రాజమండ్రిలో ఆరోగ్యం సరిగ్గా లేనప్పుడు తెలుగుదేశం పార్టీ ఎం.ఎల్.ఏ, బూరుగుపూడి నియోజక వర్గానికి చెందిన అచ్చమాంబ గారు రెండు సార్లు ఆయనను పరామర్శించారు కాని బుచ్చయ్య చౌదరి గారు ఎప్పుడైనా వచ్చారేమో అడగండి. ఆయనకు మినిమమ్ కర్టసీ కూడా లేదు. ఇప్పుడేమో చాలా పెద్ద పెద్ద మాటలు చెబుతున్నారు. రాజశేఖర రెడ్డి గారు పాదయాత్ర 1600 కి.మి కరవు ప్రాంతలలో పర్యటించి సంస్థల మీద లేఖలు రాసారు. దానిని తప్పు పట్టడం చాలా దురదృష్టకరం. ఆయన శిష్యుడిని నేను. నేను మర్డర్ చేసానని కోర్టులో ఒప్పుకున్నానంట ఏమిటో చిన్నపిల్ల వాడి లాగా మాట్లాడుతున్నారు. తమకు అన్ని విషయాలు తెలుసు. రెండున్నర కి.మి చేతులకు బేడీలు వేసి నడిపించి జైలు వరకు తీసుకొని వెళ్లారు. ఆ రకమైన హరాస్‌మెంట్‌తో ఆయనకు ఉన్నటువంటి అధికార బలంతో కొన్ని వందల మంది మీద కేసులు పెట్టి రాచి రంపాన పెట్టారు. సరే, అది అయిపోయింది. రాజశేఖర రెడ్డి గారు మాట మీద నిలబడడం లేదని ఇక్కడ వారు డిమాండ్ చేస్తున్నారు. బుచ్చయ్య చౌదరి గారు ప్లానింగ్ బోర్డ్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు 85లో పిచ్చుక లంక మూడు కోట్లతో డెవలప్ చేస్తానని స్వయంగా ఫౌండేషన్ స్టోన్ వేసారు, కాని ఇవాల్టి వరకు ఇటుక కూడా కట్ట లేదు. స్టోన్ మీద ఈయన పేరు రాసుకున్నాడు. ఈయన గత సభలో యనమల రామకృష్ణుడు స్పీకర్‌గా ఉన్నప్పుడు ఆయన సంగతి కోర్టులో తేలుస్తానని ప్రకటనలు చేశారు. ఈ చంద్రబాబు నాయుడు గారిమీద 300 కోట్ల రూపాయల మీద విద్యుత్ సంస్థల దగ్గర తీసుకున్నారు, ఇది పెద్ద లంచగొండితనం అని పెద్ద పెద్ద ప్రకటనలు చేశారు. పైగా ఆయన ................

(అంతరాయం)

అధ్యక్షా, ఆయనను నడి రోడ్డు మీద అప్పటి మున్సిపల్ మంత్రి సత్యనారాయణ గారు దోషిగా నిలబెట్టగా కాంగ్రెస్ వాళ్లందరం కూడా ఆయనకు అండగా నిలిచాం. అప్పుడు వారు థ్యాంక్స్ చెప్పారో లేదో అడగమనండి! ఆయన నైతిక విలువల గురించి పదే పదే చెబుతున్నారు.

(మైక్ కటచేశారు)

రా.7.00

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, గౌరవ సభ్యులు రామమోహన రావు గారు నా మీద ఆరోపణలు చేస్తూ రెండు విషయాలు చెప్పారు. రాజశేఖర రెడ్డి గారికి రామమోహనరావు గారి లాంటి శిష్యులు అనేక జిల్లాలలో వున్నారని అన్నాను నేను. చిత్తూరులో ఒక మర్డర్ కేస్ గురించి నేను చెబితే ఆయనకు అన్వయించుకుంటున్నారు.

ఈయన మీద నేను కేసులు పెట్టానని అంటున్నారు. ఆయన నైజం ఏమిటంటే, ఆయన అల్లర్లు చేయడం, పోలీసులను బలవంతం చేసి చేతులకు బేడీలు వేయించుకుని రోడ్ మీద నడిచి వెళ్లడం, ఇదంతా ఆయన క్రియేషన్. 1991లో ఏ గవర్నమెంట్ వుంది ? సెక్షన్ 307 ఆఫ్ ఐ.పి.సి. క్రింద రాజమండ్రి 3 టౌన్ పి.ఎస్.లో కేసు పెట్టించింది కాంగ్రెస్ పార్టీ వారే. 1997లో సెక్షన్ 188 క్రింద కేసులు పెట్టించారు. తెలుగుదేశం వారు కేసులు పెట్టించారని అంటున్నారు కాని వాస్తవంగా కాంగ్రెస్ పార్టీ వారే కేసులు పెట్టారు. ఆయన నైజం ఏమిటంటే అధికారులను బెదిరించడం, తిట్టడం, కొట్టడం – బహుశ రాజశేఖర రెడ్డి గారి ట్రైనింగ్ అయి వుంటుంది. ఆయన సాక్షులను ముందుకు రానీయడు. మీకు సిగ్గుంటే పిచ్చుక లంక వెళ్లి చూసుకోండి, అక్కడ పని నడుస్తోందో లేదో.

( ఈ దశలో మైకు కట్ చేయబడింది )

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : సర్, నా పేరు తీసారు కాబట్టి నాకు అవకాశం ఇవ్వండి.

ఛైర్మన్ : ఏమిటండీ ఇది, ఇలా ఒకర్నొకరు తిట్టుకుంటూ పోతే ఎంతసేపవుతుంది ?

శ్రీ జక్కంపూడి రామమోహన రావు : సర్, నా మీద ఉన్న కేసులన్నీ కూడా సెక్షన్ 144ను ధిక్కరించాననో, లేకపోతే ధర్నా చేసాననో, పోలీసు స్టేషన్‌లో ఎవర్నయినా అక్రమంగా నిర్బంధించి ఇబ్బంది పెడుతుంటే అక్కడ ధర్నా చేసాననో పెట్టిన కేసులే. ఈయనగారు చెప్పిన కేసులను కోర్టులో కొట్టివేసారా లేదా ? ఇప్పుడే స్టాండ్ అవుదాము ఆ మాట మీదే. ఆ కేసు వుందో లేదో చెప్పండి. కేసులు పెట్టేస్తారు కాని కోర్ట్‌కు వచ్చి సాక్ష్యం చెప్పరు. మీరే కేసులు పెడుతున్నారు, మీరే పారిపోతున్నారు.

( ఈ దశలో మైకు కట్ చేయబడింది )

శ్రీ కాగిత వెంకట్రావు : అధ్యక్షా, ఈ నేరపూరిత రాజకీయాలపై కూలంకషంగా చర్చ చేయాలని మనం గత రెండు రోజులుగా చర్చ చేస్తూ ఈ రోజు సాయంత్రం కూడా సమావేశమయ్యాము. ఇక్కడ పర్సనల్‌గా ఎవరికి వారే లేచి సమాధానాలు చెప్పుకునే పరిస్థితి వస్తే ఇంకా మాట్లాడుకునేవారు మాట్లాడుకోవచ్చు. కాని వ్యక్తిగత ఆరోపణలకు అవకాశం లేకుండా ........

( ఈ దశలో మైకు కట్ చేయబడింది )

శ్రీ పి.అశోక్ గజపతిరాజు : అధ్యక్షా, ఈ రోజు వరుసగా మూడవ రోజు నేరపూరితమైన రాజకీయాల గురించి కాని, స్కామ్స్ గురించి కాని, స్టాంపుల మీద కాని చర్చించుకుంటూ సాయంకాలం కూడా సమావేశమయ్యాం. మరీ ప్రత్యేకంగా ప్రతిపక్ష నాయకులు ఈ డిస్కషన్ జరగాలని పట్టు పట్టారు. ఈ డిస్కషన్ ఈ విధంగా జరుగుతూ పోతే మన అందరి గౌరవం ప్రజలలో పెరుగుతుందని నేనైతే అనుకోవడం లేదు. దయచేసి ఈ హౌజ్‌కు నేను విజ్ఞప్తి చేసేది ఏమిటంటే మీ అందరి మనసులలో ఏదైనా మాట్లాడాలని వుండి, మీ పేరు ఇచ్చి వుండకపోతే దయచేసి హౌజ్‌ను ఎడ్జర్న్ చేసి రేపు సమాధానానికి వెళదాము. అందువల్ల ఎక్కువగా ఉపయోగం వుంటుంది. వ్యక్తిగత ఆరోపణలతోనే కాలక్షేపం చేద్దామంటే అసలు డిబేట్‌కే ఘోరమైన అవమానం చేసిన వాళ్లమవుతామని తమరి ద్వారా ఈ సభకు, సభ్యుల దృష్టికీ తీసుకువస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్ : స్పీకర్ సర్, ఇప్పుడే రెవిన్యూ మంత్రిగారు చెప్పినట్లుగా 3 రోజుల నుంచి ఇదే సబ్జక్ట్ మీద చర్చించుకుంటున్న సందర్భంలో ఈ ఇష్యూను తప్పుదోవ పట్టించే విధంగా మనం ప్రయత్నం చేసామని నాకు అనిపిస్తోంది. ఈ మధ్య కాలంలో, ప్రత్యేకంగా మన సభా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచీ, ప్రపంచ దేశాల వారినందరినీ అట్రాక్ట్ చేసే విధంగా మనం పత్రికలు, ఇతర ప్రచార సాధనాల ద్వారా మనం చూసాము. ఎక్కడ ఏ రోడ్లపైన చూసినా, ఏ సైన్‌బోర్డ్ చూసినా గౌరవ ముఖ్యమంత్రిగారి బొమ్మలే కనబడుతూ వుంటాయి.

నేను కాసు బ్రహ్మానంద రెడ్డి పార్క్‌కు ప్రతిరోజూ మార్నింగ్ వాక్‌కు వెళుతూ వుంటాను. నేను అక్కడ బ్యాడ్‌మింటన్ ఆడి వస్తూ వుంటే అక్కడ సుమారు 200 మంది సీనియర్ సిటిజన్స్ గాదర్ అయి వున్నారు. వారు ఏమనుకుంటున్నారో విందామని అక్కడే నిలబడ్డాను. వారు ''మనమందరం తెలుగు దేశం పార్టీలో చేరితే బాగుంటుందని'' అనుకుంటున్నారు. నాకు ఆశ్చర్యమనిపించింది. రాజశేఖర రెడ్డిగారు అంత పెద్ద ప్రజా ప్రస్థానం చేసిన నేపధ్యంలో మా గురించి మాట్లాడి వుంటే బాగుండేది కాని తెలుగుదేశం గురించి మాట్లాడారేమిటని అనుకున్నాను. ఆ 200 మందీ ఎవరంటే 'లాఫింగ్ అసోసియేషన్' వారు. వారు

ప్రతి రోజూ ఒక ఎక్స్‌పర్ట్‌ను పిలిపించుకుని వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకుని నవ్వుకునే ప్రయత్నం చేస్తారు. ఆరోగ్యానికి లాఫింగ్ మంచి ఎక్సర్‌సైజ్.

అయితే వారు ఏమనుకుంటున్నారంటే, ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి గారు తేజ టి.వి.లో 'డయల్ యువర్ సి.ఎం.', 'డయల్ యువర్ పార్టీ ప్రెసిడెంట్' కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. సి.ఎం.గారికి ఫోన్ చేస్తే, ఆయన ఎల్లయ్యా, బాగున్నావా, పుల్లయ్యా బాగున్నావా అంటే వారు నమస్కారం సార్ అంటారు, ఇష్యూ ఏమీ చెప్పడం లేదు ఈ లోపల లైన్ కట్ అయిపోతుంది. టి.డి.ఎల్.పి.లో అందరూ నవ్విపోతున్నారు. ఆ తరువాత ఫోన్ చేసే వారు కూడా అంతే. లాఫింగ్ అసోసియేషన్ వారు అక్కడకు పోతే మనం ఈజీగా ఏమీ ఎక్సర్‌సైజ్ లేకుండానే ఫ్రీగా, హాయిగా నవ్వుకోవచ్చు. అందుకని టి.డి.పి.లో మెంబర్‌షిప్ తీసుకుంటే వారికి ఉపయోగంగా వుంటుందేమోనని వారు అనుకుంటున్నారు.

టి.డి.ఎల్.పి.లో సీరియస్ ఇష్యూ ఏదైనా డిస్కస్ అవుతున్నపుడు కాని, లేక సభ్యులు వివిధ సందర్భాలలో ఏ విధంగా స్పందించాలి అనే విషయాల మీద ముఖ్యమంత్రిగారు ఏమైనా చెప్పే ప్రయత్నం చేసినపుడు సగం మంది సభ్యులు, మంత్రులు నిద్రపోతూ వుండడం మనం టి.వి.లో చూస్తూనే వుంటాము. సర్, నాకు ఆవేదన కలుగుతోంది. వీరు ఎన్నో కార్యక్రమాలు తీసుకున్నారు. 20 రౌండ్ల జన్మభూమి కార్యక్రమాలు జరిగాయి. అవినీతి గురించి బుచ్చయ్య చౌదరి గారు చాలా విషయాలు చెప్పారు. నేను రోజూ ఆయనను పలకరిస్తాను. పాపం, ఆయనకు ఏవో ప్రాబ్లమ్స్ వున్నాయి. నాకు చిన్నప్పటినుండీ వున్న అలవాటు ఏమిటంటే, ప్రతి వ్యక్తినీ పిలిచి పలకరించి మాట్లాడడం. ఆయన మాత్రం ఏదో ఆలోచించుకుంటూ వెళ్లిపోతూ వుంటారు.

మనం ఎరాడికేషన్ ఆఫ్ ఇల్లిటరసీ గురించి మాట్లాడాము, విద్య, వైద్యం గురించి మాట్లాడాము. కాని వాటి గురించి ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పండి. కార్పొరేట్ ఆసుపత్రులలో వున్న పరిస్థితి ఏమిటి? ఇదేమిటి ఇట్లా మాట్లాడుతున్నాడు, సబ్జెక్ట్‌కూ దీనికీ రిలవెన్స్ ఏముంది అనుకోకండి. నేను పాయింట్‌కు వచ్చేస్తున్నాను. రిలవెన్సీ లేకపోతే దయచేసి రికార్డ్స్‌లోంచి తీసివేయండి.

రా.7.10

అధ్యక్షా, వైద్య విధానం గురించి ఆలోచించండి. కొన్ని గ్రామాల పేద ప్రజలు రోగం నయం చేసుకోడానికిగాను జంటనగరాల్లో ఉన్న గాంధీ లేక ఉస్మానియా ఆసుపత్రికో వచ్చే వారు. ఎందుకంటే అక్కడ ప్రాపర్ ట్రీట్‌మెంట్ లభిస్తుందన్న నమ్మకం ఆనాడు వారికి ఉండేది. కానీ నేడు, ఆ ఆసుపత్రుల్లో దయనీయమైన పరిస్థితులు ఉన్నాయి. చాలా చోట్ల పేదరికంతో ఉన్న కుటుంబాల్లో పెద్ద వారికి రోగాలు వస్తే, వీరు ఎప్పుడు చనిపోతారా అని ఎదురు చూస్తున్నారు. కార్పోరేట్ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు.

శ్రీ కె. విజయరామారావు :- అధ్యక్షా.....

శ్రీ డి. నాగేందర్ :- మాజీ సి.బి.ఐ. డైరెక్టర్‌గారు, మీరు ఎందుకు తొందర పడుతున్నారు. కావాలంటే ఈ విషయంలో మీరే యింక్వయిరీ చేయండి. మీరు దయచేసి కూర్చోండి. Did I say any thing wrong? Please tell me.

ఛైర్మన్ :- విజయరామారావు గారు మాట్లాడండి.

శ్రీ డి. నాగేందర్ :- నేను ఇందాకటి నుండి మాట్లాడతానంటే మైక్ ఇవ్వలేదు. ఇప్పుడు ఇచ్చారు. మళ్లీ ఆయన్ని మాట్లాడమంటే, నేను చెప్పే సబ్జక్ట్ డీవియేట్ అవుతుంది. I am not yielding. Let me complete. Whatever he wants to say let him say after words.

ఛైర్మన్ :- రాజశేఖరరెడ్డి గారు మధ్యలో మాట్లాడతానంటే ఎన్ని సందర్భాల్లో ఇవ్వలేదు. ఆయన సీనియర్ మంత్రి. He is a senior Minister and wants to say some thing. He is not going to make any speech.

శ్రీ కె. విజయరామారావు :- అధ్యక్షా, నేను ఎవర్ని ఇంటరప్ట్ చేయడానికి లేవ లేదు. I am former C.B.I. Director అంటున్నారు. Yes, Sir. But I am not speaking in that capacity at all. నేను ఏమి చెప్పాలనుకొన్నానంటే..... వారికి మీరు అవకాశం ఇచ్చారు. వారు ఇప్పటికి 7 ని.లు మాట్లాడారు. ఒక జోక్ కూడా చెప్పారు. ఓ.కె. మా ముఖ్యమంత్రి గారిపైనో, మా పైనో ఒక జోక్ లాగా చెప్పారు అనుకొంటా. లాఫింగ్ క్లబ్‌లో జోక్ కాకుంటే ఇంకేమి చెపుతారనుకోండి. విషయంపై సీరియస్‌గా డిస్కస్ చేసేప్పుడు we are capable of laughing on ourselves. There is no problem. నవ్వుదామన్నా నవ్వు రావడం లేదు.

నాకు కూడా ఒక జోక్ జ్ఞాపకం వస్తోంది. కృష్ణా, తదితర రెండు మూడు జిల్లాల్లో ఎక్కడకు వెళ్లినా కలుపు మొక్కలు ఎక్కువగా ఉంటాయి. పిచ్చిమొక్కలు ఎక్కువగా ఉంటాయి. ఈ మొక్కలని తీసివేయడానికి మందు ఉంటుంది, దాన్ని ఉపయోగించి తీసివేయవచ్చు కదా అని నేను చెప్పాను. వారు ఈ మొక్కలను ఎంత తీస్తే అంత ఎక్కువగా పెరుగుతాయని, దీని పేరు ' కాంగ్రెస్ గ్రాస్ ' అన్నారు. ఇటువంటి జోక్స్ చాలా చెప్పగలము. ఆయన ఆసుపత్రుల గురించి చెపుతున్నారు. ఆసుపత్రులకు దీనికి సంబంధం ఏమిటి? Kindly do criticize us, kindly expose us; please go ahead but stick on to the subject అని కోరుతున్నాను.

SRI D. NAGENDER: I have due respect to you. I know that you are capable of laughing yourselves. But unfortunately people are laughing at you. రిలెవెన్సీ ఉందని ఇంతకు ముందే చెప్పాను. మీరు గడ్డి ఎంత పీకితే అంత వస్తుందని చెప్పారు. మురికి కాలువల్లో పిచ్చి గడ్డిని చూసి ఇదేమి గడ్డి అని అడిగితే ' బేషరమ్ గడ్డి ' అన్నారు. వ్యక్తిగతమైన ఆరోపణలు చేస్తూ వెళితే రాంగ్ టర్న్ తీసుకొంటుంది. Please allow me to speak. వైద్యం విషయం తీసుకొంటే ఆ విధంగా ఉంది. ఏ కమ్యూనిటీ హ్యాపీగా ఉందో మీరే చెప్పండి. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అవినీతి పెరగలేదు అంటున్నారు. ఇంకా కొన్ని రోజుల్లో ముఖ్యమంత్రి గారు గిన్నీస్ బుక్‌లో ఎక్కుతారని అనుకొంటున్నారు. మంచి కార్యక్రమాలు చేసి ఎక్కితే చాలా సంతోషం. It is proud for us to be citizens of this state. ఆంధ్ర ప్రదేశ్‌లో పుట్టినందుకు మనందరం గర్వించాల్సిన అవసరం ఉంది. కానీ, తప్పుడు కార్యక్రమాల వల్ల గిన్నీస్ బుక్‌లో ఎక్కితే దాని వల్ల చెడ్డపేరు మనందరికీ వస్తుంది. ఈ రోజు ఉన్న పరిస్థితి తీవ్రతను గురించి ఆలోచించాల్సిన గురుతరమైన బాధ్యత మనందరిపైనా ఉంది. ఎడ్యుకేషన్, ప్రావర్టీ, చైల్డ్ లేబర్ విషయాలు తీసుకొంటే.......

(అంతరాయం )

గౌరవ ముఖ్యమంత్రి గారి ఫోటో చాలా మిస్‌యూజ్ అవుతోంది. మాకు చాలా బాధ వేస్తోంది. మరుగుదొడ్ల మీద "USE ME" అని ముఖ్యమంత్రి గారి ఫోటో పెడుతున్నారు. నేను తప్పు పట్టడం లేదు. If it is wrong అంటే వెళ్లి చూసి వద్దాం రండి. "Use condoms for safe sex" అని ముఖ్యమంత్రి గారి ఫోటో పెట్టారు. It might be for awareness. ప్రచారం నిమిత్తం పెట్టామని అంటున్నారు. I can agree. ఆ విధంగా ఆలోచిస్తే నేను అప్రీషియేట్ చేస్తాను. దాన్ని తప్పు అనడం లేదు. "Pay your power tariff". రకరకాలుగా ఫోటోలు వస్తున్నాయి.

(అంతరాయం )

ప్రచారం నిమిత్తం డబ్బు అంతా మిస్ యూజ్ చేస్తున్నారు. I am not deviating. ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యమంత్రి గారి పేరు ఉందని దాడి వీరభద్రరావు గారు ప్రొద్దున చెప్పారు. ప్రొద్దుననే నేను ఈ విషయమై మాట్లాడదామని అనుకొనాను. I want to express my opinion or view. ఆయన ఏమి చెప్పారంటే.........

(అంతరాయం )

దాడి వీరభద్రరావు గారు మాట్లాడుతూ, ఫలానా చార్లీ చాప్లిన్‌ని ఇమిటేట్ చేశారని చెప్పారు. ఇంకొకర్ని ఇమిటేట్ చేశారని చెప్పారు. ఆ ప్రమాదం మనకూ ఉంది. ఈ రోజు ముఖ్యమంత్రి గార్ని ఇమిటేట్ చేస్తూ జమినీ, తదితర టీవి ఛానల్స్‌లో చాలా మంది మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారిని, రాజశేఖరరెడ్డి గారిని కూడా ఇమిటేట్ చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఇంటర్నేషనల్ లెవల్‌లో రికగ్నిషన్ వచ్చిన తరువాత, ఎవరైనా వ్యక్తి డ్రస్ ఆయనలాగే వేసుకొని పది మంది సెక్యూరిటీని పెట్టుకొని ఫలానా ప్రోగ్రామ్‌కి వస్తున్నట్లు చెప్పి, మిస్ యూజ్ చేస్తే ప్రమదాం మనకు ఉందా, లేదా? కాదంటారా? మేము ఏది చెప్పినా మీరు కాదంటారు. కాదని అనడం మీకు అలవాటు.

CHAIRMAN: There is no subject. అర్ధం పర్ధం లేకుండా.... Do you think that this is subject? You are not talking on the subject.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ :- శ్రీహరి అన్నా కూర్చో. ఎందుకు చెయ్యి చూపిస్తున్నారు. ఏ కమ్యునిటీ మీ వల్ల హ్యాపీగా ఉంది. ఇంత పెద్ద ఎత్తున దేశంలో, ఆంధ్ర రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి గారే ముందుంటారని చెపుతున్నారు. డ్వాక్రా గ్రూపులు, పొదుపు సంఘాలు, అంగన్‌వాడి టీచర్లు, సి.ఎమ్.ఇ.వై. గ్రూపులు, తదితరాలన్నింటిని పరిశీలించండి.

(అంతరాయం)

ఛైర్మన్ :- మీరు ఎద్దైనా వ్రాసి ఆయనకు ఇవ్వండి. ఆయన మాట్లాడతారు.

రా. 7.20

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :- అధ్యక్షా, అధ్యక్షా ....

శ్రీ డి. నాగేందర్ :- పల్లె రఘునాథరెడ్డి కూర్చో. ఎవరు ఉంటే వారి బొమ్మ పెట్టుకొంటావు నువ్వు.

CHAIRMAN: Raghunatha Reddy Garu don't interrupt him. He has got a chance. Please take your seat. మైసూరారెడ్డి గారు ఇంతకు ముందు మాట్లాడారు. It was well taken by the House. Why do you provoke them? If you have subject, please confine to the subject.

శ్రీ డి. నాగేందర్ :- నేను ఎవర్ని ప్రొవోక్ చేయడం లేదు. మీరు చూస్తున్నారు కదా. ఈ స్కామ్ విషయమై సీరియస్‌నెస్ అవసరం ఉంది. కాబట్టే, నేను ఈ రకంగా స్టార్ట్ చేశాను. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వానికి ఇచ్చిన సూచనలను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. కుంభకోణంలో ఇన్వాల్వయిన వ్యక్తుల వివరాలు బయటకు తీసుకురావాల్సిన అవసరం, బాధ్యత మీపై ఉంది. పూర్తి సమాచారం మీరు తెప్పించుకోండి. మా దగ్గర ఉన్న సమాచారాన్ని మేము మీకు ఇస్తున్నాము. ఈ కుంభ కోణం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవడమేకాక, దేశ ఇంటర్నల్ సెక్యూరిటీకి కూడా థ్రెట్ ఉందన మనవి చేస్తున్నాను. అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం లాంటి మాఫియా వారు ఈ కుంభకోణంలో ఉంటే ఆషామాషీగా మాట్లాడితే ఎట్లా.

(అంతరాయం)

మీ పైన ఆరోపణలు చేసినట్లు మీరు కంగారు పడుతున్నారు ఎందుకు. దయచేసి, ఈ తీవ్రమైన అంశాన్ని అర్థం చేసుకోండి. కాంగ్రెస్ పార్టీ పైన ఏదో బురద చల్లే విధంగా మీరు మాట్లాడుతున్నారు. స్టాంపుల కుంభకోణంలో జరిగిన చరిత్ర గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. దాని లోటుపాట్లలోకి నేను వెళ్లడం లేదు. దేశ చరిత్రలో చాలా కుంభకోణాలు జరిగాయని వారు అంటున్నారు.

ఎన్.కె. సింగ్, మాజీ సి.బి.ఐ. డైరెక్టర్ వ్రాసిన పుస్తకంలో నుండి హరిబాబు గారు కొన్ని అంశాలు కోట్ చేశారు. ఈయన కాంగ్రెస్ వ్యతిరేకి. ఆయన ప్రసంగించిన ఎక్స్‌ట్రాక్ట్స్ గురించి చాలా మంది ఇంటెలెక్చువల్స్‌తో నేను చర్చించాను. ఎక్కడ చూసినా ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కి వ్యతిరేకంగానే ఉన్నాయి. ఇటువంటి పుస్తకాలను వీరు కోట్ చేసుకొంటూ వెళితే మనం ఎక్కడికి వెళుతున్నామని అడుగుతున్నాను. విజయరామారావు గారు కూడా చాల పుస్తకాలు వ్రాశారు. ఆ పుస్తకాలను చదువుతున్నాను. వాటి గురించి తరువాత చెపుతాను. ఈ రోజు వారు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మేము చెప్పిన దాంట్లో criminalisation of Politics గురించి చెప్పారు. నేను పేర్లను చెప్పదలచుకోలేదు. ఆ అవసరం కూడా లేదు. I am least bothered. ఎవరేమి చెపుతున్నారో తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంలో ఉన్న నాయకులపై ఉంది. ఈ రోజు మైసూరారెడ్డి గారు చాలా అంశాలను సభ దృష్టికి తెస్తుంటే, కొందరు తెలుగుదేశం సభ్యులు ముఖ్యమంత్రి గారి దృష్టినో, మంత్రుల దృష్టినో ఆకర్షించాలని ప్రతి విషయానికి అడ్డు పడ్డారు. కొందరు సోదరీమణులకు మంత్రి పదవి పోయింది. వారి ఆవేదన వారికి ఉంది. ఇంత ఓవర్ యాంగ్జయిటీ వారికి అక్కరలేదు.

(అంతరాయం)

కాంగ్రెస్ పార్టీకి పవర్ క్రయిటీరియా కాదు. కాంగ్రెస్ పార్టీకి 45 సంవత్సరాల చరిత్ర ఉంది. 45 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన స్కామ్స్, తరువాత జరిగిన స్కామ్స్, ఈ మధ్య కాలంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వ వచ్చిన తరువాత జరిగిన స్కామ్స్ అన్నింటి లిస్టని ఈ హౌజ్‌లో పెడదాము. ప్రజలకు పంపిద్దాము. అప్పుడు ఔట్ కం ఏమి వస్తుందో చూద్దాము. I do not want to reveal those names.

నటరాజన్ కమీషన్ రాజశేఖరరెడ్డి గారిపై చేసిన వాఖ్యల గురించి చెప్పారు. What did Natarajan Commission say? నటరాజన్ కమీషన్ ఏ ఏ విషయాల్లో తప్పు చేశారని పాయింట్ అవుట్ చేసిందని చూపిందో చెప్పండి. అది లేదు. I am also ready to resign my MLAship. ఏవో ఆరోపణలు చేసి ముఖ్యమంత్రిగారి దృష్టో లేక మంత్రులను ఇంప్రెస్ చేయడానికో చెపితే సబబుకాదని మనవి చేస్తున్నాను. మీరు 'మాక్ అసెంబ్లీ' నిర్వహించుకోవాలనుకొంటే అది తెలుగు దేశం లెజస్లేచర్ పార్టీ (టి.డి.ఎల్.పి.) ఆఫీస్‌లో చేసుకోండి. ఏ మేమి చెప్పుకొంటారో చెప్పుకోండి. మీ ముఖ్యమంత్రి గారు వింటారు. ఇక్కడ

మాట్లాడుతున్నప్పుడు ప్రజలకు మంచి సంకేతాలు పంపించాల్సిన బాధ్యత మీపైన ఉంది. స్టాంపుల విషయంలో జరిగిన విషయాల గురించి వారు చెప్పారు. కోట్లాది రూపాయల అవకతవకలు జరిగిన తరువాత, ప్రభుత్వం స్పందించి కుంభకోణానికి బాధ్యులైన వారిపై ఉక్కు పాదం మోపాలి. ఆ బాధ్యత మీపై ఉంది. లేకపోతే ఈ కుంభకోణాన్ని మీరే ప్రోత్సహించిన వారౌతారు. ఈ స్కామ్‌లో చాలా మంది యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఇన్‌వాల్వయి ఉన్నారు. వీరిని పారదోలాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి కన్‌స్ట్రక్టీవ్ సజషన్స్ ఇస్తోంది. రాజశేఖరరెడ్డి గారు, సురేష్‌రెడ్డి గారు, మైసూరారెడ్డి గారు మా దగ్గర ఉన్న సమాచారాన్ని ఇచ్చారు. సమాచారం మీ దగ్గర లేకపోతే మాదగ్గర ఉంటుందా? మా దగ్గరకు వచ్చిన సమాచారం మీకు ఇస్తున్నాము. You should have more information than us. అధికారంలో ఉన్న మీదగ్గర సమాచారం తక్కువగా ఉండి మా దగ్గర ఎక్కువగా ఉంటే అది మీ ఫెయిల్యూర్ అయినట్లు కాదా. ఈ విషయంలో ఆలోచించాల్సిన బాధ్యత మీపై ఉంది. 40 మందిని అరెస్ట్ చేసిన తరువాత వారిపైన చర్యలు తీసుకోకుండా కేవలం కేసులు పెట్టి వదిలేశారు.

(అంతరాయం )

మన రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని మీరు అంటున్నారు. గ్రాస్ రూట్ లెవల్లో ఉన్న కామన్ మ్యాన్‌కి ఏమి మేలు జరిగిందని అడుగుతున్నాను. సామాన్య మానవుడికి మీరు ఫెసిలిటీలు ఏమి కల్పించారు. ప్రచారం పేరుతో కోట్లాది రూపాయలను ప్రభుత్వం వృధా చేస్తోంది. సామాన్య మానవుడికి కావల్సిన ఫెసిలిటీలు ఇవ్వలేకపోతోందని తెలియజేస్తున్నాను.

1994వ సంవత్సరంలో 'Woman of the year" award ని అప్పుడు రెవెన్యూ మంత్రిగా ఉన్న మన ముఖ్యమంత్రి గారు లక్ష్మీపార్వతి గార్కి ఇచ్చారు. ఎందుకు ఇచ్చారంటే, ఆనాడు ఆమె 69 kgs of one rupee coins has given for implementation of Rs.2/- k.g. rice scheme. ఇక్కడ నుండి మెడలు పట్టి తోసేసిన అమ్మాయి. పాపం. ఆనాటి రెవెన్యూ మంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి గారు అవార్డు ఇస్తున్నప్పుడు తీసిన ఫొటో ఉంది. మీరు చెప్పిన విషయాలపై ఎప్పుడు నిలబడ్డారు. బుచ్చయ్య చౌదరి గారు మాట్లాడుతూ, ఎల్.టి.టి.ఇ.ని కాంగ్రెస్ వారే పెంచి పోషించారని అన్నారు. ఆయనకు ఏమీ తెలియకుండా హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడతారు. ఈ విషయంలో నేనేమి చేయలేను. శ్రీ లంకకు పీస్ కీపింగ్ ఫోర్స్‌ని రాజీవ్ గాంధీ గారు పంపించారు. Indian foreign policy గురించి వాజపేయ్ గారు మాట్లాడిన మాటలను గుర్తు చేసుకోండి. దేశంలో ఇంటర్నల్ సెక్యూరిటీకి థ్రెట్ ఉన్న సందర్భంలో మనందరి కంఠం ఒకే రీతిలో ఉండాలి. ఒకర్ని ఒకరు విమర్శించుకోడానికే పరిమితమవుతున్నాము. ఈ అత్యున్నతమైన శాసనసభ ద్వారా ఈ కుంభకోణానికి సంబంధించిన విషయంపై కన్‌స్ట్రక్టీవ్ సజషన్స్ ఇస్తుంటే, వారు డిఫరెంట్ డిఫరెంట్ యాంగిల్స్‌లో దాడి చేస్తున్నారు. ఈ స్కామ్‌లకు సంబంధించిన పూర్తి సమాచారం హోం మంత్రి గారి దగ్గర ఉందని రేపు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. He is going to place it on the Table of the House. దాన్ని మేము పరిశీలిస్తాము. తెల్గీని మళ్లీ మన రాష్ట్రానికి తీసుకువచ్చి మళ్లీ విచారించాల్సినదిగా ప్రతిపాదన చేస్తున్నాము. ఆయన్ని విచారించాల్సిన బాధ్యత ఉందా, లేదా? 'ఈనాడు' పత్రికలో చాలా మంది ఆఫీసర్ల పేర్లు వచ్చాయి. లై డిటెక్టర్ ద్వారా వచ్చాయని అన్నారు. ఒక రాజకీయ నాయకుడు ఏదైనా చేస్తే గోరంతలు కొండంతలుగా చేసినట్లు చూపిస్తున్నారు. బ్యూరోక్రసి అవినీతిని కూడా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందా, లేదా? బ్యూరోక్రసి గురించి చెపితే విజయరామారావు గార్కి కోపం వస్తుంది. ఎందుకంటే ఆయన కూడా బ్యూరోక్రాట్‌గా ఉండే రాజకీయాల్లోకి వచ్చారు. నేను వ్యక్తిగతంగా ఎవర్నీ విమర్శించడం లేదు. ప్రస్తుతం ఉన్న వ్యవస్థలో మార్పులు తీసుకురావాలి. ప్రభుత్వం అది చేసింది, ఇది చేసిందని ఒక పెద్దాయన పాట పాడి వినిపించారు. మీరు ఎన్ని రకాలుగా ప్రజలను ఇంప్రెస్ చేయాలని ప్రయత్నించినా ప్రజల్లో ఒక అభిప్రాయం వచ్చేసింది. **' హర్ మర్జ్ కీ దవా జిందా తిలిస్మాత్ '** అన్నట్లు కాంగ్రెస్ పార్టీనే అన్నిరకాలుగా పేద ప్రజలను ఆదుకొంటుందనే అభిప్రాయానికి ప్రజలు వచ్చేశారు. కాంగ్రెస్ వారే చాలా బెటర్‌గా ఉండేరా భై అనే మాట వస్తోంది.

రా. 7.30

మనం ఎక్కడ చూసినా గుటకలు, జన్మభూమిలో, ఫుడ్ ఫర్ వర్క్‌లో, కృష్ణా వాటర్‌లో, నీరు మీరులో, పుష్కరాలలో **గుటకలు.** ఏమేమి గుటకలు సార్. పుష్కరాలలో కూడా మనం అందరం పోయి మునగాలిట. పాపం చేసిన వారు మునగాలి. పాపం చేయని వారు ఎందుకు మునగాలి? పాపం చేసిన వారే పుష్కరాలలో మునగాలి. ఎవరు పాపం చేస్తే వారు మునగాలి. కాంగ్రెస్ వారం మేము అసలు పాపం చేయలేదు. మరి మేము ఎందుకు మునగాలి? ఇన్ని రకాలుగా మిస్ యూజ్ అవుతున్నది. నేను వ్యక్తి గతంగా ఎవరినీ విమర్శించడం లేదు. చివరకు మన దేశంలో అన్నపూర్ణగా పేరొందిన మన ఆంధ్ర రాష్ట్రంలో ' అన్నమో రామచంద్రా ' అంటూ ఉంటే, ఒక ప్రక్క రైతులు అన్నమో రామచంద్రా అంటూ ఉంటే , ఇప్పుడు మన ఆంధ్ర రాష్ట్రమే అన్నమో రామచంద్రా అంటున్నది. కానీ మా దురదృష్టం ఏమంటే మన ముఖ్య మంత్రి వద్ద ఎన్నో ఫార్ములాలు ఉన్నాయి ఒకటా రెండా? అన్ని ఫార్ములాలు ఉన్నాయి. అన్ని ఫార్ములాలు ఉన్న తర్వాత కూడా ఆయన ఫార్ములాలకోసం ఎక్కడకో వెళ్లి వచ్చారు? అది ఏమిటో, ఎందుకో ఎవరికి కావాలి? మనం ప్రజలకు ఉన్నటువంటి సమస్యలను తీర్చాలి. వ్యవస్థను మీరు ప్రక్షాళన చేయాలి. అందుకోసం మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? జరుగుతున్న అవినీతి, స్కామ్స్ విషయంలో ఏమి చర్యలు తీసుకోబోతున్నారు?

మరో విషయం ఇది హౌస్‌కి సంబంధించిన విషయం . ఇది చాలా ముఖ్యమైన విషయం. స్పీకర్‌గారే స్వయంగా చెప్పారు. అది నేను చెబుతాను. మహారాష్ట్ర నుండి పోలీసులు వచ్చారు. వారు స్పీకర్‌గారికి తెలియకుండా లెజిస్లేటర్స్ హాస్టల్‌కు వెళ్లారు.

**( అంతరాయం )**

ఆ పరిస్థితులు మాకు రావు. స్పీకర్ గారి పర్మిషన్ లేకుండా పోవడానికి సంబంధించి వారి ఆవేదన మనం పేపర్లలో చూశాము. దాని గురించి మనం ఆలోచించాలి. మనం ఎక్కడికి పోతున్నామో, మన పరిస్థితి ఎక్కడికి పోతున్నదో ఆలోచించాలి. ప్రతి వాడూ మనలని విమర్శిస్తే ఇక్కడ ఉన్న 294 మందినీ దొంగల కింద ట్రీట్ చేస్తే మనం ఎక్కడికి పోతున్నట్లు? కాబట్టి ఈ రోజు జరిగినటువంటి అన్ని స్కామ్స్ విషయంలోను సుప్రీం కోర్ట్ జడ్జి ద్వారా ఎంక్వైరీ చేయించాలి. అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయి.

మేము రెండు మూడు డిమాండ్స్ చెప్పాము. మీరు ' తెల్గి 'ని మన రాష్ట్రానికి తీసుకు వచ్చి ఇంటరాగేట్ చేసేందుకుగాను ఏవైనా కార్యక్రమాలు చేపడుతున్నారా? లేకపోతే ఇక్కడున్నటువంటి ......

**( అంతరాయం )**

వినండి ఎవరు లీడర్‌గా ఉంటే వారి ఫొటో పెట్టుకుని కాపాడుతున్నారు. రాష్ట్రాన్ని కాపాడటం కాదు. మిమ్మల్ని కాపాడే చివరకు బుచ్చయ్య చౌదరి పెద్దాయన కాబట్టి ఆయన ఒక మాట చెప్పారు. అన్ని దందాల గురించి ......... ....

నేను ఎమ్ఎల్ఏగా వచ్చి 8 సంవత్సరాలు అయింది. అంతకు ముందు నేను యూత్ కాంగ్రెస్‌వారి ఎన్.ఎ.సి లో నేను చాలా యాక్టివ్‌గా పని చేసాను. Even today నేను చాలా యాక్టివ్‌గా ఉంటాను. దయచేసి నేను ఏమైనా దందా చేస్తే చూపించండి ఒక్క పెట్టీ కేస్ అయినా నా మీద చూపిస్తే ఎమ్ఎల్ఏ గా నేను రాజీనామా చేసి వెళ్లపోతాను. నాపై కేసులు ఏమున్నాయి? ఆందోళన కార్యక్రమాలు చేస్తే వాటిపై కేసులు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు ఎవరైనా సరే ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే నిలదీయమన్నారు. వారిచ్చిన స్ఫూర్తితో మేము అధికారులుగాని ఎవరుగానీ పనులు చేయకపోతే

నిలదీయడం జరిగింది. అలాంటి చోట్ల కొన్ని కేసులు ఉన్నాయి. అవి గాకుండా నాపై ఎక్కడై నా ఒక్క 70 – బి కేసు నా మీద ఉన్నట్లు చూపిస్తే ఈ రోజు నేను రాజీనామా చేస్తాను. బుచ్చయ్య చౌదరీ నువ్వు చేస్తావా?

( అంతరాయం )

**

( అంతరాయం )

ఛైర్మన్ : వదలి వేయండి.

శ్రీ డి. నాగేందర్ : నేను ఆయనను ఎప్పుడూ చెడ్డవాడు అనను. ఎందుకంటే చాలా ఆవేదన ఉన్నది. ఆయనకు మంత్రి పదవి పోయినప్పటి నుంచీ చాలా ప్రాబ్లెమ్స్‌లో ఉన్నాడు. ( అంతరాయం ) నువ్వలా అనవద్దు. చెప్పదలచుకోలేదు. దందాలంటే ఎలా చెప్పండి?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి : అధ్యక్షా, సభ ద్వారా ఏదయితే నా మీద ఒక రోజు శిక్షపడిందని వారు చెప్పారో దానికి సవాలు విసురుతున్నాను. ఇదే రోజు క్లియర్‌గా చెబుతున్నాను. కేసు నెంబరు, శిక్షపడిన తేదీ వివరాలు ఈ అసెంబ్లీలో ఇవ్వండి. ఎవరైనా సరే, రాజశేఖర్ రెడ్డి గారూ అయామ్ ఛాలెంజింగ్. నాకు శిక్ష పడ్డట్లుగానీ, నామీద కేసు ఉన్నట్లుగానీ ఉంటే చెప్పండి. It is very deformatory. I ask him to prove any small case against me. Any case is there against me. నేనెందుకు చెప్పాను. హైదరాబాద్ చుట్టు ప్రక్కల జరిగే విధానాలు ఏ విధంగా ఉన్నాయో, ఎలా జరుగుతున్నాయో అందరికీ బాగా తెలుసు. మీరు నా మీద శిక్షపడిందని చెప్పారు. కాబట్టి దానిని ఋజువు చేయవలసిన అవసరం మీకు ఉంది. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఇదే సభ ద్వారా ఈ కాంగ్రెస్ పార్టీ నైతిక శక్తికి నేనొక పరీక్ష పెడుతున్నాను. కాంగ్రెస్ పార్టీ మీ నాయకత్వం మీద సవాలు విసురుతున్నాను. You trace it .You face it నాగేంద్రా.

శ్రీ డి. నాగేంద్ర : నేను అందుకే వ్యక్తిగతంగా ఎప్పుడూ మంచి మాటలే చెప్పాను. మీరు చేసే మంచి మాటలు చెప్పారు. ప్రజలు పడే బాధలు చెప్పాలి కదా? చాలా సంగతులు బయటకు తెస్తాను. Unfortunately నేను రాజకీయాల్లోకి వచ్చానుగానీ, అదే వేరే డిపార్ట్‌మెంట్‌లోకి పోయి ఉంటే చాలా రకాలుగా చేసే వాడిని. నిజం . నేను చాలా ఆవేదనతో చెబుతున్నాను. మనసు బాధతో చెబుతున్నాను. రాజకీయ నాయకుల విలువలు తగ్గించే రీతిలో మనం ప్రవర్తిస్తున్నాం . దీని గురించి మీరు ఆలోచించండి.

SRI P. ASHOKA GAJPATHI RAJU : Sir, in Parliamentary practices, we have freedom of speech in this august House. No other Constitutional Body can fault us for talking. In fact, we were protected from whatever we say... Sir, we have protected in this august House... on the Floor of the Hosue or even in Committees, because the Constitution of India gives us that type of protection. నాగేందర్ గారు ఏమిటో అంటున్నారు. ఋజువా అని అంటున్నారు . We, as Members have to satisfy ourselves before raising any allegation here. If కాబట్టి అప్రస్తుత ప్రసంగం అయ్యా కూర్చోండి .

**రా.7.40**

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, స్పీచెస్ ఏమి చెప్పడం లేదు, మైక్ తీసుకోగానే అపాలైజ్ చెప్పేయాలా వెంటనే,

** Expunged as ordered by the Chair

చైర్మన్: వాస్తవాలు చెప్పండి.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, మేము ఏదైనా ఒక వ్యక్తి మీద ఆరోపణ చేసినప్పుడు పాపం పార్లమెంటరీ ప్రాక్టీస్ కౌల్ అండ్ షక్దర్ పెద్ద ఆయనకు గుర్తు వస్తుంది. వారు మామీద ఎలిగేషన్ చేసినప్పుడు మీరు అదే రీతిలో స్పందిస్తే మాకు కూడా సంతోషంగా ఉంటుంది. ఈరోజు మీరు కూడా చెబుతున్నారుకాబట్టి ఈ కేసు నెంబరు మిగతావి అన్ని రేపు హౌస్‌లో ప్రజంట్ చేస్తాను, లేకుంటే అన్‌కండిషనల్ అపాలిజి చెబుతాను. Sir, I got highest respect for him. But, ఆయన నన్ను ప్రవోక్ చేశారు కాబట్టే నేను చెబుతున్నాను. I did not mention his name. ఆయన నన్ను ప్రవోక్ చేశారు Then we have every right to respond. ఆయన పేరు మెన్షన్ చేసినట్టు ఆయనే ఏదో, ఏదో మాట్లాడుకుంటున్నాడు. ఏదన్నా మాట్లాడుకున్నా నాకు అభ్యంతరం లేదు. Afterall we are all Members of this august House. ఒకటి మాత్రమే కోరిక మీ సభ్యులు మాట్లేడేటప్పుడు కొంచెము రెస్పాన్సుబులిటితో మాట్లాడేది నేర్చుకోమని మీరు మాకు చెప్పడమేకాదు వాళ్లకు కూడా చెప్పాలి. వన్ పాయింట్ ప్రోగ్రాము పెట్టుకున్నారు. మేము లేవగానే మీరు లెక్చర్స్ ఇవ్వడం మొదలు పెడుతున్నారు. మీరు వాళ్లకి లెక్చర్స్ ఇవ్వండి, మీరు ఇన్ని క్లాస్‌లు తీసుకుంటున్నారు. వీడియో కాన్ఫరెన్సులు, ఆ కాన్ఫరెన్సులు, ఈ కాన్ఫరెన్సులు, టెలీ కాన్ఫరెన్సులు పెడుతున్నారు. ప్రతిరోజు మీయొక్క టిడిఎల్‌పిలో మీటింగ్సు అవుతాయి, ఇంకోచోట మీటింగ్ అవుతాయి, మీ పార్టీ ఆఫీసులో ఇదేనా మీరు డిస్‌ప్లయిన్ నేర్పించేది. We are far better than them. మేము రోజు కూర్చోము, ఇక్కడ డిస్‌ప్లయిన్ మీటింగ్ చేయం . ఈ రకంగా ప్రవోక్ చేసుకుంటూ పోతే ప్రతి విషయాన్ని మీరు రాద్ధాంతం చేయడం ఇది మంచి పద్ధతి కాదు. ఇష్యూయొక్క సీరియస్‌నెస్ డైవర్టు చేశారు. 32,000 వేల కోట్ల రూపాయల స్కామ్ మన రాష్ట్రంలో జరిగిందని చెప్పడం లేదు, ఇతర రాష్ట్రాలలో జరిగాయి. కాని మన రాష్ట్రంలో ముందు పట్టుకున్నాము, మనం మొదట అరెస్టు చేయగాల్గిము కాబట్టి ఆ క్రిడెట్ మన రాష్ట్రానికి వస్తుంది. బట్ అన్‌ఫార్చ్యునేట్లీ వాళ్లు ఏదో రకంగా బెయిల్ తీసుకొని పోయారు. అఫెన్‌సెస్ మనం కరెక్టుగా పెట్టలేకపోయాము కాబట్టి అఫెన్‌సెస్ అన్నీ బెయిల్‌బుల్ అఫెన్‌సెస్ ఉన్నాయి పోయినారు. నేను ఏమి అంటున్నాను అంటే మనం వ్యక్తిగతమైన ఆరోపణలు చేయవద్దు అని నేను నిన్న కూడా చెప్పాను ఈ రోజు కూడా చెబుతున్నాను. వ్యక్తిగతమైన ఆరోపణలు మీరు మొదలు పెట్టారు కాబట్టి మేము కూడా చెప్పాము. పేర్లు ఏమి మెన్షన్ చేశామో మా పార్టీ తరుపున ఫలానా అని చెప్పామా? పేపర్లో వచ్చాయి, పేపర్లో వచ్చాయని వాస్తవాలు అని మేము అనడంలేదు. మీరు కూడా అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. కోడ్ చేసుకుంటూ పోతే ఎట్లా ? మీరు రికార్డులోకి వెళ్లిపోయిన తరువాత మేము రికార్డ్సుని సెట్‌రైట్ చేయాల్సిన బాధ్యత కదా?

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:అధ్యక్షా, నాగేందర్‌గారు ఈ సభలో ఆరోపణ చేశారు. నాకు ఏదో కేసులో శిక్ష బడిందని నేను ఒక రోజు కోర్టులో ఉన్నానని ఆయన ఆరోపణ చేశారు. ఆరోపణ చేసే ముందు ఆధారం ఇక్కడ చూపించాలి. రేపు చూపిస్తారు అట. ఏ ఆధారం లేకుండా ఎలా కామెంటు చేశారు. మీకు ప్రాంప్టు చేసే వారు స్టేటుమెంట్సు ఇచ్చుకుంటే అది ఆధారం కాదు. కోర్టులో ఏ కేసు, ఏ నేరం మీద పడిందో చూపిస్తారా? రాజశేఖరరెడ్డిగారిని అడుగుతున్నాను. If he is unable prove, రాజశేఖరరెడ్డిగారు రాజినామా చేస్తారా? If it is proved, నేను రాజినామా చేస్తా. Is he read for that ? ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసే విధానం కాంగ్రేస్ నైజం .

(అంతరాయం)

మీరు మా రెస్క్యూకి రావాలి.  You have to come to our rescue.  చట్ట సభలో ఉన్న గౌరవ సభ్యుడికి.. he must apologize.

(అంతరాయం)

చైర్మన్:  I am not going to bear with it any more. ప్రకాషరెడ్డిగారు.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, వారి ఆవేదన నాకు ముందు నుంచి తెలుసు కదా? నేను అదే చెబుతున్నాను. I have no objection.  At the same time with due respects to him, I want to say that... వారు మాట్లాడినవి అన్ని రికార్డ్సులోకి పోయాయి, వారు ఏమిచెప్పారు? బింద్రిన్‌వాల్ నుంచి మొదలు పెట్టడమే కాకుండా ఆత్మబలిదానం చేసిన స్వర్గీయ ఇందిరాగాంధీ వరకు వారు మాట్లాడినారు.  ఈ దేశంలో త్యాగాలు చేసింది కాంగ్రేస్ పార్టీ తప్పా ఇంకో పార్టీ చూపించిందా? రాజీవ్‌గాంధీగారు ఈ దేశం భద్రత గురించి సమైక్యత గురించి స్యాక్రిఫై చేశారు.  వారు ఏమి మాట్లాడుతున్నారు? సెల్ఫ్‌రెస్పాన్సుబుల్టితో మాట్లాడేది నేర్చుకోమనండి. నేను ఏమి అంటున్నాను అంటే ఈవెన్ నవు నేను చెప్పిన దాంట్లో ఏదన్నా పొరపాటు వుంటే మీరు రికార్డ్సు నుంచి తొలగించండి How can you expect me to apologise ?  మీరు కూడా ఒక పెద్ద మనిషిగా వుండి, మా పిల్లలతో మాట్లాడేదినేర్చుకోండి ఇట్లాంటివి మాట్లాడతారా? మిమ్ములను చూసి మేము నేర్చుకోవలసి వస్తుంది, సీనియర్ మంత్రి, సీనియర్ ఎంఎల్ఏగా వున్నావు, మీరు మాట్లాడే రీతిలో మేము మాట్లాడవలసివస్తుంది, నీవు రెస్పాన్సుబుల్టితో మాట్లాడకపోతే మాకేమి రెస్పాన్సుబుల్టి వుంటుందండి,

**(అంతరాయం)**

నేను ఎర్‌రెస్పాన్సుబుల్టీతో ఏమి మాట్లడలేదు. ఈ దేశ సమైక్యత గురించి ఇందిరాగాంధీ, రాజవ్‌గాంధీ స్యాక్రిఫై అయినారు. సోనియాగాంధీ ఈ సభలో లేరు వా రి గురించి మాట్లాడినారు. వారు కూడా ఈ దేశం గురించి స్యాక్రిఫై కావాలని కాంగ్రేస్‌పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. ఆయనకు తెలియదు పాపం , తెలుగు వారు తెలుగు మాట్లాడతారని రోజు టి.వి.లో చూస్తాము. మీరు తెలుగు వారు, ఒక ఇంటి కోడలు అయితే ఆమె సర్‌నేమ్ మారుతుందని తెలియకపోతే నేను జవాబు చెప్పలేను. సోనియాగాంధీగారు రాజవ్‌గాంధీగారిచే తాళి కట్టించుకున్నప్పుడే అదే రోజు వారి సర్‌నేమ్ మారిపోయింది. అది కూడా తెలియకుంటే నేనుఏమి చేయాలి చెప్పండి. నేను మాట్లాడిన దాంట్లో వారి గురించి నేను ఏమైనా మాట్లాడి వుంటే మీరు రికార్డ్సు నుంచి ఎక్స్‌పంజ్ చేయండి .

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి: అధ్యక్షా, ఈ దేశ రాజకీయంలో జరిగిన విధానాల మీద దేశ వ్యాప్తంగా చర్చలు జరిగాయి. పంజాబ్ గురించి ఎల్‌టిటిఇ దాకా జరిగిన సంఘటనలు గురించి నేను చెప్పాను.ఇది వ్యక్తిగతం కాదు. విధానాలు రూపకల్పనలో జరిగిన లోపాలవల్ల వచ్చిన మార్పులవల్ల ఈ దేశంలో జరగని దానిని అనవద్దుఅని కూడా చెప్పాను. వ్యక్తిగతం కాదు, నాగేందర్‌గారు రెండవసారి.....

(అంతరాయం)

అంటే మేము నేరస్థుల్లాగా నిలబడాలా? తప్పు చేయకుండా, నేరాలు లేకుండా నేరస్థునిలాగా నిలబడాలా ఇక్కడ, నేరస్థులు అంతా తప్పించుకొనిపోతూ నేరాల గురించి తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు ప్రజలకు తెలియాలి, నీవు నేరం చేశామని ప్రజలు అడిగితే నేను ఏమి సమాధానం చెప్పుకోవాలి.

రా.7.50

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్: విత్‌డ్రా చేయండి సర్.

ఛైర్మన్: Let us close it. What is this. రామచంద్రరాజుగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ కె. రామచంద్రరాజు: అధ్యక్షా, ఈనాడు స్కామ్‌లగురించి, నేరచరితులగురించి చర్చిస్తున్నాము. ఎక్కుమంది స్పీకర్స్ ఉన్నారు కాబట్టి ప్రత్యేకంగా సాయంకాల సమావేశం ఏర్పాటుచేశాము. టైమ్ ఎనిమిది గంటలు అయినది. ఎవరికి వారు ఆరోపణలు చేసుకుంటుంటే మిగతావారు ప్రేక్షకులుగా చూస్తూ కూర్చోవటం మంచిది కాదు. మీరు కట్‌చేయండి. ఇక్కడ షుగర్ పేషంట్స్ చాలామంది ఉన్నారు. మీరు ప్రకాష్‌రెడ్డిగారిచేత మాట్లాడించండి. ఎప్పుడైనా వ్యక్తిగత దూషణలు వచ్చినప్పుడు మీరు మైక్ కట్‌చేయండి. సబ్జక్ట్ మీద మాట్లాడినప్పుడు మాత్రమే మైక్ కొనసాగించండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: ఋజువు చూపించాలి.

ఛైర్మన్: ఏమి ఋజువులండీ? The allegation made against you is expunged. Now, there is no need for proof. ప్రకాష్‌రెడ్డిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: మీరు మా హక్కులు కాపాడాలి.

CHAIRMAN: The allegation is expunged.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: ఎక్స్‌క్యూజ్ చెప్పాలి.

ఛైర్మన్: ఎక్స్‌పంజ్ చేసిన తరువాత ఎక్స్‌క్యూజ్ ఏమిటండీ?

(అంతరాయం)

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: చాలా కాలంనుండి పరువు ప్రతిష్టలతో బ్రతుకుతున్నాము. సభలో తప్పుడు ఆరోపణలు చేస్తే ఎట్లా?

CHAIRMAN: It is expunged. ఎక్స్‌పంజ్ చేశామంటే కూడా మీరు అర్థంచేసుకోరా?

(అంతరాయం)

SRI G. BUTCHAIAH CHOWDARY: I need a point of clarification

CHAIRMAN: Don't use any name. మీరు మరలా పేర్లు ఉపయోగించకండి. Allegation made against you is expunged.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: స్పెసిఫిక్‌గా నేను సబ్జక్ట్‌పైనే మాట్లాడాను. ఈ సభలో ఆరోపణలు చేసినప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తి ఋజువులు చూపించాలి. మీరు ఎక్స్‌పంజ్ చేయటం కాదు, ఋజువులతో సహా చూపించాలి. అదర్‌వైజ్ అపాలజి చెప్పాలి, విత్‌డ్రా కావాలి. మీరు ఎక్స్‌పంజ్ చేయటం కరెక్ట్ కాదు. That is against the rules.

CHAIRMAN: We know the rules. మీరు ఆయనతో పోట్లాడి మాతో కూడా పోట్లాడవద్దు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: అపాలజి చెప్పాలి.

CHAIRMAN: What he said, without any basis, is expunged.

SRI P. ASHOK GAJAPATHI RAJU: I have a submission to you sir. You are very, very quite right in expunging it from the records. But I am keeping that matter aside. Unfortunately or fortunately, we have a live television here, which takes every thing to the people with total transparency. Whatever happens in this House is totally transparent. Our problem is that when Members knowingly or unknowingly, willfully or unwillfully raise such allegations. My request to you is that we have to go according to parliamentary practices. I think that there is solution to the problem here. Because any one, who has reasonable belief that a Member has acted in a manner, which in his opinion is inconsistent to the dignity of the House or the standard expected of a Member of Parliament may inform the Speaker or Leader of the House about it. The person making such an allegation is required first to make sure of his facts and based on such authentic evidence i.e., documentary evidence or circumstantial evidence, he may have, he has to be careful in shifting and arranging the facts because if the allegations are proved to be frivolous, worthless or based on personal jealous or animosity, directly or indirectly he will himself be liable to the charge of breach of privilege of the House.

Therefore, it is of the utmost importance that allegations are based on solid, tested and checked facts. అలిగేషన్ పెట్టారు, that a person is a convict. The person who is convicted is a convict. This is a very, very serious charge. My prayer to you, please refer this matter to the Speaker suo motu, let here refer it to the Privileges Committee for enquiry.

CHAIRMAN: The matter will be referred to the Speaker.

SRI P. LAKSHMIAH: The whole matter should be referred to the Committee.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The Speaker may refer this personal allegation on the Member to the Privileges Committee for enquiry and report. Mr. Nagender can prove to the committee that he is totally innocent, correct or whatever. Other wise, appropriate action should be taken by the committee to save the dignity of the House.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

CHAIRMAN: You are going to probably make some allegations made against Mr.Nagender by G.Butchiah Chowdhary. The whole matter will be referred to the Hon'ble Speaker and whatever she feels fit that matter will be referred to the Privileges Committee.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడినది, నాగేందర్‌గారు మాట్లాడినది పంపించండి, మాకు అభ్యంతరం లేదు.

CHAIRMAN: The entire record will be sent.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి(నర్సంపేట): అధ్యక్షా, నేను ఇప్పటికి ఎనిమిదిసార్లు బస్కీలు తీశాను. కూర్చున్నాను, లేచాను. నేను ఏమి తప్పు చేశానో నాకు తెలియదు. నాతో బస్కీలు తీయించారు. గత మూడు రోజులుగా రెండు విషయాలపై చర్చ జరుగుతోన్నది. ఒకటి, నకిలీ స్టాంపుల కుంభకోణంపైకాగా, రెండవది, రాజకీయాలలో నేరచరితులగురించి. ప్రభుత్వం ఈ విధంగా చర్యలు తీసుకుని ఉంటే బాగుండేది అనేవిధంగా ప్రతిపక్ష పార్టీలు ఎంతవరకు సూచనలు చేశారనే విషయాన్ని పరిశీలిస్తే , మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ చాలా విషయాలు సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకురావటం జరిగింది. దాంట్లో ఎంత నిజం ఉంది, ఎంత అబద్ధం ఉందనేది హోంమినిస్టర్‌గారు మాట్లాడేప్పుడు వారి సమాధానంలో చెప్పటం జరుగుతుంది. హరిబాబుగారు మాట్లాడుతూ కొన్ని విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావటం జరిగింది. వీరిద్దరు మాట్లాడినది తప్పితే మిగిలినవారు మాట్లాడినదాంట్లో రాజకీయంగా తెలుగుదేశం ప్రభుత్వంపై బురదచల్లుదామనే ప్రయత్నించారు. మేము బురదచల్లుతాం, మీరు తుడుచుకోండి అనే విధంగా మాట్లాడటం దురదృష్టకరం. సురేష్‌రెడ్డిగారు అంటే మాకు చాలా గౌరవం ఉంది. గంజాయి వనంలో తులసిమొక్క ఉందని అప్పుడప్పుడు అనుకుంటాను. దురదృష్టం ఏమంటే వారు కూడా బురదచల్లే కార్యక్రమం చేశారు. ప్రభుత్వానికి ఉపయోగపడే సూచనలు చేసినట్లు నాకు అన్పించటంలేదు. మైసూరారెడ్డిగారు చాలా స్పష్టంగా, చాలా బాగా మాట్లాడారు. నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో అనే చందాన దాంట్లో నిజం ఎంత ఉందో హోంమినిస్టర్‌గారు స్పష్టంగా చెబుతారు. అందువల్ల నేను ఆ డీటెయిల్స్ జోలికి పోదలచుకోలేదు.

స్టాంపుల కుంభకోణాన్ని పరిశీలిస్తే ఇది ఒక రాజకీయపార్టీకి, ఒక వ్యక్తికి, ఒక రాష్ట్రానికి మాత్రమే సంబంధించిన వ్యవహారం కాదు. పత్రికల్లో వచ్చిన సమాచారాన్నిబట్టి, ఇప్పటివరకు మాట్లాడిన వక్తలు సభదృష్టికి తీసుకువచ్చిన వివరాలనుబట్టి చూస్తే 9 రాష్ట్రాలకు ఇది విస్తరించటం జరిగిందని మన దృష్టికి రావటం జరిగింది. ఈనాడు కొన్ని రాష్ట్రాలయొక్క ఆర్థిక పరిస్థితిని తల్లక్రిందులు చేసేవిధంగా ఈ నకిలీ స్టాంపుల కుంభకోణం జరిగింది. నకిలీ స్టాంపులు ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేవిధంగా చెలామణిలోకి రావటం జరిగింది.

రా.8.00

అధ్యక్షా, దీనిని ఒకసారి గమనిస్తే దేనికీ తీసిపోని వ్యవహారం ఇది. రక్షణ వ్యవహారాలకు సంబంధించిన విషయంలో కాని, దేశ భద్రతకు సంబంధించిన విషయంలో కాని అదేవిధంగా దేశఆర్థిక వ్యవహారాల విషయంలో కాని ఆలోచించినా అలాంటి వ్యవహారాలకు దేనికీ తీసిపోని స్కాం ఇది. అలాంటి స్కాంల గురించి వాస్తవాలు తప్పకుండా బయటికి తీయవలసిన బాధ్యత ఆయా ప్రభుత్వాల మీద వున్నది. ఈ రోజు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం కావచ్చు, కర్నాటక కావచ్చు లేదా మహరాష్ట్ర, ఢిల్లీకావచ్చు. ఏ రాష్ట్రానికైనా ఇందులోని వాస్తవాలను తప్పకుండాబయటికి తీసుకురావలసిన బాధ్యత వుంది. దోషులపై చర్య తీసుకోవలసిన అవసరముంది. ఇలాంటివి జరగకుండా అరికట్టవలసి వుంది. టెక్నాలజీ బాగా డెవలప్ అయిన ఈరోజుల్లో నకిలీ స్టాంపులు కావచ్చు నకిలీ నోట్లు కావచ్చు, నకిలీ వుత్తరాలు కావచ్చు అలాగే నకిలీ సమాచారం కావచ్చు. అలాంటి వైట్ కాలర్ నేరాలు పెరిగిపోతున్న పరిస్థితుల్లో వాటిని అరికట్టడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించవలసిన అవసరముందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ నకిలీ స్టాంపుల కుంభకోణం విషయానికి వస్తే మహరాష్ట్ర లో రు.2500 కోట్లు, కర్నాటకలో రు.205 కోట్లు, ఆంధ్ర రాష్ట్రంలో 19 కోట్ల 70 లక్షలు, ఢిల్లీలో రు.214 కోట్లు.... ఈ విధంగా వివిధ రాష్ట్రాలలో నకిలీ స్టాంపులు చలామణి కావడం దురదృష్టకరం. కట్టుదిట్టమైన భద్రత తో వుండే నాసిక్ సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్‌లోని యంత్రాలను స్క్రాప్ క్రిం ద ఆ

ప్రెస్‌లోని వ్యక్తులుఅమ్మడం, దానిని ఈ కరీం తెల్గీ అనే వ్యక్తి కొనడం వాటి ద్వారా నకిలీ స్టాంప్ పేపర్లను ముద్రించి అమ్మడంలో నాసిక్ ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేస్తున్నవారి హస్తం, వారి సహకారం ఇందులో ఉండడం చాలా దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. ఇటు కర్నాటకకు సంబంధించిన రోషన్ బేగ్, అటు మహారాష్ట్రకు సంబంధించిన కాంగ్రెస్ వ్యక్తులు వున్నారని చెప్పడం చూస్తే ఇందులో పెద్ద తలకాయలు వుండడం వల్ల ఈ కేసును పక్కదారి పట్టించే అవకాశాలున్నందున అలా జరగకుండా పకడ్బందీగా వాస్తవాలను బయటికి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. మన ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన విషయాలు ఒకసారి చూసినట్లయితే దీని మీద చాలా అపోహలు పత్రికల్లోనూ అన్ని రాజకీయ పార్టీల్లోనూ తలెత్తుతున్నాయి. ఇందులో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల ఇన్‌వాల్వ్‌మెంట్ వుందనే దుష్ప్రచారం చేయడం జరుగుతున్నది. కాబట్టి అందులో నిజానిజాలు తేల్చవలసిన గురుతర భాధ్యత ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను. క్రిష్ణా యాదవ్ గారు తెలుగుదేశం శాసనసభ్యులు. ఆయనకు ఇందులో డైరెక్ట్‌గానో, ఇండైరెక్ట్ గానో ఇన్‌వాల్వ్‌మెంట్ వుందని తెలిసిన సందర్భంలో అప్పుడే పార్టీపరంగా వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి తెలుగుదేశం పార్టీ నుండి కూడా బహిష్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దానివల్ల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పరంగా గానీ పార్టీ పరంగా గాని ఎంతటి వున్నతస్థాయిలో వున్నప్పటికీ తప్పు చేసిన వారిని ఎన్నటికీ క్షమించబోదన్న విషయాన్ని చాలా స్పష్టంగా చెప్పడం జరిగిందన్న విషయాన్ని ఈ సందర్భంగామీ అందరికీ గుర్తు చేస్తున్నాను. దీని ద్వారా ఏ స్థాయిలోని వారైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం సహించదన్న విషయం గతంలోనే కాదు ఇప్పుడు కూడా రుజువైందని తెలియజేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతిపక్ష పార్టీలు వాస్తవాలను తెలుసుకొని ప్రభుత్వంతో సహకరించవలసిన బాధ్యత వారిపై వున్నదని మనవిచేస్తున్నాను. కాని ఈ రోజు ప్రతిపక్షాల ప్రవర్తన చూస్తే చాలా బాధాకరంగా వున్నది. ఇందులో తెలుగుదేశం పార్టీలో వున్న అందరికీ ప్రమేయముందని, ఇది ముఖ్యమంత్రి గారికి తెలిసే జరిగిందని చెప్పడం చూస్తే ఇది తెలుగుదేశం పార్టీని ప్రజల్లో చులకన చేయాలని, దాని ద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూడడమేదైతే వుందో దానికి నేను తీవ్రంగా ఆక్షేపణ తెలియజేస్తున్నాను. ఎప్పుడు ఇలాంటి అవకాశమొచ్చినా దానిని రాజకీయ లబ్ది కోసం వినియోగించుకోవడం కాంగ్రెస్ పార్టీ వారికి అలవాటుగా మారడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. గతంలోపనికి ఆహార పథకం విషయంలో కూడా ఏదో కొంత శాతం అక్రమాలు జరిగాయన్న విషయాన్ని గమనించి వాటిని సరిదిద్దడానికిప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చాలా స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ దాని ద్వారా రాజకీయ లబ్ది పొందడానికి ఏవిధంగా ప్రయత్నించారో, తమ పార్టీ ముఖ్యమంత్రులకు ఉత్తరాలు రాసి ఆ బియ్యం మన రాష్ట్రానికి రాకుండా ఏవిధంగా అడ్డుకోవాలని చూశారో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందే. అదేవిధంగా తమ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చినఘనత గల పార్టీ అని, తమది జాతీయ దృక్పథం కలిగిన పార్టీ అని, దాదాపు 15, 16 రాష్ట్రాలలో అధికారంలో వున్న ఆ పార్టీ ఎన్నికలలో గెలవడానికి ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రచారం చేయడం ద్వారా ప్రజలను ఏవిధంగా మభ్యపెట్టాలని చూశారో, దాని ద్వారా రాజకీయ లబ్ది పొందాలని ఏవిధంగా ప్రయత్నం చేశారో అందరికీ విదితమే. ఈ రోజు నకిలీ స్టాంపుల కుంభకోణంలో ప్రతిఒకరు వాస్తవాలు బయటికి రావాలని దోషులను శిక్షంచాలని కోరుకుంటుంటే ఆ పార్టీ దాని ద్వారా రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దురదృష్టకరం. "క్రిష్ణా యాదవ్ ప్రాణాలకు బాబుదే బాధ్యత" - డి. శ్రీనివాస్. అంటూ పీసీసీ ప్రెసిడెంట్ గారు కొన్ని వార్తా పత్రికలలో ఇచ్చిన స్టేట్‌మెంట్లు ఒకసారి చూసినట్లయితే ఏమనాలో తెలియడం లేదు. యాక్షన్ తీసుకోకపోతే ఎందుకు తీసుకోలేదంటారు. యాక్షన్ తీసుకుంటే ఈ విధంగా మాట్లాడతారు. క్రిష్ణా యాదవ్ గారు ఏదో డిప్రెషన్ మూడ్‌లో వుండి మాట్లాడితే దాని ద్వారా బ్లాక్ మెయిలింగ్ టైపులో మాట్లాడతారు. పీసీసీకి ప్రెసిడెంట్‌గా వుండి ఇంత బాధ్యతా రహితంగా మాట్లాడతారా? ''25 రోజుల్లోగా పేర్లు బయట పెట్టాలి. లేకపోతే మేమే బయట పెడతాం'' – వి.హనుమంత రావు, ఏఐసీసీ కార్యదర్శి. బాధ్యతాయుతమైన పార్టీపదవుల్లో వుండి ఇలా బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబని నేను అడుగుతున్నాను. జరిగిన సంఘటనలకు సంబంధించి మీ దగ్గర ఏదైనా సమాచారం వుంటే, లేదా ఏదైనా వాస్తవాలు తెలిసివుంటే దాన్ని ప్రభుత్వానికి అందచేసి సహకరించవలసింది పోయి మేం బురద చల్లుతాం. మీరు తుడుచుకోండి అనే ధోరణిలో ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరని గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. " పేర్లు మీరు చెబుతారా? లేక మమ్మల్ని చెప్పమంటారా" – కాంగ్రెస్ సవాల్ వీటన్నిటి బట్టి నేను ఒక విషయం వారికి స్పష్టం చేయదలచుకున్నాను. ప్రజలు మనల్ని ప్రతినిధులుగా ఎన్నుకున్నందుకు

మన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిచాలి. ఒకవేళ ప్రభుత్వంల ఏవైనా పొరపాట్లు, తప్పులు జరిగినప్పుడు హెచ్చరించి వాటిని సరిదిద్దడానికి సహకరించవలసిన అవసరముంది. అవసరమైతే ప్రభుత్వాన్ని ఫోర్స్ చేసైనా వాస్తవాలను తెలియజేయవలసిన అవసరముంది. కాని ప్రతిదాన్ని రాజకీయం చేసి రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దురదృష్టకరం. కాబట్టి ఈ సంఘటనకు సంబంధించి మీ దగ్గర ఏవైనా వాస్తవాలు వుంటే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వాటిని పరిశీలించడానికి సిద్ధంగా వుంది. ఈ ప్రభుత్వం దోషులను కాపాడడానికి ప్రయత్నిస్తున్నదని అంటున్నారు. గత 8 సంవత్సరాలలో జరిగిన విషయాలను ఒకసారి పరిశీలన చేస్తే తెలుగుదేశం పార్టీపరంగా ఎంతటి స్థాయిలో వున్న నాయకులైనా పొరపాట్లు చేసిన సందర్భాలలో వారిపై పార్టీపరంగా చర్యలు తీసుకున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎన్నో సందర్భాలలో కేవలం ఆరోపణలు వచ్చిన వెంటనే అవి నిరూపణ కాకముందే నైతిక బాధ్యత వహించి మంత్రులు రాజీనామా చేసిన సంఘటనలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అలాంటి నైతిక బాధ్యతలు మీరెప్పుడూ నిర్వర్తించ లేదు కాబట్టి నైతిక బాధ్యతల గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని తెలియజేస్తున్నాను.ఈ సందర్భంగా నేను వారిని ఒక్కటే అడగదలచుకున్నాను. ప్రతిపక్ష నాయకులు వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారున్నారు. వారు నైతిక బాధ్యతలను ఎంతవరకు పాటిస్తున్నారో ఒక్కసారి చెప్పమనండి?

రా.8.10

ఒక ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యతలు ఎంతవరకు నిర్వర్తించారో ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. మొన్నటికి మొన్న మనం చూశాం, చిత్తూరు శాసనసభ్యుడు ఒక ఇంజినీరింగ్ విద్యార్థిని నడిరోడ్డు మీద తరిమికొట్టి తీసుకెళ్లి చంపేసి తగలబెడితే సదరు శాసనసభ్యున్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయడానికి పిసిసి కి ధైర్యం లేకపోయింది, ఎందుకంటే అతను రాజశేఖర్‌రెడ్డిగారి శిష్యుడు గనుక వారు ఊరుకున్నారు. తర్వాత ఎఐసిసి నుంచి ఆదేశాలు వస్తే అతన్ని సస్పెండ్ చేసిన మాట వాస్తవం అవునా, కాదా? అలాంటి నేర చరిత్ర ఉన్న వారిని మీరు ప్రోత్సహిస్తున్నారు. అదే మా పార్టీలో చూస్తే, మాచర్ల శాసనసభ్యురాలి కొడుకు మీద ఒక హత్యకు సంబంధించి ఆరోపణలు వస్తే, అతను నిజంగా ఉన్నాడా లేదా వాస్తవాలతో సంబంధం లేకుండా పార్టీ నుంచి సస్పెండ్ చేసిన మాట వాస్తవమా, కాదా? అని అడుగుతున్నాను. వాస్తవాలు లేని సందర్భంలో కూడా, కేవలం ఆరోపణలు వచ్చినంత మాత్రానే మా మంత్రులు కొందరు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసిన వాట వాస్తవం అవునా , కాదా? అని అడుగుతున్నాను.

ఈరోజు రాజకీయాలలో నైతిలక విలువల గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు. ఈరోజు కర్నూలు జైళ్లో జీవిత ఖైదు అనుభవిస్తున్నారు గౌరు వెంకటరెడ్డి . రాజశేఖర్‌రెడ్డిగారు ఆ జైళుకెళ్లి, ఆయనగారి యోగక్షేమాలు తెలుసుకుని, మా వాళ్లను బాగా చూసుకోండని జైళు అధికారులకు చెప్పడం ఎంతవరకు సమంజసం? ఇది ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను. మొన్న బెయిల్ మీద విడుదల అయిన తర్వాత సి.కె. బాబు గారు ఇక్కడికి వచ్చారు. రాజశేఖర్‌రెడ్డిగారి ఇంటికి వెళ్లారు, ఆయన దగ్గర ఆశీస్సులు పొంది వెళ్లిన విషయం వాస్తవం కాదా? రాజశేఖర్‌రెడ్డిగారి గురించి నేను మాట్లాడదలుచుకోలేదు. మావాళ్లు మొన్ననే చాలా విషయాలు స్పష్టంగా చెప్పారు. వారి మీద ఎన్ని కేసులున్నాయో మనకందరికీ తెలుసు . ఇలాంటి చరిత్ర ఉన్నవారికి ఈరోజు మా ప్రభుత్వాన్ని తప్పుబట్టే నైతిక హక్కు ఎక్కడ ఉంది? మా పార్టీ వాళ్లను నేరచరిత్ర గలవారన్నారు. రాజకీయాలలో అసలు నేర చరిత్ర ఎప్పటి నుంచి ప్రారంభమైందని అడుగుతున్నాను. ఇందిరాగాంధీగారి ఎన్నిక చెల్లనేరదని రాయబరేలీ కోర్టు తీర్పునిస్తే, అధికార వ్యామోహంతో ఆమె ఎమర్జన్సీని విధించిన విషయం వాస్తవం కాదా? చెప్పండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి నుంచి అంతరాయం)

రాజకీయాలలో నేర చరిత్ర ఎప్పటి నుంచి ప్రారంభమయిందనే విషయం గురించి నేను మాట్లాడుతున్నాను సురేష్ . రాజకీయాలలో నేర చరితులున్నారని మీరే అన్నారు కదా అసలు దీనికి మూలం ఎక్కడి నుంచి ప్రారంభమయిందో ఒకసారి ఆలోచించవల

సిన అవసరం ఉంది. వాస్తవంగా కాంగ్రెస్ నాయకులకు ఏమాత్రం ఆలోచన ఉన్నా ఈ రెండింటినీ సెపరేట్‌గా ఇచ్చే వాళ్లు. ఈరోజు వాస్తవాలను తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు నేను ఒక శాసనసభ్యునిగా చాలా ఆవేదన చెందుతున్నాను, బాధపడుతున్నాను. ఇందిరాగాంధీ కంటె ముందున్న నెహ్రూ కాలంలో రాజకీయ నాయకులకు ప్రజల్లో గౌరవం, మర్యాద లభించేది. కాని ఈరోజు బయటకు చెప్పుకోవడానికి సిగ్గుపడే పరిస్థితులున్నాయి. ఈరోజు సినిమాలలో చూస్తున్నాం, రాజకీయ నాయకులను ఏవిధంగా క్రిమినల్స్‌గా, విలన్స్‌గా చూపిస్తున్నారో తెలిసిందే. దీనికి కారణమేమిటని ఆలోచించవలసిన బాధ్యత నాకే కాదు, మనందరికీ వుంది. ఈ బాధ్యతను మనం నిర్వర్తించవలసిన అవసరం వుంది. రాజకీయాలలో విలువలు కనుమరుగై పోవడం ఎమర్జన్సీ విధించిన నాటి నుంచనే విషయం వాస్తవం కాదా? ఆరోజు నుంచి ఈరోజు వరకు కాంగ్రెస్ చరిత్ర చూస్తే కనీసం మనం రెండు గంటల పాటు చెప్పుకోవచ్చు . భోఫోర్స్ కుంభకోణం, ఇంజన్ల కుంభకోణం, టెలికమ్యూనికేషన్స్ కుంభకోణం, షుగర్ కుంభకోణం ఈవిధంగా ఎన్నో జరిగాయి. ఇన్ని కుంభకోణాలకు కారణమైన కాంగ్రెస్‌పార్టీకి చెందిన రాజశేఖర్ రెడ్డిగార్కి, మాప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు, లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు మనలో మార్పులు రావలసిన అవసరం ఉంది. మనం ఒక పద్ధతితో వ్యవహరించాలి, ప్రజల్లో మన పట్ల గౌరవం పెంపొందేలా ప్రవర్తించవలసిన అవసరం ఉంది. క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ మీద చర్చ మొదలుపెట్టే ముందు మా ఫైనాన్స్ మినిష్టర్‌గారు ఒక సూచనచేశారు. నేరచరిత్ర లేని వారు మాత్రమే ఈ చర్చలో పాల్గొంటే బాగుంటుందని ఆయన ఒక సూచన చేయడం జరిగింది. చాలా సంతోషం, రాజశేఖర్‌రెడ్డిగారు ఆ మాటను గౌరవించినందుకు .

SRI K. SURESH REDDY: He is telling the same thing. There should be some limit. He should have some restraint. How can you allow this? It is going on record.

శ్రీ ఆర్. ప్రకాశ్ రెడ్డి: సురేష్, నేను వాస్తవాలు చెబుతున్నాను. దీంట్లో దాపరికం ఏమీ లేదు. జరిగిన విషయాల గురించి మనం మాట్లాడుకుంటున్నాం . ఎమర్జన్సీ విధించడం, భోఫోర్స్ కుంభకోణం వాస్తవం కాదా? షుగర్ కుంభకోణం వాస్తవం కాదా? ఇంకా ఇతర స్కాములు వాస్తవం కాదా? ఎప్పుడైతే రాజకీయాలలో నేర చరిత్ర గురించి మాట్లాడాలనుకున్నామో అప్పుడు మనం వాస్తవాల గురించి కూడా మాట్లాడుకోవాలి. మనలో పొరపాటు జరిగినపుడు సరిదిద్దుకోవాలనే ఉద్దేశ్యంతోటే చెబుతున్నాను. రాజకీయాలలో నేర చరితులను దూరం ఉంచాలనే ఉద్దేశ్యంతోటే 1983 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ఆరోజున్న పరిస్థితులను, 1978 నుంచి 193 వరకున్న పరిస్థితులను ఒకసారి పరిశీలిస్తే వారు ముగ్గురు ముఖ్యమంత్రులను మార్చుకున్నారు. ముఖ్యమంత్రులను మార్చాలంటే హైదరాబాదు సిటీలో మత కలహాలను సృష్టించి 450 మందిని బలి తీసుకున్న మాట వాస్తవం కాదా? అని అడుగుతున్నాను. ఆరోజు ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయిన తర్వాత చెన్నారెడ్డిగారు స్వయంగా పత్రికాముఖంగా చెప్పారు. నన్ను దించడానికి ఇంతమంది అమాయకులను బలి తీసుకోవలసిన అవసరం లేదు, ఒక్క మాట చెబితే దిగిపోయేవాడిని కదా అని అన్నారు. ఇది వాస్తవం అవునా కాదా? అని సురేష్‌రెడ్డిగారిని అడుగుతున్నాను. ఇంతకంటె నిదర్శనం మరింకేమి కావాలి? ఇది రాష్ట్ర చరిత్రలోనే ఉంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు): అధ్యక్షా, చెన్నారెడ్డిగారు ఆయనకు ఫోన్ చేసి చెప్పారా?

శ్రీ ఆర్. ప్రకాశ్ రెడ్డి: అధ్యక్షా, మా రామచంద్రరాజు గారు చెబుతున్నారు, చెన్నారెడ్డిగారు ఆనాడు హౌస్‌లోనే చెప్పారట.

శ్రీ కె. రామచంద్రరాజు: అధ్యక్షా, ఆరోజు మేము ప్రతిపక్షంలో ఉన్నాం . ముఖ్యమంత్రిగా చెన్నారెడ్డిగారు ఈ హౌస్‌లోనే చెప్పారు. మావాళ్లు ఈవిధంగా దింపడానికి ప్రయత్నం చేశారని చెప్పారు, కావాలంటే రికార్డు చూసుకోమని చెప్పండి.

శ్రీ ఆర్. ప్రకాశ్ రెడ్డి: అధ్యక్షా, రాజకీయాలలో విలువలను పెంపొందించాలని, బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతికి కృషి చేయాలనే ఉద్దేశ్యంతోటే స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు తెలుగుదేశం పార్టీని స్థాపించారనే విషయాన్ని గుర్తు చేస్తూ కాంగ్రెస్ నాయకులకు ఒక విజ్ఞప్తిని చేస్తున్నాను. మీరొక మంచి ప్రతిపక్షంగా పేరు తెచ్చుకోవాలంటే వాస్తవాలను ప్రభుత్వ దృష్టికి తీసుకరండి. తప్పకుండా స్పందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

CHARIMAN: The House is adjourned to meet again tomorrow at 8.30 AM on Friday, the 26th September, 2003.

(The House then adjourned at 8.17 PM to meet again at 8.30 AM on Friday, the 26th September, 2003.)